
చరిత్ర

# ట్రైబల్ లైఫ్



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!



మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

"ట్రైబల్ లైఫ్"

ప్రథమ ముద్రణ:
ఆగష్టు - 1994.

రచయిత:
భూక్యా చినవెంకటేశ్వర్లు

మూల్యము:
డెబ్బది రూపాయలు (రూ॥ 70/-)

చిత్రకారులు:
టి. ఆర్. ఇంద్ర, బి. దాస్.

ముద్రణ:
ఆర్. కె. ప్రింటర్స్, గుంటూరు.

ప్రతులకు:
**యోజిత్ బుక్ లింక్స్,**
గుంటూరు-2. ఫోన్: 35692

# ముందు మాట

"సూజిత్ బుక్ లింక్స్" వారు తమ తొలి ప్రచురణగా "ట్రైబల్ లైఫ్" ను వెలువరించారు. ఈ గ్రంధాన్ని బహుగ్రంధకర్త ఆంధ్రప్రదేశ్ గిరిజన జాతుల సంక్షేమసంఘం అధ్యక్షులు, సంఘ సేవకులు శ్రీ భూక్యా చినవెంకటేశ్వర్లు గారు విస్తృత పరిశోధనచేసి సమగ్రమైన చరిత్రగా పరిశోధనాత్మకమైన గ్రంధంగా రూపొందించారు.

ఆదిమానవుని ఆవిర్భావంతో ప్రారంభించి, ఆదిమానవులు ఆ తరువాత సంచారతెగలు, గిరిజనులు, వారి ఆచార వ్యవహారాలు, అలవాట్లు జీవన సరళిని గురించి ఈ గ్రంథం చరిత్రకాంశాలను విపులంగా తెలియజెప్తూ ఒక నవలలాగా సాఫీగా నడచిపోతుంది. చారిత్రక పరిశోధన ఆసక్తి గలిగినవారిని తప్ప అందరినీ ఆకట్టుకోదు. అయితే "ట్రైబల్ లైఫ్"లో నడచినశైలి విషయవిస్తరణ అందరినీ ఆకట్టుకొనేవిధంగా సులభశైలిలో నడచింది. ఆదికవి వాల్మీకి నుండి (రామనామ పఠనచే మహావాల్మీకి-వరగబోయయయ్యి బావడయ్యె) 20వ శతాబ్దపు జననాయకులు. దక్షిణాఫ్రికా కుటుంబ గిరిజన తెగకుచెందిన నెల్సన్‌మండేలా వరకు సందర్భోచితంగా ప్రస్తావించబడ్డారు. క్రీస్తుకుపూర్వం పదివేల సంవత్సరాలనాటి మానవతెగలు నుండి ఆధునిక గిరిజనజాతుల చరిత్రవరకు విపులంగా ఇందులో వివరించబడింది.

"పదివేల సంవత్సరాలక్రితం నుండి మానవజాతి చరిత్రను పరిశీలిస్తే ఏక కుటుంబీకులని తెలుస్తోంది. అప్పట్లో ఒక ప్రాంతాన్నుండి మరొక ప్రాంతానికి ఆహారాన్ని వెతుక్కుంటూ, వలసలుపోతూ మానవతెగలు సంచరిస్తూ వుండేవి. స్థిరనివాసం లేదు. దట్టమైన అడవులు కొండలు నదీనదాలు క్రూరమృగాలు పశుపక్షి సంతతిమధ్య ఒకభాగంగా ఆదిమానవులు జీవిస్తూ వుండేవారు. కులాలు, మతాలు, వర్ణాలు, వర్గాలు పేదలు సంపన్నులు, పాలితులు, పాలకులంటూ తరతమ భేదాలేవీ మానవసంతతి మధ్య విభజన ఉండేదికాదు. అంతా ఒకతెగ. మానవతెగ అని శ్రీవేమన చెప్పినట్లుగా "కులము హెచ్చుతగ్గు గొడవతో పని లేదు. సాను జాతమయ్యె సకలకులము" అని విశ్వమానవ సహోదరత్వాన్ని ఏకత్వాన్ని తెలియజెప్తాడు రచయిత శ్రీభూక్యా చినవెంకటేశ్వర్లు. ఈగ్రంథానికి అప్పిన మరో తావి అంకితాన్ని అందుకొంటున్న రాష్ట్రప్రభుత్వ చక్కెర వాణిజ్య మరియు ఎగుమతుల శాఖామాత్యులు గౌ॥ శ్రీ పి. సాంబశివరాజు గారు.

Acc no 30502



శ్రీ సాంబశివరాజుగారు 'గిరిజన బంధు-మానవతా మూర్తి'. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలు వెనుకబడిన గిరిజన ప్రాంతాలుగా దీర్ఘకాలం నుండి అలాగే వున్నాయి. ఆ ప్రాంతాల గిరిజనాభివృద్ధికి కంకణం కట్టుకొన్నవారిలో ప్రధములు శ్రీ సాంబశివరాజుగారు. వారు గాంధేయవాదులు. రైతు కుటుంబీకులు వ్యవసాయం ప్రధానవృత్తి. అహింసా సిద్ధాంతం ఎడ అనురక్తి కలిగినవారు. మాటలకన్నా మానవసేవలోనే మహోన్నతానందాన్ని పొందే మహామనిషి. గిరిజనాభివృద్ధికి కంకణం కట్టుకొన్న మానవతామూర్తి. అలాంటి వారికి అంకితం కావటం ఈ గ్రంధానికి అందిన మరో అదృష్టం.

ఆగస్టు 15 భారత స్వాతంత్ర్యదినం. ఆగస్టు 17 గిరిజన బంధు శ్రీ పి. సాంబశివరాజుగారి జన్మదినం. ఆగస్టు 17 "ట్రైబల్ లైఫ్" పుస్తకం వెలువడి పదిమంది చేతుల్లోకి వెడుతూనే తనకు తానుగా ప్రేమతో సాంబశివరాజు గారికి అంకితమవుతూ వాత్సల్యంతో వారిచేతుల్లో ఒదుగుతున్న రోజు. ఈరోజు ఈనెల "యోజిత్ బుక్ లింక్స్" చరిత్రలో సువర్ణాధ్యాయంగా లిఖించుకోగల తొలిపుట కాగలదు.

ఈ "ట్రైబల్ లైఫ్" భారతదేశంలోని ఆదిమజాతులు గిరిజనుల గురించి మాత్రమేగాక విశ్వమానవ పరిణామ క్రమాన్ని వేర్వేరు జాతుల పుట్టుక, ఏర్పాట్లు, ఆచారవ్యవహారాలు, విపులంగా సశాస్త్రీయంగా మనముందుంచుతూ "విపులాచ పృధ్వీ" అన్న మాటను మరొకసారి మనకు వివరిస్తుంది.

ముద్రణ, సంకలనం, చక్కగా ఉన్నాయి. అందరూ ఆసక్తితో చదువదగిన చక్కటి గ్రంధం. ఈ గ్రంధానికి తొలి అక్షింతలు వేసే పౌరోహిత్యం నాకు సమకూరటంవల్ల కలిగిన ఆనందంతో "యోజిత్ బుక్ లింక్స్" వారి తొలి ప్రచురణ "ట్రైబల్ లైఫ్" కు నేనందిస్తున్న ముందు మాటలో ముందు మాటగా "శతమానం భవతి" అని ఆశీర్వదిస్తున్నాను. వివరణ కంటే గ్రంధంలో విపులీకరణ మిమ్ము ఎక్కువగా ఆకట్టుకొంటుంది.

— వడ్డెంపూడి హనుమంతరావు

అధ్యక్షులు

ది రైటర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్.

గుంటూరు


6-8-94

# అంకితం

రాష్ట్ర చక్కెర, వాణిజ్య, మరియు ఎగుమతుల శాఖామాత్యులు

గిరిజనబంధు - మానవతామూర్తి

**గౌ॥ శ్రీ పి. సాంబశివరాజుగారికి ...**



గిరిజనబందు, స్నేహమూర్తీ,

మీ జీవితాన్ని ప్రజాసేవలో గడుపుతూ, అట్టడుగు వర్గాలకు ఆత్మీయుడిగా, ఆశాజ్యోతిగా వున్నారు. మీ హృదయం నవనీతం, నేటి తరానికి మీరు ఆప్తులు, ప్రజలకు సన్నిహితులుగా, సహచరులకు ఆదర్శమూర్తిగా, సచివులుగా వున్న మీకు "ట్రైబల్ లైఫ్" గ్రంధాన్ని మీకు నిండుమనస్సుతో అంకితం చేస్తున్నాను.

అందుకోండి........ ఇది నా కానుక

— భూక్యా చినవెంకటేశ్వర్లు

రాష్ట్ర చక్కెర, వాణిజ్య మరియు ఎగుమతుల శాఖామాత్యులు గౌ॥ శ్రీ పి. సాంబశివరాజుగారి విశిష్ట వ్యక్తిత్వం :-

వీరు 1933 ఆగస్టు 17న విజయనగరం జిల్లా 'మొయిడా' గ్రామంలో శ్రీ పెనుమత్స బంగార్రాజు అచ్యుతాయమ్మ దంపతులకు శ్రీ సాంబశివరాజు జన్మించారు. వ్యవసాయ కుటుంబం. సాంబశివరాజుగారు చిన్నప్పటినుంచీ వ్యవసాయం పట్ల అమితాసక్తి కనపరిచేవారు.

చదువు సంధ్యలు పూర్తిఅయిన తదుపరి ప్రజాసేవలో తన జీవితాన్ని అంకితం చేసుకున్నారు. గాంధేయవాదిగా దేశంపట్ల, సమాజంపట్ల మమతాను రాగాలను పెంచుకున్నారు. అహింసా సిద్ధాంతాన్ని ఆచరణలో పాటించిన అమృతమూర్తి.

ఉత్తరాంధ్రలో విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం వెనుకబడిన గిరిజన ప్రాంతాలుగా అనాదినుండి, నేటిదాకా అలాగే వున్నాయి ఈ ప్రాంతాల గిరిజనాభి వృద్ధికి కంకణం కట్టుకున్నవారిలో ప్రప్రథముడు శ్రీ పెనుమత్స సాంబశివరాజు గారు.

గిరిజనులయెడ ప్రేమానురాగాలేగాక వారిని మనుషులుగా తీర్చిదిద్దడంలో ఆయన పడినశ్రమ వర్ణనాతీతం. అరవై సంవత్సరాల జీవితకాలంలో ఆయన అధిష్ఠించిన పదవులు ఎన్నెన్నో.... ముఖ్యంగా విజయనగరం జిల్లాలో సవర, జాతాపు, కొండకాపు, కోయ తదితర గిరిజనతెగల సంక్షేమానికి శ్రీరాజుగారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, విజయవంతంగా నిర్వహించారు.

తమకోసం యింత శ్రమిస్తున్న శ్రీ సాంబశివరాజుగారంటే ఆయా ప్రాంత గిరిజనులకెంతో ప్రేమాభిమానాలు.

"అందుకే ఈ పుస్తకం ఆయనకు అంకితం"

# నామాట

ట్రైబల్ లైఫ్ గ్రంథం మీచేతుల్లోవుంది. ఆదివాసీలు, గిరిజనులు, సంచార జాతులు, వాటి పుట్టు పూర్వోత్తరాలపై సమగ్ర గ్రంథం లేకపోవడం నాకు లోటుగా తోచింది. ఆదిమ, గిరిజన తెగలను గురించిన పత్రికలు, సంఘాలు వాటి సంక్షేమానికి కొంతవరకు కృషిచేస్తున్నాయి. 'గిరిజన స్రవంతి' పేరిట ఒక మాసపత్రిక నా సంపాదకత్వంలో వెలువడుతూ, గిరిజన జాతుల సమాచారాన్ని, వాటి విశేషాలను నెలనెలా కొంతమేరకు పాఠకులకు అందిస్తున్నాం.

అయినప్పటికీ తెలుగు సాహిత్యంలో ఆటవిక, గిరిజనుల పూర్వావరాలపై వివరంగా ఒక గ్రంథం ప్రచురించాలనే నా ఆశయం యింకా బలంగా నామస్తిష్కంలో ప్రవేశ్యానుతూనేవుంది. అందుకు యీ గ్రంథ రచనకు వుపక్రమించి, మిత్రులు, రచయిత రాయల వెంకటేశ్వరరావుగారిని సంప్రదించాను. ఆటవిక తెగలు, ప్రాచీన మానవ సమాజం, ఆదిమానవుల జీవనవిధానం, చారిత్రక పరిణామ క్రమాలపై కొంతనోట్సు తయారుచేసి యివ్వవలసిందిగా కోరాను. అడిగినతోడనే 'రాయల' గారు శ్రమతీసుకొని, ఎన్నో గ్రంథాలను పరిశోధించి, ఆటవిక, గిరిజన తెగలకు సంబంధించిన వివరములు, పూర్వాపరాలు, ప్రాచీన, చారిత్రక కాలంనాటి అంశాలు, ఇతివృత్తాలను సేకరించి నాకు అందజేసారు. అందుకు రాయల వెంకటేశ్వరరావుగారికి ఈ సందర్భంలో నా అభినందన్ని తెలియపర్చవలసివుంది.

ఎంతోకాలం శ్రమించి, ఎంతో విషయసేకరణ, "ట్రైబల్ లైఫ్" గ్రంథం వెలువరించి, మీముందుకు తెచ్చాను. పాఠకులకు ఈ గ్రంథం విజ్ఞానదాయకంగానూ వుండగలదని దృఢంగా విశ్వశిస్తున్నాను నాచిరకాలవాంఛ నెరవేరినట్లు భావిస్తున్నాను. పాఠకులు యీ గ్రంథాన్ని ఆమూలాగ్రం చదివి, తమ అభిప్రాయాలు తెలియజేస్తే సంతోషిస్తాను.

మరొక విషయాన్ని యిక్కడ ప్రస్తావించడం అవసరమనుకుంటున్నాను. పూజా పబ్లికేషన్స్ పేరిట నాసంపాదకత్వంలో గ్రంథములు ప్రచురింపబడినవి. మరొక నూతన 'యోజిత్ బుక్ లింక్స్' ప్రచురణ సంస్థను స్థాపించాము. "ట్రైబల్ లైఫ్" గ్రంథం 'యోజిత్ బుక్ లింక్స్' తొలి కానుక.

అందుకోండి. చదవండి. ట్రైబల్ లైఫ్ గ్రంథంపై మీ అభిప్రాయాలను తెలియపర్చండి.

మీ

— భూక్యా చినవెంకటేశ్వర్లు

రచయిత

# ప్రస్తావన

రాయల వెంకటేశ్వరరావు
ఎడిటర్ : బుద్ధవిహార్

పదివేల సంవత్సరాల్కితం మానవులందరూ ఆటవికులే. గిరిజనులే! అడవుల్లో, కొండల్లో సంచార జీవితం గడిపేవారు. వేట ప్రధానవృత్తి. కులాలు మతాలు, వర్గాలు, వర్ణాలు మానవులమధ్య వుండేవికావు. అందరూ సమానమే. అందరిమధ్యా సామరస్యత, సమైక్యత నెలకొని వుండేది. జీవనపోరాటం [ఎగ్జిస్టెన్షియాలిజం] అందర్నీ ఒకటిగా వుంచింది. మనుగడ అన్నిటికంటే ముఖ్యంగదా! LIVE AND LET ME LIVE బ్రతకాలి, బ్రతకనివ్వాలి అనే సూత్రం అన్నిటికంటె ముఖ్యమైనది.

ఆదిమతెగలు, గిరిజన జాతులమధ్య నెలకొనివున్న సమరస భావానికి యిదే ప్రాతిపదిక అయింది. తదుపరి చారిత్రక పరిణామక్రమంలో ఎన్నో సంఘటనలు, దశలు మానవుని జీవనక్రమంలో చోటుచేసుకున్నాయి.

ఆదిమతెగగా 'మనిషి' జీవించిన నాటి పరిస్థితి వసుధైక కుటుంబం. మానవులంతా ఒకే కుటుంబం. ప్రతి ఒక్కరూ అందులో సభ్యులు. ఆడా, మగా వ్యత్యాసాలు లేవు. పేద, ధనిక వ్యత్యాసం ఉండేదికాదు. ఆనాటి తెగల సమాజంలో స్త్రీకి సమున్నతమైన స్థానం వుండేది. జన్మనిచ్చేది 'స్త్రీ' గనుక మాతృమూర్తిగా స్త్రీ అత్యంత గౌరవభావాన్ని పొందింది. సంతానాన్ని కని పెంచడమే గాదు, సంతానానికి మూలకందమైన 'మాతృస్వామిక' వ్యవస్థకు స్త్రీ ఆలంబన అయింది.

దొరికినదాన్ని అందరూ పంచుకతినేవారు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ, మరొకరికి లేదు. అనేతేడా వుండేదికాదు. పిల్లలు, వృద్ధులకు ఆహారం, విశ్రాంతి సౌకర్యాల విషయంలో ఎక్కువ ప్రాధాన్యత చూపబడేది

వర్గవైషమ్యాలు లేవు. వర్ణదురహంకారాలు, అసలే లేవు. అదీ మానవుని జీవనానికి సరియైన, వాస్తవపూరితమైన సమాజం అంటే. కాకపోతే జీవన పరిస్థితులు ఎప్పుడూ సమస్యాత్మకంగా వుండేవి. బుద్ధివికాసం నాగరికత, శాస్త్రీయ దృక్పథం అంతగాలేని ప్రాథమిక, ప్రాచీన సమాజం అది.

నేటి పరిస్థితివేరు. శాస్త్రీయదృష్టి పెరిగింది. నాగరికత వికసించింది. వ్యవసాయం తదితరరంగాల్లో బాగా అభివృద్ధి జరిగింది. ఉత్పత్తులు పెరిగాయి. మనిషి జీవనం అన్నివిధాలా బాగా మెరుగైంది. చంద్రమండలంలోకి సైతం మనిషి కాలుపెట్టిన శాస్త్రీయాభివృద్ధి జరిగినమాట నిజం.

ప్రాచీన, ఆదిమతెగల సమాజానికి తిండి, మనుగడ ఒక సమస్యగా వుండేది. నేటి ఆధునిక సమాజంలో అన్నిటికంటే ముఖ్యమైన కొరత మానవత, సమానత, మనిషిపట్ల, సాటిమనిషి చూపవలసిన ప్రేమ, సామరస్యం కొరత ఏర్పడివుంది. ఈరెంటి సమాజాల్లోవున్న మౌళికమైన తేడాయిది.

"ట్రైబల్ లైఫ్" గ్రంథం ఈతేడాను పోగొట్టి అలనాటి సామరస్యం, సమానత, నేటి ఆధునిక సమాజానికి గుర్తుచేసి, నెలకొనేందుకు దోహదం చేస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చును. అందుకే ట్రైబల్ లైఫ్ గ్రంధ ప్రచురణను గురించి, దాని రచనను గురించి భూక్యా చినవెంకటేశ్వర్లుగారు నాముందు ప్రస్తావించినప్పుడు, నేనెంతగానో సంతోషించాను.

ఆధునిక సమాజానికీ, ఆదిమ సమాజం తాలూకు కొని మానవతా విలువలు యీనాడు పరిశీలించవలసిన అవసరాన్ని ఈ గ్రంథం గుర్తుచేస్తుంది. కనుక "ట్రైబల్ లైఫ్" ఆధునిక కాలానికి అత్యంత ఆవశ్యకమైనది. కనుక తప్పని సరిగా వెలుగులోకి తీసుకరావాల్సిందిగా శ్రీ భూక్యా వెంకటేశ్వర్లుగారికి సూచించాను.


అంతేగాదు, ఈగ్రంధ రచనకు కావాల్సిన ప్రాచీన సమాజం, ఆదిమానవుల జీవనసరళి పదివేల సంవత్సరాలుగా మానవసమాజంలో చోటు చేసుకొన్న పరిణామాలను గుదిగ్రుచ్చి, విషయసేకరణ గావించి, శ్రీ భూక్యాగారికి అందజేసినందుకు నాకెంతో ఆనందంగా వుంది.

హింస, వైర్షన్యాలు, పరస్పర వైషమ్యాలతో, కులాలతో మతాలతో వర్గ వర్ణ ద్వేషాలతో అట్టుడికిపోతున్న నేటి సమాజానికి ట్రైబల్ గ్రంథం ప్రజలందరి మధ్య నెలకొనవలసిన సోదర సౌభ్రాతృత్వాలను గుర్తుచేస్తూ ఒక దిక్సూచిగా వుండగలదని నా ప్రగాఢ విశ్వాసం.

# 1

# ఆదిమానవుని ఆవిర్భావం

జీవ పరిణామ క్రమాన్ని విశ్లేషించి, సశాస్త్రీయంగా నిరూపించిన వారిలో డార్విన్ మహాశయుడు అగ్రగణ్యుడు. డార్విన్ సిద్ధాంతం ప్రకారం అమీబా నుంచి జీవరాశి పరిణామం చెందుతూ, వానరం (కోతి) ప్రభవించింది. వానరుల నుంచి, నరుడు పరిణితి చెందాడని చెప్పబడింది. అందువల్ల వానరులు మన పూర్వీకులు. జీవరాశుల్లో వచ్చిన పరిణామక్రియ ప్రకృతిపరంగా (నేచురల్ సెలక్షన్) జరిగినట్లు డార్విన్ నిరూపించాడు. ఒక జీవి నుండి వేరొక జీవి పరిణామం చెందడానికి సంపర్కం, శీతోష్ణస్థితి, ఆహారం, కాలక్రమంలో వచ్చిన మార్పులు దోహదం చేసినట్లు డార్విన్ విశ్లేషించాడు. ఈ జీవ పరిణామక్రమం జరగడానికి కోట్లు, లక్షల సంవత్సరాలు పట్టినట్లు ఆయన వివరిస్తూ, చివరగా 'వానరం' ప్రభవించి, వానరం నుంచి ఆదిమానవుడు విడివడినట్లు డార్విన్ తేల్చాడు. వానరానికి,



నరునికి శారీరక లక్షణాల్లో 'వాలం' (తోక) మాత్రమే తేడాను చూపిస్తుంది. ఒరాంగ్‌టాంగ్, గొరిల్లా తరగతికి చెందిన వానర జాతుల్లో వానరాలకుండే తోక లుప్తమైపోయింది. నాలుగుపాదాలు గల జంతుజాతికి చెందిన వానరం జంతు లక్షణాలకు భిన్నంగా ముందు పాదాలను చేతులుగా వుపయోగించడం, నిటారుగా

నిలబడి నడవడం ప్రత్యేక లక్షణంగా రూపొంది తతిమ్మా జంతువులతో వేరు పడింది. అదే ప్రక్రియ జీవ పరిణామక్రమంలో భాగంగా 'తోక' కూడా అంత రించి వానర జాతికి చివరి దశ, మనిషికి పూర్వదశగా ఒరాంగ్‌టాంగ్ రూపొంది, ఆదిమానవుని అవతరణకు దారితీసింది. ఇది జీవపరిణామక్రమం.

డార్విన్ సిద్ధాంతం భారతీయుల ప్రాచీన సాహిత్యంలోని దశావతారవర్ణన పోలివుంది. చేప, తాబేలు, వరహం, నరసింహం అవతార క్రమంలో ప్రధాన పాత్ర వహిస్తూ, డార్విన్ జీవపరిణామ క్రమాన్ని గుర్తుకు తెస్తున్నది.

మానవ పరిణామక్రమాన్ని యిక్కడ చర్చించడంకాదు, కానీ ప్రాచీన కాలంలోని ఆటవిక మానవ తెగల జీవన విధానం జంతు లక్షణాలతో అవినాభావ సంబంధం కలిగి వుండడం మనం గమనించాలి. ఇక్కడి నుంచే మనిషి కథ ప్రారంభం అవుతుంది........

## ఆటవిక తెగలు

### క్రీ.పూ. పదివేల సంవత్సరాలనాటి మానవ తెగలు :

కొండల్ని, అడవుల్ని ఆశ్రయించుకొని జీవించే ఆదిమ తెగలు మానవ సంతతి పూర్వీకులని ప్రాచీన చరిత్ర తెలియపరుస్తోంది. ఆదివాసులు, సంచార జాతులు, గిరిజన తెగలన్నీ ఒకే సమానార్థకంగా వ్యవహరింపబడుతున్నాయి.

పదివేల సంవత్సరాల క్రితం నుండి మానవజాతి చరిత్రను పరిశీలిస్తే మానవులంతా ఏక కుటుంబీకులని తెలుస్తోంది. అప్పట్లో ఒక ప్రాంతాన్నుండి, మరొక ప్రాంతానికి ఆహారాన్ని వెతుక్కుంటూ, వలసలుపోతూ మానవతెగలు సంచరిస్తూ వుండేవి. స్థిరనివాసంలేదు. దట్టమైన అడవులు, కొండలు, నదీనదాలు, క్రూరమృగాలు, పశు, పక్షిసంతతి మధ్య ఒక భాగంగా ఆదిమానవులు జీవిస్తూ వుండేవారు. కులాలు, మతాలు, వర్ణాలు, వర్గాలు, పేదలు, సంపన్నులు, పాలితులు, పాలకులంటూ తరతమ భేదాలేవీ మానవసంతతి మధ్య విభజన వుండేది కాదు అంతా ఒకే తెగ. మానవతెగ.

చరిత్రకందని కాలంలో ఆదిమానవులు జంతువులను వేటాడుతూ పండ్లు కాయలు తింటూ, నదులవెంట, కొండకోనల్లో తిరుగుతూ జీవనంసాగిస్తూ గుంపులు గుంపులుగా సంచరిస్తూ వుండేవారు. రాత్రివేళల్లో పెద్దపెద్ద చెట్ల తొర్రలు, కొండ గుహల్లో తలదాచుకొనేవారు.

తొలి దశలో నిప్పుచేయడం తెలీదు. పచ్చిమాంసం తినేవారు. రాళ్ళకు పదునుబెట్టి, ఆయుధాలుగా వాడేవారు. వావి వరుసలు వుండేవికావు. సర్వజంతు లక్షణాలైన ఆహార, నిద్రా, మైదునాలను జంతువుల మాదిరిగానే ఆదిమానవులు పాటించేవారు.

మలిదశలో నిప్పుచేయడం, రాతి పనిముట్లు వాడడం నేర్చుకున్నారు, చెట్ల కొమ్మలతో ఇళ్ళు కట్టుకోవడం, వెదురుబొంగులతో నీరు తెచ్చుకోవడం, ఆకులతో వళ్ళు కప్పుకోవడం నేర్చుకున్నారు. కొన్ని లక్షల, వేల సంవత్సరాల సంచార జీవితంలో, ప్రకృతి నేర్పిన అనుభవాలద్వారా ఆదిమానవుల జీవనంలో మార్పులు సంతరించుకొన్నాయి.

స్థిరజీవనం ఏర్పడింది. వ్యవసాయం అలవాటయింది. పశువులను మచ్చిక చేసుకొని, తమ జీవనానికి అనుకూలంగా ఉపయోగించుకోవడం ఆదిమానవులు నేర్చుకున్నారు. కారడవులలో కార్చిచ్చు చెలరేగినప్పుడు ఆ మంటల్లోపడి చని పోయిన జంతువుల మాంసం, పచ్చి మాంసంకంటే రుచిగా వుండడం గమనించి, ఆదిమానవులు జంతువులను చంపి, ఉడకబెట్టి తినసాగారు. చెట్లనుండి రాలిపడిన గింజలు, పండ్లు తిరిగి మొలకెత్తడం గమనించి, పంటలు పండించడం నేర్చు కున్నారు. ఈ పరిణామక్రమం జరగడానికి కొన్నివేల సంవత్సరాలు పట్టింది

## ప్రాచీన మానవతెగలు :

ప్రాచీన కాలంలో ఆదిమ తెగల జీవన విధానం ఒకే రీతిలో కొనసాగింది. వేట ప్రధాన వృత్తిగా వుండేది.

క్రీ.పూ. పదివేల సంవత్సరాలు :

కొండ గుహల్లో నివాసం. రాతి గొడ్డలి ఆయుధం. పచ్చిమాంసం తినే వారు.

మధ్య ఆసియా ప్రాంతం. ఉత్తర కురు. సైబీరియాలలో ఆదిమ తెగల జీవన విధానాన్ని గురించి రాహుల్ సాంకృత్యాయన్ వర్ణించిన దానికి,

కన్ను, ముక్కు తీరు బాహ్య లక్షణా లను బట్టి ఆదిమతెగల్లోని వైవిధ్యాన్ని మానవ పరిశీలనా శాస్త్రజ్ఞులు కొన్ని వర్గాలుగా విశ్లేషించారు.

**కాకేషియన్ జాతి :** చర్మం తెలుపు, ఎరుపు వర్ణం కలిసిన తెలుపు కళ్ళు పల్చని నీలిరంగు నుండి ముదురు గోధుమరంగులో వుంటాయి. తల వెం ట్రుకలు ముదురు గోధుమరంగు.

కాకసాయిడ్ తెగలు ఆసియామైనరు ఇరాన్ పాలస్తీనా, బెలూచిస్తాన్, మధ్య

ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అప్పట్లో నివసిస్తున్న ఆదిమతెగల జీవన విధానానికి పోలికలు వున్నాయి

సుమేరియా, బాబిలోని యాలలో సెమటిక్ జాతి నివసిస్తూ వుండేది ఆస్ట్రేలియాలోని బుష్‌మన్‌లు, క్రోకీ, కుమైట్ తెగలు, అమెరికాలోని రెడ్ ఇండియన్‌లు, కాలిఫోర్నియా ద్వీపకల్పంలోని ఆదిమతెగల జీవన విధానం కూడా ఒకే సరళిలో సాగింది.

దక్షిణ ఫిలిప్పీన్స్‌లోని టాసాడ్ పర్వత తెగలు రాతిపనిముట్లు వాడినట్లు ఆధారాలు దొరికాయి. రెండు పుల్లల్ని రాపాడించి నిప్పుచేయడం అలవాటుగా వుండేది.

క్రీ. పూ. 10000 సంవత్సరాల కాలాన్ని పాతరాతియుగం అని పిలువబడింది ప్రపంచంలోని ఏ ప్రాంతపు ఆదిమ తెగల్ని పరిశీలించినా అప్పట్లో అన్ని తెగల జీవనం ఒకే పద్ధతిలో సాగినట్లు ఆధారాలు దొరికాయి. ఆది మానవులు కొండగుహల్లో, చెట్లతొర్రల్లో నగ్నంగా సంచరించేవారు. నదీతీరాల వెంట గుంపులుగా వుంటూ జంతువులను వేటాడి, పచ్చిమాంసం తిని జీవించేవారు.

ధరా సముద్రం చుట్టూ రాగల ప్రాంతాల్లో నివసించాయి.

**మంగోలాయిడ్ జాతి :** చర్మం పసుపువన్నె నుండి పసుపు గోధుమ రంగు కలిసినట్లు వుంటుంది శిరోజాలు గోధుమ వన్నెనుండి నలుపువరకు వుండేవి. చట్టిముక్కు, సోగకళ్ళు. యీ తెగలు ఆసియాదేశాలు, ఉత్తర, దక్షిణ అమెరికాలో కొన్ని ప్రాంతాలు పసిఫిక్ సముద్ర ప్రాంతంలో నివసించేవి

**నీగ్రో జాతి :** చర్మం నలుపు. కళ్ల గోధుమరంగు నుండి నలుపు యీ తెగలు సహారా ఎడారి, ఇండోనేషియాలోని పిగ్మీలు. న్యూగినీ, మెలనీనియా హిందూ మహాసముద్ర ప్రాంతాలలో నివసించేవి.

**ఆస్ట్రిలాయిడ్ జాతి :** ఆస్ట్రేలియాలోని ఆదివాసులు, దక్షిణ భారతదేశంలోని ద్రావిడులు యీ తెగలకు చెంది వున్నాయి. నీగ్రోయిడ్ ఆస్ట్రిలాయిడ్ జాతులకు దగ్గరి సంబంధాలువున్నాయి

ఆదిమ తెగల జీవన విధానంలో పోలికలు, దగ్గర సంబంధాలు పరిశీలిస్తే, అప్పట్లో మానవ తెగల జీవనం ఒకే తీరులో సాగినట్లు తెలుస్తోంది.

ఆదిమ తెగల్ని గురించి సరియైన అవగాహన వున్నప్పుడే, ప్రపంచ చరిత్రను సరియైన కోణంలో విశ్లేషించి, తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ క్రమంలోనే మానవజాతి ప్రాచీనత, పుట్టుపూర్వోత్తరాలు తెలుస్తాయి. ఇందుకు హేతు దృష్టి, చారిత్రక పరిశీలన అవసరం.

ఆదిమానవుని మనుగడ, జీవన సరళి, చారిత్రక పరిణామక్రమంలో తొలి మెట్టు. ఏ దేశ చరిత్ర అయినా ఆదిమతెగల దగ్గరినుండే ప్రారంభమవుతోంది. క్రీస్తుకు పూర్వం పదివేల సంవత్సరాల వరకు ప్రపంచ చరిత్ర అంతా ఒకే చరిత్రగా కొనసాగింది.

అప్పట్లో ప్రపంచంలోని ఏ మారుమూల ప్రాంతాన్ని పరిశీలించినా ఆదిమ తెగల చరిత్రే మనకు సాక్షాత్కరిస్తుంది. దీనినిబట్టి మనకు అర్థమవుతున్నదేమంటే మానవజాతికి ఆదిమతెగలు పూర్వీకులని చెప్పవలసి వుంది

మనం ఆదిమతెగల వారసులం! అంటే ఆదిమతెగలను గురించి తెలుసుకోవడం అంటే, మన తాత, ముత్తాతల, తాత తండ్రులను గురించి తెలుసుకోవడమేనని అర్థం అవుతున్నది.

మానవజాతి పూర్వీకులైన ఆదిమతెగలు ఆయా దేశాల్లో అనేక పేర్లతో పిలువబడుతున్నాయి. ఎక్కడ ఏ పేర్లతో పిలువబడుతున్నప్పటికీ, ఆదిమతెగల జీవన విధానం, మనుగడ, ఆలోచనలు, అలవాట్లల్లో పోలికలు, సారూప్యత నెలకొని వుంటుంది. ఆదిమతెగల వ్యవస్థను మాతృస్వామిక వ్యవస్థ పేరిట పేర్కొనవచ్చును.

**ఆదివాసులు**

**సంచార తెగలు**

**గిరిజనులు**

పై మూడు పేర్లు సమానార్థకంగా వ్యవహరింపబడుతున్నాయి చారిత్రక పరిణామక్రమంలో అంతర్భాగంగా కొనసాగుతూ, పై మూడుపేర్లు ఒకే అర్థంలో వ్యవహరింపబడుతున్నప్పటికీ, కాలంతోపాటు కొంత వైవిధ్యం చోటుచేసుకున్నది. ఇది ఒక దశనుండి మరొక దశకు వచ్చిన పరిణామక్రమం మాత్రమే.

'విపులాచపృథ్వీ' అని ఋగ్వేదంలో చెప్పబడింది. విశాలమైన యీ ప్రపంచంలో వైవిధ్యం లేకపోవడమేమిటి? అలా లేకపోతేనే ఆశ్చర్యపడవలసి వుంటుంది.

ప్రకృతిలో వైవిధ్యంతోపాటు, వైరుధ్యంకూడా నిబిడీకృతమైవుంది. దీనినే

'గతిరర్క్రం' అని అంటారు. దీని ప్రకారం మాతృస్వామిక వ్యవస్థ తదనంతరం ప్రపంచవ్యాప్తంగా సామాజిక రంగంలో అనేక వ్యవస్థలు పరిణామం చెందాయి.

అయితే యింత మార్పు జరిగాక కూడా, మాతృస్వామిక వ్యవస్థ అవశేషాలుగా వున్న మానవతెగలు నేటికీ నిలిచివున్నాయి. యివే ఆదిమతెగలుగా నేటికీ పిలువబడుతున్నాయి. అందువల్లే యీ ఆదిమతెగల్ని మానవజాతి పూర్వీకులని చెప్పడం జరిగింది. యిదే ఆదిమతెగల విశిష్టత కూడా !

గతంలోంచి వర్తమానం పుడుతుంది. భవిష్యత్తుకూడా వర్తమానంలోంచే ఎదుగుతూ వుంటుంది. అందువల్ల గతకాలపు అవశేషాలు చరిత్రలో మిగిలిపోతూనే వుంటాయి.

ఆఫ్రికా కలహారి ఎడారిలోని బుష్‌మన్‌లు, దక్షిణ ఫిలిప్పీన్స్‌లోని టాసాడ్‌లు, ఆస్ట్రేలియా ఆస్ట్రలాయిడ్స్, హంగేరీలోని జిప్సీలు, అమెరికాలోని రెడ్ ఇండియన్లు, శ్రీలంకలోని వెద్దాలు, ఇండోనేషియాలోని పిగ్మీలు, అండమాన్ నికోబార్ దీవుల్లోని ఓల్చాలు మన పూర్వీకులే.

వేదకాలానికి ముందు ప్రాచీన భరతఖండంలో చరిత్రకు మూలకారకులైన ద్రావిడులు, నాగులు, కిరాతులు, నిషాదులు, పణులు, శబరులు, బోయలు, ముండారీలు, సంతాలులు, గోండులు ఆధునిక భారతీయ సంతతి పూర్వీకులుగా చరిత్రకారులు తెలియచెబుతున్నారు. చారిత్రక పరిణామక్రమంలో అనేక సంఘటనలు దొర్లిపోయాయి.

కన్ను, ముక్కుతీరు, రంగు, బాహ్య లక్షణాల ననుసరించి మానవతెగల మధ్యగల వైవిధ్యాన్ని మానవశాస్త్రజ్ఞులు విశ్లేషించారు యివి పుట్టుకతో మానవ తెగలకు సంక్రమించిన ప్రకృతి లక్షణాలు. అయితే యీ లక్షణాలే మానవతెగల మధ్య విభజనకు, అంతరాలకు దారితీసింది. మానవ కల్పితమైన వర్ణ విభజనకూ, తేడాలకూ కారణమయ్యాయి తదుపరికాలాల్లో వర్ణవ్యవస్థకు దారితీసింది.

భారతదేశంలోని ఆదిమతెగలు ఆస్ట్రలాయిడ్ జాతికి చెందినట్లు చెప్పబడింది. నీగ్రోటిస్, ఆస్ట్రలాయిడ్ జాతులకు దగ్గర సంబంధం వుంది. ఆస్ట్రలాయిడ్స్, ద్రావిడ జాతులు.

ఆర్యులు సింధు నదీతీరాలలో ప్రథమంగా వీరిని చూసినప్పుడు ఆదిమ

తెగల్ని దస్యులు, నిషాదులని వ్యవహరించారు. దస్యులకు పర్యాయపదంగా అసురులని కూడా సంబోధించారు. యీ ద్రావిడ తెగలమధ్య ఆచార్య వ్యవహారాల్లో, జీవన విధానంలో ఒకే పోలికలు కనిపిస్తాయి.

ఆర్య-అనార్య తెగలమధ్య యుద్ధాలు, సంబంధ బాంధవ్యాలు ఏర్పడక పూర్వం కొండలోయల్లో కిరాతులు నివసిస్తూ వుండేవారు. హిమాచలప్రదేశ్, కాశ్మీరు, ఉత్తరఖండ, నేపాల్ ప్రాంతాల్లో కిరాత తెగ వ్యాపించి వుండేది. కులు, కాంగ్రా లోయల్లో, అసురులు వుండేవారు. వింధ్య, దండకారణ్య ప్రాంతాల్లోని అరణ్యాలలో ముండాలు, నిషాదులు, గోండులు, సవరలు, భిల్లులు తదితర ఆదివాసీ తెగలు సంచరించేవి. నదీతీరాల్లో, వ్యావసాయిక ప్రాంతాల్లో ద్రావిడులు, నాగులు, ఫణులు నివసిస్తూ వ్యాపారం, గ్రామ జీవితం, వ్యవసాయం కొనసాగిస్తూ వుండేవారు.

ఆదివాసులకు వేట ప్రధాన వృత్తిగా వుండేది. కొండ దేవతలు, వృక్షాల్ని పూజించేవారు. జాతరలు, నరబలులు, నిత్యకృత్యంగా వుండేవి. వీరు నివసించే పర్వత, అరణ్య ప్రాంతాల పరిధిలో వీరే సర్వాధికారాన్ని చెలాయిస్తూ వుండేవారు. ఒక తెగ పరిధిలో తెగనాయకునిదే తుది నిర్ణయంగా వుంటుంది.

**మాతృస్వామిక వ్యవస్థ :**

క్రీ.పూ. 10000–5000

క్రీస్తుపూర్వం పదివేల సంవత్సరాల నాటి సామాజిక పరిస్థితిని పరిశీలిస్తే మానవ తెగల మధ్య విభజన వుండేదికాదు. భారతదేశంలో అప్పట్లో నివసిస్తున్న కిన్నెర, నిషాద, శబర, నాగ, యక్ష తెగలు దేశంలో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ వుండేవి. సామాజిక, మానవశాస్త్ర నిపుణులు వీరిని ఆదిమవాసులని వ్యవహరించారు.

ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాల్లో నివసించే మానవ తెగలన్నీ జీవన విధానంలో ఆదివాసులనే చెప్పవలసి వుంది. స్థిరనివాసం లేని కాలమది. ప్రకృతి పట్ల సరియైన అవగాహనలేదు. తమచుట్టూ సంచరించే జంతు, పశుపక్షి సంతతికి మల్లేనే, ఆదిమానవులు జీవిస్తూ వచ్చారు.

కాలక్రమేణా ఆదిమవాసుల జీవనంలో మార్పులు వచ్చాయి.

క్రీస్తుకు పూర్వం అయిదువేల సంవత్సరాల నాటికి స్థిర నివాసం ఏర్పడింది. వ్యవసాయం అమలులోకి వచ్చింది. అప్పటిదాకా ఆదిమవాసుల జీవన విధానంతో మాతృస్వామిక వ్యవస్థ సాగుతూ వుండేది.

ఆదిమవాసులు గుంపులు గుంపులుగా అడవుల్లో, పర్వత ప్రాంతాల్లో నివసించేప్పుడు వావివరుసలుండేవి కావు. ఒక గుంపులోని ఆడవాళ్ళందరూ, ఆ గుంపులోని మగవాళ్ళందరితో సంగమం వుండేది తల్లి కుమారునితో, తండ్రి కూతురితో, అన్న చెల్లెలితో శారీరక సంపర్కం కొనసాగేది. పుట్టిన బిడ్డకు తల్లి మాత్రమే గుర్తుండేది. తల్లి మాత్రమే బిడ్డ సంరక్షణ బాధ్యత వహించేది. అప్పటి తెగలలో స్త్రీ సర్వాధికారిగా వుండేది. తండ్రెవరో తెలీని వేళలో సంతతికి తల్లి మాత్రమే అన్ని విషయాల్లో ఏడుగడగా ఉండేది. అందువల్ల స్త్రీకి తెగలో గౌరవ భావం నెలకొని ఉండేది. వేటాడితెచ్చిన జంతుమాంసం తెగలోని వారికి పంపిణీ చేయడం, పసిపిల్లలకు ఆహారాన్ని తినిపించడం, వాతావరణ పరిస్థితులనుంచి బిడ్డను కాపాడడం, యుక్తవయస్సు వచ్చిందాకా పిల్లల్ని పెంచి పెద్దచేయడం తల్లి మాత్రమే చేసేది. కనుక గుంపులోని వారందరికీ తల్లి ముఖ్యమైన దానిగా పరిగణించబడేది.

క్రీస్తుకు పూర్వం అయిదువేల సంవత్సరాల వరకు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సమాజంలోనూ, తెగలోనూ స్త్రీ మాత్రమే ప్రధాన పాత్రవహిస్తూ, గణాధిపత్యం వహిస్తూ వుండేది ఈ వ్యవస్థను మాతృస్వామిక వ్యవస్థగా పిలువబడడం జరిగింది: ప్రపంచ వ్యాప్తంగా యీ వ్యవస్థ ఒక దశవరకు అమలులో వుంటూ వచ్చింది.

తరువాత కొంత కాలానికి ఒక తెగలోని స్త్రీ పురుషుల మధ్య సంగమం నిషేధింపబడింది. ఒక తెగ మరొక తెగతో మాత్రమే శారీరక సంబంధాలు జరిగేటట్లు నిర్ణయించబడినవి.

మాతృస్వామిక వ్యవస్థలో స్త్రీకి గౌరవస్థానం ఏర్పడినందున స్త్రీ సర్వాధికారాలను కలిగివుంది. గర్భం ధరించడం, బిడ్డను కనడం అద్భుతంగా అప్పట్లో భావించేవారు ప్రకృతిపరమైన యీ చర్య స్త్రీకి గౌరవాన్ని తెచ్చిపెట్టింది. వావివరుసలు లేనిరోజుల్లో తల్లి మాత్రమే తెలిసి, బిడ్డకు తండ్రెవరో తెలియనందున అప్పటి సంతతికి తల్లి పూజనీయురాలుగా భావించబడింది.

అప్పట్లో ప్రకృతిని కూడా స్త్రీ మూర్తిగా భావింప్లేవారు. చెట్టు, కొండవంటి క్షేమకు ఆశ్రయం కల్పించే వాటిని కూడా స్త్రీ మూర్తిగా భావించి, వాటి పట్ల ఆరాధనాభావం ఏర్పడింది. అందువల్ల మానవ సమాజంలో తొలిసారిగా స్త్రీ దేవతలు వెలిసి, పూజలందుకోవడం జరిగింది. అడవి తల్లివంటిది. కనుక ఆడది ఒక దేవత. కొండ ఒక దేవత. వృక్షం మరొక దేవత. ఆ విధంగా తల్లిపట్ల చూపించే ఆరాధనా భావమే ప్రకృతి శక్తులకు కూడా అన్వయించి, 'మాతృ దేవత'లు ఏర్పడడం జరిగింది.

## పితృస్వామిక వ్యవస్థ :

క్రీ. పూ. అయిదువేల సంవత్సరాల నాటికి స్థిరజీవనం ఏర్పడింది. వ్యవసాయం అమల్లోకి వచ్చింది. భూమి, పశుసంతతి, ధాన్యం తదితర ఆస్తి ఏర్పడిన తరువాత ఆస్తిమీద పెత్తనం పురుషుడికి సంక్రమించింది. పిల్లలను కనడం, పెంచడం, గృహకృత్యాలు నెరవేర్చడం స్త్రీల కర్తవ్యాలలోకి వచ్చింది ఈ దశ పితృస్వామిక వ్యవస్థగా రూపొందింది. క్రమక్రమంగా సమాజంలో విజ్ఞానం పెరుగుతూ, గ్రామాలు పట్టణాలుగా విస్తరించాయి. క్రీ. పూ. 3000 నాటి సింధు నాగరికత యీ నిజాన్ని తెలియజెబుతోంది, సుమేరియా, బాబిలోని యా ప్రాంతాల యిలాంటి నాగరికత వికసించింది. భారతదేశంలోని సింధు నాగరికతకూ, సుమేరియా, మెసపొటేమియా నాగరికతకూ దగ్గరి సంబంధాలు పోలికలు వున్నాయి. దీనిని ద్రావిడ నాగరికతగా చెప్పడం జరిగింది. స్థిరజీవనంలో ద్రావిడులు, నాగులు, యక్షులు ముందంజవేసి, పితృస్వామిక వ్యవస్థలో గొప్ప నాగరికతను, సామాజికాభివృద్ధిని సాధించడం జరిగింది.

పితృస్వామిక వ్యవస్థలో పట్టణాలు, నగరాలు వెలిసాయి. వ్యాపార వాణిజ్యాలు పెంపొందాయి, గ్రామ, నగర పరిపాలన ఆరంభమైంది. వృత్తులు విభజింపబడినవి. ఆర్యులు సింధు నదీ తీరాల్లో ప్రవేశించేనాటికి, అక్కడ ప్రజల జీవనం, నాగరికత వైభవోపేతంగా వికసించివుంది. వ్యాపారం, వాణిజ్యం, వ్యవసాయం ప్రజల జీవన విధానంలో నూతన మార్పుల్ని, విలువల్ని సంతరించి పెట్టాయి. గ్రామ జీవితం స్థానే నగరజీవితం వ్యాపించింది.

**భారతదేశంలో ప్రాచీన కాలంనాటి ఆటవిక తెగలు: ఆదివాసులు**

| | |
|---|---|
| క్రీ. పూ. 10000 మాతృస్వామిక వ్యవస్థ, క్రీ. పూ. 6000 | కిన్నెర, కిరాత, నిషాద, శబర, చెంచు, బోయ, ద్రావిడ, యక్ష, నాగ, ఫణి, మాతిబ, ముండారీ |
| **ఆర్యుల రాక** : తొలుత ఆర్యులు కూడా పశుపాలకులే. ఆటవిక, సంచార జాతీ క్రీ. పూ. 3000 | సింధు నాగరికత. హరప్పా, మొహం జదారో నగరాలు, రాజ్యపాలన |
| ఆర్య–అనార్య తెగల మధ్య యుద్ధాలు ఆర్య తెగల్లో పరస్పర యుద్ధాలు, పితృస్వామిక వ్యవస్థ వర్ణ వ్యవస్థ. | దివోదాసుకుమారుడు సుదాసు శంబర యుద్ధం ఆర్యులతో ద్రావిడ, యక్ష, నాగతెగలు సంపర్కం, సమన్వయం, చాతుర్వర్ణం. |

**ముఖ్యమైన అంశం :**

వర్ణవ్యవస్థలో ఆటవిక తేగలు మిశ్రమం కాలేదు. ఆర్యుల నెదిరించి, కొండల్లో, అరణ్యాల్లో నివాసం ఏర్పాటు తమ ప్రత్యేకమైన ఆచార, సాంప్రదాయాలను కలిగి వుండటం.

**కొన్ని ఘటనలు ;**

1) సుదాసు, శంబరయుద్ధం, 2) రామాయణ కాలంలో బోయ వాల్మీకి, గుహుడు, శబరి 3) మహా భారత కాలంనాటికి భారతదేశం అంతా ఒకే పరిధిలోకి రావటం: యీ దశలో కూడా ఆదివాసుల ప్రత్యేకత : 1) హిడింబ 2) ఏకలవ్యుడు.

| | |
|---|---|
| 4) బౌద్ధకాలం : క్రీ. పూ. 500 క్రి. శ. 500 | బ్రాహ్మణ వ్యవస్థ, వర్ణవ్యవస్థ, బ్రాహ్మణ మతంలో తిరుగుబాటు : బౌద్ధం ఆవిర్భావం, ఆటవిక తెగల్లో కొన్ని బౌద్ధమత స్వీకారం. |
| 5) క్రీ పూ 500 నుండి 1000: | వర్ణవ్యవస్థ, 1) బ్రాహ్మణ, 2) క్షత్రియ, 3) వైశ్య, 5) శూద్ర, పంచమ, అస్పృశ్య జాతులు |

ఆటవిక తెగల్లో మార్పులేదు, ఆదివాసులు వర్ణవ్యవస్థలో యిముడలేదు. స్వంత జీవన విధానం స్వేచ్ఛతో జీవించడం. పూర్వసాంప్రదాయాలు అనుసరణ.

6) క్రీ. శ. 1000—1500 : భారతదేశంపై మహమ్మదీయుల దాడి, అంతకు మునుపు కుషాన్‌లు, గ్రీకులు దండయాత్రలు, భారతదేశంలో మహమ్మదీయులు.

7) క్రీ. శ. 1500—1900 : బ్రిటిషు వారి రాక, బ్రిటిషు పాలన. క్రిస్టియానిటీ ప్రవేశం క్రిస్టియన్‌లు.

ఆర్య ద్రావిడుల తదితర అనార్య తెగలమధ్య జరిగిన యుద్ధాలలో ఆర్యులే విజేతలుగా వుంటూ వచ్చారు. ఈ పరిస్థితుల్లో అనార్య తెగలు తాత్కాలికంగా వెనక్కు తగ్గినప్పటికీ అదనుచూసి, తిరిగి ఆర్యుల్ని చీకాకు పరుస్తూ వుండేవారు. కొంతకాలానికి ఆర్యులు, ఓడిపోయిన అనార్య తెగల్ని పూర్తిగా దూరం చేసుకోకుండా, తమ చెప్పు చేతల్లో జీవించే పరిస్థితుల్ని కల్పించి, సమాజంలో వారికి తృతీయ స్థానాన్ని కల్పించిపెట్టారు. మరికొన్ని సందర్భాల్లో అనార్య తెగలతో వివాహ సంబంధాలను కూడా ఏర్పరచుకున్నారు. తమ దాస, దాసీజనంతో అక్రమ సంబంధాలను కలిగిన ఆర్య ప్రముఖులు కూడా చరిత్రలో కనిపిస్తారు.

వేశ్యకు పుట్టిన వశిష్ఠుడు, మాతంగకన్యయైన అరుంధతిని వివాహం చేసుకోవడం, శంతనుడు బెస్తకన్య సత్యవతిని వివాహం చేసుకోవడం, విశ్రావసుబ్రహ్మ రాక్షసస్త్రీ అయిన కైకసిని వివాహమాడడం, కుంతి ఆటవిక తెగ నాయకులతో కుమారులను కనడం, వంటి సంఘటనలేన్నో జరిగాయి.

ఈ పరిస్థితుల్లో అనార్య తెగలైన ద్రావిడ, యక్ష, నాగ, ఫణి తదితర తెగలు ఆర్యులతో సంబంధాలు పెట్టుకొని, వారి కట్టుబాట్లు. అంతకుము లొంగి ఆనాటి ఆర్యసమాజంలో భాగస్వాములయినారు.

క్రీ పూ. 5000 నాటికి పితృస్వామిక వ్యవస్థ కుదుటపడింది. ఆర్య అనార్య తెగల సమన్వయం జరిగింది. బ్రాహ్మణ వ్యవస్థ ఏర్పాటైంది. అప్పటి ఋషి వర్గం వేదాలు, పురాణాల పేరిట సామాజిక విభజన జరిపి, వర్ణ వ్యవస్థను

ఏర్పరచడం జరిగింది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలలో పాటు పూరికి దూరంగా పంచమ వర్ణాన్ని కూడా ఏర్పరిచి పెట్టింది. ఆర్యుల పెత్తనం క్రింద అనార్య తెగలు లొంగి, వర్ణవ్యవస్థలో తమకు కేటాయించిన స్థానాల్లో ఒదిగి, యిమిడిపోయాయి.

ఈ చారిత్రక పరిణామక్రమం, అనూహ్యంగా, అనివార్యంగా జరిగిపోయింది. ఆయితే యిదే పరిస్థితుల్లో ఆర్యుల ఆంక్షలకు లొంగకుండా కొన్ని అనార్య తెగలు దూరంగా వుండిపోయాయి. యివే నేటి ఆదిమ వాసులైన ఆటవిక తెగలు. కిరాతక నిషాద, బోయ, శబరి, పులింద, మూతిబతెగలు యిలాంటివే ఈ తెగలు వర్ణ వ్యవస్థలో రాజీపడి, అధమ స్థాయిలో జీవించడానికి యిష్టపడలేదు. పైగా తమ ప్రాచీన సాంప్రదాయాల్ని, వ్యక్తిత్వాన్ని వదులుకోవడానికి ఏ మాత్రం అంగీకరించకుండా, దూరంగా అడవుల్లో. కొండలోయల్లో స్వతంత్రంగా జీవించనారంభించాయి. యీ విధంగా ఆదిమ తెగలు తమ ప్రత్యేక ప్రతిపత్తిని నిలబెట్టుకున్నాయి. నేటి ఆదిమవాసులుగా పిలువబడుతున్న గిరిజన తెగలే, ఆనాటి స్వతంత్రతను నిలబెట్టుకొన్న తెగలుగా మనం తెలుసుకోవలసి వుంది.

**ఆదిమ తెగల వంశ వృక్షం-**

**శాఖోప శాఖలు**

ఈ భూమండలం మీద రకరకాల శీతోష్ణస్థితులు, భూసారంలో వైవిధ్యం, గాలి, నీరు తదితర ప్రకృతిపరమైన లక్షణాలన్నింటిలో భిన్నత్వం పాటు చేసుకొని వుంది. ఈ భూమిమీద పుడుతున్న అమీబా నుంచి ఆది మానవునివరకు గల శారీరక, మానసిక స్థితిగతులకు గల తేడాయి ప్రకృతిలోని వైవిధ్యమే ప్రధాన కారణంగా వుంది.

పర్వతాలు, మంచు. శీతల ప్రాంతాల్లో పుట్టే ప్రాణికోటి శారీరక లక్షణాలు ఎడారుల్లో, పుట్టి పెరిగే జీవ, జంతుజాలమూ, సమశీతోష్ణ మండలాల్లో జన్మించే జీవరాసులకి మధ్య ఎంతో వైవిధ్యం నెలకొని వుంటుంది. ఈ వైవిధ్యం కేవలం ప్రకృతి లక్షణం మాత్రమే. మానవ సంతతిలో శరీరాకృతి, రంగు, భేదాలు ప్రకృతి లక్షణాలవల్ల ఏర్పడుతున్నాయి. అలాగే జంతు, పక్షి జాతుల్లో సైతం యిదే ప్రకృతి ధర్మం వైవిధ్యాన్ని ఏర్పరచి వుంది.

అతి ప్రాచీన కాలంలో ఆయా ప్రాంతాల్లో నివసించే మానవ తెగల్లో స్వరూప స్వభావాలను బట్టి కొన్ని తెగలుగా మానవ శాస్త్రజ్ఞులు విశ్లేషించారు. ఈ విశ్లేషణ ప్రాతిపదికగా పూర్వకాలంలోని ఆటవిక తెగల్లోని వైవిధ్యాన్ని బట్టి తెగలు, శాఖలు, శాఖోపశాఖలను వ్యావహారిక సౌలభ్యం కొరకు సాంకేతికమైన పదజాలంతో పేర్కొనడం జరిగింది.

ఆదిమకాలంనుంచీ భారతఖండంలో నెలకొనివున్న ఆటవిక తెగల పూర్వాపరాలు యీ క్రిందివిధంగా వున్నాయి. ప్రధానమైన ఆటవికతెగలు హిమాలయాల్లో ఉత్తర, తూర్పుసానువుల్లోనూ, మేఘాలయ పర్వతాలు, చోటానాగపూర్, పశ్చిమ-తూర్పు పర్వతశ్రేణుల్లో వింధ్య పర్వతారణ్యాల్లో, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ప్రాంతాల్లో, సహ్యాద్రి పర్వతలోయల్లో, గుజరాత్, హిమాచలప్రదేశ్‌లో నెలకొని వున్నాయి. దేశంలోని ఆదివాసుల్లో 55 శాతం తెగలు యీ ప్రాంతాల్లో జీవిస్తున్నాయి. దీన్నిబట్టి అత్యధిక భాగం తెగలు ఆరావళి, సహ్యాద్రి. మధ్యవింధ్య పర్వతశ్రేణి కుదురులోనూ, చోటానాగపూర్, మరియుహిమాలయపర్వతశ్రేణుల్లోను కేంద్రీకరించుకొని వున్నాయని అర్థమవుతోంది. పర్వతశ్రేణుల్లో నెలకొనివున్న కొన్ని ఆదిమతెగల మధ్య సాహిత్యత నెలకొని వుంది. ఈ తెగలు ప్రధానంగా వ్యావసాయిక జీవనాన్ని ఆలంబన చేసుకొని జీవనం సాగిస్తున్నాయి. ఈ ప్రాంతాల్లో పాదుకున్న ప్రధానమైన ఆటవిక జాతులు తమదైన జీవన సరళిని, సంస్కృతిని కలిగివున్నాయి.

ప్రాచీనకాలంలో ప్రపంచవ్యాప్తంగా మానవతెగలు ఒక ప్రాంతాన్నుండి మరొక ప్రాంతాలకు మనుగడకొరకు వలసలు వెళుతూవుండేవి. భారత ఉపఖండం ఉత్తరభాగంలో పశ్చిమంనుండి తూర్పువరకు హిమాలయాలు పెట్టని కోట గోడలవలె విస్తరించి వున్నాయి. హిమాలయాలకు ఆవలవున్న మధ్యాసియా నుండి కొన్ని మానవతెగలు మక్రాన్ తీరంనుండి హిమాలయాల్లోని ఖైబర్, బోలన్ కనుమలద్వారా భారతదేశంలోకి వలస వచ్చాయి. హిమాలయాలు పశ్చిమంలో చుంబీలోయ, బూర్జూ. మరియు లోహిత్‌లనుండి ఇండియాలోకి వలసలు వచ్చాయి.

దక్షిణ భారతదేశంలో నెలకొనివున్న ఆటవికతెగలు హిందూమహాసముద్రం. అరేబియా సముద్రాలనుండి వలసలు వచ్చినట్లు భావించబడుతోంది. కొన్ని

వేల సంవత్సరాల క్రితం, ఎలాంటి నౌకా ప్రయాణ సాధనాలులేని రోజుల్లో సుదూర ప్రాంతాలమధ్య వలసలు జరగటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. కానీ భౌగోళికపరంగా భూఖండాలమధ్య వునికి, ప్రకృతిపరంగా జరిగిన పరిణామక్రమంలో అనేక మార్పులు సంభవించాయి. అతి ప్రాచీన కాలంనుండి భూమండలంలోని భూఖండాలమధ్య భౌగోళికపరమైన మార్పులెన్నో జరిగాయి. రామాయణంలో వర్ణించబడిన లంక ఒకప్పుడు రామేశ్వరం దక్షిణ కొసకు అనుకొని వుండేది. ఈరెంటి ప్రాంతాలను దనుష్కోటి కలిపింది. ఈ భూఖండాలమధ్య రాళ్ళ వంతెన వుండేది 1965లో జరిగిన పెను ఉప్పెన, తుఫాన్‌ల్లో ధనుష్కోటి అంతర్ధానమైపోయింది. అలాగే కొన్ని వేల సంవత్సరాలక్రితం రామేశ్వరం దక్షిణ కొననుండి లంక ప్రకృతి విపర్యయంలో దూరంగా జరిగిపోయినట్టు భూగర్భ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ప్రకృతి పరిణామ క్రమంలో యీ సంఘటన ఒక చిన్న ఉదాహరణ మాత్రమే.

అత్యంత ప్రాచీనకాలంలోనే ఆదివాసుల వలసలు ఒక ప్రాంతాన్నుండి మరొక ప్రాంతానికి జరిగినట్లు చరిత్రకారులు నిర్ధారిస్తున్నారు. దక్షిణ సముద్రాల నుండి దక్షిణ భారతదేశంలోకి వలసవచ్చిన ఆటవికతెగలు అండమాన్ నికోబార్ దీవుల్లో, నీలగిరి కొండల్లో మనుటబడ్డాయి భౌగోళికమైన తేడాలు దేశం నలుమూలలా విస్తరించివున్న ఆటవిక తెగల్లో భిన్నత్వాన్ని ఏర్పరచిపెట్టాయి. ముఖ్యంగా 1) జాతి 2) భాష 3) నివాసం ఆటవిక తెగలమధ్య విభజనకు కారణాలుగా వున్నాయి.

ఆటవిక తెగ శాఖల్ని మానవ సంబంధాం శాస్త్రజ్ఞులు కొన్ని వర్గాలుగా విభజించారు, 1) నీగ్రిటోలు 2) ప్రోటో ఆస్ట్రలాయిడ్స్ 3) పాలియోమంగోలాయిడ్ మరియు టిబెటన్ మంగోలాయిడ్స్, 4) పాలిమోనరడిక్.

ఆటవిక తెగల్లో భౌగోళికపరంగా ఏర్పడిన భిన్నజాతులు పై విధంగా వర్గీకరించబడ్డాయి.

**నీగ్రిటోశాఖ [నీగ్రో] ;**

అండమాన్‌లోని షోంపేన్, కదార్, పుల్లియాన్‌లు, నికోబార్‌దీవుల్లోని ఓంగేలు నీగ్రోజాతికి చెందిన ఆటవిక తెగలుగా గుర్తించటం జరిగింది, నికోబార్‌లోని ఓంగేలు బయట ప్రపంచంతో ఏమాత్రం సంబంధం లేనివారు. దట్టమైన అడవుల్లో నివసిస్తారు.

**ఆస్ట్రిలాయిడ్స్ :**

ఈ జాతికి చెందిన గోండులు, ముండాలు, బిల్లులు, కోలులు, దక్కను పీఠభూమి, దండకారణ్యం, తూర్పు, పశ్చిమ కనుమల్లోనూ, కొన్ని శాఖలు ఛోటా నాగపూర్, మాల్వా, కర్ణాటకలలో నివసిస్తున్నారు. ఈ తెగలకు అరణ్య ప్రాంతాలు ఆట పట్టులు.

**మంగోలాలుడ్స్ :**

మంగోలియన్ తెగలు ఉత్తర అస్సాం, దాని పరిసరరాష్ట్రాల్లో తూర్పున హిమాచలప్రదేశ్‌లో నివసిస్తున్నాయి. ఈ జాతికి చెందిన తెగలు ఖాసియాలు, జయంతియాలు గారోస్ (గారోకొండలు) నాగాలు. మిజోలు, బూరోకచ్చారీలు. మిరీస్, రబ్బాస్‌లుగా చెప్పబడుతున్నాయి,

**టిబెటన్ మంగోలాయిడ్స్:**

ఈ తెగలు కిన్నెరలు, గద్దీలు, గుజార్‌లు, లాంబాలు, లాహులులు. కాంపాలుగా పిలువబడుతున్నాయి. హిమాచలప్రదేశ్, లాహూల్, స్పితిలోయల్లో ఈ తెగలు నివసిస్తున్నాయి

**ప్రోటో ఆస్ట్రిలాయిడ్స్. పాలియో మంగోలాయిడ్:**

బీహార్, పశ్చిమబెంగాల్లో యీ రెండు తెగలు నివసిస్తున్నాయి. ఒక ప్రాంతాన్నుండి, మరొక ప్రాంతానికి జరిగిన వలసలు యీ తెగలు స్థిరపడేందుకు కారణం కావచ్చును. ప్రోటోనరడిక్ జాతికి చెందిన మరొక ఆటవిక తెగ రాజస్తాన్ ప్రాంతాల్లో ఉదయపూర్, భరత్‌పూర్, సవాయ్ మధుపూర్, సికార్‌రాజస్తాన్ లలో నివసిస్తున్నాయి. ఈ తెగలు మైనాలు. బిల్లులపేరిట పిలువబడు తున్నాయి.

తెగల్లోని వైవిధ్యానికి గల కారణాలు పలువిధాలుగా వున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు, వలసలు వెళ్ళడం. సంకరం కావడం, శీతోష్ణస్థితి మారడం, కొన్ని కారణాలుగా వున్నాయి. ప్రాచీనకాలంలోనే ఆదిమ తెగల్లోని యీ వైవిధ్యానికి నేచురల్ సెలక్షన్ ప్రధాన కారణం అని చెప్పవచ్చును.

ఒక ప్రాంతాన్నుండి మరొక ప్రాంతానికి జీవనాన్ని వెతుక్కుంటూ వలసలు పోవడం ఆదిమ తెగలకు అనివార్యమైన స్థితి వుండేది. అప్పట్లో తాము నివ

సించే ప్రాంతంలోని ఆహారం దొరకని స్థితి ఏర్పడగానే, కొత్త ప్రాంతాలకు వలస పోవలసివచ్చేది. అక్కడ అప్పటికే నివసిస్తున్న తెగలులో సంపర్కం అనివార్యం అయ్యేది. ఈ దశలో శీతోష్ణస్థితి మారడంవల్ల కొత్త సంతతిలో మార్పులు జరిగేవి.

శారీరక, మానసిక స్థితిగతుల్లో ప్రకృతి పరమైన మార్పులు చోటుచేసుకున్నప్పటికీ, జీవన విధానంలో పాత రాతియుగంవరకు ఎలాంటి మార్పులు సంభవించలేదు. క్రీస్తుకుపూర్వం అయిదువేల సంవత్సరాలనాటికి ఆదిమతెగల జీవన విధానంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి.

కొన్ని తెగలు ఒకే ప్రాంతంలో స్థిరనివాసాన్ని ఏర్పాటుచేసుకున్నాయి. సంచార జీవితంనుండి క్రమేణా గ్రామజీవనం అలవడింది. వ్యక్తి జీవితం అనగా వ్యవసాయిక జీవనం, పశుపాలన, స్థిరజీవనం ఏర్పడింది.

కొత్త రాతియుగం మానవులు తమకు కావలసిన ఆహారాన్ని తామేఉత్పత్తి చేసుకునేవారు. యీ దశలో మాతృస్వామిక వ్యవస్థ అంతరించి పితృస్వామిక వ్యవస్థ చోటుచేసుకున్నది. ఈ దశలో పశువులు తొలుత స్వంత ఆస్తిగా ఏర్పడినవి. ఎవరికి ఎన్ని పశువులుంటే వాడు అధికుడుగా పరిశీలింపబడేవాడు. చేపలు పట్టడం, పశువుల పెంపకం వృత్తిగా వుండేవి. ఎముకలతో, కొయ్యతో, కొమ్ములతో ఆయుధాలు తయారుచేసుకొనేవారు. మనిషి సంఘజీవిగా రూపొందాడు.

నదీ తీరాల్లో నివసించిన ఆదిమతెగల జీవనంలో పురోభివృద్ధి జరిగింది. గ్రామ జీవితంనుండి నగర జీవితానికి దారితీసింది. బాబిలోనియా. సుమేరియా సింధునదీతీరాలోని హరప్ప తెగల జీవితంలో పోలికలు వున్నాయి. యితరేతర ప్రాంతాల్లోని తెగలు. స్థిరనివాసం ఏర్పరచుకొన్న తెగలమీద దాడులు జరిగేవి. మనుగడ జీవనంకొరకు ఆదిమతెగల్లో యీ దశల్లో పరస్పరం దాడులు. పోరాటాలు జరిగాయి. తిరిగి కొత్త పాత తెగలమధ్య సమన్వయం, సహజీవనం ఏర్పడేది. యీ పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా కొన్నివేల సంవత్సరాలపాటు కొనసాగింది. చారిత్రక పరిణామక్రమంలో ఒకభాగంగా మానవతెగల జీవన విధానం అనేక మార్పులకు చేర్పులకు గురైంది.

గిరిజ :

గిరులు, నదులు, అడవుల్ని నివాస ప్రాంతాలుగా చేసుకొని ఆదిమతెగలు నివసించేవి. ఈ తెగలే ఆదిమ సంతతికి పూర్వీకులని మనం చెప్పుకున్నాం.

పురాణాల్లో, యితిహాసాల్లో కనిపించే దేవతాగణం, దేవతల గాధల్ని చారిత్రక దృష్టితో పరిశీలిస్తే, ఆదిమానవుడు తన వూహల్ని, ఆలోచనల్ని ప్రాతి పదికగా చేసుకొని, దేవతల్ని వూహించి తాము నివసించే భౌతిక పరిసరాలకు అనుకూలంగా, దేవతల స్వరూప స్వభావాల్ని నిర్ణయించుకున్నాడని తెలుస్తోంది కాకపోతే కొన్ని చారిత్రక ఘటనలు, దీనికి ఆధారంగా వుండేవి. చారిత్రక సంఘ టనల వట్ల మానవునికుండే గౌరవ భాజనాలవల్ల మరికొన్ని అతిశయోక్తులను వాటికి జోడించటం జరిగింది.

ఆదిమ తెగలన్నీ గిరుల్ని, నదుల్ని ఆశ్రయించుకొని జీవించాయి. ఆదిమ తెగల నాయకులు, గణాధిపతులు కాలక్రమంలో దేవతా గణంగా రూపుదిద్దుకోవ డం జరిగింది. ఆర్య, అనార్య తెగల సమ్మేళనంతోపాటు, దేవ సమన్వయం (థియోక్రసీ) కూడా జరిగినట్లు మనకు యితిహాస కావ్యాలద్వారా తెలుస్తోంది.

అసుర గణాధిపతి శివుడు
దేవతల అధిపతి విష్ణువు

ఆదిమానవులు ప్రకృతి శక్తులను పూజించేవారు. వృక్షాలను, కొండల్ని, నదుల్ని మాతృదేవతలుగా భావించి కొలిచేవారు.

పార్వతి పర్వతరాజు హిమవంతుని పుత్రిక
శివుని తొలి దేవేరి సతి. ఈమె దక్ష ప్రజాపతి కుమార్తె

దక్షయజ్ఞం సందర్భంలో తండ్రి అవమానించాడని సతి యజ్ఞ గుండంలో పడి ఆహుతి అవుతుంది. ఈ దుర్వార్తవిని శివుడు ప్రళయాన్ని సృష్టించాడు. వీరభద్రుని పంపి దక్షయజ్ఞాన్ని ధ్వంసం చేస్తాడు.

తదుపరి శివుడు మనస్సు వికలం చెంది, హిమ పర్వత సానువుల్లో తపస్సు చేసుకుంటూ వుండి పోతాడు.

పర్వతరాజు పుత్రిక గిరిజ. ఈమెకు మరొక పేరు ఉమ.

గిరిజ తమ పరిసరాల్లో తపస్సు చేసుకుంటున్న శివునిచూసి ప్రతిరోజూ ఆయనకు పాలు, పండ్లు సమర్పిస్తూ, సన్నిహితురాలైంది. శివుడు కూడా ఆమె యెడల ప్రసన్నత వహిస్తాడు. పర్వతరాజు హిమవంతుని దృష్టికి గిరిజా శివుని ప్రణయ వృత్తాంతం చేరుతుంది.

తుదకు గిరిజను శివునికిచ్చి హిమవంతుడు వివాహం జరిపిస్తాడు.

అప్పటినుండి గిరికన్య గిరిజకు యిష్టంగా వుండేందుకు కైలాసపర్వతం పైనే తమ నివాసాన్ని శివుడు ఏర్పరచుకుంటాడు.

గిరిజ, గిరిజనులు, గిరులనగా పర్వతాలను ఆశ్రయించు కొన్నందున పర్వతవాసులే అయ్యారు. గిరిజనుల ప్రాచీన కాలానికి చెందిన గిరిజ వృత్తాంతం తుదకు పురాణాల్లో చోటుచేసుకున్నది. దీనివల్ల గిరిజనుల ప్రాచీనతకు గల ప్రతిపత్తి మనకు తెలుస్తోంది.



సింధు నాగరికత వికసించిన దశలో, అప్పటిదాకా సంచార జీవనం చేస్తున్న మానవ తెగల్లో వైవిధ్యం ఏర్పడింది. ద్రావిడ, నాగ, యక్ష తెగలు స్థిరనివాసం, గ్రామ జీవితంలో ప్రధానపాత్ర వహించి, నాగరికతను సంతరించుకొన్నప్పటికీ, మరికొన్ని తెగలు అడవుల్ని, కొండల్ని మాత్రమే ఆశ్రయించుకొని వుండడం

జరిగింది. మాతృస్వామిక వ్యవస్థనీ, ఆటవిక జీవనాన్ని అంటిపెట్టుకొని నిషాదులు, శబరలు, కిన్నెరలు, బోయలు, గోండులు, కిరాత తెగలు ప్రాచీన సాంప్రదాయాల్ని, జీవన విధానాన్నే కొనసాగించడం జరిగింది.

## ఆర్య-అనార్య తెగల సమ్మేళనం :

సింధు నదీతీరాల్లో ఆర్య-అనార్య తెగలకు జీవనం, మనుగడ కొరకు ఘోరయుద్ధాలు జరిగాయి. ఆర్యులు అశ్వికదళంతో తెగలు తెగలుగా సంఘటితంగా అనార్య తెగలపైబడి, అప్పటిదాకా ఆ ప్రాంతాల్లో నివసించే తెగలను ఓడించి, వారి స్థావరాలను, నగరాలను ధ్వంస మొనర్చి విజయం సాధించాయి. పరస్పరం దాడులు, ఎదురుదాడులతో ఆర్య-అనార్య తెగలు చాలా కాలం వరకు యుద్ధాలు చేసుకుంటూ వచ్చాయి. లొంగిపోయిన ద్రావిడ తెగలు, ఆర్యులతో సహజీవనం చేయక తప్పిందికాదు. మరికొన్ని అనార్య తెగలు యితర ప్రాంతాలకు వలసలు పోయాయి. తుదకు ఆర్య తెగలు స్థానిక అనార్య తెగల్నికూడా కలుపుకొని, సహజీవనం చేయవలసి వచ్చింది. ఈ దశలో పరస్పరం వివాహ సంబంధాలు ఉమ్మడి బాధ్యతలు ఏర్పడి సరికొత్త సాంఘిక జీవనం ఆమలులోకి వచ్చింది. ఆచార వ్యవహారాలు, అలవాట్లు, జీవన విధానాల్లో పరస్పరం మార్పిడులు జరిగాయి.

ఈ దశలో ఆర్యతెగల్లో కూడా పరస్పరం యుద్ధాలు జరిగాయి. రాజ్యాధికారం, పెత్తనం కొరకు ఆర్య, అనార్య తెగల మధ్య, ఆర్య తెగల్లోనే పరస్పరం యుద్ధాలు చేసుకుంటూ, తిరిగి ఎక్కడికక్కడ రాజీపడుతూ, అప్పట్లో సాంఘిక జీవనంలో నూతనమైన మార్పులు, చేర్పులు చోటుచేసుకున్నాయి.

## ఆదిమ తెగల ప్రత్యేకత :

ఆర్య, అనార్య తెగలమధ్య యుద్ధాలు ఆర్య తెగల్లోనే పరస్పరందాడులు, ఘర్షణలు జరుగుతూ, తిరిగి యీ తెగలన్నిటి మధ్య వివాహాలు, సంబంధ బాంధవ్యాలు జరుగుతూ సామాజిక జీవనంతో సరికొత్త మార్పులు ఏర్పడుతున్న దశలో-ఆదిమతెగలు మాత్రం యీ నూతన సాంఘి కావిర్భావంలో భాగస్వాములు కాలేదు. కొత్తగా వచ్చిన ఆర్యతెగల పెత్తనాన్ని, ఆర్య, అనార్య తెగల సమ్మిశ్రమమైన సాంఘిక వ్యవస్థనీ ఆదిమతెగలు గుర్తించడానికి యిష్టపడలేదు తమదైన జీవన సరళినీ, అలవాట్లనీ వదులుకోలేదు, ఒకరికి తలవంచి జీవించడం

అంగీకరించని ఆదిమతెగలు అడవుల్లో, కొండల్లో, సురక్షిత ప్రాంతాలకు పరిమితమై, స్వతంత్రంగా జీవించడం కొనసాగించాయి. భారతీయ సామాజిక చరిత్రలో ఆదిమతెగల నిర్ణయం ప్రత్యేకతను సంతరించుకొన్నది. విలక్షణంతో కూడుకొనివుంది.

ఆదివాసులు తాము నివసించే పర్వతాలు, అరణ్య ప్రాంతాల్లో సర్వాధికారాన్ని చెలాయిస్తూ వుండేవారు. వీరు స్వతంత్రులు. ఎవ్వరికీ తలవంచరు. ఆదిమతెగల ప్రత్యేక లక్షణం యిది. అందువల్ల ఆర్యుల దండయాత్రలను తమ ప్రాంతాల్లో ఎదిరించడం జరిగింది. బలోపేతమైన ఆర్యసైన్యాలతో తలపడి, ఓటమి పొందినప్పుడు, వారితో రాజీపడి జీవించడానికి యిష్టపడక, మారుమూల ప్రాంతాలకు వలసలు వెళ్ళి, స్వతంత్రంగా జీవించసాగారు.

ద్రావిడ, యక్ష, నాగతెగలు ఆర్యతెగలతో యుద్ధాల్లో ఓడిపోయి వారితో సంబంధ బాంధవ్యాలు ఏర్పరచుకొని సహజీవనం చేయడం జరిగింది. ఆ విధంగా ఆర్యుల ఆధిపత్యంలో ఏర్పడిన వర్ణ వ్యవస్థలో తమకు కేటాయించిన వర్ణానికి చేర్చబడి, అప్పుడేర్పడిన సామాజిక క్రమంలో భాగస్వాములయ్యాయి.

ఈ సందర్భంలో ఆదివాసులు తమ ప్రత్యేకతను వదులుకోలేదు. ఆర్య, ద్రావిడ తెగలతో సమ్మిశ్రతమై పొడుకొన్న వర్ణ వ్యవస్థకు దూరంగా, తాము తరతరాలుగా అవలంబిస్తున్న జీవన సరళినే ఆదిమతెగలు పాటిస్తూ వచ్చాయి. ఈ అంశం భారతీయ సామాజిక చరిత్రలో గుర్తుపెట్టుకోదగింది.

**సుదాసు-శంబర యుద్ధం :**

ఆర్యులు సింధు నదీతీరాల్లో అనార్య తెగల్ని ఓడిస్తూ, తమ స్థావరాల్ని నెలకొల్పుకొనే దశలో, భరతగణాలైన యదుతెగ రాజైన సుదాసు, తన జైత్రయాత్రలో హిమపర్వతాల్లోని శంబరుడు కిరాత ఆటవిక రాజుగా వుండేవాడు. ఆర్య నాయకుడైన సుదాసు పెద్ద బలగంతో శంబరుని మీదికి వెళ్లాడు. విశ్వామిత్రుడు తొలుత సుదాసు పౌరోహితునిగా, గురువుగా వుండేవాడు. యుద్ధంలో శంబరుడు మరణించాడు. శంబరుని చెవి తెగిపడిన ప్రదేశమే కాన్‌గడా అని పిలువబడింది. కాన్ అనగా చెవి, గడా అనగా తెగిపడిన ప్రదేశం అనే అర్థంలో కాన్‌గడా తదుపరి కాలాన్లో కాంగ్‌డా (కాంగ్రా) గా ఉచ్ఛరించబడుతోంది. హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రాలోయ ఋగ్వేదకాలంలో కిరాతదేశంగా పిలువబడింది,

సుదాసు తండ్రి దివోదాసు. ఋగ్వేద సూక్తాలంలో దివోదాసు చరిత్ర ఉటంకించబడింది. ఋగ్వేద రచనాకాలం నాటికే కిరాతులు పరిపాలకులుగా, ఉచ్ఛదశలో వున్నారని సుదాసు, శంబర యుద్ధం నిరూపిస్తోంది. కిరాతుల ప్రాచీనతకు యీ సంఘటన నిదర్శనంగా కనిపిస్తోంది.

తాము నివసించే పర్వతలోయలు, అరణ్యప్రాంతాలోకి చొచ్చుకొనివచ్చే ఆర్యగణాలతో కిరాతులు, నిషాదులు ఘోరమైన యుద్ధాలు చేసారు. తమ వునికిని, ప్రత్యేకతను నిలుపుకునేందుకు ధైరసాహసాలను ప్రదర్శించారు.

సింధునదీ తీరాలను జయించిన పిమ్మట, ఆర్యులు గంగా, యమునా పరీవాహక ప్రాంతాలో రాజ్యాలను స్థాపించారు మద్ర, కేకయ, సింధు, సౌవీర, దరదరాజ్యాలతోటు మిథిల, కోసల, కాశీ, కౌశాంబి అయోధ్యలతో ఆర్యగణాలు స్థిరపడ్డాయి. కొన్ని ద్రావిడ తెగలు దక్షిణాపథానికి తరలివెళ్ళాయి. ఆదిమ తెగలు పర్వతలోయల్లో దట్టమైన అరణ్యాలలో తమ స్థావరాల్ని ఏర్పరచుకొని జీవించసాగాయి. తమ తమ ప్రాంతాలో స్వతంత్రమైన జీవనం గడుపుతూ ఆ ప్రాంతాలో తమ ఆధిక్యతను నిలబెట్టుకుంటూ వచ్చాయి.

**ఆదిమ తెగల ప్రాచీనత :**

భారతఖండంలో తొలితెగలు ఆదిమ తెగలేనని ప్రాచీన భారతచరిత్ర తెలియపరుస్తోంది కిరాతులు, నిషాదులు, చెంచులు, బోయలు కిన్నెరలు గోండులు శబరులు తదితర తెగలే ఆదిమతెగలుగా పిలువబడినవి.

ఋగ్వేదం, పురాణాలు, ఉపనిషత్తులు, రామాయణ, భారత భాగవత గ్రంథాలు ప్రాచీన భారతీయ సామాజిక పరిణామ క్రమాన్ని తెలియ చేస్తున్నాయి. యీ గ్రంథాలద్వారానే మన ప్రాచీన చరిత్రను అవగతం చేసుకొనే అవకాశం వుంది. క్రీస్తుపూర్వం అయిదువేల సంవత్సరాలనుండి, క్రీ.శ. అయిదువందల దాకా నడిచిన చరిత్ర రూపురేఖలు పురాణేతిహాసాలో దాగివుంది.

భారతీయులకు దశావతారాలు భక్తిదాయకమైనవి. ఈ అవతారాల్లో నరసింహావతారం నాలుగవది ఆర్య అనార్య తెగలమధ్య ఘర్షణలు జరుగుతున్న కాలమది. అప్పట్లో అసురగణం బలమైనది సోమకాసురుడు హిరణ్యాక్షుడు హిరణ్యకశిపుడు రావణాసురుడు నరకాసురుడు తదితరరాక్షసరాజులు నిరంతరం దేవతలతో యుద్ధాలు సాగిస్తూవున్న రోజులవి.




కశ్యపమునికి యిద్దరు భార్యలు. దితి అదితి దితికి పుట్టినవారు దైత్యులుగా అదితికి పుట్టిన సంతానం ఆదిత్యులుగా పిలువబడినారు. అదితి ఆర్యస్త్రీ కాగా దితి అనార్య స్త్రీ. ఆర్య, అనార్య తెగలమధ్య సమన్వయం జరుగుతున్న దశలో రాజ్యాధికారంకొరకు ఆధిపత్యంకోసం ఆర్య అనార్యులమధ్య ఎడతెగని ఘర్షణలు జరుగుతూ వుండేవి ఆ క్రమంలోనే దైత్యులకు ఆదిత్యులకు నిరంతర కలహాలు సాగుతూవుండగా దితికుమారులైన హిరణ్యాక్ష హిరణ్యకశిపులు బలపరాక్రమాలలో అధికులుగా ఆదిత్యులను చీకాకుపరుస్తూ వుండేవారు.

హిరణ్యకశిపుని కుమారుడు ప్రహ్లాదుడు. ఇతను హరిభక్తుడు. శివభక్తుడైన హిరణ్యకశిపునికి కుమారుని వైఖరి గిట్టేదికాదు హరిభక్తిని వదలవలసిందిగా ప్రహ్లాదుని హింసలుపెడుతున్న హిరణ్యకశిపుని సంహరించడానికి శ్రీ మహావిష్ణువే నరసింహావతారమెత్తి వచ్చాడని పురాణ కథనం. నరసింహుడు సింహం తలతోనూ, నరుని శరీరంతోనే వుండేవాడు, ఈయన ఆటవిక స్త్రీ

అయిన చెంచులక్ష్మిని వివాహమాడినట్లు పురాణాలవల్ల తెలుస్తోంది. నరసింహుడు చెంచులక్ష్మి అడవులో సంచరించి సయ్యాటలాడినట్లు నరసింహావతార వర్ణనలో చెప్పబడింది. అనగా నరసింహావతార కాలానికే చెంచులు నివసిస్తున్నట్టు నిరూపిత మవుతోంది. చెంచుతెగ అప్పటికే ప్రసిద్ధమైన తెగగా రాణించినట్లు చెంచులక్ష్మి ఉదంతం తెలియపరుస్తోంది.

ఆదిమతెగలైన కిరాతులు బోయలు చెంచులు శబరులు ప్రాచీన భారత దేశంలో ప్రసిద్ధిచెందిన ఆటవిక తెగలుగా వుండేవని పురాణాలద్వారా తెలుస్తోంది యీ ఆటవిక తెగలు భారతదేశ సామాజిక జీవనవిధానానికి ఆటపట్టులుగా ప్రకృతి ఒడిలో ఒదిగి సంసారం నమ్మక విశ్వాసాలతో తమదైన జీవనశైలిలో కొన సాగుతూ వచ్చాయి.

## ఆదికవి వాల్మీకి :

పురాణాలో యితిహాసాలో గిరిజనుల ప్రస్తావన కోకొల్లలుగా వున్నాయి. దీనినిబట్టి భారతదేశంలో అతి ప్రాచీనమైన జాతులుగా గిరిజనులను పేర్కొన వలసివుంది. భారతదేశ చరిత్రకు సాహితీ సంస్కృతులకు ఆటవిక తెగలే పట్టు గొమ్మలుగా వున్నట్టు అనేక సంఘటనలద్వారా తెలియవస్తోంది.

అత్యంత ప్రాచీనమైన రామాయణ కావ్యం వాల్మీకి మహర్షిచే రచించబడింది భారతీయ సాహిత్యంలో తొలి యితిహాస కావ్యం యిది. రామాయణ గాధ భార తీయులకు పరమ పవిత్రమైనది. రామాయణ పఠనం సర్వపాపహరణంగా యింటింటా పఠించబడుతోంది. రామమందిరంలేని గ్రామం భారతదేశంలోలేదంటే అతిశయోక్తికాదు. శ్రీరాముడు భారతీయులకు ఆరాధ్యదైవం. అట్టి పరమ పావన మైన రామాయణ కావ్యాన్ని ఒక బోయ రచించాడు. అంతేకాదు, ఉత్తర రామా యణంలో జరిగిన సంఘటనలు వాల్మీకి ఆశ్రమంలోనే నిర్వహించబడినవి.

వాల్మీకి తొలుత బోయ. ఆటవికుడిగావుంటూ ధార్మిక భావాలపైపు ఆకర్షించబడి సన్యసించి ఆనాటి కోసలరాజ్య సరిహద్దులో ఆశ్రమాన్ని నిర్మించు కొని ప్రశాంతజీవనాన్ని గడుపుతున్నాడు. ఒకనాడు ఆశ్రమప్రాంతంలో ఒక సంఘటన జరిగింది. ఆడా మగా క్రౌంచపక్షులు రెండు ఆశ్రమప్రాంతంలో విహరిస్తూ వుండగా ఒక కిరాతుడు బాణంతో క్రౌంచ జంటలోని ఒకదానిని చంపుతాడు. ఈ సంఘటనను వాల్మీకిచూసి గబగబావచ్చి చనిపోయిన క్రౌంచ

పక్షిని చేతిలోకి తీసుకొని దుఃఖిస్తాడు. అప్రయత్నంగా ఆయన నోటివెంట ఈ శ్లోకం వెలువడింది.



మానిషాద ప్రతిష్ఠాం! త్వమగమ శాశ్వతీస్యమా

యత్ క్రౌంచ మిథునాదేకం! అవధీ కామమోహితం.

'క్రౌంచ పక్షులలో ఒకదానిని చంపిన కిరాతుడా! ఊరకపోదు నీవు చేసిన పాపం' అని దీని అర్థం. ఈ శ్లోకమే రామాయణ రచనకు దారితీసింది. అప్పటికే రావణవధానంతరం అయోధ్యలో పట్టాభిషిక్తుడైన శ్రీరాముడు వేగుల ద్వారా రావణాసురునిచే అపహరింపబడిన సీతను తిరిగి పరిగ్రహించడం ప్రజల దృష్టిలో హేళనకు గురిఅయినట్టు ఒక త్రాగుబోతు ప్రేలాపనద్వారా తెలుసుకొని ఆశ్రమ ప్రాంతాలో లక్ష్మణునిచే వదిలివేయబడిన సీత తలవని తలంపుగా వాల్మీకి ఆశ్రమంలోనే [illegible] వాల్మీకి కంటపడుతుంది. శ్రీరాముడు తన తమ్ముడైన లక్ష్మణుని ద్వారా సీతను వాల్మీకి ఆశ్రమ ప్రాంతాల్లో విడిచిపెడతాడు. సీత అప్పటికి నిండు గర్భిణి. ఆమె ద్వారా విషయమంతా గ్రహించిన వాల్మీకి తన ఆశ్రమంలోనే లవ కుశులను సీత ప్రసవిస్తుంది. వారు పెరిగి పెద్దవారై పదహారు సంవత్సరాల ప్రాయం వచ్చేదాకా సీతా కుశ లవులను వాల్మీకి కంటికిరెప్పలా కాపాడతాడు.

అంతేకాదు. లవ, కుశలకు వేదవిద్యలు, ధనుర్విద్య, సమస్తశాస్త్రాలను వాల్మీకి నేర్పుతాడు. ఒక బోయవాడైన వాల్మీకి భారతేతిహాసంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొన్న రామాయణ సంఘటనల్లో ప్రధానపాత్ర వహించాడు. ఉత్తర రామాయణానికి వాల్మీకి ప్రత్యక్షసాక్షి. శ్రీమహావిష్ణువేస్వయంగా అవతరాలెత్తిన దశావతారాల్లో ప్రధానపాత్ర వహించిన రామావతారంలో నిషాదుడైన వాల్మీకి భాగస్వామిగావున్న ఉదాంతంవల్ల నిషాదుల ప్రాచీనత మనకు తెలియవస్తోంది.

క్రౌంచ జంటలో ఒక పక్షి చనిపోవడం వాల్మీకి హృదయాన్ని గాయపర్చింది, ఈ సంఘటన శ్రీరాముని, సీతావియోగ ఘటనతో పోల్చుకున్న వాల్మీకి కవి హృదయం పొంగులువారింది. సీతా వియోగం వల్ల శ్రీ రాముని మానసిక బాధను, సీత విషాద చరితను కావ్యస్థం చేయాలని వాల్మీకి నిర్ణయించుకున్నాడు. ఈ సంకల్పమే భారతీయ సాహిత్యంలో తొలి యితిహాస కావ్యంగా వాల్మీకి చేత రామాయణ కావ్యం రచించబడింది.

ఈ రామాయణ కధా ఘట్టాల్ని వాల్మీకి ఎంతో నేర్పుగా లవ, కుశులతో గానం చేయిస్తాడు. ఈ కధాగానాన్ని శ్రీ రామచంద్రుని దర్బారులో లవకుశులు వినిపించినప్పుడు శ్రీ రాముడు పరవశించిపోతాడు. ఈ ఘట్టమే సీతను తిరిగి శ్రీరాముడు సంగ్రహించడానికి ప్రేరేపించింది.

లవ, కుశులు ఆటవిక కవి, మహర్షి అయిన వాల్మీకి వద్ద పెరిగి పెద్దవారైనందున, ఆటవికులుగానే పరిగణింపబడినారు. ఆటవిక లక్షణాలు, సాంప్రదాయాలు అబ్బినవి, ఇది కారణంగా యిప్పటికీ మేము లవ, కుశుల వారసులమని ఆటవిక జాతులలో ఒక తెగవారు వాల్మీకి రామాయణ గాధను జానపదరూపంలో గ్రామాల్లో పాడుతూ, భిక్షాటన చేయడం జరుగుతూ వుంది.

రామాయణ గాధా ఘటనలన్నీ దాదాపు ఆటవికులతోనే ముడిపడివున్నాయి. పదునాలుగేళ్ళ వనవాసం దండ కారణ్యంలో జరిగింది. రామ, రావణయుద్ధంలో శ్రీరామునికి సహకరించిన వానరులు ఆటవికులే. కిష్కింధ పర్వత వాసులు. సుగ్రీవ, జాంబవంత, హనుమంతులు ఆటవికులు. వానర సహాయమే లేకపోతే రామాయణమే లేదు. రామాయణ గాధలో హనుమంతుని ఉదంతం పెనవేసుకొనిపోయింది. హనుమంతుడు నేటికి భారతీయుల ఆరాధనా మూర్తులలో ప్రధానపాత్ర వహిస్తూనే వున్నాడు.


తొలి యితి హాసకావ్యమైన రామాయణ కావ్యాన్ని రచించిన ఆదికవి వాల్మీకి ఆటవికుల చరిత్రకు కీర్తికిరీటంలా భాసిస్తున్నాడు. భారతదేశానికి నేపాల్‌కూ సరిహద్దుల్లో నేపాల్‌లో వున్న నేటి 'వాల్మీకినగర్' ఆనాటి వాల్మీకి ఆశ్రమంగా ప్రసిద్ధి చెందింది. నేపాల్ కిరాతదేశంగా వర్ణించబడుతోంది. కిరాతులు ఎన్నో వండ్లు నేపాల్ దేశాన్ని పరిపాలించినట్లు నేపాల్ చరిత్రవల్ల తెలుస్తోంది.

బోయ తెగ విశిష్టత వాల్మీకి వల్ల భారతీయ చరిత్రలో దిగ్ది గంతాలకు వ్యాపించింది. కొన్నివేల సంవత్సరాలుగా వాల్మీకి కవి భారతీయులకు ఆరాధనా మూర్తిగా వెలుగొందింది, పూజలందుకుంటున్నాడు.

ఆటవిక తెగలలో ఒకటైన బోయ తెగ ప్రాచీనత మన వాల్మీకి మహర్షి ద్వారా తెలియవస్తోంది. ఆటవికుల కీర్తి ప్రతిష్టలు వాల్మీకి కవి జీవిత ఘట్టంతో, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. భారతీయ సాహిత్యానికి ఆదికవి వాల్మీకి ఎనలేని కీర్తిని సంతరించి పెట్టాడు.

**బోయరాజు గుహుడు**

రామాయణకావ్యం ద్వారానే మరొక బోయరాజు గుహుని చరిత్ర మనకు తెలుస్తోంది. బోయతెగ విశిష్టత. అరమరికలులేని నిర్మలమైన బోయల మనస్తత్వం ఆటవికుల నిష్కల్మష హృదయం గుహుని ఉదంతం ద్వారా చరిత్రలో నిలిచిపుంది.



అయోధ్యలో శ్రీ రామచంద్రునికి పట్టాభిషేకం చేయడానికి దశరధుడు సకల సన్నాహాలు చేసాడు. ఇంతలో కైక తన వివాహ సమయంలో దశరధుడు తనకిచ్చిన రెండు వరాలను బయట పెడుతుంది. ఒకటి తన కుమారుడైన భరతునికి పట్టాభిషేకం. రెండవది పదునాలుగేళ్ళ శ్రీరాముని వనవాసం దశరదునికి గుర్తు చేస్తుంది.

దశరథుడు హతాశుడైనాడు. విషయం తెలుసుకున్న శ్రీరాముడు పిన తల్లి కోర్కెలను చెల్లించడానికి నిశ్చయించుకుంటాడు. అరణ్యవాసానికి ఆయత్త మైవాడు. శ్రీరాముని వెంట సీత, తమ్ముడు లక్ష్మణుడు కూడా బయలుదేరారు. అందర్నీ ఒప్పించి శ్రీరాముడు, సీతా లక్ష్మణులతో వనవాసానికి సమాయత్తుడై, అయోధ్యను విడిచి, గంగానది ఒడ్డుకు చేరుకుంటాడు. సీతా, రామ, లక్ష్మణు లను ఒక రథంపై తోడ్కొని మంత్రి సుమంతుడు గంగానది వద్దకు తెచ్చాడు.

అది కోసల రాజ్య సరిహద్దు. గంగ ఒడ్డు. ఆటవిక ప్రదేశం.

శృంగభేరీపురం అడవికి రాజధాని. ఆ అడవికి రాజు గుహుడు. అతడు బోయరాజు. చుట్టూ అడవి. గుహుడు అడవికి తిరుగులేని నాయకుడు. అయిదు వందల పడవులు గుహుని ఆధ్వర్యంలో వుంటాయి. ఆటవిక సైన్యం, కత్తులు, ఈటెలు, విల్లంబులు ధరించే గుహుని కనుసన్నలలో మెలగుతూ వుంటారు. బోయలు, సెంచులు, శబరులు అడవిలో నివసిస్తూ గుహుని పాలనలో సుఖంగా జీవిస్తూ వుంటారు. బెస్తలు గంగానదిలో చేపలు పట్టుకుంటూ నిత్యజీవనం చేస్తూ, గుహునికి లోబడివుంటారు.

గుహుడు దృఢమైన శరీరం గలవాడు. నల్లనిరంగు. ఎర్రని కళ్ళు. కొట్ట వచ్చినట్టు ముందుకు దూకే గుబురు మీసాలు. పెద్ద తలపాగా. దానిపై రంగు రంగుల ఈకలు. ముంచేతికి కంకణాలు. స్యందికానదీ తీర్థంలో, గంగ పరీవాహక ప్రాంతంలో చుట్టూ ఆవరించివున్న అడవికి సర్వాధికారి. శృంగభేరీపురం అతని రాజధాని. ఇది కోసల రాజ్యానికి సరిహద్దు.

సుమంతుడు నడుపుతున్న సీతా, రామ, లక్ష్మణులు ప్రయాణించిన రథం శృంగభేరీపురంలో గంగ ఒడ్డున విడిది చేసింది. రథంనుంచి దిగిన రాజకుమా రులను గుహుడు గమనించి, రథం సమీపించాడు.

"శ్రీరామచంద్రా" అంటూ ఆనందంలో గుహుడు కౌగలించుకున్నాడు. గుహుని కన్నులవెంట ఆనంద బాష్పాలు రాలాయి. సుమంతుడు తాము వచ్చిన కార్యం, శ్రీ రాముని వనవాస దీక్షను గురించి గుహునికి తెలియపరిచి "గంగా నదిని దాటించాలి. ఆ బాధ్యత నీది" అని చెబుతుండగా, శ్రీరాముడు చిరునవ్వు నవ్వి "సుమంతా! గుహుడు నా ప్రియమిత్రుడు. అతనికి చెప్పవలసిన పనిలేదు" అని అంటాడు.

అది సంధ్యాసమయం.

విషయం తెలుసుకున్న గుహుడు తన అనుచరుల్ని ఆదేశించి, ఆ రాత్రికి సీతా. రామ. లక్ష్మణులకు విడిది ఏర్పాటు చేస్తాడు.

"శ్రీరామా! ప్రియమిత్రా! నీకు అతిధ్యం యిచ్చే భాగ్యం యీనాడు నాకు దక్కింది" అంటాడు. మధు, మత్స్య, మాంసభక్షణాలు, తీపి వంటకాలు, పంచ భక్ష్య పరమాన్నాలు సిద్ధం చేస్తున్నానంటాడు. 'శ్రీరాముడు నా అతిథి! ఇది నాకు సుదినం" అంటాడు.

'శ్రీరాముడు ఆనంద పరవశుడై "గుహా! నేను వనవాసదీక్షా వరుడిని. పాలు తప్ప మరేమీ ముట్టను. ఆడంబరమైన ఏ కార్యక్రమాలు చేయవద్దు. నేలమీద పడక, నిరాడంబరమైన ప్రయత్నాలే చేయివలసివుంది" అంటాడు.

"తత్ క్షీరం రాజపుత్రాయ

గుహః క్షిప్రముపాహరత్ "అంటూ సీతా, రామ, లక్ష్మణులకు నేలమీద కంబళ్ళు పరిచి, క్షీరం అందించి శుశ్రూషలు చేస్తాడు.

"తెల్లవారిన పిమ్మట, సూర్యోదయ సమయంలో నేను సీతా, రామ, లక్ష్మణులను గంగను దాటిస్తాను. అది నా భాగ్యంగా భావిస్తాను" అని దశరథునిమంత్రి సుమంతునితో చెబుతాడు. శ్రీరాముని ఆజ్ఞమేరకు సుమంతుడు రధంతో వెనుదిరిగి అయోధ్యకు వెడతాడు.

అందమైన అటవీప్రదేశం. స్వచ్ఛమైన ధవళవర్ణంలో ప్రవహిస్తున్న గంగానదిగలగలలు. పిల్ల తెమ్మెరలు. సీతా. రామలక్ష్మణులు ఎంతగానో ఆనందించారు. గుహుని అతిథ్యానికి, వాత్సల్యానికి పొంగిపోయారు. ఆదమరచి, ఆ రాత్రి శృంగబేరీపురంలో గుహుని అతిధులుగా విశ్రాంతి తీసుకున్నారు. తెల్లవార్లూ తన బలగంతో గుహుడు కావలా కాసాడు.

సూర్యోదయం అయింది.

గుహా! నాకు మర్రిపాలు కావాలి. తెప్పించు. జడలు ధరించాలి అంటాడు శ్రీరాముడు. వెంటనే గుహుడు మర్రిపాలు తెప్పించాడు. వాటితో శిరోజాలను తడుపుకొని జటలు సవరించుకొన్నారు.

గుహుడు గంగను దాటించడానికి సీతా రామలక్ష్మణులకొరకు స్వస్తికం అనే నౌకను సిద్ధంచేసాడు. దానిని అందంగా పూలతో అలంకరించాడు. దానిపై కం బళ్లపరిచాడు. గంగనుదాటి, రాజ్యసరిహద్దులు విడిచి భరద్వాజ ఆశ్రమాన్ని చేరుకోవాలని శ్రీరాముని తలంపు. నౌక సిద్ధం చేయబడింది. సీతారామలక్ష్మ ణులు ఆసీనులయ్యారు.

'గుహ! నీవు యిక ఆగు. నీ అనుయాయులు నన్ను ఆవలితీరం చేరు స్తారు. నాపట్ల నీకుగల స్నేహానికి, వాత్సల్యానికీ నామేను పులకరిస్తుంది. నీ ఆతిధ్యాన్ని జీవితంలో మరచిపోలేను" అని శ్రీరాముడు సాదరంగా గుహున్ని కౌగిలించుకుంటాడు.

గుహుని కన్నులు చెమ్మగిల్లాయి. దూరాన గంగానదిమీద సాగిపోతున్న సీతా, రామలక్ష్మణులు ప్రయాణిస్తున్న స్వస్తికం నౌక కనిపించేదాకా, ఒడ్డునే నిలబడిపోయాడు గుహుడు. తరువాత తన అన్యుల ద్వారా శ్రీరాముడు సీతా లక్ష్మణ సమేతంగా భరద్వాజ ఆశ్రమం చేరినట్టు తెలుసుకొని నిట్టూర్చాడు.

అంతటితో ఈకధ ఆగిపోలేదు.

మరి కొద్దిరోజులకే తిరిగి మరొక రధం వచ్చి గుహుని పట్టణమైన శృంగ బేరీపురంలోనే ఆగింది. అంతేగాదు. ఆరధం వెంట చతురంగబలం కూడా వచ్చి విడిదీ వేసింది. అది గమనించిన గుహుడు తన బలగాన్ని సమాయత్తపరిచాడు.

రధంనుంచి సుమంతుడుదిగాడు. ఆవెనుక భరతుడు దిగి గుహుని సమీ పించాడు. 'భరతా! సైన్యంతో వచ్చినావేమి?" అని ప్రశ్నించాడు.

"అన్నయ్య శ్రీరామచంద్రుని యిక్కడినుండి నీవే గంగనుదాటించినావని మంత్రి సుమంతుడు చెప్పగా విన్నాను. రాజ్యం నాఅగ్రజునిది. శ్రీరామచంద్రు నిది. నా అన్నను కలుసుకొని యీ రాజ్యం అప్పగించడానికి బయలుదేరాను. అన్న ప్రయాణపు వివరాలు నీవల్ల తెలుసుకుందామని వచ్చాను" అని భరతుడు వివరించాడు.

గుహుని మనస్సు పొంగిపోయింది భరతుని భాతృభక్తిని మెచ్చుకున్నాడు. "నా అతిధ్యం స్వీకరించు! నిన్ను, నీపరివారాన్ని గంగను దాటిస్తాను. శ్రీరామ చంద్రుడు భరద్వాజమునిచే ఆశీస్సులనొంది, చిత్రకూటం చేరినట్లు వార్తలు

వచ్చాయి. నీవు చిత్రకూటంలో శ్రీరామచంద్రుని కలుసుకొనవచ్చును" అంటాడు గుహుడు.

"ఇత్యుక్త్వా పాయసం గృహ్యా
మత్స్యమాంస మధూనిచ
అభిచక్రామ భరతం
నిషాధి పతిర్గుహ":

"అంటూ ఈ విందు ఆరగించు. నిషాధిపతి అయిన గుహుని కరుణించు" అని భరతునికి, పరివారానికి విందు ఏర్పాటు చేస్తాడు.

గుహుని స్నేహపూరితమైన ఆతిధ్యం భరతుడు స్వీకరిస్తాడు.

"మమ్మల్ని గంగను దాటించు. అన్న శ్రీరాముని దర్శించే ఏర్పాట్లు చేయవలసింది" అంటూ భరతుడు కోరతాడు.

భరతుని పరివారానికి సరిపోయే పడవులను సిద్ధంచేసి, భరతపరివారాన్ని గుహుడు గంగను దాటిస్తాడు. రామాయణ కధాకావ్యంలో గుహుని ఉదంతం అత్యంతరమణీయమైనది. ఆదర్శమైనది. భారతీయుల ఆతిధ్య సత్కారాలకు గుహుడు చిహ్నంగా, తరరాలుగా, వేలాది సంవత్సరాలుగా చరిత్రలో చిరయశస్సు పొందాడు.

నిషాధిపతియైన గుహుడు రామాయణకాలానికే నిషాదులు రాజ్యపాలకులుగా వున్నట్లు చరిత్రకు సాక్షిగా నిలిచాడు. బోయరాజ్యం నేటి ఉత్తర ప్రదేశ్‌లోని కాశీ, అయోధ్య, అలహాబాద్‌లకు దిగువన, దక్షిణంగా గంగానది ఒడ్డున వున్నట్టు చారిత్రక ఆధారాలవల్ల తెలుస్తోంది. శృంగభేరీపురం బోయరాజ్యానికి రాజధానిగా విలసిల్లింది. తరతరాలుగా భారతేతిహాసంలో ప్రజల మనోప్రపంచంలో చిరస్థాయిగా నిలిచివున్న రామాయణ కథా కావ్యంలో గుహుని చరిత్ర సుమధుర ఘట్టంగా భాసించింది.

ఆటవిక రాజైన గుహుడు ధన్యజీవి!

రామాయణకావ్యం "గిరిజనకావ్యం" అని చెప్తే ఆశ్చర్యపోనక్కరలేదు. కారణం ఏమంటే కథానాయకులు మాత్రమే రాజన్యులు! క్షత్రియులు, ఆర్యవంశస్థంజాతులు. కానీ కథను నడిపించిన యితర పాత్రలన్నీ గిరిజన ఆటవికులే.

రామాయణ కావ్యరచనాకర్త వాల్మీకి బోయ.

శ్రీరాముని వనవాస ప్రారంభంలో కోసల రాజ్యాన్ని సరిహద్దులో గంగను దాటించి, వనవాసానికి శ్రీకారం చుట్టింది నిషాదరాజు గుహుడు. చిత్రకూట పరిసర అటవీ ప్రాంతాల్లో ఎంగిలిపండ్లు తినిపించి, పరవశింపజేసిన శబరి ఆటవిక స్త్రీ. సీతాపహరణం తరువాత, అడవులపట్టి దిక్కుతోచక తిరుగాడుతున్న రామలక్ష్మణులకు చేయూతనిచ్చి, లంకను జయించి, రావణుని చంపి, సీతను తిరిగి పొందడానికి కారకులైన వానరులు ఆటవికులు.

ఉత్తరరామాయణంలో, అయోధ్యలో శ్రీరాముడు పట్టాభిషిక్తుడై, ప్రజల మనోభిప్రాయం తెలుసుకొని, సీతను ఆశ్రమ ప్రాంతాల్లో వదిలివేయగా, ఆమెకు ఆశ్రయం యిచ్చి, కాపాడింది తిరిగి వాల్మీకియే. అక్కడే సీతప్రసవించి, లవకుశులను ప్రసవించింది. లవకుశులకు పదహారేళ్ళప్రాయం వచ్చిందాకా, సీతా లవకుశులు వాల్మీకి ఆశ్రమంలోనే నివసించారు.

తదుపరి సీత ఆత్మత్యాగంతో రామాయణమే ముగిసింది.

రామాయణ కావ్యంలో ఆటవికురాలైన శబరిగాథ భక్తిదాయకమూ, పల్లెల్లో ప్రాచీతమూ అయింది.



శ్రీరాముడు, సీతాలక్ష్మణ సమేతుడై వనవాసానికి బయలుదేరి, గుహునిచే గంగను దాటి, ప్రయాగ వద్దవున్న భరద్వాజ ఆశ్రమం చేరతాడు. భరద్వాజముని

శ్రీరాముని ఆదరించి, వనవాసంలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజెప్పి, చిత్రకూటపర్వత ప్రాంతంలో కొన్నాళ్ళు గడిపి, దండకారణ్యంలో నాసిక్‌వద్ద పంచవటిలో కుటీరాన్ని నిర్మించుకొని వనవాసాన్ని పూర్తి చేయాల్సిందిగా సూచిస్తాడు.

భరద్వాజమహాముని ఆశీస్సులుపొంది, శ్రీరాముడు సీతా లక్ష్మణ సమేతుడై చిత్రకూట పర్వతం చేరతాడు. అక్కడకు చేరిన కొద్దికాలానికే అయోధ్య నుంచి భరతుడువచ్చి, అన్నను తిరిగి అయోధ్యకు వేంచేయమని ప్రార్థిస్తాడు. కానీ శ్రీరాముడు అందులకు అంగీకరించక, తన పాదుకులను భరతుని కోరికమేరకు పంపుతాడు.

చిత్రకూటం పర్వత ప్రాంతం. చుట్టూ చిట్టడివి.

సీతారామలక్ష్మణులు అక్కడ కొన్నాళ్ళు గడుపుతారు. అక్కడ నుండి దండకారణ్యం వెళ్ళి, త్రయంబక వద్ద పర్ణశాల నిర్మించుకోవాలని ప్రయత్నిస్తారు. చిత్రకూట పర్వత ప్రాంతంలో, ఆసమయంలో సీతారామలక్ష్మణులకు మరపురాని ఆతిధ్యం లభించింది. వారికి ఆతిధ్యం యిచ్చింది శబరి.

శబరి చిత్రకూట పర్వత ప్రాంతంలో నెలకొనివున్న ఆటవికతెగ నాయకురాలు, వయోవృద్ధురాలు. కోసల రాకుమారుడైన శ్రీరామచంద్రుడు సీతాలక్ష్మణులతో వనవాసదీక్షలో చిత్రకూట పరిసరప్రాంతంలో వున్నాడని తెలుసుకొని, అక్కడికివచ్చి "శ్రీరామచంద్రా! ఈశబరి ఆతిధ్యం స్వీకరించు" అంది.

శ్రీరాముడు శబరి యిచ్చే ఆతిధ్యానికి ముగ్ధుడైనాడు. కానీ శబరి ఆతిధ్యం సీతకూ, లక్ష్మణునికీ వింతగా తోచింది. శబరిని వారించారుకూడా.

శ్రీరామా! నీకుయింతకంటే నేనేమి ఆతిధ్యం యివ్వగలను. యీ అడవిలో దొరికే యీపండ్లు కడుపారా ఆరగించి నన్ను ధన్యురాలిని చేయవలసింది అంటూ శ్రీరాముని తన నిమ కడుపూ కన్నబిడ్డకు అక్కున చేర్చుకున్నట్టు తల్లిలా వాత్సల్యపూరితంగా శ్రీరాముని సత్కరించింది. అడవిలో దొరికే రకరకాల పండ్లు సేకరించి తెచ్చి, ముందుగా వాటిరుచిని తెలుసుకొని, తాను కొరికిరుచిచూసి, బాగా పండిన పండ్లను, మధురమైనవాటిని శ్రీరాముని నోటికి స్వయంగా అందించింది.

ముందుగా తాను కొరికిన ఎంగిలి పండ్లు శ్రీరాముని నోటికి అందించడం

చూసి లక్ష్మణుడు వారించబోగా, తమ్ముని మనోభావం గమనించిన శ్రీరాముడు కనుసైగతోనే లక్ష్మణుని వారించాడు.

"శబరి తల్లివంటిది. కొడుక్కి ఎలా పెట్టాలో తల్లికి తెలియదా? అని అన్యాపదేశంగా లక్ష్మణునితో శ్రీరాముడు అంటాడు.

శబరి యివేమీ పట్టించుకోకుండా రుచిగల పండ్లను కడుపారా శ్రీరామునికి పెడుతుంది. సీతా, లక్ష్మణులకు అందించింది. నిష్కలమైన మనస్సు, వాత్సల్య పూరితమైన హృదయం. ఆప్యాయత నిండిన కళ్ళతో, శబరి యిచ్చిన ఎంగిలి పండ్లను శ్రీరాముడు నిరభ్యంతరంగా ఆరగించాడు. వరాయించారట. ఏనాడూ వెళ్ళని ఆచిత్రకూట పర్వతప్రాంతంలో, అటవీప్రదేశంలో, నిండుమనస్సుతో, ఆప్యాయతతో శబరి యిచ్చిన ఆతిధ్యం శ్రీరామునికి వనవాసంలోని కష్టాల్ని మరిపించింది. కన్నతల్లి కౌసల్య జ్ఞప్తికి వచ్చింది.

ఆటవిక తెగకు చెందిన శబరి యీ సంఘటనతో చరిత్రలో చిరస్మరణీయురాలైంది. ఆటవికుల నిష్కల్మషతకూ, నిర్మలమైనవారి అతిధి సేవలకు శబరి చక్కని తార్కాణంగా నిలిచింది. శబరి ఉదంతం ఆటవికుల నిరాడంబరతకూ, అతిథిమర్యాదలకు సాక్షిగా, నేటితరాలవారికి ఆదర్శప్రాయంగా తెలియజెబుతోంది.

గుహుడు, శబరి ఆటవికుల ఆచార వ్యవహారాలకు వారి జీవన సాంప్రదాయాలకూ, ప్రతీకలుగా మనకు గోచరిస్తున్నారు. రామాయణ కథాకావ్యంలో చోటుచేసుకున్న శబరి, గుహుని ఉదంతాలవల్ల ప్రాచీనకాలంలో ఆటవికుల వైభవ సంస్కృతులు మనను తెలుస్తున్నవి.

మహాభారత కాలంనాటికి భారత సామాజిక వ్యవస్థలో అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఆర్య-అనార్యతెగల మధ్య సంపర్కం బాగా ఏర్పడింది. ద్రావిడ, నాగ, యక్ష, ఫణి, భల్లాకతెగలు దాదాపు బ్రాహ్మణ వ్యవస్థతోను మేకం అవుతున్న సంధికాలం. ఆదశలోకూడా ఆదిమ తెగలైన నిషాద, బోయ, శబర, కిరాత, వంటి ఆటవిక తెగలు తమ ప్రత్యేక వ్యక్తిత్వాన్ని, జీవన విధానాన్ని, స్వతంత్రతనూ కాపాడుకుంటూనే వచ్చాయి. కాకపోతే ఆర్యగణాల ఆధిపత్యంలో నెలకొన్న వర్ణవ్యవస్థలో భాగస్వాములు కానందున, దీనికి దూరంగా వుండవలసి వచ్చింది. సామాజిక హక్కుల్ని పొందలేక పోవడమూ జరిగింది.

అయినప్పటికీ ఆటవిక తెగలు తమ ప్రత్యేక ప్రతిపత్తిని నిలబెట్టుకుంటూనే వస్తున్నాయి.

## ఏకలవ్యుని ఉదంతం



మహాభారతకాలంనాటికి, సామాజిక వ్యవస్థలో బ్రాహ్మణాధిపత్యంతగ్గి, క్షత్రియబలం హెచ్చుస్థాయిలోకొచ్చింది. తెగలమధ్య సమన్వయం బలోపేతం అవుతున్న సంధికాలమది.

మహాభారతయుద్ధం కౌరవ, పాండవులమధ్య జరిగింది. ఇద్దరూ అన్నదమ్ములే. రాజ్యాధికారంకొరకు జరిగిన సంగ్రామం అది. ఈ ఇరువురి అన్నదమ్ములమధ్య భారతదేశం దాదాపుగాచీలి, చెరొకపక్షం వహించి, యుద్ధంలో భారతదేశం అంతా పాల్గొనడం జరిగినందున, దీన్ని మహాభారతయుద్ధంగా అభివర్ణించటం జరిగింది.

నిజానికి పాండవులు క్షత్రియులుకారు. పాండురాజు పాండురోగంనుండి ఉపశమనం పొందేందుకు హిమాలయ పర్వతాల్లో శేషజీవితాన్ని గడుపుతూ

వుండగా, తమకు సంతానం లేనందున, ఆయన భార్యలైన కుంతి, మాద్రి భర్తను ప్రశ్నిస్తారు. మరెవరితోనైనా సంతానాన్ని పొందితే, తనకభ్యంతరంలేదనీ, ఆ సంతానాన్ని తన వారసులుగానే తాను పరిగణిస్తాననీ పాండురాజు తన భార్యలతో చెబుతాడు. అప్పటికే కుంతి పెళ్ళికాకముందే సూర్యునితో సంబంధం పెట్టుకొని కర్ణునికని, పుట్టినబిడ్డను నదిలోవదిలివేసింది. ఆబిడ్డ రాధ అనే శూద్ర స్త్రీకి దొరికి, ఆమె పెంపకంలో రాధేయుడిగా పెరుగుతూవచ్చాడు.

పాండురాజు సూచనమేరకు హిమాలయ పర్వతలోయల్లోని స్థానిక ఆటవిక నాయకులలో సంగమించి కుంతి, మాద్రిలు పాండవులను కన్నారు. కనుక పాండవులుకూడా ఆటవికులే, తప్ప క్షత్రియులుకారు. అయినప్పటికీ పాండురాజు తన సంతానంగా పరిగణించినందున, క్షత్రియుల కోవలోనే గుర్తించబడినారు.

పాండురాజు మరణానంతరం మాద్రి సహగమనం చేయగా, కుంతితోపాటు పాండుకుమారులు హస్తినాపురం చేర్చబడి, ధృతరాష్ట్రుని పెంపకంలో పెరుగుతూ వచ్చారు. కౌరవ, పాండవులకు అస్త్రవిద్య నేర్పడానికి ద్రోణాచార్యుడు నియమింపబడినాడు. అప్పట్లో ధనుర్విద్యాచార్యుడిగా ద్రోణుడు ప్రసిద్ధిచెంది వున్నాడు. విలువిద్యలో అర్జునుడు మేటిగా వాసికెక్కాడు.

ఈ సందర్భంలో ఆటవిక తెగకు చెందిన ఏకలవ్యుడి ఉదంతం చెప్పదగింది. హిరణ్యధన్వుడనే ఎరుకరాజు కుమారుడే ఏకలవ్యుడు. ఆటవికరాజు కుమారుడైన ఏకలవ్యుడు ధనుర్విద్యను సాంగోపాంగంగానేర్చుకొనే కోర్కెతో, ద్రోణాచార్యుని వద్దకేగి, తనకుకూడా అస్త్రవిద్య నేర్పమని అడుగుతాడు. రాజకుమారులకు సాటిగా ఒక ఆటవికునికి ధనుర్విద్య నేర్పడం తన ప్రతిపత్తికి భంగకరంగాఎంచి, ఏకలవ్యునికి ధనుర్విద్య నేర్పడానికి ద్రోణుకు తృణీకరిస్తాడు.

అయినప్పటికీ ఏకలవ్యుడు నిరాశ చెందకుండా, పట్టుదలతో ద్రోణుని ప్రతిమను పెట్టుకొని, స్వయంగా విలువిద్యలో ఆరితేరాడు.

ఒకరోజు కౌరవ, పాండవ రాజకుమారులతో ద్రోణాచార్యుడు వేటార్థం సమీపంలోని అటవీప్రాంతానికి బయలుదేరాడు జంతువులను వేటాడే సందర్భంలో రాజకుమారుల ధనుర్విద్యా పాటవంకూడా పెరుగుతుందని ద్రోణుని ఉద్దేశంగా, వేటకుక్కలను వెంటబెట్టుకొని, తగినపరివారంతో అటవీప్రాంతం చేరారు.

ఈ దశలో స్థానిక ఆటవిక తెగ నాయకుని కుమారుడైన ఏకలవ్యుడు రాజకుమారుల పరివారానికి తటస్థపడడం జరిగింది. అతన్ని చూచి వేటకుక్క ఒకటి ఏకలవ్యుని వైపు మొరుగుతూ మీదికి దుమికింది. వెంటనే ఏకలవ్యుడు ఒకేసారి ఏడు బాణాలను సంధించి, వేటకుక్క నోటిలో వదిలాడు. ఏకంగా ఏడు బాణాలను లక్షించి వేటకుక్క నోటిలోకి సంధించిన ఏకలవ్యుని విలువిద్యా నైపుణ్యాన్ని గమనించి అర్జునుడు ఆశ్చర్యంతో పాటు ఈర్ష్య చెంది తనకు సాటిగావున్న ఏకలవ్యుని గురించి ద్రోణుని ప్రశ్నిస్తాడు.

ద్రోణుడు కూడా ఈ సంఘటన చూసి ఆశ్చర్యంతో ఏకలవ్యుని సమీపించి "నీ గురువు ఎవరు?" అని అడుగుతాడు. మీరే నా గురువు" అంటూ తనకు విలువిద్య నేర్పడానికి ద్రోణుడు తృణీకరించడం గుర్తుచేసి, తదుపరి ద్రోణుని ప్రతిమను పెట్టుకొని, తాను విలువిద్య నేర్చుకొన్న వైనాన్ని తెలియపరిచాడు.

ఏకలవ్యుని లక్ష్యసాధనకు ద్రోణుడు మనస్సులో ఆనందించికూడా, రాజకుమారుడైన అర్జునుని సంతృప్తిపరచడానికి "అయితే నా గురుదక్షిణ ఏది ?" అని అడుగుతాడు.

"మీరేది కోరితే దాన్ని సమర్పించుకుంటానని" ఏకలవ్యుడు వినయంగా సమాధానం యిచ్చి, ద్రోణుని పాదాలను స్పృశించి వినమ్రుడవుతాడు. నీ కుడిచేతి బొటనవ్రేలు నాకు కానుకగా యివ్వమని ద్రోణుడు కోరగా, ఏమాత్రం సందేహించకుండా ఏకలవ్యుడు తన అంగుష్ఠాన్ని కోసి ద్రోణునికి గురుదక్షిణగా సమర్పిస్తాడు కుడిచేతి బొటనవ్రేలు కోల్పోయినందున, ఏకలవ్యుని విలువిద్యా నైపుణ్యం వ్యర్థమై పోయినందుకు అర్జునుడు సంతుష్టి చెందాడు.

క్రూరమైన రాజరిక పాషాణ్యానికి ఏకలవ్యుని శక్తియుక్తులు బలిఅయ్యాయి. అయినప్పటికీ ఏకలవ్యుని గురుభక్తి, నిజాయితీ, ప్రతిభాపాటవాలు లోకానికి వెల్లడయ్యాయి. అంతేగాదు. అప్పట్లో భరతఖండంలో మహావీరుడిగా, సవ్యసాచిగా విలువిద్యా దురంధరుడిగా గణుతికెక్కిన అర్జునుడితో సమానంగా, విలువిద్యలో ఆరితేరిన యోధుడిగా ఏకలవ్యుడు భారతచరిత్రలో విఖ్యాతుడైనాడు.

ఒక ఆటవికతెగ యువకుడు, ఆనాటి సమాజంలో గుర్తింపుకు నోచుకోని ఎరుకజాతికి చెందినందున, విలువిద్యా యోధుడిగా సాంఘిక ప్రతిపత్తికి దూరమై

నాడు. ఏకలవ్యుని ఉదంతం భారతేతిహాసంలో ధృవతారలా నిలిచిపోయింది. ఆటవిక వీరులకు ఏకలవ్యుడు తిరుగులేని ప్రతినిధి. ఆదిమతెగల ప్రతిభాపాటవాలకు నిలువుటద్దంలా ఏకలవ్యుడు భాసించాడు. ద్రోణాచార్యుని కుటిలత్వానికి బలి కాకపోతే భారతవీరాధివీరుడైన అర్జునునికి ప్రతిద్వంది గా నిలిచేవాడు.

మరొక మహాభారతవీరుడు, దానకర్ణుడిగా, ప్రసిద్ధిచెందిన కర్ణుడు యీ సంఘటన తదనంతరమే ఏకలవ్యుని చెల్లెలు ప్రభావతిని వివాహం చేసుకుంటాడు. తన అంగుష్టాన్ని ద్రోణాచార్యునికి గురుదక్షిణగా యిచ్చివుండకపోతే తన బావ కర్ణునికి బాసటగా ఏకలవ్యుడు మహాభారతయుద్ధంలో పాల్గొనివుంటే, మహాభారత యుద్ధంలో జయాపజయాలే తారుమారై వుండేవి. మహాభారత యుద్ధవిజేతగా ఏకలవ్యుని పేర్కొంటూ వ్యాసుడు భారతకధ వ్రాయవలసివచ్చేది.

## కిరాతార్జునీయం

పాండవమధ్యముడైన అర్జునుడు దివ్యాస్త్రమైన పాశుపతాస్త్రాన్ని పొందే వుద్దేశంతో అడవిలో తపస్సు చేసుకుంటూవుండగా మూకాసురుడనే ఒక సూకరం అర్జునునికి మీదికి లంఘించి దూకుతుంది. అదే సమయంలో ఒకవైపు నుండి కిరాతుడొకడు బాణంతో మూకాసురుడిపై ప్రయోగిస్తాడు. అర్జునుడు కూడా ఆత్మరక్షణకు తన బాణాన్ని సూకరంపై సంధించడం జరిగింది. ఇరువురిబాణాలు సూటిగా సూకరాన్ని తాగాయి. సూకరం చనిపోయింది. తనబాణంవల్లనే సూకరం చనిపోయిందంటూ కిరాతుడూ, అర్జునుడూ పరస్పరం వాదించుకోసాగారు. చివరకు యీ వాదన పెనుగులాటగా పరిణమించి, పరస్పరం బాణప్రయోగాలతో యుద్ధం చేస్తారు ఇరువురివద్దావున్న బాణాలు అయిపోగా, ముష్టియుద్ధానికి తలపడతారు. కిరాతుని ముష్టిఘాతాలకు తట్టుకోలేక అర్జునుడు మూర్ఛిల్లి పడిపోతాడు. తదుపరి కిరాతుడు శివుడిగా ప్రత్యక్షమై అర్జునునికి పాశుపతాస్త్రాన్ని యిచ్చాడని భారతకధనం.

శివుడే కిరాతరూపంలో వచ్చాడని మహాభారతంలో ఉటంకించడంలోని వాస్తవాన్ని అవలపెట్టి, పరిశీలిస్తే మహాభారతకధా కాలంనాటికి కిరాతులు బలమైన జాతిగా వున్నట్టు తెలుస్తోంది. తాము నివసించే అడవుల్లో తెగ నాయకులుగా ఆనాటి యుద్ధవీరుల కేమాత్రం తీసిపోకుండా, వారిని మంచి యుద్ధనిపుణులుగా వున్నట్టు కిరాతార్జునీయం సంఘటన తెలియజెబుతోంది,

ఏకలవ్యుడు, కిరాతుడు వంటి సాహస అటవిక తెగలకు చెందిన వీరులు అప్పట్లో ఎందరో వున్నట్టు భారతయుద్ధకావ్యం నిరూపిస్తోంది. ఆటవికజాతి, అన్నిరంగాల్లో నాగరికజాతి కేమాత్రం తీసిపోకుండా బలోపేతమైన జాతిగా నెల కొని వున్నట్టు అర్థమవుతోంది.

## హిడింబ దేవాలయం

మహా భారతయుద్ధకాలానికి నేటి హిమాచలప్రదేశ్ కిన్నెరఖండమని పిలువ బడేది. రమణీయమైన ప్రకృతి దృశ్యాలకు హిమాలయాలు పుట్టినిల్లుగా వుండేవి. హిమాలయ లోయల్లో పార్వతేయులు నివసించే తెగల్లో అసురగణాలు కూడా వుండేవి. నరమాంస భక్షణ కూడా మారుమూల లోయల్లో వున్నట్టు కొన్ని అసుర గణ జీవన విధానంవల్ల బయటపడుతుంది.



కులాలోయకు సమీపంలో 'మనారి'లో మహాభారత కాలంనాటి తెగలకు సంబంధించిన ఐతిహ్యం జరిగినట్టు యిప్పుడు అక్కడ నెలకొనివున్న హిడింబ దేవాలయాన్ని బట్టి తెలుస్తున్నది.

మహాభారతంలో కౌరవ పాండవుల మధ్య దాయాదుల కలహం అనేక సంఘటనలకు దారితీసింది. జూదంలో సర్వస్వం కోల్పోయిన తదుపరి అనుకున్న షరతుల ప్రకారం పాండవులు అరణ్య, అజ్ఞాత వాసాలు చేయవలసి వచ్చింది.

కప్పుడు దేవాలయాన్ని అందంగా అలంకరించుకుంటారు. సౌర సంవత్సరాదికి హిడింబ దేవాలయంలో గొప్పగా వేడుకలు జరుగుతాయి. కులులోయలోని అటవిక ప్రజలు ఉత్సాహభరితంగా హిడింబ దేవతను కొలుస్తారు.

మహాభారత యుద్ధంలో శ్రీకృష్ణుడు ప్రధాన పాత్రవహించాడు. యదుకుల సంజాతుడైన శ్రీకృష్ణుడు పాండవులకు అడుగడుగునా అండగా నిలుస్తాడు. తన మేనత్త బిడ్డలైనందున పాండవులను ఆదుకుంటాడు. అంతేగాక తన చెల్లెలు సుభద్రను అర్జునునికిచ్చి వివాహం జరిపించాడు. శ్రీకృష్ణుని అండదండలే లేనట్లయితే, పాండవులు మహాభారత యుద్ధంలో గెలవడం అసాధ్యమయ్యేది.

శ్రీకృష్ణుని రాజధాని మధురానగరం. యదురాజ్యం అధిపతి అన్న బలరాముడు. కొన్నాళ్ల తర్వాత సముద్రం ఒడ్డున ద్వారకా నగరాన్ని నిర్మించుకొని యాదవులు శ్రీకృష్ణుని ఆధ్వర్యంలో ద్వారకలో నివసించసాగారు. యదు, వృష్ణి, అంధక తెగలు రక్తసంబంధీకులు. ఈ మూడు తెగలు యదుతెగ శాఖలే.

మహాభారత యుద్ధంలో పాండవులు గెలిచారు. హస్తినాపురంలో ధర్మరాజు పట్టాభిషిక్తుడైనాడు భారతదేశంలోని సమస్త రాజులూ పాల్గొన్న భారతయుద్ధం ముగిసిన తదుపరి అంతటా ప్రశాంత వాతావరణం నెలకొన్నది.

శ్రీకృష్ణుడు ద్వారకలో విశ్రాంతి తీసుకుంటూ కాలం గడపసాగను సాంప్రదాయకంగా కొనసాగే వేడుకల్లో పాల్గొనేందుకు యాదవులంతా ఉత్సాహభరితంగా దారుకావనం చేరుకున్నారు. సాంబుడు, అనిరుద్ధుడు, కృతవర్మ, అక్రూరుడు వంటి యదువీరులు. బలరామ, శ్రీకృష్ణులు, అంతఃపుర కాంతలు స్త్రీలు, పిల్లలు వృద్ధులతోసహా యదుగణాలు జాతరలో వేళాకోలాలు, కవ్వింపులు, కేరింతలతో అత్యంత కోలాహలంగా జరుపుకుంటున్నారు. యాదవులంతా విచ్చలవిడిగా త్రాగి, తందనాలాడుతూ తిరగసాగారు

మహాభారత యుద్ధానంతరం శ్రీకృష్ణుని పరామర్శించడానికి అర్జునుడు కూడా దారుకావనం చేరుకున్నాడు. యాదవుల ఉత్సాహం మితిమీరిపోయింది. మదిరా పానమత్తులైన యాదవులు పరస్పరం కలహానికి దిగి, తమలోతామే తెగ నరుక్కునే పరిస్థితి ఏర్పడింది. ఇదంతా గమనిస్తున్న బోయతెగలు ఆశ్చర్యంతో యాదవుల వికృత చేష్టల్ని వింతగా చూస్తూ వుండిపోయారు కొందరు యాదవులు

స్థానికి బోయ స్త్రీలపై అత్యాచారాలకు పూనుకోవడం జరిగింది. దానితో రెచ్చి పోయిన బోయలు, యాదవులపైబడి తరిమి కొడుతూ, హింసించసాగారు. ఇదంతా గమనిస్తున్న శ్రీకృష్ణుడు యికపై యాదవులను అదుపులో వుంచడం కష్టమనీ వీరికి చేటుకాలం సమీపించిందని చింతించాడు. యాదవ స్త్రీ గణాన్ని వెంటనే దారుకావనం నుండి తప్పించి, హస్తినాపురం చేర్చవలసిందిగా శ్రీకృష్ణుని కోర్కెను అర్జునుడు నేరవేర్చలేక పోయాడు. శ్రీకృష్ణుడు దూరంగా ఒక పెద్ద వృక్షం నీడన మేనువాల్చి ఆలోచిస్తూ వుండిపోయాడు. ఈ లోగా 'జర' అనే బోయ తన బాణంతో శ్రీకృష్ణుని పాదాన్ని పక్షిగా భావించి గాయపర్చాడు. బాణం పాదానికి గుచ్చుకోవడంతో శ్రీకృష్ణుడు అక్కడి కక్కడే తనువు చాలించాడు.

శ్రీ మహా విష్ణువు అవతారంగా భావించి, పూజలందు కుంటున్న, లీలా మానుష విగ్రహుడైన శ్రీకృష్ణుడు ఒక బోయవాణానికి ప్రాణాలువదలడం జరిగింది. స్థానిక బోయలచే పరాభవింపబడుతున్న అంతఃపురకాంతల్ని సైతం అర్జునుడు కాపాడలేక పోయాడు. దారుకావన ప్రాంతంలోని బోయలు యదుగణాల వికృత చేష్టలకు కినుకచెంది ప్రతిదాడికి పూనుకోవడం జరిగింది. విలువిద్యలలో బోయలు ఆరితేరి వున్నందున, యాదవులను నిర్వీర్యులను చేయడం సులభమైంది. అర్జునుడు అక్కడినుండి దుఃఖభారంతో నిష్క్రమించ వలసివచ్చింది. శ్రీకృష్ణుడు నిర్యాణం చెందాడు. బోయల ప్రతీకారేచ్ఛయందు యాదవులు ఓడిపోయారు.

ఆర్యగణాలు అపారమైన బలగంతో భారతదేశంలో అనార్య తెగల్ని ఓడించి, రాజ్యాలను స్థాపించినప్పటికీ స్థానికులైన ఆదిమ తెగలు కొండలు. అడవులలో తమ స్థావరాల నేర్పరుచుకొని, స్థానికంగా చిన్నచిన్న రాజ్యాలను స్థాపించుకోవడం జరిగింది. ఆదిమ తెగలు స్వేచ్ఛా. స్వాతంత్ర్య ప్రియులు. ఒకరికి తలవొగ్గి జీవించరు.

ఋగ్వేద కాలంనుండి శ్రీకృష్ణుని నిర్యాణం వరకు కొనసాగిన చరిత్రలో స్థానిక ఆదిమ తెగలు తమ ప్రత్యేకత ప్రతిపత్తిని నిలబెట్టుకుంటూనే వస్తున్నారు, ఆర్యేతర గణాలుకొన్ని ఆర్యులతో కలిసిపోగా, భారతదేశ సామాజిక చక్రం నూతన రూపాన్ని సంతరించుకొన్నది. ఆర్యుల ఆధిపత్యంలో బ్రాహ్మణ సమాజం

ఆధిక్యతలో కొన్నాళ్లు, క్షత్రియ వర్గాల పెత్తనం మరికొన్నాళ్లు, సాగుతూ మహా భారత కాలం నాటికి తెగల సమ్మేళనం తీవ్రం అయింది.


మహాభారత యుద్ధానంతరం మరొక అయిదువందల సంవత్సరాలకు భారతదేశ సామాజిక వ్యవస్థ స్థిరత్వంపొందీ, వర్ణవ్యవస్థ బలీయంగా నిలదొక్కు కున్నది. ఉపనిషత్తుల కాలానికి యీ సామాజిక చట్రం బిగుసుకొన్నది. ఎన్ని తీవ్ర పరిణామాలు జరిగినా. ఆటవిక తెగల సాంప్రదాయిక జీవన విధానం ఆది నుంచి క్రమబద్ధంగా ఒకే వరవడిలో ఎట్టి ఒడిదుడుకులకు చారిత్రక పరిణామాలకు భంగపడకుండా నిలద్రొక్కుకుంటూనే వస్తున్నది. భారతీయ ప్రాచీన సాంప్రదాయ విలువలకు. అప్పటి ఆచార, సాంఘిక వ్యవహారాలకు ఆదిమవాసులే పట్టుకొమ్మ లుగా నిలిచి వుండడమే విశేషం.

ప్రకృతిని నమ్మి, అడవుల్ని ఆశ్రయించుకొని, ప్రకృతి బిడ్డలుగా ఆదిమ తెగలు నేలతల్లి ఒడిలో జీవిస్తూ, తమదైన జీవన సరళిని అనుసరిస్తూనే వచ్చారు. భారతీయ సమాజంలో వేలాది సంవత్సారాల కాలగమనంలో అనేక తెగలు తమ స్వరూపాన్నే కోల్పోయాయి. నూతన సమాజాలు ఏర్పడ్డాయి. తిరిగి యీ సమా జంలోనే మరికొన్ని మార్పులు చేర్పులు చోటుచేసుకున్నాయి. యింత పరిణామం జరిగి పోతున్నప్పటికీ, ఆదిమ తెగలు తమ సాంప్రదాయక విలువలను కాపాడు కుంటూనే వస్తున్నారు. భారతీయ సామాజిక ప్రాచీనతకు, యీ ఆదిమ తెగలే ప్రతిబింబాలుగా వున్నాయనడంలో సందేహంలేదు.

## తిన్నడు - శివభక్తి :

ఆటవిక తెగకు చెందిన చెంచులు విలక్షణమైన వేషభాషలు కలిగివున్నారు. భారతదేశంలోని ఆదివాసుల్లో చెంచులు ప్రత్యేక చరిత్రను కలిగివున్నారు. దశా వతార క్రమంలోని నారసింహావతారం, చెంచులక్ష్మితో ముడివడిన సంఘటన, చెంచుల ప్రాచీనతను తెలియచేస్తుంది,

చెంచులు శ్రీశైలం అరణ్యాల్లో నివసిస్తూ, అడవితల్లి ఒడిలో స్వతంత్ర జీవనం సాగిస్తారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమేగాక, తెలుగు పదానికి మూలకారకమైన త్రిలింగాల్లో ఒకటిగావున్న శ్రీశైల క్షేత్రగాధ, గిరిజన భక్తుడైన తిన్నడితో ప్రఖ్యాతిగాంచినది.



అప్పట్లో శ్రీశైల పరిసర ప్రాంతమంతా దట్టమైన అడవితో నిండి వుండేది. అచ్చటి చెంచునాయకుడైన తిన్నడు శ్రీశైల శివలింగాన్ని ప్రతి నిత్యమూ, భక్తిప్రపత్తులతో తాను వేటాడి తెచ్చిన పశు, పక్షి మాంసాదులతో నే, నైవేద్యం అర్పించి పూజిస్తూ వుండేవాడు. అమాయకమైన భక్తిగౌరవాల్ని శ్రీశైల నాథునిపట్ల కలిగివుండేవాడు.

శ్రీశైల శివలింగంలో వున్న తిన్నడి భక్తిభావానికి సంబంధించి ఒక ఐతిహ్యం ప్రచారంలో వుంది. ఒకసారి తిన్నడు శివలింగానికి పూజచేసే తరుణంలో, శివుని కంటినుండి రక్తం స్రవించడం తిన్నడు చూసాడు. తనవల్ల తీవ్రైనా అపచారం జరిగిందేమోనని తల్లడిల్లిపోయాడు. తిన్నడికి ఒక ఆలోచన చటుక్కున స్ఫురణకు వచ్చింది. తన కంటిని బాణంతో పెరికి, తిన్నడు తన కనుగ్రుడ్డును శివలింగం కంటికి అమర్చినాడట. ఇంతలో విచిత్రంగా శివుని రెండో కంటి నుండి కూడా రక్తధార కనిపించిందట. అప్పుడు తిన్నడు తన రెండో కంటినికూడా శివలింగానికి అర్పించదలిచి, తన రెండో కన్నుకూడా బాణంతో పెరికివేసిన తరువాత. శివుని రక్తంకారే కన్ను తనకు కనబడదేమోనని భావించి, తన కాలి బొటనవ్రేలును శివుని కంటిమీద వుంచి, తన రెండో కన్నుకూడా పెరికి, శివలింగానికి అమర్చినాడట. ఇంతలో విచిత్రంగా తిన్నడి రెండు కళ్లూ కన్పించియ్యట, శివుని కంటివెంట రక్తధార నిలిచిపోయిందనీ, తిన్నడి భక్తిని పరీక్షించ

తలచి శివుడు కల్పించిన మాయాజాలమేనని తలంచి, తిన్నడు వుప్పొంగిపోయి, తన జీవితాంతమూ శివభక్తిపరాయణుడిగా వెలుగొందినట్లు పురాణంవల్ల తెలుస్తోంది.

ఇందులోని నిజానిజాలు ఎలాంటివైనా, ప్రాచీనకాలంలో శ్రీశైల పర్వతారణ్యాలల్లో చెంచులు నివసిస్తున్నట్టు, యీ ఐతిహ్యం నిరూపిస్తున్నది. నరసింహావతారం ద్వారా చెంచులక్ష్మి, శ్రీశైలక్షేత్రం ద్వారా తిన్నడు చరిత్రలో చిరయశస్సు పొందినారు.

ఆటవిక తెగల జీవనసరళికి చెంచుల జీవితం మచ్చుతునక వంటిది, జంతు చర్మం మొలను ధరించి, నుదుట పట్టీ కట్టుకొని, నెత్తిమీద రంగు రంగుల ఈకలు ధరించి, విల్లు అంబుతో చెంచులు కనిపిస్తారు. అడవిలో రకరకాల మూలికలు, ఔషధములు సేకరించి, పట్టణప్రాంతాల ప్రజలకు అందిస్తారు పుట తేనె. దుంపలు, అడవిలో దొరికే పండ్లు, వేటాడిన జంతు మాంసం వీరి ఆహారం. చెంచులు సాహసవంతులు చెంచుతెగ ఆటవికుల్లో ప్రత్యేకతను సంతరించుకొన్నది.

**కళింగ బోయ రాజ్యం :**

బోయ తెగ సాహసవంతమైనది. భారతదేశ చరిత్రలో అత్యంత ప్రాచీనత కలిగిన ఆటవిక తెగ యిది. వాల్మీకి బోయ. గుహుడు బోయ. రామాయణకాలం నాటికే ప్రాచీన జాతులలో ఒకటిగా పేరుగాంచిన బోయలు చారిత్రక కాలాల్లో కూడా బోయరాజ్యాల్ని స్థాపించి, పరిపాలకులుగా చరిత్ర కెక్కారు.

ఆంధ్రదేశం సరిహద్దులు కలిగివున్న ఒరిస్సా క్రీ. పూ. ఒకటవ శతాబ్దం నాటికి రెండు రాష్ట్రాలు కలిసే వుండేవి. తరచుగా రాజుల మధ్య చేజారిపోతూ, సరిహద్దులు చెరిగిపోతూ వున్నప్పటికీ యీ రెండు ప్రాంతాల చరిత్రకు అవినాభావ సంబంధం వుండేది.

పిఠాపురం నుండి కటక్‌వరకు కళింగరాజ్యం వర్ధిల్లింది. క్రీ. పూ. 1 వ శతాబ్దంలో కళింగరాజ్యాన్ని పరిపాలించిన ఖారవేలుడు గిరిజన తెగకు చెందినవాడే, ఇతని రాజధాని ముఖలింగం. ఇది పర్లాకిమిడి సమీపంలో వుంది. జైన మతానికి ఆటపట్టుగా వుండేది. చరిత్ర ప్రసిద్ధిచెందిన హతిగుంఫ శాసనం ఖారవేలుడు వేయించినదే,

ఖారవేలుడు పరాక్రమవంతుడైన రాజు. క్రీ. పూ. 269 లో మగధను పాలించిన అశోకుడు కళింగరాజ్యంపై ఎనిమిది సంవత్సరాలు ఘోరయుద్ధం చేసాడు. అయినా కాళింగులు లొంగలేదు. రక్తం ఏరులై ప్రవహించింది, తుదకు అశోకుని యుద్ధపిపాసను బౌద్ధాచార్యుడైన ఉపగుప్తుడు చల్లార్చి, అశోకుని బౌద్ధం వైపుకు మళ్ళించాడు. పూరీ పట్టణానికి సమీపంలోని ధవళగిరిపైన ఉపగుప్తుడు బోధచేసి అశోకునికి బౌద్ధదీక్ష యిచాడు. ఆ వెంటనే కళింగ యుద్ధాన్ని ఆపివేసి, అశోకుడు మగధకు వెనుదిరిగి పోయాడు

తదుపరి అధికారానికి వచ్చిన ఖారవేలుడు మగధపై కూడా దండెత్తి తన కక్ష తీర్చుకున్నాడు కాళింగులు సాహసవంతులు. శ్రీకాకుళం, పాలకొండలు, పర్లా కిమిడి. కటకం, మహానదీపరీవాహక ప్రాంతం అంతా ఆటవిక తెగలతో నిండి వుండేది. ఖారవేలుడు లలితకళలపట్ల అభిమానం చూపినాడు. ఖండగిరి గుహలను తొలిపించి. జైనమత ప్రతిమలను ప్రతిష్ఠింపజేసాడు. ప్రజలందరిపట్ల ఆదరణ చూపి. ప్రజానురంజకమైన పరిపాలనచేసాడు.

తూర్పున ఓరిస్సా, దానిని అనుకొని మధ్యప్రదేశ్ దిగువన దక్షిణాన శ్రీకాకుళ ప్రాంతాల మధ్యభాగమంతా అడవులతో, పర్వతాలతో విస్తరించి వుండేది. దుర్గమ పర్వతాలు, ప్రాణహిత, మహానది, ఆపైన తపతీ, నర్మదా నదులు మధ్యభాగం భారతమాత కటిభాగంగా కవులచే వర్ణింపబడింది. ఈ ఆటవిక ప్రాంతాల్లో చరిత్ర కాలాల్లో బౌద్ధం, జైనం సర్వత్రా వ్యాపించి, కారుణ్య మయమైన అహింసా సూత్రాలను నేర్పి ప్రజల్ని తీర్చిదిద్దింది. భారత భౌగోళిక పరిధిలో ఈ ప్రాంతం అద్భుతమైన చరిత్రలను దాగివున్నాయి. ఆటవికులకు ఈ ప్రాంతం తల్లి ఒడివంటిది.

**కనిగిరి బోయరాజ్యం :**

క్రీ. శ. 9వ శతాబ్దంలో నేటి ప్రకాశంజిల్లాలోని కనిగిరి కేంద్రంగా బోయలు స్వతంత్రించి బోయరాజ్యం స్థాపించారు. దీనిని పూర్వం కేనకగిరి అని పిలిచేవారు. కనిగిరి, శ్రీశైలం. పైన కర్నూలువరకు నల్లమల పర్వతాలు నెలకొని వున్నాయి. ఈ అడవుల్లో చెంచులు, బోయలు అధికంగా నివసిస్తారు.

అప్పట్లో రాజమహేంద్రవరం రాజధానిగా తూర్పు చాళుక్యులు పరిపాలిస్తూ వుండేవారు. దీనినే వేంగీ రాజ్యం అనేవారు. వేంగీరాజు గుణగవిజయాదిత్యుడు.

బోయలు స్వతంత్రులైనారని తెలుసుకొని. వారిని అణచి బోయ రాజ్యాన్ని వేంగీ రాజ్యంలో కలుపుకునేందుకు సిద్ధపడ్డాడు. అప్పట్లో వెలనాడు, కృష్ణాతీరం లోనిది. వెలనాడు, పలనాడు, పొత్తపినాడులన్నీ చిన్న చిన్న రాజ్యాలను పరిపాలిస్తూకూడా, వేంగీ రాజ్యానికి సామంతులుగా వున్నందున, వీరిజోలికి గుణగ విజయాదిత్యుడు రాలేదు.

బోయలు స్వతంత్రులు, ఒకరికి తలవంచి సామంతులుగా వుండేందుకు అంగీకరించలేదు. బోయల స్వేచ్ఛా ప్రభుత్వం గుణగవిజయాదిత్యుని అహంభావాన్ని రెచ్చగొట్టినట్లయింది. రాజాధిరాజులుగా అప్పట్లో దక్షిణ భారతమంతా పరిపాలిస్తున్న చాళుక్య సామ్రాజ్యాన్ని ఒక చిన్న బోయరాజ్యం ఎదురించడాన్ని గుణగవిజయాదిత్యుడు సహించలేకపోయాడు. అందువల్ల బోయల్ని అణచివేసేందుకు, తన సేనాని పాండురంగడ్ని అపారమైన సైన్యంతో పంపాడు.

పాండురంగడు కనిగిరి బోయ రాజ్యంపై దాడిచేసాడు. బోయలు సాహసంతో పాండురంగడ్ని ఎదుర్కొన్నారు. యుద్ధం ఘోరంగా జరిగింది. కానీ అపారమైన పాండురంగడి సైన్యం ముందు బోయ సైన్యం నిలువలేకపోయింది. చుట్టూరా వున్న చిన్న చిన్న రాజ్యాలను సహాయంగా రావలసిందిగా బోయలు కోరారు. ఎక్కడో వున్న వేంగీ రాజ్యానికి మనం తలవంచి, దానికి కప్పం కట్టి సామంతులుగా వుండేకన్నా, దానిని ఎదిరించి మన స్వతంత్రంగా కాపాడుకోవడం అవసరం అని బోయలు పంపిన సందేశానికి చుట్టూరావున్న సామంతులు స్పందించలేదు.

తుదకు బోయరాజ్యం పతనమైంది. వేంగీ సేనాని పాండురంగడు కనిగిరి బోయరాజ్యంతో పాటు పొదిలి. దర్శి, కందుకూరుతోపాటు, నెల్లూరు మండలంలోని ఉదయగిరి, ఆత్మకూరు. కావలి ప్రాంతాలనుకూడా కలుపుకొని వేంగీ రాజ్యంలో భాగంగా చేసాడు,

తమ ప్రాంతంపై తామే ఆధిపత్యం వహించాలని ఒకరికీ తలవంచకూడదన్న బోయల స్వతంత్రేచ్ఛ అణగారింది. చుట్టూగల సామంతులు ధైర్యంతో ముందుకు రాలేకపోయారు ఆ విధంగా తమ ప్రాంతాలు, తూర్పు చాళుక్యుల ఆధీనంలోకి వెళ్ళిపోయాయి,

చరిత్రలో ఆటవిక తెగలు ఏ దశలలోనూ, ఏ విధంగానూ ఒకరికి తల వంచమని కనకగిరి బోయలు నిరూపించారు. స్వేచ్ఛా స్వాతంత్రాలు ఆటవికులకు పెట్టని ఆభరణాలు లొంగిపోవడం, బానిసలుగా వుండడాన్ని వారు సహించరు. ఆటవిక తెగలు స్వేచ్ఛాప్రియులు.

## కిన్నెరఖండం

ప్రాచీనకాలంలో గిరిజనులకు వైభవోపేతమైన చరిత్ర నెలకొనివున్నది. పురాణాల్లో, ఇతిహాసాల్లో గిరిజనుల ప్రస్తావన, కథలు, గాధలు కోకొల్లలుగా వున్నాయి. కొండల్ని, అడవుల్ని ఆశ్రయించుకొని జీవించే తెగలన్నీ గిరిజన జాతులకు సంబంధించి వున్నాయి.

భారతదేశానికి ఉత్తరాన శీర్షంలో పెట్టనికోటగోడలవలె పడమరనుంచి, తూర్పుకు పదహారువందల మైళ్ళు విస్తరించివున్న హిమాలయ పర్వతాలు భారతేతిహాసంలో మహిమాన్వితమైన స్థానాన్ని పొందివున్నాయి. హిమపర్వత లోయల్లో నివసించే పార్వతేయులు గిరిజనజాతికి చెందినవారేనని చరిత్ర చెబుతోంది. కిన్నెరులు, కింపురుషులు, యక్షులు, అసురులు కిరాతులు హిమ పర్వత సానువుల్లో నివసించేవారు.

హిమాలయాల్లో హిమాచలప్రదేశ్ అత్యంత సుందరమైన ప్రాంతం. దీనినే కిన్నెరఖండం అని పురాణాలు వర్ణించాయి. ప్రాచీన భారతీయ సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని పొందిన మహాకవి కాళిదాసు తన కావ్యాల్లో హిమాచల ప్రదేశాన్ని కథావస్తువుగా తీసుకున్నాడు. మేఘసందేశం, కుమారసంభవం, కావ్యాలకు హిమాలయాలే మాతృకలు. కాళిదాసు మేఘసందేశంలో యక్షుల ప్రస్తావన తెచ్చాడు. యక్షతెగ నాయకుని కావ్యకథా నాయకునిగా ఎన్నుకున్నాడు.

హిమాలయ పర్వత లోయల్లో పడమర నుండి తూర్పు వరకు కాశ్మీరు (కశ్యప్‌మార్గ్), గాంధార, స్వాత్, కుమావ్, నేపాల్, భూటాన్; సిక్కిం, టిబెట్టు (త్రివిష్టపం) బర్మా, (బ్రహ్మదేశం), అస్సాం (ప్రాగ్జ్యోతిషపురం), నెలకొనివున్నాయి. నాటినుండి నేటివరకు ఈ ప్రాంతాల్లో ఆదివాసితెగలే నివసిస్తున్నాయి ఆదివాసులు ప్రత్యేక వేషభాషలు, సంప్రదాయాలు జీవన విధానాన్ని కలిగివున్నారు.

నేటి హిమాచల్‌ప్రదేశ్ ప్రాచీనకాలంలో కిన్నెర ఖండమని పిలవబడేది. హిమాచల్‌ప్రదేశ్‌లోని కులులోయ అత్యంత సుందరప్రదేశం. ఆర్య, అనార్యులకు జరిగిన శంబరయుద్ధం యీప్రాంతంలో జరిగింది. అసురజాతి యిచ్చట నివసించేది. హిడింబాసురునిచంపి, హిడింబను వివాహమాడిన భీముని ఉదంతం యిక్కడిదే. కులులోయలో హిడింబ దేవాలయంకూడా నెలకొని పూజలో జరుపుకుంటున్నది. ఇచ్చట నెలకొనివున్న జాన్సర్ బావర్ లోయలోని ప్రజల్లో నేటికీ పాండవులు అనుసరించిన అన్నదమ్ములందరూ ఒకే భార్యను కలిగివుండే ఆచారాన్ని అనుసరిస్తారు.

హిమాచల్‌ప్రదేశ్‌లో కిన్నెర పేరుతో నేటికీ ఒక జిల్లా ఏర్పడివుంది. కిన్నెరులు పురాణాల్లో వర్ణించబడినారు. సంగీత, నృత్య కళా రూపాలకు కిన్నెరులు పేరుగాంచారు. కిన్నెరజాతి గిరిజన జాతికి చెందిందే. దీనినిబట్టి కిన్నెరుల ప్రాచీనత మనకు తెలియవస్తోంది. సిమ్లావద్ద సట్లెజ్‌లోయలో కిన్నెరులు నివసిస్తారు.

నేడు బదరీనాథ్ ప్రాంతంగా పిలువబడుతున్న గఢ్వాల్ ఒకప్పటి సంస్థానం యిది బదరినాథ్ టిబెట్టుకు సరిహద్దు ప్రదేశం. గంగానది పుట్టుకస్థానం యిక్కడకు పదునాలుగు మైళ్ళలో గోముఖ పేరుతో పిలువబడుతుంది. యిచ్చటనే 'అలకాపురి' వున్నట్టు పురాణ కథనం.

ఋషీకేశ్ నుండి బదరీనాథ్ వెళ్లే హిమాలయ సానువుల్లో ఋషీకేశ్‌కు 70 మైళ్ళ పైభాగాన 'పాండుకేశ్వర్' పేరిట ఒకప్రాంతం నెలకొనివుంది. పాండురాజు అవసాన దశలో యిచ్చట నివసించాడనీ, ఆయనతోపాటు దేవేరులైన కుంతి, మాద్రి ఆయనకు తోడుగావుండి, పాండురాజు సలహామేరకు స్థానిక దాయకులతో పాండవులను కని, పెంచినట్లు మహాభారతం తెలియజేస్తోంది.

మధ్యహిమాలయా ప్రాంతాన్ని నేపాల్ అంటారు. ప్రాచీనకాలంలో దీన్ని కిరాతదేశంగా పిలిచారు. ఇచ్చటి ప్రజలు కిరాతులు. కిరాతతెగ గిరిజనజాతికి చెందింది కిరాతులు నేపాల్ దేశాన్ని పరిపాలించారు.

ఈశాన్య భారతదేశంలో నెలకొనివున్న గణరాజ్యాలుకూడా ఆదివాస ప్రాంతాలుగానే వుండేవి. శాక్యులు' కోలీలు, ముండాలు, లిచ్ఛావీలు, మల్లులు

ఆదివాసీ జాతులు. ఈ ప్రాంతం చిన్నచిన్న గణరాజ్యాలుగా వుండేవి. ఇవి అనాడే ప్రజాస్వామిక సూత్రాలలో నెలకొని వుండేవి.

ప్రాచీన కాలంనాటి ఆదివాసీలకు వైభవోపేతమైన చరిత్ర నెలకొనివుంది. హిమాలయ పర్వతలోయల్లోని ప్రాచీన, చారిత్రక ఘటనలు పురాణాలు, ఇతర కావ్యాలనిండా చోటుచేసుకొని వున్నాయి. ఆదివాసీల చరిత్రే ప్రాచీన భారతీయ చరిత్ర అని పేర్కొనవలసివుంది. ఈ శాన్య భారతంలోనూ, నేపాల్‌లోనూ మల్లులు, కిరాతులు పరిపాలకులుగా వున్నారు. కిరాత రాజైన జితాదస్తి మహా భారతకాలంనాడు నేపాల్ దేశాన్ని పాలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ శాన్య భారత దేశంలో ముండా జాతి చరిత్ర ప్రసిద్ధి చెందింది. గడ్వాల్ చరిత్ర వైభవో పేతంగా విరాజిల్లింది.

క్రీ. శ. 640లో గడ్వాల్‌ను పాలించిన రాజులు బలమైన కోటలు కట్టుకొని, రాజ్యాలు స్థాపించారు. శృంగసేవగం పోయీ కాలంలో బలమైన రాజు. టిబెట్టు అప్పట్లో బలీయమైన రాజ్యాంగా వుండేది.

నేపాల్ రాజవంశంతో అశోకుడు సంబంధ బాంధవ్యాలను ఏర్పరచు కున్నాడు. తనకుమార్తె చారుమతిని నేపాల్ రాజకుమారునికిచ్చి వివాహం చేసాడు. చారామతి నేపాల్‌లో బౌద్ధాన్ని ప్రవేశపెట్టింది లలిత పట్టణాన్ని నిర్మించింది. స్వయం భూనాథ్ దేవాలయాన్ని నిర్మించి, బృహత్తరమైన పగో డాలను నిర్మింపజేసింది.

నేపాల్‌లోని పశువతినాథ్ దేవాలయాన్ని పంచపాండవులు నిర్మించారని చెప్పబడుతోంది. మహాభారత యుద్ధానంతరం పాండవులు సింహాసనాన్ని వార సులకు యిచ్చి, తాము స్వర్గారోహణ యాత్ర చేసినట్లు తెలుస్తోంది. హిమ పర్వత లోయల్లో జన్మించిన పాండవులు, అవసాన కాలంలో హిమాలయ పర్వతాల్లోనే దేహయాత్ర చాలించారు. పాండవులు గిరిజనుల ఆచారాలనే పాటిస్తు వచ్చారు. తండ్రి పాండురాజు మృతదేహాన్ని భక్షించేందుకు పాండవులు సిద్ధపడ్డారు. సహ దేవుడు తెగించి పాండురాజు చిటికెన వ్రేలును తిన్నాడని కథనం. అప్పట్లో హిమ లయాల్లోని ఆదివాసీ తెగల్లో పెద్దల మృతదేహాన్ని భక్షించే ఆచారముంది.

హిమాలయ తెగల్లో బహుభర్తృత్వ సాంప్రదాయం వుండేది. పాండవులు ద్రౌపదిని వివాహమాడిన పద్ధతి యీ ఆచారాన్నే సూచిస్తున్నది. వైవిధ్యమైన

ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు నేటికీ గిరిజనుల్లో ఒకనాటి సాంప్రదాయాలే ప్రతిబింబిస్తున్నాయి. ఆదిమ భారతీయుల వింత అలవాట్లు, ఆచారాలు నేటికీ మనకు అక్కడక్కడా దర్శనమిస్తూనే వున్నాయి.

ప్రపంచ మానవ శాస్త్రజ్ఞులకు పరిశోధన కేంద్రంగా, మన దేశపు కేంద్ర పాలిత ప్రాంతంగా బంగాళాఖాతంలోని అండమాన్ నికోబార్ దీవుల సముదాయం ప్రసిద్ధి పొందింది. అండమాన్ నికోబార్ దీవులలో సుమారు 319 చిన్నా, పెద్ద దీవులు ఉత్తర, దక్షిణాలుగా వరుస కట్టి వున్నాయి దక్షిణ భాగానవున్న హిందూ మహాసముద్రంలో కన్యాకుమారికన్నా దక్షిణాన వున్నది. సుమారు 725 కి. మీటర్ల పొడవూ, 8293 చదరపు కిలో మీటర్ల వైశాల్యం వున్న ఈ దీవులకు దాదాపు 15 కోట్ల సంవత్సరాల ప్రాచీనత వుంది అయితే కొన్ని వేల సంవత్సరాల చరిత్రగల మానవుని గురించి మనకు తెలియవస్తోంది ఆ ద్వీపంలో పుట్టి పెరిగిన మానవజాతి కొక, ఆఫ్రికా నీగ్రో, ఆసియా, మంగోల్ జాతులు యిక్కడికి వలస వచ్చినట్టు చారిత్రక ఆధారాలవల్ల తెలుస్తోంది. ఆ కాలంలో సముద్రాల మీదుగా యీ జాతుల వలస ఎలా సాగిందో నేటికీ అంతుబట్టని రహస్యంగానే వుంది.

అండమాన్ దీవుల చరిత్ర తెలుసుకుంటే, ఆదివాసుల చరిత్ర తెలుసుకున్నట్లవుతుంది. మార్కోపోలో ఈ దీవుల్లో నరభక్షకులున్నారని వ్రాసాడు. నికోబార్ దీవులను లంకబాలుగా గ్రీకు చరిత్ర కారులైన జెరినిటాలమీ వ్రాశారు. చైనా యాత్రికుడు ఐషింగ్ ఈ ప్రాంతాన్ని లోజెన్‌కువా (దిగంబరుల దేశం) అని పేర్కొన్నాడు. కొందరు ఇది హనుమంతుని దేశం అనీ రాముని అరణ్య వాసం యిక్కడే జరిగిందని అంటారు. క్రీ శ. 1051 నాటి చోళుల శిలాశాసనంలో ఈ దీవులను 'నక్కవరం' అని అన్నారు.

ఈ ప్రాంతంలో భయంకర తుఫానుల తాకిడి ఎక్కువ. ఈ తుఫానుల్లో చిక్కుకొని వాణిజ్యనౌకలు ఈ దీవులను చేరుకోవడం, ఆనావికులకూ యిక్కడి ఆదిమ వాసులకూ కొట్లాటలు జరగడం తరచుగా సంభవిస్తూ వుండేది. ఆఫ్రికా నుంచి వలస వచ్చిన నీగ్రోయిట్స్ ఆచార సాంప్రదాయాలు విచిత్రంగా వుంటాయి. ఇటీవల దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా ఎన్నికైన నెల్సన్ మండేలా గిరిజన తెగకు చెందిన వాడే. దక్షిణాఫ్రికా ఆదిమానవులకు పుట్టినిల్లు అని భావించబడుతోంది.

ఆదిమానవుడు యిక్కడే పుట్టినట్టు కొందరు వాదిస్తున్నారు. దక్షిణాఫ్రికా ఆదిమ వాసుల ఆచార సాంప్రదాయాలు అండమాన్ నికోబార్ దీవుల్లోని ఆదిమ వాసుల్లో కనిపిస్తాయి.

ఈ విధంగా ప్రపంచ వ్యాప్తంగా ఆదిమ వాసులు ఆ ప్రాచీన కాలం నుండీ యీ భూమండలం మీద నివసించే ఆదిమ మానవులని తేట తెల్లం అవుతోంది. శ్రీలంకలోని వెడ్డాలు అండమాన్ దీవుల్లోని ఓంగేలు, ఆఫ్రికాలోని నీగ్రోలు, ఆస్ట్రేలియాలోని ఆదిమవాసులు, అమెరికాలోని రెడ్ఇండియన్‌లు, హిమాలయ పర్వతలోయల్లోని గద్దీలు, కిన్నెరులు, నేపాల్‌లోని కిరాతులు, వాల్మీకులు, చెంచులు, బోయలు, శబరులు, గోండాలు, తదితర ఆదివాస తెగలన్నీ ఆదిమ తెగల సంతతికి చెందుతున్నాయి. వీరందరి మధ్య ఆహార, విహారాల్లో అలవాట్లల్లో సారూప్యత నెలకొనివుంది.

చారిత్రక కాలాల్లో గిరిజన రాజ్యాలు భారతదేశం నలుమూలలా అనేక చోట్ల స్థాపించబడినాయి. గిరిజన రాజులు బలపరాక్రమాలు గలవారు. సాహసికులు. వింధ్య పర్వతారణ్యాలలో నెలకొనియున్న భ్రమర కోట్యదుర్గం, చక్ర కోట్య దుర్గములు అనితరసాధ్యమైనవి. భ్రమర కోట్యము ఇంద్రావతీ నది గోదావరి నదిలో కలియు చోటనున్న స్థల జల దుర్గము. ఈ దుర్గము మిక్కిలి బలిష్ఠమైనది. ఈ దుర్గము చక్ర కోట్యాధిపతికి లోబడియున్న సామంత రాజ్యము.

చక్రకోట్య దుర్గము ఇంద్రావతీ నది తూర్పునుండి దక్షిణముగా తిరిగిన మలుపులోనున్నది. అందుచేత ఉత్తరముగాను, పశ్చిమముననూ దానికి త్రవ్వని యగడ్తగా ఆ నది ప్రవహించుచున్నది. కోట గోడలు మిక్కిలి బలిష్టములైనవి.

చక్రకోట్యాధిపతి ధారావర్షుని కాలంలో వేంగిరాజులు ఈ దుర్గాన్ని ఆక్రమించారు. వింధ్యవాసిని వీరి కులదేవత. వింధ్యారణ్యాలలో గిరిజన రాజ్యమిది.


కళింగ రాజ్యాన్ని పాలించిన ఖారవేలుని దగ్గరనుంచి కనిగిరి బోయ రాజ్యం దాకా చరిత్రలో గిరిజన రాజ్యాల వైభవం వర్ణనాతీతం పురాణాల్లో, ఇతిహాసాల్లో వర్ణించబడి ఆదివాసులు, పార్వతేయుల కథా ఘట్టాలు, చరిత్రక కాలాల్లోని గిరిజన తెగల రాజరిక విశేషాలు కమనీయంగా వుంటాయి.

'ట్రైబల్స్' పేరిట యీనాడు పిలువబడుతున్న గిరిజన తెగల చరిత్రను కాలం పొరల్లో దాగివున్న ఘట్టాలను వెలికితీస్తే. రత్నఖచిత గాథలు బయట పడతాయి. నమ్మశక్యం గాని, యదార్థ ఘట్టాలు వెలికివస్తాయి.

# 2

# ట్రైబల్ లైఫ్

[గిరిజన తెగల జీవనసరళి-
ఆచారవ్యవహారాలు-అలవాట్లు]



మానవుని జీవన విధానంలో వ్యవసాయం పెద్ద ముందడుగు. వ్యవసాయం చేయడం నేర్చిందాకా, ఆదిమానవులు సంచార జీవితాన్నే గడిపేవారు. స్థిర నివాసం అంటూ వుండేదికాదు. ఆహారాన్ని వెతుక్కుంటూ ఒకచోటనుండి మరొక చోటికి మానవతెగలు వలసలు వెళుతూ వుండేవి.

వ్యవసాయం తొలుత ఎప్పుడు, ఎక్కడ ప్రారంభమైందో సరిగ్గా తెలియదు. సుమారు పదివేల సంవత్సరాల క్రితం వ్యవసాయానికి పునాది ఏర్పడిందని చరిత్రకారులు అంచనా వేస్తున్నారు.

సుమారు 40 వేల సంవత్సరాల క్రితం మానవుడు కొన్ని మొక్కల నుండి లభించే విత్తనాలు తినేవాడు. ఆరకంగా నేలమీద దొరికిన విత్తనాలు మొలిచి, పెరిగి పెద్దవి కావడం మానవుడు చూచి గ్రహించాడు. ఆహార పదార్థాల కొరత ఏర్పడినప్పుడు యీ విత్తనాలు మొలకెత్తడం గురించి ఆలోచించాడు. ఆ ఆలోచనే వ్యవసాయం ద్వారా ఆహారోత్పత్తికి నాంది పలికింది.

వ్యవసాయం మానవ చరిత్రలో చాలా ముఖ్యమైన భాగం. వ్యవసాయం ప్రారంభించిన తరువాత మానవుడు తన ఆహారం అవసరాల నిమిత్తం వేటపై ఆధారపడడం తగ్గించాడు. వ్యవసాయాన్ని అభివృద్ధిపరిచి, ఆహార అవసరాలు నిమిత్తం స్థిరజీవనానికి అలవాటు పడ్డాడు. ఈ విధంగా మానవ జీవితంలో మార్పులు వచ్చాయి. వ్యవసాయం చేయాలంటే దానికి అనువైన భూమిని సమకూర్చుకోవాలి. అలాగే నీరు. పొలం దున్నడానికి కావలసిన సాధనాలు, జంతువులు, అవసరం అయ్యాయి. పొలంవద్ద పంటను కాపాడుకోవడానికి, పొలాల వద్దనే నివాసం వుండాలి. ఆ విధంగా మానవ జీవితంలో స్థిరనివాసానికి ప్రాతిపదిక ఏర్పడింది.

వ్యవసాయం, స్థిరజీవనం ఏర్పడిన తరువాత భారతదేశంలో మానవతెగల జీవన విధానంలో కొత్తమార్పులు చోటుచేసుకున్నాయి. మైదాన ప్రాంతాల్లో ద్రావిడులు, నాగులు, పణులు, యక్షులు స్థిరపడగా, కొండల్లో; అడవుల్లో అప్పటికే జీవిస్తున్న ఆటవిక తెగలు ఆయా ప్రాంతాల్లో స్థిరజీవనాన్ని ఏర్పరచుకున్నాయి.

హరప్పా మొహంజదారో నాగరికత ననుసరించి నదీతీరాల్లో మైదాన ప్రాంతాల్లో ద్రావిడ తెగలు వ్యవసాయాన్ని బాగా అభివృద్ధి చేసుకున్నాయి. ఆర్యుల రాకతో కొంతకాలం ఆర్య, అనార్య తెగలమధ్య యుద్ధాలు జరుగుతూ, వాటిమధ్య సహజీవనం పరస్పర సంబంధాలు ఏర్పడిన తదుపరి, వ్యవసాయం, వాణిజ్యం, నాగరికత, చేతిపరిశ్రమలు సర్వతోముఖంగా విస్తరించాయి. వర్ణ చట్రవ్యవస్థం బాగా యిదే దశలో బిగుసుకొన్నది.

అయితే వర్ణవ్యవస్థ చట్రంలో యిమడడానికి యిష్టపడని ఆటవిక, గిరిజన తెగలు మైదాన సంస్కృతికి దూరంగావుంటూ, కొండలోయల్లో, అడవుల్లో

స్థిరజీవనం ఏర్పరిచుకొని జీవించనారంభించాయి. అయినప్పటికీ ఆటవికతెగల్లో స్థిరజీవనం పాక్షికంగా మాత్రమే తొలుత జరుగుతూ, కాలక్రమంలో ఆటవిక తెగలు ఆయా ప్రాంతాల్లో స్థిరజీవనాన్ని పొందాయి. సంచార జీవితంకూడా జీవన విధానంలో ఒక భాగంగా వుంటూ వస్తూనేవుంది.



రమణీయమైన ప్రకృతి దృశ్యాలకు హిమాలయాలు పుట్టినిల్లు. 'సముద్ర మట్టానికి 2000 నుండి 20000 అడుగుల ఎత్తువరకు హిమాలయా పర్వతాలు ఎదిగి వున్నాయి. ఆకాశాన్నంటే, హిమశిఖరాలు తెల్లని మంచుతో సదా కప్పబడి, అందాలతో విరజిల్లుతూ వుంటాయి. పడమర నుండి తూర్పుకు పదహారువందల మైళ్ళు దక్షిణం నుండి ఉత్తరం రెండువందల మైళ్ళ విస్తరించి, భారతదేశానికి నడినెత్తిన పెట్టని కోటగోడల్లా హిమాలయాలు విస్తరించి వున్నాయి.

పడమటి హిమాలయాలు గాంధార (నేటి పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లు), కాశ్మీర్‌లతో ప్రారంభమై, హిమాచలప్రదేశ్, పైనటిబెట్టు తదుపరి గఢ్వాల్, కుమాన్, భూటాన్, నేపాల్ భారతదేశంలోని సిక్కిం, అస్సాం, నాగాలాండ్ అరుణాచలప్రదేశ్, మిజో, మణిపూర్, మేఘాలయ, త్రిపుర. ప్రక్కన బర్మా వరకు హిమాలయాలు తమ ఒడిలో పొదివి పట్టుకొని వున్నట్టు యీ ప్రాంతాలు ప్రకృతి దృశ్యాలతో నెలకొని వున్నాయి.

హిమాలయ సానువుల్లో నెలకొనివున్న యీ ప్రాంతాలంతటా ఆదివాసీ, గిరిజన తెగలు నివసిస్తూ, తమదైన ప్రత్యేక జీవన విధానాన్ని, ఆచారాల్ని, అలవాట్లనీ, కలిగి వున్నాయి. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న యీ ఆదివాసీ,

గిరిజన తెగలు భిన్నమైన పేర్లతో పిలువబడుతూ, దేనికదే ప్రత్యేకతను సంతరించుకొని వున్నాయి.

## కిన్నెర తెగ

నేటి హిమాచలప్రదేశ్‌లో ఎనిమిది జిల్లాలు నెలకొని వున్నాయి. కంగ్రా-కులు (2) లాహుల్, స్పితి (3) చాంబా (4) కిన్నెర (5) మండిబా మహాసు సిర్మూర్. పై ఎనిమిది జిల్లాలలో కాంగ్రా కులులోయ, లాహుల్, స్పితి కిన్నెర జిల్లాలు హిమాలయ పర్వతాల్లో ఎత్తైన పర్వతశిఖరాలు గలవి. అతిశీతల ప్రాంతాలుకూడా. వూపిరి బిగవట్టి చూడవలసిన ప్రకృతి దృశ్యాలతో, సదా మంచుతో కప్పబడిన శిఖరాలు నదీనదాలు, జలపాతాలు. లోయలు, సాలవృక్షాలతో నేత్రానందకరంగా వుంటాయి.

కిన్నెర జిల్లాకు స్పితినుండి సట్లెజ్‌నది రెండుగా విభజిస్తుంది. పురాణాల్లో, మహాభారతంలో వర్ణించబడిన కిన్నెరులు సంగీతప్రియులు. అందమైనజాతి, 'కల్ప' పట్టణం జిల్లాకేంద్రంగా వున్నది. ఇది టిబెట్టు సరిహద్దు ప్రాంతం. స్పితి నది ఉత్తరంగానూ, బాస్పానది దక్షిణ, తూర్పుగానూ ప్రవహిస్తూ సట్లెజ్‌లో కలుస్తాయి. పూర్వకాలంలో యీప్రాంతం హింమూరాజుల ప్రాబల్యంలోవుండేది. హిందుస్తాన్ టిబెట్టు హైరోడ్డు హెదవుగా ప్రాచీనకాలంలో వర్తక వాణిజ్యాలు జరిగేవి

హిమాచల ప్రదేశ్‌లోని మహాసు జిల్లాలో అంతర్భాగంగావున్న కిన్నెరజిల్లా 1966 లో విడదీయబడి, ప్రత్యేక జిల్లాగా ఏర్పరచబడింది. బాస్పానది ఎత్తయిన మహాపర్వతాల మధ్యగా ప్రవహించి, కిన్నెర జిల్లాలో 45 మైళ్ళు ప్రవహించి, తుదకు సట్లెజ్ నదిలో కలుస్తోంది. ఈ ప్రాంతాన్ని కర్చామ్ అంటారు. బాస్పా పరీవాహక ప్రాంతం పవిత్రమైన కేదార్‌నాథ్. బదరీనాథ్, ప్రదేశానికి దారితీస్తోంది. బషావర్ రాజధాని రాంపూర్‌కు యీ మార్గం ద్వారం వంటిది. రాంపూర్ రాజరిక వ్యవస్థలో కిన్నెర ప్రాంతం ఒకప్పుడు అవిభాజ్యంగా వుండేది కల్ప, చిని ప్రాంతాలు మహాసు జిల్లాలో హైందవ మతంలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకొని. ప్రసిద్ధ యాత్రా స్థలాలుగా వున్నాయి. కిన్నెర జిల్లాలోని మరొక ప్రాంతం స్పితి, సట్లెజ్ లోయల్లో నెలకొనివుంది. ది హిందూస్తాన్,



టిబెట్టు రోడ్డు యీ ప్రాంతంగుండా సాగిపోతూవుంది. షిప్కికనుమ భారతదేశం నుండి టిబెట్టులోకి ముఖద్వారంగా వుంటుంది. పేహామార్గం టిబెట్టుతో వాణిజ్యానికి సాంస్కృతిక సంబంధాలకు ఒకప్పుడు నిలయంగా వుండేది. ఈ ప్రాంతంలోనే ప్రసిద్ధి చెందిన టాబో, కిబౌద్ధారామాలు నెలకొనివున్నాయి. మహాయాన బౌద్ధానికి చెందిన యీ పవిత్ర బౌద్ధారామాలు ఒకనాటి చరిత్రకు అద్దం పడుతున్నాయి.

కిన్నెరులు తమ ప్రత్యేకమైన ఆచారవ్యవహారాలతో అలవాట్లతో జీవిస్తారు. వీరికి గ్రామదేవతల్ని పూజించడం యిష్టం. దాక్ష, ధాన్యం తదితర పంటలను పండిస్తారు.

కిన్నెరుల ఒకనాటి వైభవాన్ని గతానికి గుర్తుగా కలిగి వున్నారు. నేటి కిన్నెర ప్రజలు నేత పరిశ్రమలోనూ, చర్మకార వృత్తిలోనూ, వడ్రంగి వృత్తిలోనూ స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. ఆధునిక భారతదేశంలో షెడ్యూల్డ్ ప్రాంతంగా కిన్నెరజిల్లా ప్రకటింప బడింది. షెడ్యూల్డ్ తెగల జీవన విధానాన్ని కిన్నెరులు అనుసరిస్తున్నారు.

హిమాలయ ప్రజలు నిత్యం సంతోషంలో, ఆనందంతో జీవిస్తూ వుంటారు. కల్లా కపటం ఎరుగని ప్రజలు. వీరు కష్ట జీవులు. నిరాడంబరత, నిజాయితీ,

ధైర్యం, ఆత్మవిశ్వాసం వీరిలో ఎక్కువ. కిన్నెరులు హిందువులు. గ్రామ దేవతలను పూజిస్తారు. వీరిలో కొందరు కొండల మీద వ్యవసాయం చేస్తారు. కొండవాలు ప్రదేశంలోని సారవంతమైన భూమిని చదునుచేసి పంటలు పండిస్తారు.

కిన్నెర జిల్లాలో చినీ, పియూ, సాంగ్లా, కల్ప ప్రాంతాలు ప్రసిద్ధి చెంది వున్నాయి. కిన్నెర కైలాస్ శిఖరం అత్యద్భుతమైనది. బాష్పాలోయలో ద్రాక్ష తోటల సాగు ఎక్కువగా ఉంటుంది. ఈ ప్రాంతం ద్రాక్ష పంటకు ప్రసిద్ధి చెందింది. కిన్నెర జిల్లాకు ముఖ్యపట్టణమైన కల్ప సుందర ప్రాంతం

స్వతంత్ర భారతంలో కిన్నెర జిల్లా ప్రత్యేకతను సంతరించుకొని, ఆధునిక జీవన విధానాన్ని సంతరించుకుంటోంది. కిన్నెరులు తమ ప్రాచీనమైన ఆచార, సాంప్రదాయాల్ని అనుసరిస్తూ, జీవన విధానంలో కొత్త పద్ధతుల్ని అనుసరిస్తున్నారు. కాలంతో పాటు వచ్చే మార్పులు కిన్నెరులలో కూడా కనిపిస్తాయి. కానీ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు మాత్రం పూర్వీకులనుండి సంక్రమించిన ప్రత్యేక జీవన సరళి నేటికీ కిన్నెరులలో అంటిపెట్టు కొనేవుంది. ఇదే ఆటవిక తెగల ప్రత్యేకత.



కులుసంత

భారతదేశ భౌగోళిక సరిహద్దులో నెలకొని వున్న కిన్నెర జిల్లా ప్రత్యేకతను పొందివుంది. ఇది టిబెట్టుకు సరిహద్దుగా వుండి, టిబెట్టుతో జరిగే వర్తక సాంస్కృతిక వ్యవహారాల్లో ప్రధాన పాత్ర వహించింది. ఈ ప్రాంతంలో బౌద్ధం చారిత్రక కాలాల్లో విస్తరించి, భారత దేశంనుండి బౌద్ధం టిబెట్టులో ప్రవేశించడానికి నెలవుగా వున్న కిన్నెర ప్రాంతం చరిత్రలో తన ప్రత్యేకతను కలిగివుంది.

కిన్నెరులు అందమైన జాతి. సంగీత ప్రియులు. విరామ సమయల్లో ఆట పాటలతో ప్రొద్దు పుచ్చుతారు. గ్రామీణ జీవితానికి ఆటపట్టుగా, ప్రాచీన సాంప్రదాయాలకు నెలవుగా, కిన్నెరులు తమదైన జీవన సరళిని కలిగి వుంటూ, భారతీయ సాంప్రదాయిక శైలిలో ఒక భాగంగా నెలకొని వున్నారు. కిన్నెరులు కల్లా కపటం తెలియని పర్వత జాతి తెగగా, 'నేటికి తమ పూర్వీకుల అలవాట్లను, సాంప్రదాయాలనే అనుసరిస్తూ, ఆధునిక భారతంలో కలిసి జీవిస్తున్నారు.

వివిధ్న తెగలకు, ప్రజలకు హిమాలయాలు పుట్టినిల్లుగా వున్నాయి. హిమాలయ ప్రజల నిరంతర కష్టజీవులు. ప్రకృతిని నమ్మి కొండలోయల్లో నదీ నదాల వెంట జీవనం సాగిస్తూ వుంటారు. సంవత్సరంలో కొంత మేరకు స్థిర నివాసులుగానూ, సగం మేరకు సంచార జీవితాన్ని గడుపుతూ వుంటారు.

**కులులోయ గద్దీలు :**

హిమాలయాల్లో దేల్‌ధార్ శ్రేణి పర్వత సానువుల్లో కులులోయలో గద్దీ తెగ ప్రజలు నివసిస్తూ వుంటారు. నిత్యం మంచుతో కప్పబడిన పర్వత శ్రేణులివి. గద్దీ ప్రజలు హిందువులు. పశ్చిమ హిమాలయాల్లోని కాశ్మీరులు, చాంబియాలు, గద్దీలు, కిన్నెరులు పొడవైనవారు. అందమైన విగ్రహం, దీర్ఘనాసిక గలవారు వీరు ముఖ్యంగా పాలు, పెరుగు, పండ్లు, కూరగాయాలు భుజిస్తారు. వీరిలో మాంసాహారులు చాలా తక్కువ.




హిమాలయ ప్రజలు

గద్దీల [illegible]. వ్యవసాయం వీరి ముఖ్యవృత్తి. స్త్రీలు యింటిని

అంటిపెట్టుకొని గృహకృత్యాలు నిర్వహిస్తూ వుంటారు. పురుషులు అనేక ప్రాంతాలు సంచరిస్తూ గొర్రెలు, మేకల మందలను మేపుకుంటూ తిరుగుతూ వుంటారు. గొర్రెల మందలను మేపు కుంటూ తిరుగుతున్నప్పుడు వీరికి అనేక కష్ట నష్టాలు ఎదురవుతూ వుంటాయి. ఎలుగుబంట్లు వంటి క్రూరమృగాలు మేకల మందలపై దాడి చేస్తూ వుంటాయి. అప్పుడు వీరికి రక్షణగా వేటకుక్కలు వీరితో పాటు వుంటూ మేకల మందలను కాపాడుతూ వుంటాయి. కొన్ని నెలలుగా వీరు సంచరిస్తూ, మేకల, గొర్రెల మందలను పెంచుకుంటూ సంచరిస్తూ వుంటారు.

కులులోయలో సంతలు జరుగుతూ వుంటాయి. చుట్టూ వున్న గ్రామీణు లంతా యీ సంతలకు వచ్చి, కావల్సిన వస్తువులు, నిత్యావసర వస్తువులు, కొనుగోలు చేసుకొని పోతూవుంటారు. సంతలలో గ్రామీణులకు కావలసిన అన్నిరకాల వస్తువులు ఆ ప్రాంత ప్రజల జీవన విధానానికి అవసరమైన వన్నీ లభ్యమవుతూ వుంటాయి.

కులూలోయలో 'దసరా వుత్సవం' వైభవంగా జరుగుతూ ఉంటుంది. గద్దీ ప్రజలు తమ యిష్ట దేవతలను దసరా వుత్సవంలో వురేగిస్తు వేడుకలు జరుపుకుంటారు. సంగీత, నృత్య విన్యాసాలతో, బృందగానాలతో రంగురంగుల వేష ధారణలో దసరా వుత్సవాలను గద్దీ ప్రజలు అత్యంత వుత్సాహంతో జరుగుకుంటారు. కులులోయలో రఘునాథ్‌జీ విగ్రహాన్ని గొప్ప సంరంభంతో వూరేగిస్తూ, వేడుకలు నిర్వహిస్తారు.



[illegible]

దసరా వుత్సవాల్లో పెద్దపెద్ద సంతలు జరుగుతూ వుంటాయి.

దుస్తులు, పండ్లు ఆపిల్స్, తదితర స్థానికంగా పండే పండ్లు, యితర వస్తువులను గద్దీలు యీ సంతలలో అమ్మకం చేసుకుంటారు.

దసరా వుత్సవాల్లో కులు టోపీలు ప్రసిద్ధిచెంది వుంటాయి. యివి అందంగా వుంటాయి. సంతలకు వచ్చేప్పుడు ఉత్సవాల్లో కులూ ప్రజలు యీ టోపీలను ఉపయోగిస్తూ వుండడం ప్రత్యేకగా భావిస్తారు. యితర ప్రాంతాలనుండి వచ్చిన యాత్రికులు కులు టోపీలను ముచ్చటపడి కొనుగోలు చేస్తారు. కులు టోపీలకు మంచి గిరాకీ వుంటుంది.

గద్దీలు యీ సంతలలో తాము తెచ్చిన వస్తువులు అమ్మి డబ్బు చేసుకొని, తిరిగి తమకు కావల్సిన సిగిరెట్ లైటర్స్. టార్చిలైట్లు, యింకా యితర గృహోప కరణ సామాగ్రిని కొనుక్కొంటారు. ఏమైనా యితర ప్రాంతాల ప్రజలు నిత్యం యీ ప్రాంతాలకు తరచు యాత్రికులుగా వస్తూ పోతూ వున్నప్పటికీ గద్దీలు యితర ప్రాంతాల ప్రజల నాగరికతకు, అలవాట్లకు లోనుకారు. తమ ప్రాచీన సాంప్రదాయాలు, ఆచారాలు. అలవాట్లను గద్దీ ప్రజలు యిష్టపడతారు.

గద్దీ స్త్రీలు పశువులను పెంచడం, పాడి పంటలలో శ్రమించడం గ్రామీణ వాతావరణంలో, సాంప్రదాయికంగా జీవనం సాగిస్తారు. ప్రకృతి ఒడిలో, స్వచ్ఛగా, స్వేచ్ఛగా జీవించడానికే వీరు యిష్ట పడతారు.

హిమాలయ తెగ ప్రజల్లో గద్దీలు ప్రత్యేకమైన తెగ. విలక్షణమైన జీవనం, ఆచారాలు, అలవాట్లు కల్గి వుంటారు. వీరు ప్రధానంగా హిమాచల ప్రదేశ్ లోనూ, పంజాబ్ నూ, కాశ్మీరులోనూ ఎక్కువ మంది నివసిస్తున్నారు. వీరు ప్రధానంగా శివుని పూజిస్తారు. అంతేగాక తమ గ్రామ దేవతలను కొలుస్తారు.

గద్దీలు నివసించే ప్రాంతాలు విశాలంగా వుండేట్లు చూస్తారు. ఒక్క కుటుం బంలో పది, పన్నెడు మంది వరకు కుటుంబ సభ్యులు వుంటారు. 50 కుటుంబాల నుండి 60 కుటుంబాల వరకు గల గృహాలు నిర్మించుకొని గద్దీలు కలిసి కట్టుగా జీవనం సాగిస్తారు.

హిమాలయ పర్వత సానువుల్లో నాలుగు వేలనుండి తొమ్మిదివేల అడుగుల ఎత్తులో వీరు నివసిస్తారు. బుడ్లి లోయలోగల దార్మౌర్ పట్టణం గద్దీల ముఖ్య పట్టణాల్లో పెద్దది. ఇది మణిమహేశ్ శ్రేణిలో నెలకొని వుంది.

గద్దీలు ప్రత్యేక వేషధారణ కలిగి వుంటారు. ప్రధాన పర్వత లోయల్లో నివాసం గనుక వీరు ఉన్ని దుస్తులు ధరిస్తారు. వులెన్ టోపీ ధరిస్తారు చాంబా నుండి వచ్చే నగ్రా చెప్పులు వాడతారు. హిమాలయాల్లో పెరిగే భూర్జ పత్ర వృక్షాల నుండి కలపను సేకరిస్తారు. దీనికి వంట చెరకుగా కూడా వుపయోగిస్తారు. ఇనుప కత్తివంటి చాకును గద్దీలు తమ వద్ద వుంచుకుంటారు. డబ్బు దాచుకొనే సంచిని చొజ్జు అంటారు. పురుషులు పొగాకు దాచుకొనే సంచిని కలిగి వుంటారు. వీరు హుక్కా పీలుస్తారు. దీనిని సరేప్ అనీ, కలూ అని పిలుస్తారు.

పండుగ సమయాల్లో పురుషులు కూడా సాంప్రదాయికమైన ఆభరణాలను ధరిస్తారు. తలకు నూలుతో చేయబడిన దుపట్టాను ధరిస్తారు. దీనిని సుండూ అని పిలుస్తారు. నూలు చొక్కాను కుర్తి అని అంటారు. లోపల ఉన్ని చోగాను వేసుకుంటారు. దోరా దుస్తులు స్త్రీలు తప్పక ధరిస్తారు.

స్త్రీలు ఆభరణాలు ధరిస్తారు. తలకు చౌనక్; ముక్కెరగా బాలూ అనే ఆభరణాన్ని ధరిస్తారు. దీనిని లాంగ్ అని కూడా అంటారు. కొందరు జింజీరి అనే వెండి ఆభరణాన్ని తలకు ధరిస్తారు. దొడమాల, వెండితో చేయబడిన చంద్రహార, కపురమాల అనే రాతితో చేయబడిన ఆభరణాన్ని సైతం గద్దీస్త్రీలు ధరిస్తారు. టోకా, గోజ్రూ, తంగనూ అనే వెండి ఆభరణాలను మెడలో ధరిస్తారు. బంగారు ఉంగరాలను చేతి వ్రేళ్ళకు పెట్టుకుంటారు.



కులు ప్రజల వేడుకలు

గద్దీలు వ్యవసాయదారులు, పశుపోషకులు. పర్వతాల ఏటవాలు ప్రదేశాల్లో చిన్న చిన్న కమ్మడికలను చదునుచేసి పంటలను పండిస్తారు పశువులను వ్యవసాయానికి ఉపయోగించుకుంటారు. బాగా ఎత్తయిన పర్వతపానువుల్లో వ్యవ

సాయం చేసేందుకు యాక్ అనే పశువును ఉపయోగిస్తారు. యాక్ గేదె, ఎద్దు వంటిదే అయినప్పటికీ యాక్ అతిశీతలమైన ప్రాంతంలో కూడా నివసించగలదు.

గొర్రెలు, మేకల మందలను కూడా గద్దీలు మేపుకుంటూ, వాటినుంచి ఉన్నిని సేకరిస్తారు. పాలు, పెరుగును పరిసర ప్రాంతాల్లో అమ్ముకొని డబ్బు చేసుకుంటారు. యాక్ పాలు వెన్నను కూడా హిమాలయ ప్రజలు ఉపయోగించు కుంటారు.

హిమాలయ తెగల్లో గద్దీలు ప్రత్యేకమైన అలవాట్లు సాంప్రదాయాలు కలిగి, ప్రధానంగా వ్యవసాయదార్లుగా, పశుపోషకులుగా వున్నారు. గద్దీ ప్రజలు సాత్వి కులు. పరస్పరం సహాయ సహకారాలు కలిగి, సామూహికంగా జీవిస్తారు. సంవ త్సరానికి మూడు నాలుగు పర్యాయములు గొర్రెనుండి ఉన్ని సేకరించి, పరిసర ప్రాంతాల్లో జరిగే సంతలలో దాన్ని అమ్ముతారు. పశువులే గద్దీల ప్రదాన సంపద అని చెప్పవచ్చును.

హిమాలయ ప్రజల్లో గద్దీలకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడివుంది. ఉన్ని, పాలు, పెరుగు, ధాన్యం తదితర నిత్యజీవితావసరాలకు కావలసినవాటిని ఉత్పత్తి చేసే గద్దీలు ప్రత్యేకమైన గుర్తింపును, గౌరవాన్ని పొందివున్నారు.

**లాహులీలు**



గద్దీలు

హిమాలయాల్లో ఎన్నో తెగలు నివసిస్తున్నాయి. ఒక్కో తెగ తమదైన ప్రత్యేక సాంప్రదాయాలను, నమ్మకాలను, ఆచారాలను, ఆహారపు అలవాట్లను, మతపరమైన పూజా కార్యక్రమాల్ని కలిగివున్నాయి. హిమాచలప్రదేశ్‌లో గద్దీలు, కిన్నెరులు, చాంబియాలు తదితర తెగలు యిలాంటివే. హిమాచలప్రదేశ్‌లో లాహుల్, స్పితి ప్రాంతాల్లో లాహౌలీలు బుద్ధిస్టులు. టిబెట్టు సరిహద్దు ప్రాంతాలు గనుక వీరిపై బౌద్ధప్రభావం చోటుచేసుకున్నది. 'లామాయిజం' వీరి ప్రధాన మతం లాహుల్‌లో చంద్ర, భాగే నదులు ప్రవహిస్తాయి. అతిశీతలం, అతి ఉష్ణ ప్రాంతాలివి. ఎత్తయిన పర్వతాలు, మంచుదిబ్బలు, రోహటగ్ కనుమ దాటగానే లాహుల్‌లోయ ప్రారంభమవుతుంది మంగోలాయిడ్ తెగ లక్షణాలు వీరిలో కనిపిస్తాయి. బహుభర్తృత్వం సాంప్రదాయం కూడా వీరిలోవుంది. మాతృస్వామిక వ్యవస్థలోనే ఈతెగ ప్రజలు జీవిస్తున్నారు. యిది వీరి ప్రత్యేకత. ఆస్తిపై స్త్రీ సర్వాధిపత్యం వుంది.

లాహులీలు పశుపోషకులు. ఉన్ని ప్రధానమైన ఉత్పత్తి. ఇందుకు గొర్రెల్ని బాగా పెంచుతారు. వ్యవసాయికంగా బార్లీ, జొన్న పండిస్తారు పర్వత సానువుల్లోని అడవుల్లో దొరికే మూలికలతో వీరు వైద్యం చేసుకుంటారు.

స్పితినది సట్లెజ్‌లో కలుస్తుంది. స్పితి ప్రజలుకూడా బౌద్ధులే, ప్రసిద్ధమైన దాంకర్‌గొంప యిక్కడిదే. లోయలో చిన్నచిన్న గ్రామాలెన్నో నెలకొనివున్నాయి.

ఉత్తరఖండ్ ప్రాంతంలో భాగీరథిలోయ ప్రత్యేకమైనది. ఈలోయలో జాత్‌ప్రజలు భూటియాలు నివసిస్తారు. జాహ్నవ నది భాగీరథిలో కలిసే ప్రాంతం. ఇచ్చటనే నీలాంగ్‌లోయ వుంది. జాహ్నవీ నదీతీరం, జద్‌ప్రజలు హిందువులు వీరు పశుపోషకులు. వ్యవసాయం ప్రధానవృత్తి. బార్లీ, గోధుమ పండిస్తారు. ఉన్నిశాలువలు, రగ్గులు తయారుచేస్తారు. హర్షిలపక్కనున్న భట్వారి వీరికి ముఖ్య వ్యాపారకేంద్రం.

### భూటియాలు

కైలాస్ మానసఖండం. ఉత్తరఖండం, గఢ్వాల్. యామునోత్రి, బదరి, కేదార్‌నాథ్ ఖండములంతటా భూటియా తెగ ప్రజలు నివసిస్తారు. భూటియాలు బౌద్ధులు. 'లామాయిజం' భూటియాలు అనుసరిస్తారు. టిబెట్టుతో వర్తకం నిర్వ



భూటియాస్త్రీలు

హిస్తారు. ఉన్ని వస్తువులు ప్రదాన వ్యాపారం. ఈ ప్రాంతం అంతటా సంతలు జరుగుతూవుంటాయి. వీరు జడజాతి ప్రజలతోకూడా వివాహ సంబంధాలు ఏర్పరచుకుంటారు. భాగీరథి నదీలోయలో జడ, భూటియాలు నివసిస్తారు. వ్యవసాయిక తరుణంలో స్థిరనివాసులుగాను, కొంతకాలం సంతలు జరిగేరోజుల్లో సంచార జీవులుగానూ యీతెగల ప్రజలు జీవనం సాగిస్తూవుంటారు.

బదరీనాథ్‌కు రెండుమైళ్ళ ఎగువన మానాకనుమ నెలకొని వుంటుంది. ఈ కనుమద్వారా టిబెట్టు వ్యాపారం నిర్వహించబడుతూ వుండేది. మానావద్ద మర్చా తెగ ప్రజలు నివసిస్తారు. మర్చాలు హిందువులు. ఇక్కడ భూటియాలు కూడా కొంచెము నివసిస్తారు. బదరీనాథ్ ఎగువన వసునాలుగుమైళ్ళ ఎగువన గోముఖ వద్ద అలకనందనది పుట్టుకస్తానం వుంది. ఇచ్చటనే కొద్దిమైళ్ళ దూరంలో భాగీరథినది పుడుతుంది. అలకనందలోయ చాలా సుందరమైన ప్రాంతం.

రాంపూర్‌లోని బౌద్ధులు బుషహార్, కాంగ్రాలలోని బౌద్ధులనుకూడా భూటియాలనే అంటారు. దౌవాన్ భోటాన్‌లు కంగ్‌నాక్‌కాతవామ్ అనే పండుగను చేస్తారు.

జోషీమఠం, పీపాకి ప్రాంతాలవరకు సంచారజీవనంచేస్తూ మర్చాలు బదరీనాథ్, కేదార్‌నాథ్‌కు వెళ్ళే యాత్రికులు మకాంచేసే ప్రాంతంలో నివసిస్తూ యాత్రికులకు కావలసిన వసతి సదుపాయాలు ఏర్పరిచి, చిన్నచిన్న దుకాణాలు హోటళ్ళు నిర్వహిస్తూ యాత్రలు జరిగే ఆరునెలలు స్థిరజీవనం సాగిస్తూవుంటారు. వీరిలో కొందరు బస్సులులేని రోజుల్లో యాత్రికుల సామాన్లు మోస్తూవుండేవారు.

బదరీ, కేదార్ ప్రాంతాలు అతిశీతలమైనవి. సదా మంచుతో కప్పబడిన **హిమశిఖరాలతో**, పచ్చని లోయలతో, జలపాతాలు కలిగి రమణీయమైన ప్రకృతి దృశ్యాలు కనిపిస్తాయి. మర్చాలు, భోటియాలు కలిసిమెలసి వ్యాపారం నిర్వహిస్తూ, టిబెట్టుతోకూడా భారతదేశం స్వాతంత్ర్యం పొందడానికిపూర్వం, టిబెట్టుతో సంబంధాలు కలిగివుండేవారు, గొర్రెలు, మేకలు, యాక్ జంతువులను మార్చాలు పెంచుతారు. యాక్ అనేది మనప్రాంతం గేదెవంటిది యాక్‌పాలు, పెరుగును మర్చాలు నిత్యం ఉపయోగించుకుంటారు. పోనీలు మనవైపు ఎద్దుల వంటివి. గుర్రాలను పోలివుంటాయి. పోనీలతో వ్యవసాయం చేస్తారు. మర్చా ప్రజలు కష్టజీవులు, నిజాయితీపరులు. సౌమ్యులు.



అన్వాల్ ప్రజలుకూడా మర్చా ప్రజలవంటి అలవాట్లు, జీవనం కలవారే. అన్వాల్‌లు పశుపోషకులు. గొర్రెలు మేకల మందలను పెంచుతారు. మర్చాలకు చెందిన పశువుల మందలవెంట కొందరు అన్వాల్‌లు కూలీలుగావెళ్ళి, తగిన వేతనం పొందుతారు.

అన్వాల్‌లు రాతితో చిన్నచిన్న యిండ్లు కట్టుకొని నివసిస్తారు. అన్వాల్‌లు దృఢకాయులు. ఎత్తయిన పర్వతాలను సులభంగా ఎక్కి, దిగగల నేర్పరులు. అందువలన స్థానిక వర్తకులు కొందరు వీరి సేవలను వుపయోగించుకొని, తగిన ప్రతిఫలాన్ని యిస్తూవుంటారు. అన్వాల్‌లు పిండారీలోయలో ఎక్కువగా నివసిస్తారు.

వీరి గ్రామపెద్దను ప్రధాన్ అని పిలుస్తారు. గ్రామపెద్ద గ్రామంలోని అందరి మంచిచెడ్డలను పర్యవేక్షించుచూ, అందరికీ సలహాలనిస్తూ వుంటాడు. సుంధర్‌ధుంగ, రూప్‌కుండు సరస్సులు నెలకొన్న ప్రాంతంలో పింటారీ శిఖరం వున్నది అస్వాల్ ప్రజలు నివసించే బుగియాల్ ప్రాంతంలో నందాదేవిశిఖరం నెలకొనివుంది. ఇచ్చట ప్రజలకు 'నందాదేవి' ముఖ్యమైన దేవత.

జాన్సర్‌బావర్‌లోయలో నివసించే 'తెగ' విచిత్రమైన ఆచారాలను పాటిస్తుంది. ఈ తెగలో స్త్రీ కుటుంబ యజమానిగా వుంటుంది. పురుషులు సోమరులుగా తిరుగుతూవుంటారు. బహుభర్తృత్వ సాంప్రదాయం యిచ్చట అమలులో వుంది. స్త్రీలు అడవీ ప్రాంతానికివెళ్ళి బరువైన కట్టెల మోపులను వీపున మోసుకుంటూ వస్తారు. గృహకృత్యాలు, వ్యవసాయకమైన పనులుకూడా స్త్రీలే నిర్వహిస్తారు. మాతృస్వామిక వ్యవస్థే యీ ప్రాంతంలో కొనసాగుతూవుంది.

పురాణాల్లో, ఇతిహాసాల్లో 'త్రివిష్టపం' అని వర్ణించబడిన ప్రాంతమే, నేడు టిబెట్టుగా వ్యవహరించబడుచున్నదని కొందరు వూహిస్తున్నారు. క్రీ.శ. ౮వ శతాబ్దంలో భారతదేశం నుండి ప్రసిద్ధ బౌద్ధాచార్యుడు గురు పద్మ సంభవుడు. టిబెట్టువెళ్ళి, అక్కడే స్థిరపడి తాంత్రిక బౌద్ధాన్ని అక్కడ ప్రవేశపెట్టాడు. దీనినే లామాయిజం అంటారు. అంటారు. అప్పటినుండి టిబెట్టు బౌద్ధదేశంగా పరిగణింప బడుతోంది. బౌద్ధానికి పూర్వం టిబెట్టు ప్రజలు గ్రామ దేవతల్ని శక్తిని పూజిస్తేవారు.





ప్రాచీన కాలంలో త్రివిష్టప ప్రాంతంలో యక్షులు నివసించినట్లు పురాణాలు వర్ణించాయి. టిబెట్టు తెగ ప్రత్యేకమైన తెగ. ప్రాచీన సాంప్రదాయాలను పాటిస్తారు. భూటియాలు వీరినిహూణులని పిలుస్తారు.

భారతీయులకు పరమ పవిత్రమైన కైలాస పర్వతం, మానస సరోవరం టిబెట్టులోనే నెలకొని వున్నాయి. మానస ఖండ ప్రాంతంలోని తెగ సంచార జాతికి చెందినది. వీరియాక్‌లు అనే పశువులతో భూమిని సాగుచేస్తారు. యాక్‌లనుండి పాలు, వెన్న కూడా వీరికి లభిస్తుంది. శీతా కాలంలో యిక్కడి ప్రజలు క్రింద ప్రాంతాలకు వలస వస్తారు.

మానస ఖండంలోని తెగ ప్రజలు ఆచారాలు, అలవాట్లు పూర్వీకుల నుండి అను వంశికంగా వచ్చాయి. వేష ధారణలోనూ, కట్టు బొట్టులోనూ తమ అల వాట్లనే యిక్కడి ప్రజలు యిష్టపడతారు. కైలాస్, మానస సరోవర్ క్షేత్రాలకు వచ్చే యాత్రికులకు సహాయపడుతూ, వారికి కావలసిన సదుపాయాలు ఏర్పరచి ప్రతిఫలం పొందుతారు. మానస ఖండ ప్రజలు నిజాయితీ పరులు. కష్టజీవులు. ప్రకృతి ఒడిలో ఒదిగి జీవిస్తూ, స్వేచ్ఛగా, స్వచ్ఛమైన జీవితాన్ని గడుపుతారు.



లడకీలు

హిమాలయ పర్వత ప్రజల్లో లడకీలకు ప్రత్యేక ప్రాధాన్యత నెలకొన్నది. వీరు బౌద్ధులు. లడక్ ముఖ్య పట్టణం 'లే' పట్టణం. లడక్ ప్రాంతం నేడు జమ్ము-

కాశ్మీరు రాష్ట్రంలో చేరివుంది. లడకీలు సాంప్రదాయ వాదులు. వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం. బార్లీ ప్రధానమైన పంట. ప్రసిద్ధ బౌద్ధారామా లెన్నో లడక్‌లో నెలకొని వున్నాయి. ద్రాస్‌లోయనుండి పదకొండువేల అడుగుల ఎత్తులో నెలకొని వున్న లడక్ అతిశీతల ప్రాంతం. పశ్చిమ మధ్య హిమాలయాల్లో టిబెటన్లు, లడకీలు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగివున్నారు.

సిక్కిం సింహాలియా డోండ్యా పర్వత శ్రేణి మధ్య నెలకొన్న రాష్ట్రం. దీని ఉత్తరంగా టిబెట్టు సరిహద్దులో వుంది. మరొకవైపు చుంబీలోయ విస్తరించి వుంది. ఎత్తైన పర్వాతాల మధ్య, రమణీయమైన దృశ్యాలలో సిక్కిం కనుల విందుగా వుంటుంది. దీని రాజధాని గాంగ్‌టక్. ప్రజలు అందమైన జాతి. బౌద్ధులు 'లామాయిజం' ఆచరణలో వుంది. పొరుగునవున్న డార్జిలింగ్ పర్వత లోయల్లో వున్న సుందర ప్రాంతం.

లెప్చాలు సిక్కిం, డార్జిలింగ్‌లో నివసిస్తారు. లెప్చాలు సంగీత ప్రియులు. ప్రత్యేకమైన ఆచార వ్యవహారాలు కలవారు. సిక్కింలో, తిస్తా, రంజిత్ నదులు అప్పుడప్పుడు పొంగి వరదలు సంభవిస్తూ వుంటాయి. అనుక్షణం మంచు తుఫాన్‌లు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలవల్ల లెప్చాలు వలసల వెళ్లక తప్పదు. తాండోగ్ పర్వత దేవతను లెప్చాలు కొలుస్తారు. పూజలు చేస్తారు. తమను కాపాడమని, వరదలు రాకుండా నివారించమని లెప్చాలు పాటలు పాడుతూ, బృంద నృత్యాలతో జాతరలు చేస్తారు.

ఏటవాలు పర్వత సానువుల మీద లెఫ్చాలు వ్యవసాయం చేసి పంటలు పండిస్తారు భూటాన్ ప్రజలు, లెప్చాలు, లడకీలు, ఎత్తైన పర్వత శ్రేణుల మధ్య నివసిస్తూ, ప్రకృతి ఒడిలో జీవిస్తూ, తమ ప్రాచీన సాంప్రదాయిక అలవాట్లను, ఆచార్య వ్యవహారాలను పాటిస్తూ జీవిస్తున్నారు.

లెప్చాలు వ్యవసాయ దేవత శాక్యను పూజిస్తారు. వ్యవసాయ కాలం సమీపించగనే, ముందుగా శాక్య దేవతను కొలిచి, పంటలు సమృద్ధిగా పండాలని బృంద నృత్యాలతో ప్రార్థనలు చేస్తారు సిక్కింలో లెప్చా ప్రజల బృంద నృత్యం అత్యంత వేడుకగా, రమ్యంగా వుంటుంది స్త్రీలు పురుషులు కలిసి శాక్య దేవతను ఆవాహన చేస్తూ, ఆనందంలో నృత్య గానం చేస్తారు.

టిబెట్టు ప్రజలు మత పరమైన వేడుకలు చేస్తారు. గురు పద్మ సంభవునిచే స్థాపించబడిన లామాయిజం, బౌద్ధం ప్రాతిపదికగా టిబెట్టు ప్రజలు షాంగ్ నృత్య విన్యాసాలతో పండుగలు చేసుకుంటారు.

మధ్య హిమాలయాల్లో నెలకొన్న టిబెట్టు నేపాల్, సిక్కిం, భూటాన్ ప్రాంతాల్లో హిమాలయ తెగ ప్రజలు సౌమ్యులు. బౌద్ధులు అయినందున వీరి మత విశ్వాసాలు, వేడుకలు, నృత్య విన్యాసాలు అత్యంత రమణీయంగా, నేత్రానంద కరంగా వుంటాయి. వ్యవసాయం పండ్లు, గొర్రెలు, మేకల పెంపకం, యాక్‌లతో వ్యవసాయం, పోనీలతో ప్రయాణం, పచ్చని హిమాలయ ప్రాంత శోభ, జల పాతాలు, లోయలతో నిండివున్న ప్రకృతి దృశ్యాల మధ్య హిమాలయా తెగల జీవన విధానం ప్రశాంతతలో స్వచ్ఛతతో నిండి వుంటుంది.



తరుతెగ

మధ్య హిమాలయాల్లో నేపాల్ నెలకొని వుంది. నేపాల్ ప్రాచీనమైన చరిత్ర కలది. కిరాత తెగ యిచ్చట నివసించేది. కిరాత రాజు జితాదస్తి మహా భారత యుద్ధంలో పాల్గొన్నట్లు మహాభారతం వల్ల తెలుస్తోంది. కిరాత తెగ సాహస వంతమైనది. ప్రాచీనమైన ఆటవిక తెగల్లో కిరాతతెగ ఒకటి. కిరాతులు నేపాల్ ప్రాంతంలో రాజరికం నిర్వహించినారు. ప్రస్తుత నేపాల్‌లో కిరాతులు, ఘూగర్‌లు, తావాంగ్‌లు, గురాంగ్‌లు, నివసిస్తున్నారు.

భారతదేశ సరిహద్దుగా నేపాల్ టెరాయి అడవులున్నాయి. రెండువేల సంవత్సరాలకు పూర్వం నేపాల్‌లో కిరాతులు నివసించే కాలంలో, టెరాయి అడవులకు ఆనుకొని ఈశాన్య భారతంలో ముండాలు, కోలీయులులు, శాక్యులు, లిచ్ఛావీలు మల్లులు నివసిస్తూ వుండేవారు. నేపాల్ ప్రాంతంలో మల్లులు, విచ్ఛవులు సైతం కిరాతులతో కలిసి జీవించేవారు.


శాక్యులు ఈశాన్య భారతంలో కపిలవస్తు రాజధానిగా పరిపాలిస్తున్న కాలంలోనే, శాక్యరాజు శుద్ధోదనుని రాణి మాయాదేవి నిండు చూలాలుగా వుండి పుట్టినింటికి ప్రయాణిస్తూ, దారిలో లుంబినీ వనంలో సిద్ధార్థుని ప్రసవిస్తుంది. లుంబినీ వనం ప్రస్తుతం భారత సరిహద్దుకు ఎనిమిది కిలో మీటర్ల దూరంలో నేపాల్ టెరాయిలో వుంది. లుంబినీ వనం బుద్ధునికి జన్మ యిచ్చిన పవిత్ర ప్రదేశంగా నేడు యాత్ర స్థలంగా రూపొందింది.

నేపాల్ టెరాయి అడవుల్లో అత్యంత ప్రాచీనమైన తరుతెగ ప్రజలు నివసిస్తారు. వీరిని ఇండో, నేపాలీకి చెందిన తెగగా ప్రసిద్ధి చెందారు. మంగోలాయిడ్ లక్షణాలు వీరిలో కనిపిస్తాయి.

తరుతెగ ప్రజలు ఆటవీక దేవతలను పూజిస్తారు. వివాహానికి ముందు తరు జంట గ్రామ దేవతలను పూజించే ఆచారం వుంది. తరు స్త్రీలు రకరకాల ఆభరణలు ధరిస్తారు. రంగురంగుల దుస్తులలో ఆకర్షణీయంగా వుంటారు.

తరు గ్రామాలు కొండ ఏటవాలు ప్రదేశాల్లో నిర్మితమై వుంటాయి. పెద్ద పెద్ద గ్రామాలు కూడా కలవు. చిన్న గుడిసెలను నిర్మించుకొని తరు ప్రజలు వాటిల్లో నివసిస్తారు. ఇందులోనే వంటకు, నిద్రించడానికి అన్ని వసతులు వుండే విధంగా గుడిసెలను నిర్మించు కుంటారు.

తరు ప్రజలు సాహసికులు, భయం మనేది ఎరుగని జాతి. వేట ప్రధాన భాగంగా వీరి జీవనంలో వుంది. అడవుల్లో వేటాడుతూ పురుషులు సాహసికంగా వ్యవహరిస్తారు. కొన్నిచోట్ల వ్యవసాయం అనుకూలంగా వుంటుంది. అలాంటి ప్రదేశాల్లో తరులు వ్యవసాయం చేస్తారు. పంటలు పండిస్తారు. నదీనదాల్లో చేపలు పడతారు. వీరి విహారాలు సామాన్యంగా, ఆట్టహాసం లేకుండా ఒక రోజులోనే ముగిస్తారు. తరు ప్రజలు కలిసి కట్టుగా జీవిస్తారు.



ప్రాచీనకాలంలో హిమాలయా పర్వతాలంతటా ఆదివాసి, ఆటవికతెగలు నివసించాయి. కాలక్రమంలో యీతెగలు స్థానికంగా రాజ్యాలను స్థాపించుకొని పరిపాలకులుగా వుండేవారు. ఈశాన్యభారతంలో క్రీస్తుకు పూర్వం ఆరవ శతాబ్దం నాటికే లిచ్ఛవీలు, కోలీయులు, శాక్యులు, మల్లులు, నివసిస్తూ, గణతంత్ర ప్రజా స్వామిక రాజ్యాలను ఏర్పరచుకొనివున్నట్లు చరిత్ర చెబుతోంది. ఈతెగలన్నీ ముండాజాతికి చెందివున్నట్టు తెలుస్తోంది.

నేపాల్, భూటాన్, సిక్కిం ప్రాంతాలతో ముండాజాతికి చెందిన యీ తెగల ప్రాబల్యం అనుబంధంగా వుండేది. క్రీస్తుకు పూర్వమే ఈప్రాంతాలన్నిటా ఆదివాసి తెగలు వైభవోపేతమైన చరిత్రను కలిగివున్నాయి.

కిరాతరాజు జితావస్తి మహాభారత యుద్ధంతో పాల్గొన్నకిట్టు భారతంవల్ల తెలుస్తోంది. గోదావరి సంత పేరిట నేపాల్‌లో వ్యవహరించబడుతోంది. ఆంధ్ర దేశంలోని గోదావరి పరీవాహక ప్రాంతంనుండిగానీ, మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంనుండిగానీ కొన్నితెగలు నేపాల్‌కు వలసవెళ్ళినట్లు దీనినిబట్టి తెలుస్తోంది.

కిరాతుల తర్వాత, నేపాల్ కొంతకాలం లిచ్ఛవీలు పరిపాలించారు. సోమ బన్సి, భాస్కరవర్మ, పేర్లు చరిత్రలో కనిపిస్తున్నాయి.

పంచపాండవులు తమ స్వర్గారోహణ సందర్భంలో నేపాల్‌లోని ఖాట్మాం డులో పశుపతినాథ్ శివలింగాన్ని ప్రతిష్ఠించినట్టు చరిత్రకారులు చెబుతున్నారు. క్రీస్తుకు పూర్వమే లిచ్ఛవీలు క్రీ. శ. రెండవ శతాబ్దంలో పరిపాలించినట్టు నేపాల్


చరిత్ర పేర్కొంటున్నది. భాస్కరదేవ, సుబాశ, హరదత్త, వృషదేవ, మాన దేవ, తదితర లిచ్ఛవీరాజులు నేపాలును పరిపాలించారు.

ఈశాన్యభారతంలో నెలకొనివున్న కుశినారకు చెందిన మల్లులు కొంత కాలం నేపాల్‌లో స్థిరపడి పరిపాలించినట్లు తెలుస్తోంది. అరిమల్ల, అభయమల్ల రాజులు నేపాల్‌ను తీర్చిదిద్దారు.

ప్రాచీన, చారిత్రక కాలాల్లో మధ్య హిమాలయ శ్రేణిలో టిబెటన్లు, లెప్చాలు తరుతెగ, భూటానీలు, నేపాలీలు, మల్లులు, లిచ్ఛవీలు, యీ ప్రాంతాలంతటా వైభవోపేతమైన చరిత్రను సృష్టించారు.

నేటికీ నేపాల్‌కు చెందిన గూర్ఖాలు భారతదేశమంతటా విస్తరించి, జీవన భృతికొరకు భిన్నపట్టణాల్లో నగరాల్లో కాపలాదార్లుగా వ్యవహరిస్తూ జీవిస్తున్నారు. వీరిని బహదూర్‌లని అంటారు. బహదూర్ అనగా సాహసవంతుడని పేరు.

నేపాల్‌లో ప్రవహిస్తునకి కోశి, గండకి నదీపరీవాహక ప్రాంతాలంతటా ప్రాచీనతెగలు నివసించినట్లు నేపాల్ చరిత్ర చెబుతోంది పర్వతారోహకులకు అనుకూలమైన ఎత్తయిన పర్వతశ్రేణులు ప్రపంచ ప్రసిద్ధి గాంచాయి. ఖాట్మండు,



ఎవరెస్టు లోయల్లో అతి ప్రాచీన తెగకు చెందిన నరవానర జంతువుగా పిలువబడుతున్న 'యేతి' యీ లోయల్లో కనిపించినట్లు కొందరు పర్వతారోహకులు తెలియజేస్తున్నారు. దీనినిబట్టి నేపాల్ పర్వతలోయలు ప్రాచీన ఆదివాసి, ఆటవిక తెగలకు నిలయంగా వున్నట్లు భావించబడుతోంది.

అయిదుకోట్ల సంవత్సరాలక్రితం భూమండలంమీద ప్రభవించిన హిమాలయ పర్వత సానువులంతటా ప్రాచీనకాలం నుండి నేటివరకు, ఆటవిక, ఆదివాసి తెగలే నివసించి, ఆధిపత్యం వహించినట్టు చరిత్ర చెబుతోంది. భరతవర్షానికి తలమానికమైన హిమాలయ పర్వతశ్రేణిలో నేటికీ ఆదివాసితెగలే నివసిస్తూ, ప్రాచీన భారతచరిత్రకు ప్రతిబింబంగా నిలిచి వుండడమే యిందుకు తార్కాణం ప్రపంచ ప్రజలందరికీ పర్యాటక స్థలాలుగావున్న కాశ్మీరులోయ, లడక్, నేపాల్, భూటాన్, బదరి, కేదార్, యామునోత్రి, గంగోత్రి, ఎవరెస్టు, కాంచనగంగ శిఖరాలు, అస్సాం, మేఘాలయ, సిక్కిం ప్రాంతాలంతటా నాటికీ, నేటికీ ఆదివాసి తెగల ఆవాసయోగ్యాలుగా వుండి భారతదేశానికే గర్వకారణంగా వున్నాయి. గద్దీలు, తరులు, గుజార్ణ, లడకీలు, భూటానీలు, మర్చాలు, లెప్చాలు, గూర్ఖాలు, కిన్నెరులు, కిరాతులు, మల్లులు, కోలీలు, నాగాలు, అస్సామీలు, కుకీలు, మిజోలు, హిమాలయ పర్వతశ్రేణులంతటా విస్తరించి, ప్రాచీన మానవ చరిత్రకు సాక్షీమాత్రంగా నిలిచివున్నాయి. ప్రాచీన భారతదేశంలో ఆదివాస తెగలే. ప్రాచీనతెగలు భారతదేశ ప్రాచీనత యీ ఆదివాసతెగల జీవనక్రమంలో ముడిపడివుండడం గమనించదగ్గది.

## ఈశాన్య హిమాలయాల శ్రేణుల్లో ఆటవికతెగలు

ప్రాచీన భారతదేశంలో ప్రాచీన మానవతెగలేవి ? ఆర్యులు రాకముందు, ఆస్ట్రలాయిడ్స్, నిగ్రోయిట్స్, ద్రావిడియన్లు వున్నట్లు మానవ చరిత్రకారులు విశ్లేషిస్తున్నారు. ప్రాచీన ద్రావిడ తెగలు కొన్ని అస్సాంవరకు వలసలు వచ్చినట్లు తెలుస్తోంది.యీతెగలే కైవర్తులని పిలువబడ్డాయి. మహాభారతంలో కైవర్తులు ప్రస్తావించబడినారు.

క్రీస్తుపూర్వం రెండువేల సంవత్సరాలనాటికే మంగోల్ తెగలు ఉత్తరం నుండి ఈశాన్య భారతదేశంలో ప్రవేశించినట్టు, యీతెగలు అస్సాంలో కొన్ని స్థిరపడినట్లు చరిత్ర కారులు నిర్ధారిస్తున్నారు. యీ తెగలే బర్మాలోకూడా విస్త

రించినట్లు తెలుస్తోంది. రామాయణ మహాభారత కావ్యాల్లోనూ, పురాణాల్లోనూ యీతెగల్ని మెలకాన్లు అనీ, కిరాతులనీ వర్ణించబడ్డాయి. సినాస్ అనికూడా వర్ణించబడింది. చైనానుండి వచ్చిన తెగల్ని సినాస్ అని చెప్పడం జరిగింది. టిబెట్టు నుండి బర్మాలోకి ప్రవేశించిన తెగలూ వున్నాయి.

అసురతెగ కూడా అస్సాంలోయలో నివసించినట్టు మహాభారతంవల్ల తెలుస్తోంది. అస్సాంలోని ప్రాగ్జ్యోతిషపురాన్ని నరకామరుడు పరిపాలించాడు. శ్రీకృష్ణుడు, సత్యభామతో కలిసి నరకాసురుని వధించినట్టు భాగవత కథనం. మగధలోని రాజగృహ రాజధానిగా జరాసంధుడు పరిపాలించాడు. శ్రీకృష్ణుడు, భీమునితో జరాసంధుని మల్లయుద్ధంలో చంపించినట్టు భారతంవల్ల విదితమవు తోంది.

అస్సాంలోయలో కైవర్తులు, అసురులు తదుపరి కిరాతులు, నిషాదులు, చారిత్రకకాలం నాటికి మంగోల్ తెగలు, దక్షిణపథంనుండి, అండమాన్ నికోబార్ దీవులనుండి నీగ్రోయిట్స్, ఆస్ట్రిలాయిడ్ తెగలు కొన్ని అస్సాంలోయలోకి ప్రవేశించాయి. చారిత్రక పరిణామక్రమంలో మానవతెగల వలసల్లో ఎన్నో మార్పులు సంభవించాయి.




గుజార్ వృద్ధస్త్రీ

కొండజాతి తెగలు అస్సాంలోయలో గారోకొండలు, కాశి, జయంతియా కొండలు మికిర్, ఉత్తర కచార్ పర్వతాలు మిజోకొండల్లో ప్రధానంగా నివసిస్తున్నాయి. ఉత్తర కచార్ కొండల్లో అనేకతెగలు వలసలువచ్చి, ముఖ్యంగా దిమాసాలు, కుకీలు, జెమీనాగాలు స్థిరపడ్డాయి. అస్సాంలోయల్లో జీవనం సాగిస్తున్న కొండతెగలు విలక్షణమైనవి. వీరిచరిత్ర ఆసక్తికరమైనది.

చాంబాలోయలోని తెగ ప్రజల్ని పాంగీయులని పిలుస్తారు. చాంబా జిల్లాలో ఉత్తరం చీనాబ్, దక్షిణాన రావీనది ప్రవహిస్తూ వుంటాయి. చీనాబ్‌లోయ అతి శీతలమైనది. మతపరంగా ఈ ప్రాంతాన్ని పాంగీ అని అంటారు. అందువలన యిచ్చట ప్రజలు పాంగీయులు అని వ్యవహరించబడుతున్నారు. ప్రజలు కష్టజీవులు. వీరు హిందువులు. పశుపోషకులు. కొంతవరకు సంచారిజీవులు. చాంబాలోయ ఆపిల్, ద్రాక్ష వంటి పండ్లతోటలకు ప్రసిద్ధి చెందింది.

## గుజార్‌లు

కాశ్మీర్‌లోయ, హిమాచలప్రదేశ్, ఉత్తరఖండ్ అంతటా సంచరిస్తూ గుజార్‌తెగ ప్రజలు జీవిస్తూ వుంటారు. గుజార్‌తెగ ప్రజల వృత్తి పశుపోషణ హిమపర్వత సానువుల్లో గొర్రెలు, మేకలు, గేదెలు (జడల బర్రెలు) మేపుకుంటూ



స్థానిక పట్టణాల్లో, బస్తీల్లో పాలు, పెరుగు, వెన్న విక్రయిస్తూ గుజార్‌లు జీవనం చేస్తూవుంటారు. హిమపర్వత అరణ్యాల్లో పెద్దపెద్ద దేవదారువృక్ష సముదాయాలను ఆశ్రయించుకొని, నివాసం ఏర్పరచుకుంటారు. వీరు తమ తాత్కాలిక నివాసంగా గుడిసెలను నిర్మించుకుంటారు. దట్టమైన అటవీ ప్రదేశాల్లో నివసిస్తూ, పశువులను మేపుకుంటూ వుంటారు. వీరి నివాసగృహాలు గుడిసెలే అయినప్పటికీ,

వాటిని బలంగా నిర్మించుకుంటారు. మంచు పెళ్ళలు విరిగిపడుతూ, ఎక్కువ కాలం వర్షపాతం కలిగే హిమసానువుల్లో, అపాయపు అంచుల్లో జీవిస్తూ కాలం గడుపుతారు.

కాశ్మీరులోయలో గుల్మార్గ్, ఖిలాన్‌మార్గ్; ప్రాంతాలలో అమరనాథ్ యాత్రాకాలంలో తాత్కాలిక నివాసాన్ని ఏర్పరచుకొనీ గుజార్‌లు, స్తానిక ప్రజలకు పాలు, పెరుగు విక్రయిస్తూ వుంటారు. గుజార్‌లలో కొందరు ముస్లింలుగా మతమార్పిడి పొందివున్నారు. కొందరు గుజార్‌లు చాంబాలోయలో, భాగీరథీ నదీపరీవాహక ప్రాంతంలో స్తానికులతో సంబంధ బాంధవ్యాలను ఏర్పరచుకుంటారు. ఆవిధంగా కొందరు గుజార్‌లు హిమాచలప్రదేశ్‌లో స్థిరపడివున్నారు.

వీరు ప్రత్యేకమైన వేషభాషలు కలిగివున్నారు. పశుపోషణ ప్రధానవృత్తిగాగల గుజార్‌లు, కష్టజీవులు. నిరంతర సంచారజీవులు. తమ పశువులకు ఎక్కడ ఆహారం లభ్యమవుతుందో, అక్కడికి ప్రయాణంచేస్తూ, స్తానికంగా కొన్నాళ్ళు నివసిస్తూ, తిరిగి మకాం మార్చుకుంటూ జీవనం సాగిస్తారు.



అపతానీ స్త్రీలు

భూటాన్‌కు తూర్పుగా హిమాలయశ్రేణి అరుణాచల్‌ప్రదేశ్ నుండి బ్రహ్మపుత్ర నదిని చుట్టుకొని సాంచాదార్వా వరకు విస్తరించివుంది. అరుణాచలప్రదేశ్ ఎత్తయిన పర్వతరాజములతో, మంచుశిఖరాలమధ్య నెలకొనివుంది. సుప్రసిద్ధమైన తవాంగ్ బౌద్ధారామం యిచ్చటనే నిర్మించబడింది.

బ్రహ్మపుత్ర లోయలో, హిమపర్వత పాదభూమిచెంత, అరుణాచలప్రదేశ్

లో అనేక కొండజాతి తెగలు నివసిస్తున్నాయి. వీటిలో 'అపాతాని' తెగ ముఖ్యమైనది.

## ఆపతానీతెగ

అపతానీలు వ్యవసాయదారులు. వేట ప్రధానమైనది. పర్వత సానువులమీద నెలకొనివున్న అడవుల్లో అపతానీలు వేటాడతారు. వీరు వ్యవసాయంచేసే పద్ధతి విలక్షణంగా వుంటుంది. వీరు భూమిని దున్నకుండానే చదునుచేసి, వెదురు గొట్టాలతో నీరునింపి పంటలు పండిస్తారు. వెదురుచెట్లు, పైన్ వృక్షాలమధ్య వీరు గ్రామాలను ఏర్పరచుకుంటారు. వీరు కూరగాయలు పండిస్తారు. అపతానీరైతు భూమిపైన పూర్తి యాజమాన్యం కలిగి వుంటాడు. అపతానీలు గ్రామంలో సమస్యలను కలిసి కూర్చుని చర్చించుకుంటారు. కలిసికట్టుగా జీవిస్తారు. పెద్దల సలహాలను తీసుకుంటారు. ఈ పెద్దలను బులియాంగ్‌లు అని అంటారు. యువకులు స్నేహపూరితంగానూ, పరస్పరం వాత్సల్యంతోనూ కలిసివుంటారు.

వీరు ఇండో మంగోలియన్‌లు. బాగా పొడగరులు. మంచి శరీరచ్ఛాయ గలవారు. పండుగలు, పబ్బాలు ఆనందంగా గడుపుకుంటారు. గ్రామదేవతలకు వీరు పందులను బలియిస్తారు.

డఫ్లా, మిర్ పర్వతసానువులు, దిగువన సుబన్‌సిరి పర్వతసముదాయం విడిసివుంది. ఈసుబన్‌సిరి పర్వత పాదభూమిదెంత, హరితారణ్యాలమధ్య అరుణాచలప్రదేశ్ నెలకొనివుంది. దాదాపు యిరవై కొండతెగలు అరుణాచలప్రదేశ్‌లో నివసిస్తున్నాయి. బ్రహ్మపుత్ర నదికి ఉపనదియైన హంగ్‌పోయా ప్రాంతంతో ప్రవహిస్తూ వుంటుంది. దీనినే 'అపతానీలోయ' అని పిలుస్తారు. 'అపతానీతెగ' యిచ్చట నివసిస్తోంది.

అపతానీలోయ అధిక వర్షాలకు సంవత్సరంలో ఎక్కువభాగం గురి అవుతూవుంటుంది భూమి సారవంతమైనది. అరుణాచలప్రదేశ్‌లో ఆపతానీలోయ జనాభాలో ద్వితీయ శ్రేణిలోవుంది జైరోపట్టణం అపతానీయకు ముఖ్య పట్టణంగా వుంది కొండదారులు, పాములవలె మెలికలు తిరిగినట్లు సాగిపోతూ వుంటాయి. పచ్చని చెట్లలో, ఎత్తయిన పర్వతాలలో అపతానీలోయ నిండి వుంటుంది.

అపతానీలు అతిప్రాచీనమైన తెగ. ప్రత్యేకమైన ఆచార వ్యవహారాల కలిగివుంటారు. సూర్యుడు. చంద్రుడు వీరిముఖ్య దేవతలు. ప్రాచీనమానవ ఆరాధనాక్రమం వీరిలో కనిపిస్తుంది. వీరు నివసించే ప్రాంతాన్ని డోన్యీపో అంటారు.

సారవంతమైన హిమసానువులలో వీరు 'వరి' పండిస్తారు. సంబన్ లోయ 'వరి' పంటకు రాష్ట్రంలోనే పేరుపొందింది. స్త్రీలు పంటపొలా శ్రమించి పనిచేస్తారు. గృహకృత్యాలను నిర్వహిస్తారు.

అపతానీలు ప్రత్తినుండి నూలుతీయడం, వడకడం నిత్యకృత్యం వుంటుంది. నేతదుస్తులు, ఉన్ని దుస్తులు ధరిస్తారు.



భూమిని దున్నకుండా, చదును చేసి అపతానీలు వ్యవసాయం చేస్తారు పర్వత సానువుల మీద చిన్నచిన్న కంచికలను ఏర్పరచి, చుట్టూ గట్లు పెట్టి పొలాలను తీర్చి దిద్దుపారు. పర్వత పాద భూమి వద్ద, లోయలో విశాలమైన ప్రాంతంలో, భూమిని చదును చేసి, సారవంతమైన పంట పొలాల్లో వరి సాగు చేస్తారు కేలివంటి ఉపనదుల పరివాహక ప్రాంతంలో వ్యవసాయం ఫలవంతంగా సాగుతుంది పరిసర అడవుల్లో కలపను, పంట చెరుకును సేకరించడమే గాక, వేట కూడా పురుషులు కొనసాగిస్తారు.

అడవుల్లో దొరికే వెదురులతో అపతానీలు చక్కని గృహాలను నిర్మించు ంటారు. అటవీ సంపద అంతా అపతానీల స్వీయ సరిపదగా వినియోగించు ంటారు. పైన్, దేవదారు వృక్షాలు, రకరకాల ఔషధములు, వనమూలికలు, ల్లు సేకరించుకుంటారు. అపురూపంగా లభ్యమయ్యే వనమూలికల్ని సేకరించి, తలలో విక్రయిస్తారు.

అపతానీలు ఇండో-మాంగోలాయిడ్ తెగకు చెందిన వారు. అపతానీలు ుగరులు. స్వచ్ఛమైన శరీరాకృతులు గలవారు కలిసి కట్టుగా జీవిస్తారు



అపతానీలు తమ గ్రామం పట్ల భక్తి శ్రద్ధలను కలిగి వుంటారు ప్రధా ా వ్యవసాయ దార్లు గనుక పంట చేతికి వచ్చిన కాలంలో పంటల పండుగను ుంటారు. ఈ సందర్భంలో గ్రామ దేవతలకు పందుల్ని, కోళ్ళను బలి ్రారు. సూర్య చంద్రులు వీరి యిష్ట దేవతలు. పండుగ సమయల్లో ఉత్సా ో, బంధు మిత్రులలో కాలం గడుపుతారు. ఉత్సవాల్లో, సంతలకు వెళ్ళే ు రంగురంగుల దుస్తులు ధరించి, వేడుకలు జరుపుకుంటారు.

అరుణాచల ప్రదేశ్‌లో అపతానీ తెగ జీవన విధానం విలక్ష్యమైనది. కొండ ప్రజల జీవన సరళికి ఆపతానీల జీవనక్రమం అర్థం వాంటిది. ప్రాచీన ఆటవిక ుకు చెందిన అపతానీ తెగ ప్రజలు ప్రాచీన భారత చరిత్రలో తగు స్థానం ి వున్నారు.

అస్సాం హిమాలయాల్లో వర్షపాతం ఎక్కువ. దక్షిణాన గారో, కాశి,

అడవుల్లో దొరికే వెదురులతో అపతానీలు చక్కని గృహాలను నిర్మించు ంటారు. అటవీ సంపద అంతా అపతానీల స్వీయ సరిపడగా వినియోగించు ంటారు. పైన్, దేవదారు వృక్షాలు, రకరకాల ఔషధములు, వనమూలికలు, డ్లు సేకరించుకుంటారు. అపురూపంగా లభ్యమయ్యే వనమూలికల్ని సేకరించి, తలలో విక్రయిస్తారు.

అపతానీలు ఇండో-మాంగోలాయిడ్ తెగకు చెందిన వారు. అపతానీలు ౕగరులు. స్వచ్ఛమైన శరీరాకృతులు గలవారు కలిసి కట్టుగా జీవిస్తారు



అపతానీలు తమ గ్రామం పట్ల భక్తి శ్రద్ధలను కలిగి వుంటారు ప్రధా గా వ్యవసాయ దార్లు గనుక పంట చేతికి వచ్చిన కాలంలో పంటల పండుగను కుంటారు. ఈ సందర్భంలో గ్రామ దేవతలకు పందుల్ని, కోళ్ళను బలి స్తారు. సూర్య చంద్రులు వీరి యిష్ట దేవతలు. పండుగ సమయల్లో ఉత్సా తో, బంధు మిత్రులలో కాలం గడుపుతారు. ఉత్సవాల్లో, సంతలకు పెళ్ళి పు రంగురంగుల దుస్తులు ధరించి, వేడుకలు జరుపుకుంటారు.

అరుణాచల ప్రదేశ్‌లో అపతానీ తెగ జీవన విధానం విలక్షమైనది. కొండ ప్రజల జీవన సరళికి అపతానీల జీవనక్రమం అద్దం పాంటిది. ప్రాచీన ఆటవిక లకు చెందిన అపతానీ తెగ ప్రజలు ప్రాచీన భారత చరిత్రలో తగు స్థానం ది వున్నారు.

అస్సాం హిమాలయాల్లో వర్షపాతం ఎక్కువ. దక్షిణాన గారో, కాశి,

జయంతి యా పర్వతాలు నెలకొని వుందగా, తూర్పున ఒరెయిల్. నా
పాట్కామ్ శ్రేణులు, విస్తరించి వున్నాయి. యా లోయల్లో మరెన్నో నదీ నదా
పుట్టి బ్రహ్మపుత్రలో కలుస్తాయి. సంకోశ్, మానస బర్నాది. సుబన్ శ్రీ, దిహా
ఉపనదుల తీరాల్లో కొండ తెగలు నివసిస్తాయి.



## ఖాశి తెగ

మెఘాలయలో ఖాశితెగ ప్రజలు నివసిస్తారు వీరు అందమైన జాతికి చెం వారు. నాగా, మిజోల కంటే భిన్నమైన శరీరాకృతి, గలవారు. తెలివైన ప్రశాంతమైన స్వభావం, కలుపుగోలు తనం వీరిలో ఎక్కువ. ప్రాచీన సాంప్ర యాలకు విలువ యిస్తారు.

ఖాశీల కుటుంబ సాంప్రదాయక మైనది. కుటుంబానికి వృద్ధ స్త్రీలు మాన్యం వహిస్తారు. అమ్మమ్మ ముత్తవ్వ వంటి ముదుసలులు బాధ్యత వహి కుటుంబాన్ని నిర్వహిస్తారు. మనుమలు మునిమనుమలతో కలిసి కట్టుగా, స కుటుంబంగా ఖాశీలు నివసిస్తారు. మేనమామ కూడ కుటుంబ నిర్వహణలో పె పంచుకుంటాడు. కుటుంబంలో యువకుడు వివాహం చేసుకొని, భార్యతో కాపు చేస్తున్నప్పటికీ, తన ఆదాయాన్ని కుటుంబ పోషణ బాధ్యతను తల్లికే అ గిస్తాడు. కొంత కాలం గడిచి, పిల్లలు పుట్టి కుటుంబం పెద్ద దయ్యాక మ యింటిని నిర్మించు కుంటారు. ప్రతి కుటుంబం ఆనందంగా యిల్లే దేవాలయం పవిత్రమైన కుటుంబ సాంప్రదాయాలను ఖాశీలు పాటిస్తారు. ప్రతి గ్రామం క

కట్టుగా, గ్రామం అంతా పవిత్ర స్థలంగా భావిస్తూ, ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరిస్తారు. తమ కుటుంబానికి చెందిన వారెవరైనా మరొక గ్రామంలో నివసిస్తూ చనిపోతే, అక్కడి నుండి మృతుని శరీర భాగమైన ఎము కల్ని తమ గ్రామానికి తెచ్చి, అక్కడ పూజాదికలు నిర్మించి వాటిని మృతుని వల్ల స్మృతిగా తమ యింటిలో అట్టిపెట్టు కుంటారు.

ఖాశీలు వ్యవసాయ దారులు అడవులను కాల్చి భూమిని సాగుచేస్తారు. ముఖ్యంగా వరి పండిస్తారు. బంగాళా దుంప, పైనాపిల్, ఆరంజి పండిస్తారు. పోక చెట్లను పెంచుతారు. తేజ పత్ర వృక్షాల్ని పెంచి, వాటిని యితర ప్రాంతా లకు ఎగుమతి చేస్తారు.

ఖాశీలు వరితో తయారు చేసిన మధు పానీయాన్ని పండుగ సమయాల్లో ఉత్సవాల్లో విరివిగా త్రాగుతారు. చేపలు వీరికి యిష్టమైన ఆహారం. పంది మాంసం తింటారు. ఖాశీ, జయంతియా పర్వత లోయల్లో ఖాశీ తెగ ప్రజలు నివసిస్తారు. గారో, ఉత్తర కచార్ కొండల మీద కూడా ఖాశీ తెగ ప్రజలు వున్నారు.

వీరు పూర్వీకుల జ్ఞాపకార్థం శిలా స్థాపనలు చేస్తారు. పూర్వీకుల ఎము కలను సమాధి చేసి రాతి ఫలకాన్ని ప్రతిష్టించే ఆచారం వీరిలో వున్నది. ముండా జాతి ప్రజల ఆచారాన్ని ఖాశీ ప్రజలు అనుసరిస్తున్నందున, ఖాశీల పూర్వవంశం ముండా తెగకు చెంది వుండవచ్చునని కొందరు వూహిస్తున్నారు.



ఖాశీ, జయంతి యాకొండల్లో అనేక ఖనిజాలు లభ్యమవుతాయి బొగ్గు ముఖ్యంగా దొరుకుతుంది. ఇనుము కూడా బాగా లభిస్తుంది ఖాశీ ప్రజలు ఈ ఖనిజాన్ని సేకరించి మార్కెట్‌లో విక్రయిస్తారు.

ఖాసీ ప్రజలు నీతి వర్తనులు. నిజాయితీ పరులు. సాంఘిక నియమాన్ని, కట్టుబాట్లకు లోబడి, వాటికి అనువుగా జీవిస్తారు. శిక్షలు కఠినంగా వుంటాయి. మానభంగనేరానికి జీవిత ఖైదు విధించబడుతుంది. ఖాసీ తెగల్లో యిలాంటి నేరాలు బహు తక్కువ. సాంఘిక కట్టుబాట్లను అతిక్రమించిన వారిని విలివేస్తారు.

ఖాసీ ప్రజలు మత విశ్వాసాలు బలీయంగా వుంటాయి. సృష్టికర్తయైన పరబ్రహ్మ వీరికి యిష్ట దైవం. పశు, పక్షి, జంతు జాలంలో కూడా వీరు దైవాన్ని చూస్తారు. మనిషికి దేవుడికి మధ్య తేడాను విశ్లేషించుకుంటారు. ఈర్ష్య, అసూయ, స్వార్థం మనిషిలో వుంటాయి. గనుక మనిషికీ, దేవుడికీ మధ్య యీ బలహీనతలే అడ్డు గోడలుగా వున్నాయని వీరి నమ్మకం, వీటిని తొలగించుకొని మనిషి దైవానికి చేరువ కావాలనే భావన వీరి మత విశ్వాసానికి ప్రాతిపదికగా వుంటుంది. 'ఏడుగురు మనుషులు, ఏడు గుళ్లు'ను దేవుడు నిర్మించాడని ఖాశీలు నమ్ముతారు. ఏడు తెగలను దేవుడు నిర్మించగా, కాల క్రమంలో అనేక తెగలుగా మానవజాతి విస్తరించిందని ఖాశీ ప్రజల నమ్మకం.

వీరి భాష ప్రత్యేకమైనది. మోన్‌ఖ్మేర్ తెగ భాషకు సన్నిహితంగా వుంటుంది. నార్ భాష అని పిలువబడుతుంది. అయితే వీరిభాషకు లిపి లేదు. ఖాశీ, జయంతియా తెగలు రోమని లిపిన్ ఉపయోగిస్తాయి. జయంతియా కొండల్లో నివసించే నార్ తెగ ప్రత్యేకమైనది. నార్ తెగ ప్రజలు అలవాట్లు ప్రత్యేకమైనవి. భార్యా, భర్తలిద్దరూ వేరువేరు తెగలకు చెంది వుండాల్సిందే. లింబాయి తెగ పురుషుడు లింబాయి తెగ స్త్రీని పెండ్లి చేసుకోడు.

జయంతియా ఒకప్పుడు సంస్థానంగా వుండేది. స్థానిక రాజరిక వంశస్థులను 'దొలాయి' అంటారు. లేక సర్దారుగా పిలువబడినారు. వీరికి ఉత్సవాల్లోనూ, పండుగల్లోనూ ప్రత్యేక ప్రతి పత్తి యివ్వబడుతుంది.

నార్ ప్రజలు ప్రకృతి ఒడిలో పుట్టి పెరిగిన సంతల సంతోషంతో, ఆనందంతో జీవిస్తారు. వీరిలో ప్రేమ, వాత్సల్యం అధికం. కల్లా కపటం లేని జాతి. నవ్వుతూ, తుళ్లుతూ, ఆనందంగా కాలం గడుపుతారు.

జయంతియా కొండలు నాలుగు వేల అడుగుల ఎత్తులో వుంటాయి. ఈ పర్వత సానువుల్లో నార్ తెగ ప్రజలు నివసిస్తారు. పండుగలు, పబ్బాల్లో

ఉత్సాహంగా పాల్గొంటారు. బృంద నృత్యాలతో, పాటలు పాడుతూ కాలక్షేపం చేస్తారు. పూర్వీకుల నాటి డ్రమ్ములు ప్రయోగిస్తూ డప్పుల నృత్యం చేస్తారు.

ఖాశీ జయంతి యా కొండల్లో ఆటవిక తెగలు ప్రాచీన కాలం నాటివి. వేలాది సంవత్సరాల జీవన క్రమంలో తమదైన అలవాట్లు సాంప్రదాయాలను కలిగి, విలక్షణమైన జీవన విధానంతో జీవిస్తున్నాయి.



ఖాశీ తెగ గ్రామ పెద్దలు

## మికిర్ తెగ

మికిర్ తెగ గోలాఘాట్ వద్ద శివసాగర్ జిల్లాలో నివసిస్తోంది. నౌగాంగ్. కామరూప్, ఖాశీ, ఉత్తర కచార్ కొండల్లో మికిర్‌లు నివసిస్తున్నారు. వీరు అర్లెంగ్‌లు అని తమనుతాము పిలుచుకుంటారు. అర్లెంగ్ అనగా 'మనిషి' అని అర్థం. కొండ జాతి ప్రజలంతా తాము 'తాము కొండ జాతి మనుషులు' అనే అర్థంలో వ్యవహరించు కుంటారు. 'మిజో' అనగా కొండజాతి మనిషి అని వ్యవహరిస్తారు.

మికిర్ కొండలు ఖాశీ, నాగా కొండలకు దిగువన వుంటాయి. వీరు అస్సామీ తెగతోనూ, టిబెట్టు, బర్మా తెగలతోనూ శరీరాకృతిలో సారూప్యత కలిగి వుంటారు. పసుపు పచ్చని శరీర వర్ణం. పొడగరి. శ్రమ జీవులు. బరువులు మోయడం మికిర్ వృత్తిగా కూడా కలిగి వున్నారు. వీపుమీద వస్తువులను సరుకుల్ని కట్టుకొని మైళ్ళకుమైళ్ళు నడిచి పోగల శరీర దారుఢ్యం గలవారు.



స్త్రీలు వెండి ఆభరణాలను ధరిస్తారు. చెవిలోలకులు, పెట్టుకుంటారు. వీటిని దురియాలంటారు. కంఠా భరణాలు, ఉంగరాలను కూడా బంగారం, వెండి ఆభరణాలను ధరిస్తారు. శిరోజాలను వెనక్కు దువ్వి స్త్రీలు, పురుషులు తలకు సిల్కు పట్టీ కట్టుకుంటారు. పురుషులు ఆయుధాలు ధరిస్తారు. విల్లంబు ప్రధానంగా ప్రతి ఒక్కరిచేతితో వుంటుంది. కత్తి, బల్లెం వంటి ఆయుధాలు కూడా ధరిస్తారు.

మికిర్‌ల ప్రాచీనత చెప్పడం కష్టం. వీరి మాతృస్థానం కూడా అంతుబట్టకుండా వుంది. దక్షిణ, తూర్పు, ఆసియా నుండి ఇక్కడికి వలస వచ్చినట్లు కొందరు చెబుతున్నారు. కుకీ భాషకు వీరి భాష దగ్గరగా వుంటుంది. ఆచార వ్యవహారాల్లో నాగాలతో పోలికవుంది. ఇరుగు పొరుగు తెగలైన నాగా, కుకీ, కచార్‌లతో కలిసి శతాబ్దాలుగా జీవిస్తున్నారు.

వ్యవసాయం వృత్తిగా కలిగి వున్నప్పటికీ, వేట ప్రధాన ముఖ్యవృత్తిగా వుంది. పక్షులను, జంతువులను వేటాడి తింటారు. అస్సాంలోయలో నివసిస్తున్న కొండ తెగ ప్రజలందరి కంటే చదువు సంస్కారాల్లో మికిర్‌లు వెనుకబడి వున్నారు.

వీరు తమ యిండ్లను వెదురుతో కట్టుకుంటారు. వరి ధాన్యాన్ని వీరు యిండ్లలోనే దాచుకుంటారు. ప్రధానంగా వీరు వరి పండిస్తారు. మైజ ప్రత్తి కూడా పండిస్తారు. మికిర్‌లు చేపలు, పందిమాంసం తింటారు బియ్యంతో పులియ బెట్టిన మదు పానీయాన్ని సేవిస్తారు. దీన్ని హోర్పో అంటారు. రహస్యంగా నల్లమందు సేకరించుకొని వాడతారు.

ప్రతి గ్రామానికి గ్రామపెద్ద వుంటాడు. గ్రామపెద్ద అదుపాజ్ఞలలో గ్రామస్తులు నడచు కుంటారు. మికిర్‌లలో మూడు ఉప తెగలున్నాయి. చింగ్ లోంగ్, రాంగాంగ్, అమ్రి అను మూడు ఉపతెగలు భిన్న ప్రదేశాల్లో నివసిస్తాయి.

యువతీ యువకుల మధ్య వివాహాలు యిద్దరి యిష్టంమీద జరుగుతాయి. యువకుడు తాను ప్రేమించిన యువతి పేరు చెప్పగానే, యువకుని తల్లి దండ్రులు, యువతి తల్లి దండ్రులతో సంప్రదాయ వివాహాన్ని సిద్ధ పరుస్తారు.

## గారో తెగ :

గారో ప్రజలు గారో పర్వత సానువుల్లో నివాసం ఏర్పరచు కున్నారు గారో పశ్చిమ అస్సాంతో కలుస్తుంది. మైమన్ సింగ్ జిల్లా పేరిట పిలువబడు తున్న ఈ ప్రాంతం గారో కొండల్లో విస్తరించి వుంది. గోల్పారా, కామ్‌రూప్ జిల్లాలు నేటి తూర్పు పాకిస్తాన్‌కు చేరువలో వుంటాయి.

గారోలు తమను 'అచిక్ మాండే' అనగా 'కొండ మనిషి' అని పిలుచు కుంటారు. చారిత్రకంగా గారో తెగ టిబెట్టుతో ముడివడివుంది. వీరు టిబెట్టు నుండి చైనా, ఉత్తర బర్మామీదుగా అస్సాం లోయలోకి వలస వచ్చినట్లు చారిత్రిక ఆధారాలు వున్నాయి. అతి ప్రాచీన కాలంలోనే మాంగోలియన్ తెగలు వలస వచ్చినట్టు ఈ ప్రాంతంలో స్థిరపడినట్టు తెలుస్తోంది. టిబెట్టు, పశ్చిమ చైనా నుండి యీ వలసలు జరిగినట్లు చరిత్రకారులు అంచనా వేస్తున్నారు.

గారో భాష టిబెట్టు' బర్మా భాషలతో కలిసి వుంటుంది. కచార్ తెగ, బోడో తెగల బాషలతో కూడా గారో బాష సన్నిహిత సంబంధాలు వున్నాయి. గారోలు అతి ప్రాచీనులు. అయితే వీరిని గురించి అంతగా వివరాలు తెలియకుండా వున్నాయి. నాగా జాతి ప్రజల ఆచారాలు కొన్ని గారో తెగలో కనిపిస్తాయి. గారోలు వేటగాళ్ళు, మనిషి తలను నరికి, గ్రామ దేవతలకు బలియిచ్చే ఆచారం వీరిలోనూ వుంది.

గారోల వేషధారణ సామాన్యంగా వుంటుంది. వీరు వ్యవసాయం చేస్తారు. విలువైన కలపవున్న ప్రాంతాన్ని వదిలి, మిగతా అడవిని కాల్చి, భూమిని చదును చేసి వ్యవసాయానికి అనువుగా చేసుకుంటారు. వరి వీరి ప్రధానమైన పంట,

మిలెట్లు. మైజి, కూరగాయలు పండిస్తారు. వీరి వరి ముఖ్య ఆహారం. మూడు పూటలా భుజిస్తారు. మేకలు, పందులు, బాతులు, కుక్కలు, పిల్లులు, పాములు, బల్లులు, గబ్బిలాలను సైతం వదిలి పెట్టకుండా తింటారు. ఏనుగు మాంసం గొప్పగా చెప్పుకొని తింటారు. చేప నిత్యాహారం. సోమేశ్వరి నదిలో చేపలను వేటాడ్డం వీరి నిత్యకృత్యంగా వుంటుంది.

పండుగలు, ఉత్సవాల సమయంలో జాతరలు చేస్తారు. ఎద్దు సంకేతంగా వాయిద్యాలును వాయిస్తూ, బృంద నృత్యాలు చేస్తారు. వెదురుతో చేసిన పిల్లన గ్రోవులు, డప్పులు మోగిస్తూ మత పరమైన వేడుకలు చేస్తారు. పురుషులు చేత కత్తులు ధరించి, డాలులు తిప్పుతూ నృత్యం చేస్తూ వుంటే, ఉద్రేక ఘట్టాలతో కామ్, కామ్ అంటూ అరుస్తూ, స్త్రీలు, పురుషులు కలిసి సంయుక్తంగా వీరోచిత మైన పద్ధతిలో నృత్య విన్యాసాలు చేస్తారు. వీరి నృత్య విన్యాసాలు భయం గొల్పేవిగా వుంటాయి. వీరి నృత్య భంగిమలు నాగాలు, ఖాషియాల నృత్యాలతో పోలివుంటాయి

గారోలు వ్యవసాయదారులు. వ్యవసాయము ముఖ్యవృత్తి నూలుతీయడం, ధూదిపరిశ్రమ, వెదురు బొంగులు, వెదురుతో చాపలు అల్లడం, పడవలు తయారు చేయడం ఉపవృత్తులుగా వున్నాయి. గారోలు విలక్షణమైన తెగప్రజలు, వీరిలో మూడు ఉపతెగలున్నాయి. మారక్, మోమిన్, సంగ్మాలు మూడు ఉపతెగలు.

వీరి వివాహాలు ఒకేతెగ వారితో జరగవు. మరొకతెగతో మాత్రమే జర గాలి. సంగ్మా పురుషుడు మరొక సంగ్మా యువతిని వివాహం చేసుకోవడం నిషిద్ధం. మోమిన్ మరొక మోమిన్‌తో వివాహం జరగదు. సంగ్మా ఉపతెగ పురుషుడు మోమిన్ స్త్రీని వివాహం ఆడవచ్చును. ఉపతెగల మధ్య వివాహాలు జరుగుతాయి. బిడ్డలకు తల్లి వంశం అనువంశికంగా వస్తుంది. మోమిన్ తల్లికి సంగ్మా తండ్రితో సంతానం కలిగితే, సంతానం అంతా తల్లితెగ అయిన మోమి న్‌లుగానే పరిగణించబడతారు. మేనత్త కొడుకుతో ఆడపిల్లల పెళ్ళిళ్ళు నిశ్చయ మవుతాయి. పురుషుడు ఎన్ని వివాహాలనైనా చేసుకోవచ్చును. ఎందరు భార్యల నైనా కలిగివుండవచ్చును. కానీ ప్రథమభార్య కుటుంబ యజమానిగా వుంటుంది. తక్కిన భార్యలు ఉపభార్యలుగా పిలువబడతారు. గారోలలో కన్యాశుల్కం అంటూలేదు. విడాకులు సర్వసాధారణంగా, సులభంగా పొందవచ్చును.

నోక్మా గ్రామపెద్ద ఆధ్వర్యంలో గ్రామ వ్యవహారాలు నడుస్తాయి భూమి సాగుచేసుకునేందుకు ఎలాంటి పన్ను చెల్లించనవసరంలేదు. గ్రామపెద్ద అనుమతి తీసుకొని ఎక్కడైనా, తన యిష్టంవచ్చినచోట భూమిని సాగుచేసుకొని గారో వ్యవసాయం చేసుకోవచ్చును.

గారోలలో నేరనిర్ధారణ కఠిన పరీక్షలకు గురిచేయబడుతుంది. ఎర్రగా కాల్చిన యినుప కర్రను చేత ధరించి, గారో తన నిర్దోషిత్వాన్ని రుజువుపరచుకోవల్సివుంది. గారోలు వ్యవసాయపరమైన పండుగలు, ఉత్సవాలు చేస్తారు. పంటలపండుగ వీటిలో ముఖ్యమైనది. సూర్యుడు, చంద్రుడు, నేలతల్లి, వంటి ప్రకృతి శక్తులను పూజిస్తారు. ఆకాశంనుండి దేవతలు తమను కాపాడుతున్నారని నమ్ముతారు. హైందవమత విశ్వాసాలను గారోలు పాటిస్తారు. సూర్యదేవుని ప్రధానంగా కొలుస్తారు. ఈ జాతరలో జంతుబలులు తప్పకుండా వుంటాయి. గారోలలో మూడోవంతు ప్రజలు క్రిస్టియన్ మతాన్ని అనుసరిస్తున్నారు. మిగతా ప్రజలు హిందువులు. వంగాలా అనే పంటల పండుగ వీరికి చాలా ముఖ్యమైనది. పంటలు చేతికి వచ్చిన తదుపరి యీ పండుగను ఉత్సాహంతో జరుపుకుంటారు.

చనిపోయినవారికి అంత్యక్రియలు జరిగిన సందర్భంలో రాతిఫలకాలు ప్రతిష్టించడం గారోలలోవుంది. మృతులకు గుర్తుగా రాతిఫలకాలు నిర్మిస్తారు. అస్సాంలోయలో సహజంగా జరుపబడే తాంత్రికపూజలు గారోలు విధిగా పాటిస్తారు. కామాఖ్యదేవత క్షుద్రదేవత జంతుబలులు కోరుతుంది. గ్రామదేవత అయిన కామాఖ్యదేవత ఉత్సవాలు, జాతర్లను గారోలు భక్తి ప్రపత్తులతో జరుపుకుంటారు.

గారోతెగ విలక్షణమైనది. ప్రాచీనకాలం నాటిది. పాతకాలంనాటి మూఢాచారాలు, జంతుబలులు, వేట, మనిషి తలను నరికి తేవడంవంటి అమానుష పద్ధతులు, ఆచారాలను గారో ప్రజలు పాటిస్తారు. ఆదివాసి తెగలకు ప్రతిబింబమైన గారోతెగ, కొండజాతి తెగల్లో ప్రత్యేకమైన లక్షణాలు గలది. ఆటవికతెగల ఆచార వ్యవహారాలు, నమ్మకాలు బలీయంగా పాదుకొనివున్న గారోతెగ జీవన విధానం తెగ ప్రాచీనతను తెలుపుతోంది.

అస్సాంలోయల్లో గారోతెగ ఆదివాసి తెగల జీవనవిధానానికి దర్పణంగా వుండడమేగాక, ప్రాచీనకాలంలో ఆటవికతెగల వలసలకు, చరిత్రకు సరియైన తార్కాణంగా నిలిచివుంది.



## మిజోతెగ

మిజోతెగ నివసించే ప్రాంతాన్ని మిజోకొండలు అని అంటారు. "మి అనగా మనిషి, జో అనగా కొండ" కనుక కొండజాతిమనిషి అని అర్థం. మిజో కొండలు అస్సాంకు దక్షిణంగా వుంటాయి. మిజోకు ఉత్తరాన కేచార్, మణిపూర్ జిల్లాలు విస్తరించి వున్నాయి. దీనికే తూర్పున, దక్షిణాన బర్మా నెలకొని వుంది. మిజో సరిహద్దుగా 270 మైళ్ళు బర్మాదేశానికి సరిహద్దు నెలకొని వుండగా తూర్పుపాకిస్తాన్ సరిహద్దు మిజోకు 158 మైళ్ళు విస్తరించివుంది.

మిజోప్రాంతం కొండలమయం. హిమపర్వతాలు. సముద్రమట్టానికి అయిదువేల అడుగుల ఎత్తున మిజో నెలకొనివుంది. ఇక్కడ నెలకొన్న హిమ శిఖరం 'బ్లూమౌంటెన్' ఆరువేల అడుగుల ఎత్తు నెలకొనివుంది.

బయటి ప్రాంతాలవారు మిజోలను లూషియార్లు అంటారు. అందుకని యీ పర్వత ప్రాంతాన్ని లుషాయ్ కొండలు అని అంటారు. 195_లో భారత ప్రభుత్వంచేత మిజో జిల్లాగా ఏర్పరచబడి, తదుపరి మిజోరమా రాష్ట్రంగా రూపు దిద్దుకొంది. మిజోరామ్ అనగా 'మిజోప్రాంతం' అని వ్యవహారికనామం.

మిజోలు మంగోలియన్ తెగకు చెందినవారు. కాలక్రమంలో బర్మాలోని



చిన్ పర్వతాలనుండి, మిజోరమ్‌కు తరలివచ్చారు. మిజోజాతి విలక్షణమైనది. దీనిలో అనేక ఉపతెగలున్నాయి. అధిక జనాభా టఫాయ్‌గా వ్యవహరిస్తారు. లుసామ్, రాల్టే, హమర్, పావి ఉపతెగలు. ఇందులో పెద్దతెగ లఖేర్‌లు. వీరి మరొక పేరు మారా. లఖేర్‌లు దక్షిణభాగంలో నివసిస్తారు. భాషరీత్యా ప్రతి ఉపతెగకు ప్రత్యేకమైన ఉచ్చారణ, శైలి కలిగివుంటాయి. మిజోల భాషను లింగ్వాఫ్రాంకా అనీ, దులిహియాన్ అనీ అంటారు. ఈ భాషను లూసామ్ తెగ మాట్లాడతారు. మిజోభాష రోమన్ లిపిలో వ్రాయబడుతుంది. మిజో భాషకూ, మణిపూర్ తెగ భాషకూ సన్నిహిత సంబంధాలు వున్నాయి.

మిజోరామ్‌లో క్రిష్టియానిటీ ప్రవేశించకపూర్వం, ప్రాచీన ఆచార వ్యవహారాలను కలిగివుండేవారు. మిజోజాతి ప్రాచీనమైనది. ఆటవికతెగ, అతిప్రాచీన కాలంలో చెట్లతొర్రల్లోనూ, కొండగుహల్లోనూ నివసించేది. నదీనదాలవెంట; కారడవుల్లో నివసించేవారు. పతియాన్ దేవుడు ఈ ప్రకృతిని సృష్టించాడనీ, ఆయనే ఆదిదేవుడనీ మిజోలు విశ్వసించేవారు. గ్రామదేవతలకు జంతుబలులిచ్చే వారు. ఇందుకు గణాచార్లు వుండేవారు. గ్రామదేవతలకు పంది, కోడి, నెమలి వంటి జంతువులను బలియిచ్చేవారు. ప్రేతాత్మలు నివసించే ఆకాశం, స్వర్గం, నరకం యిత్యాదులన్నిటిని మిజోలు విశ్వసించేవారు. మనిషిని భూతం (దెయ్యం) పట్టిపీడిస్తూవుంటుందనీ, మనిషిచేత పాపాన్ని చేయిస్తుందనీ, కనుక భూతాన్ని దరికి చేరనీయరాదనీ మిజోల నమ్మకం. లోకం కర్మలచేత నిండివున్నదనీ, మనిషి జన్మ దుఃఖభూయిష్టం అనీ, అన్నికోరికలను విడనాడి, సృష్టికర్తయైన

దేవుడ్ని విశ్వసించాలనీ మిజోలు భావించేవారు. మిజోల నమ్మక, విశ్వాసాలు ఆదిమానవుల భావనలకు సన్నిహితంగా వుండేవి.

మిజోలు వేషధారణ సామాన్యంగా వుంటుంది. పొడవైన అంగీవంటి వస్త్రాన్ని పురుషులు ధరిస్తారు. అయిదడుగుల వస్త్రాన్ని శరీరంచుట్టూ కప్పుకుంటారు. తెల్లని నూలుకోటును మెడచుట్టూ ధరిస్తారు. స్త్రీలు నూలువస్త్రాలను ధరిస్తారు. చలికాలంలో ఉన్నిదుస్తులు వేసుకుంటారు. పురుషులు పొగత్రాగుతారు. పైప్ పీలుస్తారు. దూరప్రయాణంలో వరిఅన్నం బాగా ఎక్కువగా మూటకట్టుకొని, అందుతో మాంసం, ఉప్పు తదితర ఆధరవుల్ని వెంటతీసుక వెళతారు. ప్రయాణంలో మిజోలు తమవెంట పెద్ద కత్తిని ఉంచుకుంటారు. దీనిని దానో అంటారు. మిజోలు నెత్తిమీద టోపీలు ధరిస్తారు. వెదురుతో చేసిన పెద్దపెద్ద టోపీలను ధరిస్తారే.



మిజోలు సంగీత ప్రియులు. చెవిరింగులు మహిళలు ధరిస్తారు. ఈ ఆభరణం మాత్రం వనితలకు ప్రత్యేకం. మిగతా ఆభరణాలు ఆడ, మగ వ్యత్యాసం లేకుండా ధరిస్తారు. పొడవైన జడ వేసుకోవడం మిజోస్త్రీల ప్రత్యేకత మోకాళ్ళదాకా వ్రేలాడే జడను వేసుకుంటారు. పొడవాటి శిరోజాలు కలిగి వుండడం మిజోలు గొప్పగా; అందాగా భావిస్తారు.

స్త్రీలు, పిల్లలతోసహా మిజోలందరూ పొగతాగుతారు. పొడవాటి వెదురుతో చేయబడిన పైపును పీలుస్తూ మిజోలు ఆనందిస్తారు.

మిజోలలోని ఉపతెగలన్నిటిలో పెద్దతెగ అయిన లుసాయ్‌తెగ విలక్షణ మైనది. రాల్టే, హమర్, ఉపతెగలు, లుసాయ్‌లో రోకూమ్, సైలో, హౌనార్, శాఖలుగా వున్నాయి. ఈ ఉపతెగలు పూర్వకాలపు ఆచారాలను, అలవాట్లను భిన్నరీతుల్లో అనుసరిస్తూ వస్తున్నాయి. మిజోలలో ఒకే శాఖలోనివారు అదే శాఖలో వివాహం చేసుకోరు. భిన్నశాఖలమధ్యనే వివాహాలు జరుగుతాయి. మిజో అనేక భార్యలు కలిగివుంటే, పెద్దభార్య కుటుంబ యజమాన్యం కలిగివుంటుంది. సర్వాధికారక ఈమెదే. మిగతా భార్యలు ద్వితీయస్థానంలో మాత్రమే వుంటారు.

విడాకులు సర్వసాధారణంగా, సులభంగా వుంటాయి. సాధారణంగా యువతీయువకులు ప్రేమవివాహాలకు ప్రాధాన్యత యిస్తారు. ఒకయువకుడు ఒక యువతిని ప్రేమించి, వివాహమాడదలిస్తే, ఆవిషయాన్ని తన తల్లిదండ్రులకు గానీ, స్నేహితులకుగానీ తెలియపరుస్తాడు. వీరిద్వారా సంబంధం ఖాయపర్చడం జరుగుతుంది. పురుషుడు పెళ్ళిలో కన్యాశుల్కం చెల్లిస్తాడు. కొంత పెళ్ళిపెద్ద లకు ఖర్చుపెడతాడు. భర్త మరణించేదాకా భార్య ఆతని యింట్లో నివసిస్తుంది. భర్త మరణానంతరం మూడునెలలు మాత్రం భర్తయింట నివసిస్తుంది. తర్వాత ఆమె స్వతంత్రురాలవుతుంది.

అస్సాంలోయలోని కొండజాతి ప్రజల వృత్తి వ్యవహారాలన్నీ దాదాపు సర్వసామ్యంగా వుంటాయి. అలాగే మిజోలు కూడా ప్రధానంగా వ్యవసాయ దారులు. అడవులను నరికి, కాల్చి మిజోలు భూమిని చదునుచేసి, వ్యవసాయము చేస్తారు. ఈ పద్ధతినే 'జూమ్' అంటారు. ఆంధ్రప్రదేశ్‌లోని పోడువ్యవసాయం అని అంటారు. మిజోలు వరి పండిస్తారు. మిజోలు పశువులను పెంచుతారు. పందులు పెంచడం వీరికి యిష్టం. ఆవులు, గేదల్ని కూడా పెంచుతారు. మిజోలు ఏనుగు మాంసం తింటారు. వీరిలో ఎక్కువమంది కుక్కమాంసంకూడా భుజిస్తారు. మిజోలు పిల్లులు, పాములు, గబ్బిలాలవంటి వాటిని తినరు. చేపల్ని వేటాడతారు. చేపమాంసం తింటారు.

మిజోలు చేతివృత్తులకు ప్రాధాన్యత నిస్తారు. వెదురుతోచేసే టోపీలు, గొట్టములు, తయారుచేస్తారు. కలపను వంటచెరకుగా నిల్వచేసుకుంటారు. బాణ ములు తయారుచేసి, వేటకు ఉపయోగిస్తారు.

స్త్రీలు గృహకృత్యాలను నిర్వహిస్తారు. వంటచేయడం, నూలు వడకడం,

కుట్టుపని, చేతివస్తువులు తయారు చేయడం స్త్రీలు నిర్వహిస్తారు. పొలంపనులు, జూమ్ వ్యవసాయం, యింటికి కావలసిన వస్తుసేకరణ అంతా పురుషులు చేస్తారు పంటకాలంలో స్త్రీలుసైతం పొలంపనుల్లో భాగం పంచుకుంటారు. వరి ధాన్యాన్ని యింటికి తెచ్చుకోవడం, నిల్వచేయడం తదితర పనులన్నీ స్త్రీలు, పురుషులు కలిసే నిర్వహిస్తారు.

మిజోలు తెలివైనవారు. కలిసికట్టుగా నివసిస్తారు. గ్రామపెద్ద గ్రామ వ్యవహారాలు నిర్వహిస్తారు. గ్రామపెద్ద ఆధ్వర్యంలో గ్రామ వ్యవహారాలు, గ్రామానికి కావలసిన అవసరాలు, గ్రామ సంక్షేమం అంతా పర్యవేక్షింపబడుతుంది.



ప్రతియింటినుంచి ఒక్కొడ్ నిండా వరిధాన్యం గ్రామపెద్దకు నజరానాగా సమర్పించబడుతుంది. గ్రామపెద్దచే నియమించబడిన యితర అధికారులు ప్రతి గుమ్మంముందు నిల్చుని ధాన్యాన్ని సేకరిస్తారు. గ్రామ్మ్రదంగి ముఖ్యమైనవాడు (గ్రామంలోని ప్రజలందరికీ కావల్సిన పనిముట్లు తయారుచేసి యిస్తాడు. ఈయనకూడా పంటలకాలంలో తనవిధంగా ధాన్యాన్ని సంతరింపజేసుకుంటాడు.

మిజోలు జీవన విధానం ప్రశాంతంగా వుంటుంది. అస్సాంలోయలోని కొండజాతి తెగల్లో మిజోలకు ఒక ప్రత్యేక ప్రతిపత్తి నెలకొని వుంటుంది.

**ఉత్తర కచార్ పర్వత లోయలు :**

హిమాలయ పర్వత లోయల్లోని, అస్సాంలోని ఉత్తర కచార్ కొండల్లో భిన్నమైన మూడు తెగలు నివసిస్తున్నాయి. దిమాసా కచారీలు, కుకీలు, జెమి నాగాలు యీ మూడు తెగలో విలక్షణమైనవి. శివసాగర్ ప్రాంతాన్ని ఒకప్పుడు కచారీలు పరిపాలించారు.



**దీమాసా కచారీలు :** డిమాసాలు ప్రత్యేకమైన ఆచార, వ్యవహారాలు గలవారు. అస్సాంలోని కచార్ జిల్లా ఒకప్పుడు వైభవమైన చరిత్ర కలిగి వుంది. కచారీలు పూర్వీకులు బోడోజాతి. వీరి పూర్వస్థానం చైనాలోని యాంగ్సి టియాంగ్. హువాంగో నదుల పరీవాహక ప్రాంతాలు. ఈ ప్రాంతాలలోకి వలస వచ్చిన జాతులు అస్సాం, ఉత్తర బెంగాల్, పశ్చిమ త్రిపుర జాతులతో కలిసి పోయాయి.

ఉత్తర బెంగాల్, పశ్చిమ అస్సాం ప్రాంతాల్లో ప్రధానంగా గారోలు, ఉప తెగలైన కచారీలు, లాయింగ్‌లు, రాభాలు, దిమాసాలు తదితర తెగలు నివసిస్తున్నాయి. అస్సాం ఎగువ భాగం, శివసాగర్ జిల్లా. నేటి నౌగాంగ్, కచార్ ఉత్తర ప్రాంతం, అంతటినీ పరిపాలించారు వీరికి దిమ్మాపూర్ రాజధానిగా వుండేది. ఇంతలో అహోమ్‌లు కచార్ రాజ్యంపై దండెత్తాయి. 15, 16 17 శతాబ్దాల్లో జరిగిన చరిత్రయిది. సమర్థుడైన అహోమ్ రాజు రుద్రసింగ్ అంటితో శాంతించకుండా, నూతనంగా కచారీ నిర్మించుకున్న రాజధానిపై కూడా దండెత్తినాడు. నూతన రాజధాని మెయిబాంగ్‌పై 35 వేలమంది అహోంలు దాడిచేయగా కచారీలు నిలుదొక్కుకో లేకపోయారు. కచారీ రాజు లొంగిపోలేదు. కచార్ ప్రాంతంలోని

ఖాశీపూర్‌కు తరలివెళ్లారు. ఈలోగా కచారీ రాకుమారి త్రిపుర రాజకుమారుని వివాహం చేసుకోవడంతో యీ ప్రాంతంలోని రాజరిక సంస్థానాల్లో గొప్ప మార్పుల్ని తెచ్చిపెట్టింది. అంతేగాకుండా త్రిపుర, కచార్. మణిపూర్ రాజరిక వ్యవస్థల్లో కూడా తరచుగా అంత కలహాలు, పరస్పర యుద్ధాలు జరుగుతూ వుండేవి. బ్రిటిషు పాలన యీ ప్రాంతాలపై స్థిరపడిందాకా కచారీ రాజులు పరిసర రాజులతో ఘర్షణ పడుతూనే, అశాంతితో కాలం గడపవలసి వచ్చింది. కచారీ రాజాకృష్ణ చంద్రకాలంనాటి పరిస్థితియిది.

ఈ పరిస్థితుల్లో కచారీ తెగ రెండు ఉప తెగలుగా చీలింది. మరొక తెగ ధనసిరి లోయలో దిమ్మాపూర్ రాజధానిగా చేసుకుంది.

దిమాసా కచారీలు ఉత్తర కచారీ జిల్లా అంతటా విస్తరించారు. వీటిలో ఉపతెగలైన కుకీలు, జెమినాగాలు కూడా యీ ప్రాంతాల్లో స్థిర పడ్డాయి.

దిమాసా తెగ ప్రత్యేకమైనది. దిమాసాగ్రామాలు పర్వతలోయల్లో విశాల మైన ప్రాంతాల్లో నిర్మించుకుంటారు. వీరు ధోవతిని ధరిస్తారు. సిల్కు వస్త్రాన్ని కప్పుకుంటారు. స్త్రీలు సిల్కువస్త్రాన్ని మోకాళ్ల వరకు కట్టుకొని, మిగతా భాగాన్ని వక్షస్థలం చుట్టూ కప్పుకుంటారు.

హిందూయేతరులైన దిమాసాలు కుక్కమాంసం తప్ప, పిల్లులు, కోతులు, పాములు, తదితరమైన వాటి నన్నింటిని తింటారు. తెల్ల చీమల్ని, బల్లుల్ని సైతం వదిలి పెట్టారు. దిమాసాలు ధూమపాన ప్రియులు. వీరు నల్లమందును కూడా సేవిస్తారు. హిమాలయ తెగల యితర ప్రజల అలవాట్లకు భిన్నంగా, ఒక్క నాగాలు తప్ప, దిమాసాలు త్రాగుబోతులు కారు. కానీ ప్రత్యేకమైన వుత్సవాలు, పండుగ సమయాల్లో మాత్రం మితంగా త్రాగుతారు. ఆస్సాంలోయలో ప్రత్యేకంగా జరుపబడే బిహు ఉత్సవంలో, కొండజాతి ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటూ, లోయ అంతటా నృత్యాలతో. త్రాగుతూ, తుళ్లుతూ ఆనందంతో వేడుకలు జరుపుకుంటారు ఇది పంటల పండుగ. మనవైపు సంక్రాంతి వంటిది.

దిమాసాలతో సహాకచారీలు సాహసికులైన సైనికులు వీరు సైన్యంలో సులభంగా తీసుకో బడతారు. బ్రిటిషు ఆర్మీలో కచారీలు ప్రత్యేక దళానికి చెంది వుంటారు. పోలీసు డిపార్టుమెంటులో కూడా దిమాసా కచారీలు ఎక్కువగా చేర్ల

తారు. కచారీ రాజ్యంలో దిమాసా, ఉపతెగలతో సహాకచారీలు రాజరిక వ్యవస్థల లక్షణాలను పుణికి పుచ్చుకోవడమే యిందుకు కారణం. కచారీ రాజ్యంలో సేనా పతులు, దశాధిపతులు, దండనాయకులు. సైనికులు వుంటూ ప్రతి విభాగం సమర్ధవంతంగా, సుశిక్షితంగా శోభిల్లింది. ఆ కారణంగానే ధిమాసా కచారీలు శౌర్య సాహసంలో గణనకెక్కి వున్నారు.

కచారీల మత విశ్వాసాలు హైందవ మత విశ్వాసాలకు అనుచితంగా వుంటాయి. పదిమంది దేవుళ్లను కచారీలు విశ్వాసిస్తారు.

కచారీ దిమాసాలలో కన్యాశుల్కం ఆచారంగా వుంది. విడాకుల కూడా భార్యభర్తల యిష్టాలపై సులభంగా జరుగుతాయి. అన్న చనిపోతే, వదినెను తమ్ముడు వివాహమాడే ఆచారం కూడా వీరిలో వుంది. భార్య చిన్న సోదరిని కూడా పెళ్లాడే ఆచారముంది. దిమాసాలలో నలభై వరకు పురుషుని తెగలు స్త్రీలలో 42 తెగలు వరకు వున్నాయి. తండ్రి లేక తల్లివైపు వంశంలోని స్త్రీలను పురుషులు వివాహం చేసుకోరు.


ఉత్తర కచార్ పర్వత లోయల్లో ఒకప్పుడు వైభవో పేతమైన చరిత్ర కలిగిన దిమాసాలు. అస్సాంలోయలో విలక్షణమైన తెగగా జీవనం సాగిస్తున్నారు. వీరు సాహసికులు. ప్రతిరంగంలోనూ ముందంజలో వుంటారు. ప్రాచీన సాంప్ర దాయిక వాదులు రాజరిక వ్యవస్థలో చాలాకాలం కొనసాగింది సంధ్యా దిమాసాలు ఆలోచనా విధానం కూడా ముందు దృష్టిలో, వెనకడుగులేకుండా సాగిపోతూ వుంటారు.

గ్రామ వ్యవస్థ దిమాసాలలో సుస్థిరంగా నెలకొని వుంటుంది. గ్రామీణు లంతా కలిసికట్టుగా వుంటారు. ఏడాదికో మారు పూజలు, జాతరలు చేస్తారు. అంటు వ్యాధులు, యితర పీడలు రాకుండా జాతరలు చేస్తారు. జాతరలలో దున్నపోతులను బలి యిస్తారు. గ్రామపెద్ద ఆధ్వర్యంలో గ్రామ వ్యవహారాలు నిర్వహింపబడుతూ వుంటాయి.

**కుకీలు :-**

కుకీలు, లూషయూలు, చిన్ తెగలు ఒకే ప్రధానమైన తెగకు చెందిన ఉప తెగలు. బర్మాలోని చిన్ కొండలు వీరి పూర్వ నివాసం అని భావించబడుతోంది.

ఈ మూడు తెగల భాషలకు కూడా ఒకే భాషకు చెందివున్నట్టు తెలుస్తోంది. వంద పదాల్లో ఏభై పదాలు సారూప్యం కలిగి వుంటాయి. లూషియాలు, చిన్‌ల కంటే కుకీలు పొట్టివారు. వీరిజుత్తు ప్రత్యేకంగా కుకీలను గుర్తించే విధంగా ఉంటుంది. స్త్రీలు తమ శిరోజాలను ముడిచి నుదుటిపై భాగాన ముడివేసు కుంటారు. ఈ పద్ధతి పావి తెగ స్త్రీలలో కూడా కనిపిస్తుంది.



ఉత్తర కచార్ జిల్లాలో నెలకొనివున్న కుకీ తెగ ప్రత్యేకమైనది, స్వతంత్ర భావాలు గలది. కుకీలు ఉపతెగ అయి సయూమన్‌తెగ విజో కొండల్లో నెలకొని వుంది. చైనాలోని పశ్చిమ ప్రాంతం అయిన సిన్‌టంగ్ ప్రాంతం కుకీలకు మాతృ స్థానంగా భావించబడుతోంది. షాన్ ప్రాంతం అయిన ఉత్తర, తూర్పు అస్సాంతో అనుబంధం ఏర్పరచుకొని చాలా కాలం అచ్చట నివసించినట్లు తెలుస్తోంది. అవహంల దండ యాత్రలు, చారిత్రకంగా ఏర్పడిన ఒడిదుడుకులు ఏర్పడ్డాయి. తుదకు చిన్ లోయలో స్థిరపడడం జరిగింది.

చిన్ ప్రాంతం మా పూర్వీకుల స్థానం మాతాతగారి భూమి హిమాలయ అని పాడుకుంటూ వుండే కుకీలు చిన్‌లుంగ్‌లో స్థిరపడినప్పటికీ, మాతృస్థానం సిన్‌లుంగ్.

చిన్ కొండలనుండి కుకీలు అనేక ప్రాంతాలకు వలసలుపోతూ, సారవంతమైన భూముల కోసం అనేక ప్రాంతాలు పర్యటించారు. తుదకు ఉత్తర కచార్

ప్రాంతంతో స్థిరపడడం జరిగింది. టాషామ్ కొండల్లో బియాట్. తిమార్, క్వాచంగ్ జోటే గ్రామాలు కుకీల స్థావరాలుగా వున్నాయి.

చిన్ కొండలనుండి కూడా కూకీలు కదిలి సారవంతమైన భూముల్ని వ్యవసాయం చేసుకొనేందుకు, జీవనపోరాటం, సాగిస్తూ, లూషామ్ పర్వతాల్లోకి వలసలు వచ్చారు. ఇదే సందర్భంలో లుషామ్ తెగ బర్మానుండి అస్సాంలో కదిలి వచ్చాయి.

కుకీల సామాజిక జీవితం దయనీయమైనది జీవనం కొరకు వేలాది సంవత్సరాలుగా ఒక ప్రాంతం నుండి మరోక ప్రాంతంలోనికి పోతూ, ఎక్కడా స్థిర జీవనం లభ్యంకాక అన్వేషణలో ఎంతోకాలాన్ని వ్యర్థపరచున్న జాతియిది. చిన్ కొండలు, లుషామ్ కొండలు త్రిపుర, కచార్ మణిపూర్, నాగాలాండ్, ఖాశీ, జయంతి యా కొండలు, తిరుగాడుతూ తుదకు ఉత్తర కచార్ కొండల్లో స్థిర పడడం జరిగింది.

కుకీలలోని ఉప తెగలైన చాంగ్‌షేన్ తాడిస్ లూషియాలు కలుపుకొని కుకీలుగా వ్యవహరింపబడుతూ ఉత్తర కచార్ కొండల్లో స్థిర నివాసాన్ని ఏర్పరచు కున్నాయి.

కుకీలగామాలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహింప బడుతూ వుంటాయి. కలీమ్ గ్రామపెద్ద. కబూర్ ఉప గ్రామాధికారి. చాంపియా, కేలిమ్, చాపియా కబీరులుగా గ్రామ సేవకులు.

కుకీల మూల వంశానికి చెందిన బియెట్, చాంగ్‌షేన్, తాడోస్, ఫేల్మా హాంకోక్. సకాచిప్, వైపేలి, వింతాశ్, తాంగిన్, లూహిమ్, హామర్ప్, ఉప తెగలన్నీ ఆచార, సాంప్రదాయాలు, అలవాట్లు, జీవన సరళి అంతా ఒకే విధంగా వుంటుంది.

జెమినాగాలు :

జెమినాగాలు, ఉత్తర కచార్, నాగాలాండ్. మణిపూర్ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఏడువేల ఆత్మలు నాగాల్లో వర్తిభమిస్తున్నాయని నాగాల విశ్వాసం. నాగాలాండ్‌లో నివసించే నాగాలు తమను తమను జెలియూంగ్‌లు అని పిలుచుకుంటారు. వీరు కచ్చా నాగాలకు ఉపతెగ చైనాలోని ప్రాచీన గాధలలో జేమీనాగాల ప్రాచీనత

మేకలతో, ప్రకృతి దృశ్యాలతో నెలకొని వుంటుంది. అటవీసంపద పావీలసొత్తు. పావీ నివాసప్రాంతం సుందరమైన ప్రాంతం. పావీ ప్రజలు విలక్షణమైనతెగ.

అస్సాం, బీహారు ప్రాంతాలు విలక్షణమైనవి.

బీహార్ చారిత్రక కాలంలో 'మగద' దేశంగా పిలవబడింది. భారతదేశంలో తొలి చారిత్రక ప్రదేశంగా 'మగద' గుర్తింపబడింది. గౌతమబుద్ధుని కాలంలో 'మగధను' బింబిసారుడు పరిపాలించేవాడు. అప్పట్లో మగధ రాజధాని 'రాజ గృహ'. తరువాత హార్యాంకుల చక్రవర్తుల కాలంలోనే పాటలీపుత్రం నిర్మింప బడింది.

పురాణ, ఇతిహాసకాలంలో 'మగదను' జరాసందుడు పరిపాలించేవాడు. అస్సాం లోయను ప్రాగ్జ్యోతిషపురం రాజధానిగా నరకాసురుడు పరిపాలించేవాడు. గద్వాల్‌లోని ఉత్తరకాశి ప్రాంతంలో బాణాసురుడు పరిపాలించేవాడు. హిమాచల ప్రదేశ్‌లోని కులు లోయను హిడింబాసురుడు పరిపాలించేవాడు. కాంగ్రాలోయ శంబరుడు పరిపాలించేవాడు.

హిమాలయ ప్రాంతాల్లోనూ, మగధ ప్రాంతాల్లోనూ అసురతెగ పరిపాలించినట్లు పురాణాలు, ఇతిహాసాలు వర్ణించాయి. అసురతెగ ఆటవికతెగ. బలోపేత మైన అసురజాతి ఎవ్వరికీ తలవంచదు. సాహసికులు భారతీయ సాహిత్యంలో 'అసురులు' వైభవమైన చరిత్రను కలిగివున్నట్లు చెప్పబడింది.

## ప్రోటో ఆస్ట్రిలాయిడ్ జాతి

గోండులు, సంతాలులు ముండాలు ఓరువాన్‌లు, భిల్లులు, కోలులు మధ్య దక్షిణ భారతంలోనూ, ఛోటా నాగపూర్, మాల్వా, కర్ణాటక ప్రాంతాల్లోనూ నివసి స్తున్నారు. ఈ ప్రాంతాల్లోని పర్వత, అటవీ ప్రాంతంలో ఆటవికతెగలు నివసిస్తు న్నాయి.

## బిరుహోరుతెగ

అతికొద్ది జనాభా కలిగినప్పటికీ బిరుహోరుతెగ చారిత్రకంగా ఆసక్తి కరమైంది. ఈ ఆటవికతెగ బీహార్‌లోని చోటా నాగపూర్, ఒరిస్సాలో నివసి స్తోంది. బిహోరెలు ముండారీజాతికి చెందినవారు.

ఈ తెగ ప్రజలు బిహార్‌లోని హజరీబాగ్ మన్‌భూమ్, సింగభూమ్ పాలమూవ్ జిల్లాలలోనూ, ఒరిస్సాలోని మయూర్‌భాంజ్ జిల్లాలోనూ నివసిస్తున్నారు. వేట వీరి ప్రదానమైన వృత్తి. వలవంటి సాధనంతో వీరు అడవుల్లో గుడ్లగూబలను, పావురాళ్ళను, చిన్నచిన్న లేళ్ళను వేటాడతారు. వ్యవసాయానికి అవసరమైన త్రాళ్ళను తయారుచేస్తారు.

బిహోర్‌లు కుటుంబాలతో నివసిస్తారు. అనేక కుటుంబాలు కలిసివుంటూ జీవనం సాగిస్తారు. ఒక్కచోట కొన్ని కుటుంబాలు కలిసి చిన్నచిన్న శిబిరాలుగా జీవిస్తారు. తల్లీ, తండ్రి, కొడుకులు, కుమారులు, తాత, నానమ్మ, మనువులు, మునిమనమలతో పెద్ద కుటుంబంగా కలిసి, మెలసి జీవిస్తారు. పది, పన్నెండు కుటుంబాలు ఒక శిబిరంగా వుంటాయి. మధ్యమధ్య నివాసాలను మార్చుకుంటారు. సంవత్సరానికి నాలుగైదు పర్యాయాలు కూడా వీరు తమ నివాసాన్ని మారుస్తూ వుంటారు కనుక వీరి నివాసాలు తాత్కాలికమైనవే. చెట్ల ఆకులతో, కొమ్మలతో వీరు తమ యిండ్లను నిర్మించుకుంటారు. అటవీ ప్రాంతాల్లో, జనపదాలకు దూరంగా, వీరు తమ యిండ్లను నిర్మించుకుంటారు. అడవి మధ్యలో వీరుని వసించరు. అడవి ప్రారంభమయ్యే ప్రాంతంలో మాత్రమే, అడవి ముంగిట వీరు తమ తాత్కాలిక గృహాలను నిర్మించుకుంటారు.

వీరు తమవెంట ఎలాంటి పశువులనుగానీ, పెంపుడు జంతువులనుగానీ కలిగివుండరు. ఎందుకంటే అనుక్షణం తమ నివాహాలను మార్చుకొనే సందర్భంలో పశుసంపద, జంతువుల్ని తమవెంట తీసుకపోవడానికి బరువు, శ్రమా వుంటాయనే ఉద్దేశంలో వీరు వాటిని పెంచడంగానీ, పోషించడంగానీ చేయరు.

వీరు తమవెంట బాణాలు, వలలు, వేటసామాగ్రిని మోసుకొని వెడతుం టారు వీరు మకాం మార్చేప్పుడు, పాతయిండ్లను అలాగే వదిలి వెడతారు. తిరిగి క్రొత్త ప్రదేశంలో కొత్తయిండ్లు నిర్మించుకుంటారు. బిర్‌హోర్ స్త్రీలుకూడా పురుషులతోపాటే పెద్దపెద్ద బరువులను మోస్తూవుంటుంది. వీపున బిడ్డను కట్టు కొని, మరికొంత సామాను నెత్తిమీద పెట్టుకొని వలసలు పోతూనే వుంటారు.

కొత్తప్రాంతాల్లో చెట్లఆకులు, కొమ్మరతో తిరిగి యిండ్లు వేసుకుంటారు. ముండారీ భాషలో యింటిని ఓరా అని, హిందీలో 'కుంబా' అని అంటారు. గ్రామాలకు దూరంగా తమ శిబిరాలను నిర్మించుకొని, పరిసర గ్రామాల్లోని పంట



పొలాల్లో దొరికే కుందేళ్లు, చిన్నచిన్న కప్పను వేటాడతారు. అంతేగాక కొండ ముచ్చులను చూస్తే వీరు వదిలిపెట్టరు. కొండముచ్చును చంపి దానితోలును బస్తీలో అమ్ముతారు. పట్టణాల్లో పూజి కులస్తులు తాము తయారుచేసే డ్రమ్ము లకు యీకొండ ముచ్చుతోలును వుపయోగిస్తారు. అడవిలో వేటాడునప్పుడు బాణం గొడ్డలివంటి ఆయుధాల్ని వెంటతీసుకవెడతారు. పొడవాటి వెదురుముక్కను ఆయుధంగా కలిగివుంటారు.

తెల్లవారకముందే నిద్రలేస్తారు రాత్రి తినగామిగిలిన చద్దిఅన్నం నీళ్ళతో కలుపుకొని తింటారు. ఇక అడవిలో వేటకు బయలుదేరతారు. స్త్రీలుకూడా వీరి వెంట వుంటారు. వృద్ధులు యిండ్లవద్ద కాపలావుంటూ, పసిబిడ్డలకు రక్షణగా వుంటారు. రామచిలుకలవంటి పక్షులను వీరు భుజంమీద ఆట్టిపెట్టుకుంటారు. కుక్కల్ని రక్షణగా పెంచుతారు, గానీ వీటిని వేటకు తోడుగా తీసుకొనిపోరు. వేటాడిన మాంసాన్ని ఉడికించి, అందరూ కలిసి తింటారు. విందులో మొదటి భాగాన్ని 'నాయా' అంటారు. దీన్ని గ్రామపెద్దకు నజరానాగా యిస్తారు.

బిర్‌హోర్‌ల పెద్దపెద్ద తండాలు కొన్ని అక్కడక్కడా వుంటాయి. సంవత్సరానికొకసారి వీరంతా తమకు సన్నిహితంగావున్న తండాతో కలుస్తారు. వైశాఖ పూర్ణిమనాడు ఎక్కడెక్కడి బిహోర్‌లంతావచ్చి తండాతో కలుస్తారు.

బిర్‌హోర్ యువకులు పెళ్ళి చేసుకునేందుకు సిద్ధంకాగానే, విడిగా యింటిని నిర్మించి వుంచుతారు. అతనికి నచ్చిన అమ్మాయితో వివాహం జరిపిస్తారు. కన్యాశుల్కం ఆచారం వీరిలోవుంది. వివాహంరోజు బంధుమిత్రులకు విందు ఏర్పాటు చేయబడుతుంది.

సంచారజాతి అయిన బిర్‌హోర్‌లు సహజంగా తమదంటూ ఆస్తిపాస్తులు లేకుండా, నిత్యదారిద్ర్యంతోనే జీవనం వెళ్ళబుచ్చుతుంటారు. వీరు అనేకమైన మూఢనమ్మకాలను కలిగివుంటారు. చనిపోయిన తమపెద్దలఆత్మలు ఎల్లప్పుడూ తమచుట్టూ పరిభ్రమిస్తూ వుంటాయని వీరినమ్మకం. అందువల్ల వీరు అనుక్షణం ఏపని చేస్తున్నప్పటికీ, గంజితాగేప్పుడు, ఆహారం భుజించే సమయంలో, పొగ పీల్చబోయే తరుణంలో కూడా ముందుగా తమపెద్దల ఆత్మలను స్మరించుకొని, వాటికి సమర్పించిగానీ, ఏపనీ చేయరు. పెద్దల ఆత్మలనేగాక, వీరు పులిదేవతను, కోతిని, తోడేలును, దేవతల్లో కాళీదేవతను పూజిస్తారు.

వీరిపూజారిపేరు 'నాయా'. ఇతడు బిర్‌హోర్‌ల నిత్యజీవన విధానాన్ని క్రమబద్ధంచేస్తూ. చావుపుట్టుకలు, వివాహాలు, వేటసమయంలో వ్యాధులు సోకిన తరుణంలో పూజాది క్రమాలను నిర్వహిస్తాడు. తాము సుఖశాంతులతో జీవించ డానికి బిర్‌హోర్‌లు 'నాయా' చేత పూజలు జరిపిస్తారు. ప్రతి సంచారజాతిలోనూ 'పూజారి' పాత్ర ప్రముఖంగా వుంటుంది.

బిర్‌హోర్‌లు సంగీతప్రియులు. జాతర్లు పండుగ సమయాల్లో నృత్యాలతో, సంతోషంతో కాలంగడుపుతారు.

### ఓరువాన్ తెగ :

బీహారులో నివసించే సంచారజాతుల్లో ఓరువాన్‌లకు ఒక ప్రత్యేకత వుంధి. వీరు బీహార్, పశ్చిమ బెంగాల్, మధ్య ప్రదేశ్ ఒరిస్సాలలో నివసిస్తారు. బీహారు లోని షహాబాద్ జిల్లాలోని రోహాతా కోట తమ పూర్వీకుల నివాస ప్రాంతం అని ఓరువాన్‌లు చెప్పుకుంటారు తదుపరి కాలాల్లో యీ తెగ దక్షిణకోల్ పరివాహిక ప్రాంతాన్ని చుట్టుకొని, ముండా, కోల్ జాతులలో కలిసి రాంచీజిల్లా పశ్చిమ ప్రాంతాల్లో స్థిరపడ్డారు.

ఓరువన్‌లు ద్రావిడ భాషను మాట్లాడతారు. తమను కురుఖ్ జాతిగా ఓరు

వాన్‌లు చెప్పుకుంటారు. పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లోని రాజ్‌మహాల్ కొండల్లో ఆడవుల్లో కొందరు ఓరువాన్‌లు నివసిస్తున్నారు. చివరకు ఛోటా నాగపూర్ జిల్లాలో ఓరువాన్‌లు స్థిరపడినారు. వీరు వలండా (కోల్) జాతికి చెందినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. ప్రథమ దశలో వీరు వ్యవసాయ దారులు. సంచార జాతి తెగల ఆచారాలు వీరిలో వుండేవి. వేట ప్రధాన వృత్తిగా వుంటుంది.

రాంచీలో స్థిరపడిన ఓరువాన్‌లు పరిసర పట్టణాలంతాటా విస్తరించి, లోహర్‌డాగా పశ్చిమ ప్రాంతం దాకా చొచ్చుక పోయారు. ఓరువాన్‌లు ముండారీ భాష మాట్లాడతారు. కానీ వీరికి తమదైన స్వంత భాషవుంది. అయితే వీరు నివసించే ప్రాంతాల భాషలైన హిందీ, ఒరియా, బెంగాలీలను, కూడా ఓరువాన్‌లు మాట్లాడ గలరు.

ఓరువాన్‌లు సారవంతమైన భూములవద్ద నివాసాన్ని ఏర్పరచు కుంటారు. పంట భూములవద్ద పంట కాలువలుగానీ బావిగానీ తప్పకుండా వుండే విధంగా ఏర్పాటు చేసుకుంటారు. వర్షాకాలంలో. వానకు తడుస్తూ, బురదలో తిరుగుతూ పంట పొలాన్ని సాగుచేసుకుంటూ, తమ పశువులతో సమానంగా శుచీ శుభ్రతా లేకుండా శ్రమిస్తారు.

ఓరువాన్‌ల ప్రతి గ్రామానికి మధ్యలో కళావేదిక నిర్మితమై వుంటుంది. కళ వేదికవద్ద పండుగలు, జాతర్ల సమయంలో నృత్యం, ఆటపాటలలో కాలక్షేపం



చేస్తారు. ఓరువాన్ యువకుల కొరకు 'ధుమ్ కురితూ' పేరుతో విశ్రాంతి గృహం వుంటుంది. బ్రహ్మచారులైన యువకులు, ఈ శిబిరంలో రాత్రిళ్లు గడుపుతారు. ఆటలతో కాలక్షేపం చేస్తారు.

ఓరువాన్‌లు తమ యింటి గోడల్ని మట్టితో అలికి, గడ్డి వెదురుతో పైకప్పు వేసుచుంటారు. పంట పొలాలకు నీరు ప్రవహింప జేసుకుంటారు.



గ్రామ పెద్దలతో ఏర్పడిన పంచాయితీ సభ ద్వారా గ్రామ వ్యవహారాలు నిర్వహింప బడతాయి. ప్రతి గ్రామానికి మత పరమైన కార్యకలాపాలు నిర్వహించేందుకు పూజార్ అనీ మహతో అనీ వుంటాడు. గ్రామంలోని వారికందరికీ సమీపంలోని అడవిపైనా, అటవీ సంపదపైనా సమాన హక్కులు వుంటాయి. వీరిలో కొందర్ని భూమిహార్లు అనీ, భూతహాలనీ అంటారు. స్థిర నివాసం చేసుకున్న వీరిని ఎవరికీ భూమి పన్ను చెల్లించ నవసరం లేదు. వీరి గ్రామ దేవతయైన కుంట్-ఖూట్‌లకు పంటలో కొంత భాగం కేటాయిస్తారు. మాతృవృక్షం పేరిట గ్రామం మధ్యలో వుంటుంది. ఈ చెట్టుకు పూజలు చేస్తారు. ఈ కార్యక్రమాలన్నీ పూజార్లు నిర్వహిస్తారు.

గ్రామంలోని ప్రజలంతా కలిసికట్టుగా పరస్పర సహాయ సహకారాలతో జీవిస్తారు. వీరిలో కొందరు వడ్రంగి పనులు, కుమ్మరి వృత్తి, కొందరు వార్తాహరులుగానూ రకరకాల వృత్తులను కలిగి వుంటారు.

చోటా నాగపూర్ ప్రాంతం మొగలుల దండయాత్రలకు గురి అయింది. జహాంగీర్ క్రీ. శ. 1605-1627లో యీ ప్రాంతంపై దండెత్తాడు. ఈ సందర్భంలో ఓరువాన్‌లు అడవుల్లో తలదాచు కున్నారు. కొందరు గయ హజరీబాగ్, చోటా నాగపూర్ ప్రాంతాలకు వలస పోయి అక్కడ స్థిరపడినారు.

ఓరువాన్‌లు హైందవ మత విశ్వాసాలు గలవారు. సృష్టికర్త అయిన బ్రహ్మ యీ విశ్వాసాన్ని సృష్టించాడనీ, ఆయన ధర్మ దేవత అని నమ్ముతారు. ముండా జాతికి చెందిన ఓరువాన్‌లు తాంత్రిక, విశ్వాసాలపై కూడా నమ్మకం గలవారు. శివుడ్ని పూజిస్తారు. మహదేవ్ అంటూ శివుడ్ని కొలుస్తారు. నియమ నిష్టలతో కూడిన పూజా విధానాన్ని అవలంబిస్తారు.

తదుపరి కాలాల్లో ఓరువాన్‌లు కబీరు పంథాను అనుసరించేవారు. కబీరు గీతాలు పాడుతూ, సర్వసమానత్వం సూత్రాన్ని నమ్మి అనుసరించారు. కబీరు బోధనాలు రాంచీ, చత్తీస్‌ఘడ్, బిలాస్‌పూర్. రాయ్‌పూర్ ప్రాంతాల్లోని ఓరువాన్‌లను బాగా ప్రభావితం చేసాయి. తదుపరి ఓరువాన్‌లు వైష్ణవాన్ని అనుసరించారు. వైష్ణవ గురువుల చేత ఉపదేశాన్ని పొంది వైష్ణవ భక్తులుగా మత విశ్వాసాన్ని పెంపొందించు కున్నారు.



ముండాజాతి మాతృకగా గల ఓరువాన్‌లు కాల క్రమంలో అంచెలంచెలుగా తాము స్థిరపడిన ప్రాంతంలో ప్రధానమైన జాతిగా గుర్తింపు పొంది ఆ ప్రాంతంలో ఆధిపత్యాన్ని సంపాయించారు. ట్రైబల్ జాతిలో ఓరువాన్‌లు విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారు. భారతదేశంలో గుర్తింపు పొంది, తమదైన ప్రత్యేకతను సంతరించుకొన్నారు.

ఛోటా నాగపూర్, రాంచీ, హజరీబాగ్ ప్రాంతాల్లో ట్రైబల్స్ సంఘటితం అయి, తమ ఆచార సాంప్రదాయాలతో, జీవన సరళితో విశేషమైన చరిత్రను సృష్టించారు ఓరువాన్‌ల నమ్మక విశ్వాసాలు, కృషి, శ్రమ దమాదులు గుర్తించ దగినవి సామాజిక చైతన్యం, మత పరమైన దృష్టి, ఆధునికతను సంతరించు కొన్న ఓరువాన్‌లు కాలంతో పాటు ముందడుగులేస్తూ, తమ ప్రాచీనతకు దెబ్బ తగలకుండా, వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటూ వస్తున్నారు.

**జువాంగ్ తెగ :-**

ఒరిస్సాలోని మద్యభాగంలోనికి మోంజహార్ జిల్లాలో నెలకొనివున్న పర్వతలోయల్లో బైతరాణినది పుట్టుక స్థానంవుంది. ఈ ప్రాంతాల్లో జువాంగ్ ఆటవిక తెగ నివసిస్తోంది జువాంగ్ తెగ ప్రజలు హైందవమత విశ్వాసం గల వారు జువాంగ్ అనగా అడవి మధ్యలో నివసించే మనుష్యులని అర్థం.

ఇటీవల కాలందాకా జువాంగాలు ఆటవీ ప్రదేశాల్లో అతిప్రాచీన కాలంనాటి జీవన విధానాన్ని, వేషభాషల్ని కలిగి వుండేవారు. చెట్ల ఆకులతో శరీరాన్ని కప్పు కొని వుండేవారు. స్త్రీలు కొద్దిపాటి అంగవస్త్రం లాంటి నూలుగుడ్డను మొలకు ధరించి, మిగతా భాగం అర్ధనగ్నంగానే వుండేది. వయస్సు వచ్చిన యువతులు పూర్తిగా చెట్ల ఆకులతో పేర్చబడిన పట్టాను ధరించివుండేవారు.

ఒరిస్సా రాష్ట్రంలోకియోంజహార్, డెంకనాల్ జిల్లాలలో వీరు ఎకుకువగా నివసిస్తువుండేవారు. కొండ ఏటవాలు ప్రదేశాల్లో జువాంగాలు శిబిరాలు నిర్మించు కొని వుండేవారు. లోయల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తారు. వీరికి ప్రత్యేక మైన బాషవుంది. పురుషులు బయట ప్రాంతాల్లో తిరుగుతూ వుంటారు. గనుక స్థానిక బాష అయిన ఒరియాను కూడా మాట్లాడగలరు. అయితే స్త్రీలు ఒరియాను పరిపూర్ణంగా మాట్లాడలేరు.

జువాంగ్‌లు చిన్నచిన్న యిండ్లలో నివసిస్తారు. పర్వత సానువులమీద విశాలమైన యిండ్లు నిర్మించుకొనే అవకాశంలేదు కుటుంబంలో పిల్లలు పెరిగే కొద్దీ ఒకేచోట యిరుకుగా వుండే యిండ్లలో బాల, బాలికలు కలిసి నిద్రించే అవకాశం వుండదు. ఈ కారణంగా కొండలపై నివసించే ఆటవిక తెగలు ప్రత్యేక మైనశిబిరాలు (హాలు) నిర్మించుతారు, విడివిడిగా భాల భాలికలకు యుక్త

యస్సురాగానే యీడార్మిటరీల్లో రాత్రిళ్లు నిద్రిస్తారు. ప్రతి గ్రామం యిరవై, ాతిక యిండ్లలోపే వుంటాయి. ఈ గ్రామాల్లో బ్రహ్మచారులైన యువకులు ద్రించే శిబిరాన్ని మండాఘర్ అంటారు. బాలికలు నిద్రించే యింటిని 'దంగ్రీ ాస' అని అంటారు. మండాఘర్ గ్రామంలోనే పెద్దపాకను నిర్మిస్తారు. వృద్ధులు ాడా పగలు, రాత్రిళ్లు కూడా ఎక్కువ కాలం గడుపుతారు.

వెదురుతో రకరకాల వస్తువులను తయారు చేస్తారు. బుట్టలు, తట్టలు, డవాటి గొట్టములు, అల్లుకొని స్థానికంగా వుపయోగించుకుంటారు. సంతలలో మ్మి సొమ్ము చేసుకుంటారు. వీరు తమకు పూలు, మొక్కలు, జంతువుల పేర్లు ెట్టుకుంటారు. స్థానిక లోయలు, జలపాతాలు, కొండలు, తదితర ప్రకృతి రమైన వాటిని తమ నామధేయాలుగా వుంచుకుంటారు. తెగలో ఎవరైనా చని ితే, కర్మకాండలకు ఆ రోజంతా తెగలలోని వారంతా ఉమ్మడిగా పాల్గొని ర్వహిస్తారు.

కన్యాశుల్కం యిచ్చే ఆచారం జువాంగాలలో వున్నది. అయితే యిది న్యను కొనుక్కున్నట్టు కాదు కన్య కుటుంబానికి యిచ్చే పారితోషికం వంటిది.

జువాంగ్‌లలో విడాకులు చాలా తక్కువ. విడాకుల పద్ధతిని జువాంగాలు ోదించరు. వితంతువు మాత్రం పునర్వివాహం చేసుకో వచ్చును.

వీరిని స్థానికంగా 'పటువాల'ని కూడా పిలుస్తారు. వీరు తమను 'పాత్ర ారా' అని పిలుచుకుంటారు. సారా పదం సవర అనే పదానికి ప్రత్యామ్నాయంగా ాడతారు. పల్లహార కొండల్లో నివసిస్తున్నందున పల్లహారను వ్యవహారికంగా ాత్రి అని పిలుస్తూ, సవర పదాన్ని 'సారా'గా వ్యవహరిస్తూ, 'పాత్రసారా' తెగగా ెప్పుకుంటారు. ప్రాచీన కాలంనుండి ఇటీవల కాలందాకా వీరు సవరల మాదిరిగా ాకులను, చెట్ల బెరడులను వలటికి ఆచ్ఛాదనగా కప్పుకోవడం జరుగుతూ ున్నందున, తమ పూర్వీకులు సవరలేనని జువాంగ్‌లు భావిస్తారు.

జువాంగ్‌లో రెండు తెగలున్నాయి. తనిమా, భాగురియాలని రెండు ెగలు, మాతృ స్థానానికి అంటిపెట్టుకున్నవారు, మాతృభూమిని వదిలి వెళ్లిన ారు యీ రెండు తెగలకు ప్రతినిధులుగా చెప్పుకుంటారు. ఈ రెండు తెగల ధ్య వివాహాలు జరగవు.

గ్రామానికి గ్రామ పెద్ద లేక పూజారి వుంటాడు. ఇతను గ్రామ వ్యవహారాలను పర్యవేక్షిస్తాడు. గ్రామానికి పరిసర ప్రాంతమంతా గ్రామం ఉమ్మడి ఆస్తిగా పరిగణింపబడుతుంది. అయితే వ్యవసాయిక భూమిని చదును చేసుకొని పంటలు పండించుకొనేందుకు ఒక చెట్టును, ఒక రాతిని, లేదా ఒక కొండ గుర్తుగా పెట్టుకుంటారు. గ్రామగ్రామానికి మధ్య నదీనదాలను, కొండలోయలలోన హద్దులుగా నిర్ణయించుకుంటారు.

తమకు సంభవించిన వ్యాధులు, అంటు వ్యాధులకు గ్రామ దేవతలే కారణమని వీరు నమ్ముతారు జ్వరం సోకగానే పూజారివద్దకు తీసుకవెడతారు. ఆయన వెదురు చువ్వల్ని రోగి కొలతతో సమానంగా కత్తిరించి, వాటితో మంత్రాలు చదువుతూ జ్వరానికి చికిత్స చేస్తాడు. ఈ రకమైన మంత్ర, తంత్రాలకు జువాంగ్‌లు నమ్ముతారు. వృద్ధులైన జువాంగ్‌లకు తమ పూర్వపు ఆచారాలు, అలవాట్లుపైన నమ్మకం విశ్వాసాలు వుంటాయి. గోండులు, బొండోలు వీరికి సహతెగలుగా వున్నాయి.

ప్రాచీన ఆటవిక తెగలలో ఒకటైన జువాంగ్ తెగ నేటి కీయోంజహార్, ఢెంకనాల్ జిల్లాలలోని కొండలు, అటవీ ప్రాంతాన్ని ఆశ్రయించుకొని జీవనం చేస్తోంది.

**సవరులు :**

శబరపదానికి పర్యాయ పదమే సవర.

శబరులు ప్రాచీనమైన ఆటవిక తెగ. వీరే ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలలో సవరులుగా పిలువబడుతున్నారు. రామాయణ, భారతకాలం నాటినుంచీ సవరులు వున్నట్టు ఇతిహాసాల ద్వారా తెలుస్తోంది. ఐతరేయ బ్రహ్మణం ప్రకారం సవరులు విశ్వామిత్రుని సంతతి వారని చెప్పబడింది. వీరు గిరిజనులు. పర్వతాలు, అరణ్యాల్లో నివసిస్తారు. గ్రీకు చరిత్రకారులు ప్లినీ, టోలమీలు కూడా శబరులను గురించి రాసారు. వజ్రాలు విస్తారంగా దొరికే గంగానదీ పరివాహక ప్రాంతంలో శవరులు నివసించినట్లు టోలమీరాసాడు బహుశా యీ ప్రాంతం సంబల్‌పూర్ అయివుంటుందని కొందరు వూహిస్తున్నారు. రెండువేల సంవత్సరాలకు పూర్వమే శబరులు వున్నట్టు చెప్పబడుతోంది.

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దుల్లోని తూర్పుకనుమలు, ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా, ఒరిస్సాలోని కోరాపుట్, గంజాం జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలు సవరుల నివాస ప్రాంతాలుగా వున్నాయి.



వీరికి స్వంత భాష వుంది. ఇది ముండా తెగల భాషా కుటుంబానికి చెంది వున్నట్టు పండితులు అంటున్నారు. సవరభాష ఖరియా, జువాంగ్, ఖేరవరి, భాష లతో సన్నిహితంగా వుంటుంది.

సంతాలులు, ముండారీలు, సవరులు తదితర తెగలన్నీ ఆస్ట్రిలాయిడ్ జాతికి చెందివున్నట్టు చరిత్రకారులు చెబుతున్నారు. సవరప్రజల శరీరాకృతీ, ముఖ కవళికలనుబట్టి వీరు ద్రావిడ, మంగోలు జాతులు విశ్రమ సంతతి వారని

అనిపిస్తుంది. సవరులు పొట్టిగా వుంటారు. ద్రావిడ పోలికలైన నల్లని తలకట్టు, వుంగరాల జుట్టువుండి, వెడల్పాటి పొట్టి ముక్కు, పెద్దవైన పెదవులూ వుంటాయి. వెడల్పాటి ముఖమూ, వంకరగా వుండే చిన్నకళ్లూ, ఎత్తైన చెంపలు, రోమములు లేని శరీరాన్ని సవరాలు కలిగివున్నారు. ఛాతీ చదునుగా రోమములు లేకుండా వుంటుంది. మీసమూ, గెడ్డమూ, కూడా పలుచగా మొలుస్తాయి. దవడలు మీద వెంట్రుకలుండవు. చూడ్డంతోనే సవరుల్ని యిట్టే పోల్చవచ్చు.

**సవరుల తెగలు :**

(1) మలై సవరులు : వీరు దట్టమైన అడవుల్లోను, కొండల మీద నివసిస్తారు. ఒరిస్సాలోని గంజాం, కోరాపుట్ జిల్లాల్లో వీరువున్నారు.

(2) సుధో సవరులు : వీరు కొండల దిగువన ఒరియా ప్రజలకు చేరువగా నివసిస్తున్నారు. వీరుకూడా కోరాపుట్, గంజాం జిల్లాలోనే నివసిస్తారు.

(3) కాపుసవరులు : వీరు శ్రీకాకుళం జిల్లాలో వున్నారు. తెలుగు కాపులకు దగ్గరగా వున్నందున వీరిని కాపుసవరులు అంటారు. వీరికి కూడా కొండలూ, అడవులే నివాసిత ప్రాంతాలు. అంతేగాక సవరులు నివసించే ప్రాంతాలను బట్టి వృత్తిని అనుసరించి సవరతెగను మరికొన్ని తెగలుగా విభజింప వచ్చును.

(4) ఉవారా : వీరు కమ్మరం వృత్తి పనులు చేస్తారు. వీరిని మూవీలు మూలోలు అనికూడా అంటారు.



కుటుంబాలుగానీ, గ్రామం అంతాగానీ సమిష్టిగా వేటకు బయలుదేరతారు. దొరికిన వాటిని సమానంగా పంచుకుంటారు. వేటలో వీరికి కుక్కలు సహాయంగా వుంటాయి. ఆకురాలు కాలంలో జరిపేవేటలో కొండముచ్చులూ, నెమళ్ళు, పాములు, ఉడుములు, కుందేళ్ళు దొరుకుతాయి. చెట్లఆకులు రాలిపోయినందున జంతువులు బయటపడతాయి.

వర్షాకాలంలో జరిపే వేటలో కొండమేకలూ, కణుజులూ, అడవిపందులు, దుప్పులు, తదితర జంతువులు దొరునుతవి. తడినేలమీద కనిపించే పాదముద్ర లను చూసుకుంటూ, వాటి జాడలను తెలుసుకొని వీరువేటాడతారు. వేసవికాలంలో నీరు ఎండిపోగా, మిగిలిన బురదగుంటల్లో చేపల్ని పడతారు. సంవత్సరం పొడ పుగా సవరులు వేటాడుతూనే వుంటారు.

సవరులు వేటకు ఉపయోగించే బాణాన్ని, ఉచ్చుల్నిబట్టి ఆదిమానవుల జీవన విధానాన్ని మనం అంచనావేయవచ్చును. వేట ఆదిమానవుని వృత్తేగదా గనుక సవరుల. తదితర ఆటవిక. గిరిజనతెగల జీవన విధానం.

అనాదికాలంలో ఆదిమానవులు అడవుల్లోనే నివసించేవారు. మన పూర్వీ కులు అడవుల్నే ఆశ్రయించుకొని జీవించారు. సవరల జీవన విధానంకూడ యిదే. అడవుల్లో దొరికే అనేకరకాల కాయలు, దుంపల్ని వీరు సేకరించుకొ తింటారు. సంతలకు తీసుకెళ్ళి అమ్ముతారు. వీరికి ఆదాయాన్ని తెచ్చిపె చింతపండు, విప్పపువ్వు, పనసకాయలు, కరక్కాయలు, ఇంద్రుడుకాయలు, ఉసి తదితరమైనవాటిని సేకరిస్తారు.

కొండలమీద పోడు వ్యవసాయాన్ని సవరులు కొనసాగిస్తారు. వీరి వ్య సాయం ప్రాచీనమైన పద్ధతిలోనే సాగుతుంది. ఒక కుటుంబం కష్టపడగల ప ధిలో చెట్లన్నిటినీ నరికివేస్తారు. తరువాత ఆ ప్రాంతాన్ని తగలబెడతారు బూడిద ఆనేలకు ఎరువుగా ఉపయోగపడుతుంది. ఆ స్థలంలో వరుసగా నాలుగై సంవత్సరాలు సాగుచేస్తారు. అక్కడి భూసారం ఆయిపోతే, మరొకచోట యి రీతిలో భూమిని సాగుచేస్తారు. జొన్నలు, గంటెలు, కందులు, చోళ్ళు, సామల కొర్రలు, ఊదలు, జనుములు, బొబ్బరులు, పసుపు మొదలైన వాటిని పం స్తారు. ఇండ్లముందు చిక్కుడు, గుమ్మడి, ఆనప, వంగ, బెండ, దోస, కాక ర

అరటి, అల్లం, చిట్టిమిరప, కంద, చిలగడదుంప కర్ర పెండలం, చీమదుంపలు, గోంగూర పండిస్తారు.



వీరు పశుపోషకులు. ఆవులు, ఎద్దులు, మేకలు, పందులు, కోళ్ళను ప్రతి కుటుంబంలోనూ పెంచుతారు. ఈ జంతువులను తినడానికే వీటిని పెంచుతారు. సవరులకు వేట, అడవి సంపద, పోడువ్యవసాయం, పశుపోషణ జీవనాధారంగా వున్నాయి.

సవరులు గృహ పరిశ్రమలను నిర్వహిస్తారు. జనపనారతోనూ, చెమల నారతోనూ, నులకత్రాళ్ళు పేనుతారు, సంతలతో వీటిని అమ్ముకుంటారు. ప్రతి యింటా స్త్రీలు నులకత్రాళ్ళను పేనుతూ కనిపిస్తారు. విప్పపువ్వుతో సారాను తయారుచేస్తారు. దీని తయారీలో బెల్లం, చింతపండు వాడతారు. విప్పసారాను వీరు తాగుతారు అమ్ముతారు.

విప్పపప్పు, కాము (గానుగ) పప్పు, ఆముదంగింజలు, వగైరాలనుండి నూనె తీస్తారు. జీలగచెట్టు సవరులు జీవనంలో ముఖ్యమైనది. దీనినుండి కల్లు తీస్తారు. జీలకచెట్టు ముదిరిపోయిన తరువాత, దాని కాండంలోని పిండినికూడా జావకాచుకొని త్రాగుతారు. ఈచెట్టు ఆకులు మట్టలు వెడల్పుగా వుంటాయి. వాటిని ఛాపవలె వాడతారు.

సవరులలో పురుషులకంటే స్త్రీలే కష్టజీవులు. ఒక్క వేటతప్ప మిగిలిన పనులన్నీ స్త్రీలే నిర్వహిస్తారు. నీళ్ళుతేవడం, నిప్పుచేయడం, వడ్లుదంచడం, వంటచెయ్యడం, ఇల్లు అలకడం, పశువులను చూచుకోవడం, పోడువ్యవసాయపు పనులు, అడవినుండి దుంపలు, కాయలు ఏరుకరావడం, సంతకెళ్ళడం, తాడు పేనడం వంటి పనులన్నీ స్త్రీలు చేస్తారు. మగవాళ్ళు చంటిబిడ్డల్ని ఎత్తుకొని నెగళ్ళవద్ద వెచ్చగా చలికాచుకుంటూ కూర్చోవడం వీరిలో కనిపిస్తుంది.

వీరిది పితృస్వామిక సమాజం. కుటుంబానికి మగవాడే అధిపతి. ఇంటి పేరు, వారసత్వమూ మగవారినిబట్టి వస్తుంది. పురుషులదే పెత్తనం.

సవరుల్లో ఆడ, మగా, పిల్లా తేడా లేకుండా అందరూ కల్లు సారాయి త్రాగుతారు. జీలుగ చెట్లనుండి, ఈత చెట్లనుండి కల్లుతీస్తారు. కల్లును ఉదయం పూటే తాగుతారు. పొడవాటి చుట్టను చుట్టుకొని యింట్లో అందరూ పొగపీలుస్తారు. చిన్నా, పెద్దా అందరికీ యిది అలవాటే.

వీరు నిప్పు తయారుచేసే పద్ధతి పాతకాలానికి చెందివుంటుంది. ఒక కర్ర బెజ్జంలో మరొక కర్రను దూర్చి, రాపాడించి నిప్పును తయారుచేస్తారు. దీని ఆనేక రకాల చెట్ల కొమ్మల్ని ఉపయోగిస్తారు. సాధారణంగా స్త్రీలే నిప్పును తయారుచేస్తారు.

మలై సవరులు ముదుగు వస్త్రం నేస్తారు. వీరిని 'అర్సి' అంటారు. కాని సవర్లలో నేతగాళ్లవేరు. మగవారు పొడవాటిగోచీలు. ఆడవాళ్ల పొడవైన వస్త్రాన్ని మొలకు చుట్టుకుంటారు. ఆడవాళ్ల లోపల గోచీని కూడా కడతారు. సాధారణంగ వక్షాలమీద ఏమీ ఆచ్ఛాదనం వుండదు. పండుగలకూ, శుభకార్యాలకూ జరిగే నృత్యాల సందర్భంగా కట్టుకోవడానికి స్త్రీలు ఎర్రచీరెలను సంతలలో కొనుక్కొని దాచుకుంటారు యితరరంగు బట్టలను ఉపయోగించరు. మగవారు పండుగలకు తెల్లని తలపాగాలు, చిలకట్టులు ధరిస్తారు.

వీరు అలంకార ప్రియులు. స్త్రీలు కేశాలంకరణ, బాలురు, బాలికలు సుమారు పదిపన్నెండేళ్ల వరకూ నడినెత్తిమీద ఒక పిలకవుంచుకొని మిగిల భాగం గుండు చేయిస్తారు. స్త్రీలు తమ కేశాలను మొత్తం కలిపి కొప్పుగా కు చెవి వెనుకభాగాన ముడి వేసుకుంటారు. కొప్పుమీద పూలు పెట్టుకుంటారు. చెవు

నుంచి కొప్పుమీదకు రెండువైపులా కొప్పుగొలుసుల్ని అలంకరిస్తారు. మగవాళ్లు తమ కేశాలను నడినెత్తిమీద పొడవుగా సిగముడి వేసుకుంటారు. పండుగలకు మగవారుకూడా తలలో వెంపపిన్నులు ధరిస్తారు. ముడిమీద పువ్వులూ, పక్షి ఈకలూ దోపుకుంటారు. కొంగ ఈకలుగానీ, కోడిపుంజు తోకలకుండే తెల్లని వెంట్రుకలుగానీ వాడతారు.

ఆడవారు తమనుదుటిమీద నిలువుగీతనూ, బుగ్గ మీద, గెడ్డంమీద పచ్చబొట్టు చుక్కలూ వేయించుకుంటారు. స్త్రీలకు ముక్కులకూ, చెవులకూ అలంకారాలు వుంటాయి. మగవారు కుడివైపున ఒక బెజ్జము, స్త్రీలు చెవులకు మూడు, నాలుగు బెజ్జాలు వేయించుకుంటారు. వాటికి వెండి, రాగి, ఇత్తడి తీగెలను అలంకరించుకుంటారు. స్త్రీలు చేతులకు దండ కడియాలు. ముంజేతికి మట్టిగాజులూ, వేళ్లకు ఉంగరాలు ధరిస్తారు. మగవారికి గాజులు మినహా కడియాలు, ఉంగరాలు వుంటాయి. స్త్రీలు మెడలో పూసలదండలు నిండుగా వుంటాయి. వీటిని వీరిభాషలో గోమాగ్లో అంటారు. స్త్రీలుకాళ్ల కు కడియాలు, వ్రేళ్లకుమట్లు తొడుగుతారు. మగవాళ్లు తొడలమీద మువ్వగొలుసులు, వ్రేళాడదీస్తారు. నడిచేప్పుడు యివి విధ్వనిని కలుగజేస్తారు. పండగలో ఉత్సవాల్లో కళ్లకు కాటుక, నుదుటిన కుంకుమబొట్టూ పెట్టుకుంటారు.

మలై సవర పురుషులు పెద్దతలపాగాలు ధరిస్తారు. మెడలో మగవారూ, ఆడవారూ నలభై, యాభై వరకూ పూసలదండల్ని అలంకరించు కుంటారు.

గ్రామంలోని సవరులంతా పెద్దలు విధించే కట్టుబాట్లు, ఆచారవ్యవహారాలను తప్పకపాటిస్తారు. గ్రామ బాధ్యతలను చూసేందుకు కొందరు ముఖ్యులను ఎన్ను కుంటారు. గ్రామ వ్యవహారాలు, తగాదాలు, సమస్యలు పరిష్కరించడానికి సమావేశమయ్యే సభను 'అబిర్‌సబా' అంటారు. ఈ సమావేశాల్లో స్త్రీలు పాల్గొనరు. గ్రామ పెద్దలను 'అనూడామర్‌జీ' అంటారు.

కాపు సవరాలలో గ్రామానికి దీసరి, బోయాముఖ్యులు. మలైసవరలలో 'బోయా, గోమాంగ్‌లు' పెద్దలు వుంటారు. బోయాపూజారి. పండుగలూ, శుభ కార్యాల సమయంలో ఈయన గ్రామంలోని ప్రజలచేత పూజల్ని జరిపిస్తారు. ప్రతి గ్రామానికీ ఒక 'బోయా' వుంటాడు. బోయాలను జన్నోడు అని కూడా అంటారు. కుడాన్, కుడుంబోయ్ అనువారలు వైద్యుడు మంత్రగాడు. వైద్యాన్ని

యజ్జోడు (వెజ్జు అనే పదానికి పర్యాయ పదం) అంటారు. స్థానిక అడవుల్లో దొరికే వనమూలికలతో వైద్యం చేస్తారు.

సవరలలో కన్యాశుల్కం ఆచారంవుంది. బహుభార్యాత్వ సాంప్రదాయం వీరిలో వుంది. నలుగురు అంతకుమించి భార్యల్ని కలిగిన సవరులు కూడా వున్నారు. వీరిలో అన్న భార్యను తమ్ముడు చేసుకోవడం సర్వసాధారణం: కన్యాశుల్కాన్ని వీరు ఓలి అని అంటారు.

సవరులు అనేకమంది దేవతల్ని పూజిస్తారు. తమకు కలిగే కష్టనష్టాలకు, సుఖదుఃఖాలన్నింటికీ దేవతలే కారణమని వీరి విశ్వాసం.

సవరదేవతల్ని న్యోనంగ్ అని అంటారు. జబ్బులు, అంటువ్యాధులు వచ్చి నప్పుడు జంతువులను బలియిస్తారు. ఈ దేవతలు కొండలమీద చెట్లమీద వుంటారని వీరి నమ్మకం. వీరిలో విగ్రహారాధనవుంది. అయా దేవతలుగా రాళ్లనో చెక్కనో, చెక్క కొయ్యలనో గొడ్డలినో నెమలి ఈకలు పేర్చి, వాటికి అమర్చి పూజిస్తారు. సవరల యిళ్లల్లో మట్టిపిడతలు, చూరు వాసాలకు కట్టి వుంటాయి. యివే వీరి దేవతాప్రతిమలు. ధరమ్మాభోజా (ధర్మభోజు) అయుంగాంగ్ అనే దేవతవుంది. ఇది సూర్యదేవత. ఈ దేవతే సృష్టికి మూలం అని సవరులు నమ్ముతారు. నత్తిరా పంటల దేవత. 'రా' అనేది అంటువ్యాధుల్ని, కీడును కలిగించే దేవత. జాగిదుంబార్ ఆడవిలో వుండే దేవత నల్లగా, రోమములతో కూడి వుంటుందని వీరి నమ్మకం కత్తు గ్రామానికి రక్షణ దేవత.

సవరల జీవితాల్లో నృత్యం, సంగీతం అవిభాజ్యంగా వుంటాయి. పండుగలు, జాతరలు, శుభకార్యాల్లో నృత్యం విధిగా వుంటుంది. నృత్యం ప్రతి స్త్రీకి అలవాటే. చిన్నప్పటి నుంచే స్త్రీలకు నృత్యం అభ్యాసంగా వుంటుంది. వీరు నృత్యాన్ని తొంగ్‌పింగ్ అని అంటారు. గ్రామంలోనివారంతా ఒకచోటికి చేరతారు. సహనృత్యం, బృంద నృత్యాలు జరుగుతాయి. వాయిద్యాలు కూడా వీరికి తోడుగా వుంటాయి. నృత్యం చేసే సమయంలో స్త్రీలు ఎర్రచీరెల్ని ధరిస్తారు. తల కొప్పుల మీద రంగురంగుల పూలను ధరిస్తారు. పాదాలకున్న కడియాలు ఘల్లుఘల్లు మని మ్రోగుతూ వుంటాయి. చేత నల్లని గొడుగుల్ని ధరించి నలుగురయిదుగురు స్త్రీలు చేతులు కలుపుకొని వరుసగా నృత్యం చేస్తారు. యిరవైరకాల వాయిద్యాలు వీరికి

వాడుకలో వున్నాయి. కడింగ్ అంటే డప్పు, మేక చర్మంతో దీనిని తయారు చేస్తారు. దగడో వాయిద్యం మట్టిచిప్పకు ఆవు చర్మంగానీ, మేక చర్మంగానీ బిగించి వుంటుంది. తూతుకొమ్ము, సన్నాయి వంటి వాయిద్యం, వెదురు కర్రకు ఒకవైపు కొబ్బరిచిప్పను అమర్చి దానికి మేక చర్మాన్ని కప్పుతారు. ప్రతి ఒక్కరికీ ఏదోఒక వాయిద్యం వుపయోగించడం తెలిసి వుంటుంది.

వీరిది ప్రత్యేకమైన సంస్కృతి, సవరులు గిరిజనతెగ. వీరి జీవనవిధానాన్ని పరిశీలిస్తే, సవరులు కొత్త రాతియుగంలో జీవిస్తున్నట్టు అర్థంఅవుతుంది. నత్యా, సంగీతాలతో ఉత్సాహంగా, ఆనందంగా జీవితాల్ని గడుపుతారు. వీరి భాష వినడానికి సొంపుగా ఉంటుంది. పరళమైన భాష

సవరభాషలో గ్రామాన్ని గొర్జాం అని అంటారు. గ్రామాన్ని సింగ్ అని అంటారు. స్థానిక భాషయైన తెలుగులో వీరి గ్రామాల్ని గూడలు అని అంటారు. చిన్నచిన్న గ్రామాలు.

భారతేతిహాసంలో సవరులు ప్రత్యేకమైన ఆటవిక తెగగా కనిపిస్తున్నది. ఆటవిక తెగల్లో సవరలు తెలివైనవారు. కాలానుగుణ్యంగా వస్తున్న మార్పుల్ని గమనించగలరు. అయితే తమ పూర్వీకుల అలవాట్లు, అను వంశికంగా వుండే సాంప్రదాయాల్ని విడనాడరు. నిజాయితీ, నిష్కల్మషంతో సవరులు జీవనం సాగిస్తారు. కల్లకపటం తెలియనివారు.

ఆటవిక తెగల్లో సవరులు ఒక ప్రత్యేకతని సంతరించుకొన్నారు. శబరులు కాలక్రమంలో సవరులుగా పిలువబడుతూ, జాతపులు, వంటితెగల సన్నిహిత్యంలో వేలాది సంవత్సరాల చరిత్రకలిగి, అధునిక భారతంలో, ఆదిమ తెగల జీవన స్రవంతికి సవరులు ప్రతిబింబాలుగా కనిపిస్తారు.

## వర్లీలు

వర్లీ గిరిజనతెగ మహారాష్ట్రలో పాంఘల్, జవహర్ తాలూకాల్లో నెలకొని వున్న అడవుల్లో నివసిస్తారు. ఈ ప్రాంతాలు బొంబాయికి సమీపంలో వున్నాయి. మహారాష్ట్రలో నివసిస్తున్న ఆదివాసి తెగల్లో సగంమంది వర్లీజాతివారే కావడం విశేషం. వర్లీలు స్థానిక అడవుల్లో పోడువ్యవసాయం చేసుకుంటూ, అడవిని ఆశ్రయించుకొని జీవిస్తున్నారు. అర్థనగ్నం, అనాగరిక జీవితం వీరిది. బయట

బలిష్టమైన శరీర సౌష్టవం, చదునైన ముక్కు, వెడల్పుగా సమతలంగా వుండే ముఖము, మొనదేరిన గడ్డము, ఎత్తయిన దవడలు, చిన్ననోరు కలిగి గోండులు ప్రత్యేకమైన తెగగా కనిపిస్తారు. ఆత్మస్థైర్యము, శౌర్యసాహసములు వీరిసొత్తు. వీరిని కోయిట్టూరు అను పర్యాయపదంతో కూడా పిలుస్తారు. గోండులలో అనేక తెగలు, ఉపతెగలు విభజింపబడివున్నాయి.

వీరు ముఖ్యముగా రాజగోండు, దుర్వాగోండు, మురియాగోండు, మరియా గోండు తదితర తెగలుగా వున్నారు, అటవీజాతి స్త్రీల అంకరికంటే గోండు స్త్రీలలో రాజగోండు తెగస్త్రీల కట్టుబాట్లు చాలా నిర్దుష్టంగా వుంటాయి. ఈస్త్రీలు సంతలకు వెళ్లరు. నృత్యములలో సాంప్రదాయికమైన నృత్యాలకే పరిమితంగా వుంటారు. ఉల్లాసంగా, ఉత్సాహంగా గోండుల నృత్యాలు కనులవిందు చేస్తాయి.

గోండుల ముఖ్యవృత్తి వ్యవసాయం. పోడువ్యవసాయం అనువంశికంగా వస్తున్నది. అడవిలోని వస్తువులు, సేకరించి సంతలలో అమ్ముకుంటారు. వీరు జొన్న, వరి మొక్కజొన్న పండిస్తారు. పశువుల పెంపకం వున్నది. గోండు తెగలో కొందరు వడ్రంగం చేస్తారు. చెక్కపని, కుమ్మరపనులు, శిల్పములు చిత్రించుట తదితరపనులు ఉపవృత్తులుగా వున్నాయి.

వ్యవసాయికంగా ప్రత్తి. కంది, పెసరవంటి వాణిజ్య పంటలుకూడా పండిస్తారు. వ్యవసాయంలో పాతపద్ధతులను అవలంబిస్తారు. శిల్పములు చెక్కుట లోనూ, నడుచుటకు నగిషీకర్రలు చెక్కుటలో గోండులు అతిప్రాచీనులు.



వుంటుంది. పండుగనాడు స్త్రీలు వెదురు బొంగులను పూదుతూ, శ్రావ్యమైన పాటలు పాడతారు.

వరంగల్ జిల్లా మేడారం అనే గ్రామంలో 'సారలమ్మ' అనే దేవతను కొలుస్తారు ఈ జాతరలో కోక్ అనే పాటతో గ్రామంలోని వారంతా ఆనందోత్సాహాలతో పాటలు పాడుతూ, నృత్యములు చేస్తారు.

గ్రామ పెద్ద గ్రామస్తుల మధ్యతలెత్తిన వివాదములను, సమస్యలను పరిష్కరిస్తారు. ఈ పంచాయితీని సముతు అంటారు. పెద కావు సముతుకు అధ్యక్షుడిగా వుంటాడు. వేరాలను విచారించి కుల పెద్దలు విధించిన జరిమానాలను విందులకు, తాగుడుకు వినియోగిస్తారు. కోయలు తమ సనాతన ఆచారాల్ని, కట్టుబాట్లను అనుసరిస్తూ, తమ ప్రత్యేకతను నిలుపుకుంటూ జీవిస్తున్నారు.

**వాల్మీకులు :-**

ఆంధ్రప్రదేశ్‌లో వాల్మీకులు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం. ఉభయగోదావరి జిల్లాల్లో ఎక్కువగా నివసిస్తున్నారు. ఒరిస్సా ప్రాంతంలో నివసించు వారిని 'దోంబు', పైడీలు అని పిలుస్తారు. బోయ వాల్మీకులు రాయలసీమ జిల్లాలలో జీవిస్తున్నారు.

వాల్మీకులకు దోంబులు, పైడీలు, పోనోలు అనే పర్యాయ పదాలు వున్నాయి. ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలో నివసించే వాల్మీకులను ధోంబు పైడీలని పిలుస్తారు. స్థానికభాషను ఒరియాను కూడా మాట్లాడతారు. కోరాపుట్ జిల్లాలో వుండువారిని వరలక్ష్మి, దోంబులని వ్యవహరిస్తారు. చింతపల్లి, రం: చోడవరం ప్రాంతాల్లో నివసించువారిని వాల్మీకులని పిలుస్తారు. అరకులోయ, శ్రీకాకుళం జిల్లాలలో నివసించువారిని పైడీలు అని అంటారు. వీరందరూ ఒకే తెగకు చెందినప్పటికీ వివిధ ప్రాంతాలనుబట్టి భిన్ననామములతో వ్యవహరిస్తారు.

వీరు రామాయణ కావ్యకర్త 'వాల్మీకి' వంశీయులని చెప్పుకొంటారు. వాల్మీకి మహరుషి సంతతివారైన వాల్మీకులకు వేలాదిసంవత్సరాల చరిత్ర నెలకొనివుంది. వాల్మీకులు 'కుప్పయ' అను భాషను మాట్లాడతారు.

వాల్మీకులు వ్యవసాయదారులు, వీరు మైదాన ప్రాంతాల్లోని సన్నాయి వాయించు వృత్తిని కలిగివుంటారు. శుభకార్యములు, పండుగలు, పండుగల

చేస్తారు. పొలం పనులన్నీ అయిపోయిన నెల తర్వాత కొండరాజుల పండుగ వైభవం వర్ణించలేం.

రెండుమూడేళ్ల కొకసారి పొలంలో సత్తువ పోతుంది. పాతపడుతుంది. అలాగే యిల్లుకూడా జీర్ణావస్థకు చేరుకుంటుంది. తిరిగి కొత్తగా పోడుకు అనువైన ప్రదేశాన్ని ఎన్నుకోవాల్సి వస్తుంది. అప్పుడు యిల్లుకూడా పొలానికి దగ్గరగా కట్టుకోవాలి. అందువలన గ్రామంలోని యిళ్లన్నీ చేనుకోకటిగా చెదిరిపోయి వుంటాయి. వీరందరూ నగరి బసలో కలిసే పండుగరోజున కదం తొక్కే ఆట పాటల్లో, వేడుకల్లో వెల్లివిరిసే ఉత్సాహంతో ప్రతిపల్లె కోలాహలంగా వుంటుంది. కొండరెడ్ల జీవితం యిది.

కొండరెడ్లు వ్యవసాయదార్లు. అయితే వీరిలో కొందరు మంచి మేదరులు కూడా చాపలు, బుట్టలు, అమ్మకానికి కూడా అల్లుతారు. వెదురు కర్రలు, సొర కాయలు, అనపకాయల బుర్రలే వారి సంస్కృతికి ఆధారాలు. నీటి వనరులు సమృద్ధిగాగల అడవికాబట్టి అన్నిరకాల వెదురూ దొరుకుతుంది. జీలుగ, తాటి చెట్లకు కల్లు దిగడానికి వెదురు గొట్టాలు. వెదురుచాపలు, కల్లు పోసుకునేందుకు కల్లు దిగడానికి వెదురు గొట్టాలు, వెదురు చాపలు, కల్లు పోసుకునేందుకు పెద్ద డిప్పలు, వడ్డించడానికి, త్రాగడానికి రకాల డోకులు, సొరకాయ డిప్పలు, ముంచ బొంగుల్లో, ఆకు దొనెల్లో మాంసాన్ని పొట్లం కట్టుకోవడం, కొండరెడ్లవంట పాత్రల వివరం యిలావుంటుంది.

వీరు యితర గిరిజన తెగలుతో కలిసి నివసిస్తారు. ప్రత్యేకంగా తమ తెగవారితో గ్రామాలు నిర్మించుకొని కూడా జీవిస్తారు. దట్టమైన అడవులలో ఉండే కొండరెడ్లకు అడవి జంతువులంటే సరదా. గిరిజన సమాజాల్లో తొటి మానవుడు శత్రువు ఆశ్రయంగా కల్లాకపటం లేకుండా, నిజాయితీగా కొనసాగుతూ వుంటుంది.

కొండరెడ్లలో వంశచిహ్నాలు లేవు. ఇంటిపేర్లు మాత్రమే వున్నాయి. వీరు శరీరకంగా దృఢంగా వుంటారు. కాఫీవర్ణం కలిగివుంది. పొడదేరిన గడ్డం. చిన్న నోరు. అసంపూర్ణమైన పెదవులు పొడవైన వెంట్రుకలలో అతిపురాతనమైన జాతికి చెందినవారని వీరి శరీరాకృతిని బట్టి చెప్పవచ్చును.

కొండరెడ్లలో మతభావనలు అమిత విశ్వాసాలు ఎక్కువ. తమకు సుఖ జీవనాన్ని ప్రసాదించవలసినదిగా వీరు అనేక మంది దేవతలను పూజిస్తారు. గంగమ్మ దేవత జాతర చేస్తారు. గ్రామదేవతనైన ముత్యాలమ్మ. సత్తెమ్మ గంటమ్మ, పోలేరమ్మ భూదేవమ్మ పాండు దేవతల్ని పూజిస్తారు.

వీరిలో వివాహ వ్యవస్థ క్రమబీద్ధంగా వుంటుంది. తక్కిన గిరిజన జాతులకుమల్లేనే, కొండరెడ్లుకూడా నాలుగైదు పద్ధతుల్లో పెండ్లిడ్లు చేసుకుంటారు. వీరి యింటిపేర్లు సహజంగా చోలె, మాచాయ, గానురెడ్డి, మూల, గూణి, బట్టుకోలో, కేలారి, కాకూరి, గుగుంట, తమాలా, మాడకం, సాదుల, తదితర పేర్ల నమూనాలో వుంటాయి.

వీరికుటుంబ యజమాని తండ్రి. ఆస్తిపాస్తులు, అధికారం, మాట, పలుకుబడి, అంతా మగసంతతికే చెందివుంటుంది. ఈడిగంచేసి పెండ్లి చేసుకొనుట సంప్రదింపులద్వారా లేదా నేచిపోయి వీరు పెండ్లిండ్లు చేసుకుంటారు. యిల్లరికం కూడావుంది. బలి. కన్యాశుల్కం కేవలం ఆచారంగానే మిగిలివుంది. నిర్బంధం కాదు. పెండ్లి వుత్సవాల్లో వీరు తప్పకుండా పందిమాంసం తింటారు.

కొండరెడ్లు చాలాకాలం క్రితమే విషఖమన్యం చేసారు. ఉత్సవాలు, జాతర్లలో ఆడ, మగ ఆటపాటలలో సరిసమానంగా పోటీ పడతారు. పెండ్లిచేయడం అంటారు. పెళ్ళికాగానే కొత్తపెళ్ళికొడుకు కోసం కొత్తయింటిని తయారుచేసి యిస్తారు.

కొత్తన్నం-గువ్వకూరవిందు రోజు ఆనందంగా ఆరగిస్తారు. భక్తి విశ్వాసాలతో పండుగలు, జాతరలు చేస్తారు. సాంఘిక, ఆర్థిక రంగాల్లో మారుతున్న కాలంతోపాటు కొండరెడ్ల జీవనంతో ఎలాంటి మార్పులు గోచరించవు. అనువంశికంగా వస్తున్న ఆచార, సాంప్రదాయాలనే వీరు పాటిస్తారు.

మైదాన ప్రాంతాల్లో నివసించే రెడ్డిజాతికి కొండరెడ్లకు ఎలాంటి సంబంధాలులేవు. కొండరెడ్లు గిరిజనతెగ. కొండకాపులుకూడా గిరిజనులే. తూర్పు గోదావరి జిల్లాలో నగర, గ్రామప్రాంత కాపుకులస్తులు కొందరు తాముకూడా గిరిజనులేనని నమ్మించచూస్తారు. కొండరెడ్లతో, భగతలతో తాము కొండకాపులమని చెప్పుకుంటూ వారితో వివాహ సంబంధాలను ఏర్పరచుకున్నారు.

స్థానిక గ్రామీణులతో సహజీవనం చేస్తూ, కొండరెడ్లు తాము ఒక గుంపుగా ఏర్పడి, ఒకే ప్రదేశములో తడికలతో, మట్టితో వెదురుతో ఒక ప్రత్యేక రకమైన తరహాలో నివసిస్తారు. వీరు కోయలను తమకంటె తక్కువ జాతివారుగా పరిగణించి, వారిని దూరంగా వుంచుతారు.

కొండరెడ్ల జీవన విధానం విలక్షణమైనది సామూహికంగా, ప్రత్యేకమైన పద్ధతిలో జీవిస్తారు. గిరిజన తెగల్లో కనిపించే ప్రత్యేకత, ఆత్మగౌరవం, పూర్వీకుల ఆత్మలపై నమ్మకం, విశ్వాసాలను కలిగి వుంటారు.

వేట, వ్యవసాయం, ప్రధానంగా వేట, ముఖ్యవృత్తులుగా కలిగి వుంటారు.

## దిమ్మరులు

ఆంధ్రప్రదేశ్‌లో సంచారజాతులు విరివిగా వున్నాయి. భారతీయ సమాజంతో కొన్నివేల సంవత్సరాలక్రితం వర్ణవ్యవస్థ ఏర్పడింది. ఆసియా మైనరు లేదా మధ్యాసియా ఇరాన్ ప్రాంతాలనుండి ఆర్యతెగలు పుంఖానుపుంఖంగా భారతదేశంలోకి దండెత్తివచ్చి, యిక్కడ స్థిరనివాసం ఏర్పరచుకున్నాయి. అప్పటిదాకా భారతదేశంలో నివసించిన అనార్యతెగలు కొన్ని ఆర్యతెగలతో యుద్ధానికి తలపడ్డాయి. మరికొన్ని ఆటవిక తెగలు కొండల్లో, అడవుల్లో తల దాచుకున్నాయి. తదుపరి కాలాల్లో ఆర్య, ద్రావిడ తెగలు కలిసిపోయి సహజీవనం చేయక తప్పలేదు. ఈతెగల సమన్వయం జరిగే దశలోనే సాంఘిక స్థితిగతుల కొరకు వర్ణవ్యవస్థ రూపొందింది. దానితోపాటే వృత్తి విభజన జరిగింది. వర్ణవ్యవస్థ స్థిరపడినప్పటికీ, నూతన సమాజంతోనూ, దాని ఆచార వ్యవహారాలతోనూ కలవలేని ఆటవికతెగలు, వర్ణవ్యవస్థకు దూరంగా వున్నాయి. అనువంశికంగా వస్తున్న తమ పూర్వీకుల ఆచారాలు, అలవాట్లు, వేషభాషల్ని ఆటవిక తెగలు నిలుపుకుంటూనే వచ్చాయి.

మరికొంతకాలానికి పంచమవర్ణం ఏర్పడింది. అప్పటిదాకా దూరంగా వూరికి వెలుపల నివసిస్తూ వచ్చిన కొన్నిజాతుల్ని పంచాములుగా గుర్తించి వారికి, తక్కువస్థానం, అగౌరవమైన వృత్తుల్ని కేటాయించడం జరిగింది. ఈ విధంగా కొన్నివేల సంవత్సరాల చారిత్రక పరిణామక్రమంలో వర్ణాలు, వృత్తిని బట్టి కులాలు ఏర్పడ్డాయి.

ఇంత జరిగినప్పటికీ యీ సామాజిక జీవనంలో అంతర్భాగం కాలేక, భయంవల్లనో, యిష్టంలేకనో ఆటవికతెగలు గ్రామాలకు దూరంగా, సమాజానికి వెలుపల అడవుల్ని, కొండల్ని ఆశ్రయించుకొనే జీవిస్తూ వచ్చాయి. ఆహార సంపాదనకు, జీవనభృతికి అనేక మార్గాలను వెతుక్కుంటూ, సంచార జీవితాన్ని గడుపుతూ వస్తున్నాయి.

అలాంటి సంచార జాతుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కొన్నితెగయి నివసిస్తూ, తరతరాలుగా యాచకవృత్తితోపాటు, రకరకాల వృత్తులను కలిగి జీవిస్తూ వస్తున్నాయి. అలాంటి తెగల్లో దొమ్మరతెగ ఒకటి. దిమ్మరులు అనే పదం ఉచ్చారణలో 'దొమ్మరులు'గా వ్యవహరింపబడుతూ వుంది. దిమ్మరులు అనగా ఒక చోట స్థిరనివాసం లేక తిరుగుతూ వుండేవారని అర్థం.

దొమ్మరులు సాముగరిడీలుచేసి, ప్రేక్షకులను మెప్పించి, వారిచ్చే కానుకలు, ధాన్యంతో జీవిస్తారు. నాలుగు వీధులు కలిసేచోట, గడలుపాతి, రెండుగడలకు తాడుకట్టి, దొమ్మరిస్త్రీలు ఈచివరినుంచి ఆచివరకు ఒక కర్రను ఊతంగా చేసుకొని, అతిజాగ్రత్తగా నడుస్తారు. ఎంతో ఎత్తులోవున్న త్రాటిమీద నడుస్తూవెళ్ళాలి. ఎంతోనేర్పు, అనుభవం వుంటేనే క్రిందపడకుండా, భద్రంగా నడవటానికి అవకాశం వుంటుంది. దీన్నే గడసాము అని అంటారు. అతిక్లిష్టమైన పనిని భారంగా, జాగ్రత్తగా పూర్తిచేసినప్పుడు 'గడసాములా' కార్యాన్ని నిర్వహించడానికి పొగుడుతాము.

దొమ్మరాటలో యింకా రకరకాల పనులు, చూపరులకు ఆశ్చర్యంగొల్పేవిగా వుంటాయి. ఏక్షణంలోనైనా ప్రమాదం జరిగేందుకు వీలున్న సాముగరిడీలను తిలకిస్తూవుంటే, దొమ్మరుల సాహసవంతమైన పనులకు ఆశ్చర్యంతోపాటు, వారిమీద సానుభూతి, జాలీకూడా కలుగుతూ వుంటుంది పొట్టకూటికి యిలాంటి ప్రమాదకరమైన ప్రక్రియలను చేయడంపట్ల చూపరులకు సానుభూతికలిగి, ఆట చివర్లో తలా కొంతడబ్బును దానంచేసి వెడతారు.

దొమ్మరులు ఒరిస్సానుండి వలసవచ్చినవారని కొందరు వూహిస్తున్నారు. వారికొక ప్రత్యేకమైన భాషవుంది. గాడిదలపై సామాను వేసుకొని, ఒకచోటినుండి మరొకచోటికి మకాము మార్చుకుంటూ తిరుగుతూ వుంటారు. పచ్చపొడవడం దొమ్మరులకు బాగా తెలిసిన విద్య. గ్రామాల్లో అనేకమంది దొమ్మరుల

మౌళికమైన జాతి. వీరిలో దక్షిణాదికొండల్లో గల మారిడ్లు. వీరే చెంచులు. వీరిలో నలుపుఛాదు మరింత ఎక్కువ. చెంచుల ముఖాల్లో ఒక విధమైన చురుకుదనం కనిపిస్తోంది.

చెంచులు అడవుల్లో నివసిస్తారు. ఐదడుగులనుండి ఆరడుగుల నాలుగంగుళాల సగటు ఎత్తు. కురచకళ్లు. నొక్కులజుట్టు, వంటిమీద రోమాలు చిన్నమూతి, ఉబ్బెత్తుగావుండే కపోలాలు, వెనుకతగ్గే నుదురు, అక్కడక్కడ ముందుకు వచ్చిన దౌడలు, క్రుంగినాసికా మూలం, వెడల్పుగల ముక్కు, నిండుగాలేని ముక్కుపుటాలు, ఈ తెగల్లో సాధారణంగా కనిపిస్తాయి. చెంచుల్లో నలుపుఛాయ ఎక్కువ.

చెంచుతెగ అతిప్రాచీనమైన తెగ. నల్లమల, శ్రీశైలం పర్వతారణ్యాల్లో నివసించి, అచ్చట శ్రీశైల మల్లిఖార్జునుని ఆరాధించిన తెగ, అడవిదేవతలన్నిటినీ, ఆటవికతెగ ప్రతిష్ఠించినక, కొండమీద అతిప్రాచీన కాలంలో వెలసి, ఆధునికంగా దేవాలయ స్వరూపాన్ని సంతరించుకొన్న దేవతలందర్నీ, ప్రథమ దశలో గిరిజనులు కొలిచినట్టిలే. గుప్తరాజుల కాలంలో రెండవ చంద్రగుప్త విక్రమాదిత్యుని కూతురు వాకాటకారాణి ప్రభావతి నందపురం రాజధానిగా రాజ్యమేలింది. నందపురంనుండి జయపురానికి రాజధానిగా మార్చి నాలుగు వందలవండ్లే అయినప్పటికీ, నేటికీ, నందపురం పవిత్రస్థానంగా గిరిజన ప్రాంతమంతటా ప్రచారంలో వుంది. నందపురం మాకలిశక్తి గిరిజనులకు ఆదిశక్తి. నందపురం ప్రసక్తి అమరావతి బౌద్ధాలయ శాసనాల్లో కనిపిస్తోంది. దండకారణ్యంగా ప్రసిద్ధమైన యీ ఆటవిక ప్రదేశ మందు చక్రదేవతలు. గిరిజనుల పూజలందు కొనడం చారిత్రక సత్యం. మొహరీదేవతలు అనగా ముహూర్తమ్మ తెలంగాణాలో గ్రామ దేవతగా ప్రసిద్ధి చెందింది. మహూర్ గోండులరాజధాని, యివన్నీ చారిత్రక ఘటనలు. నల్లమలలో ఆరాధ్యదేవత మల్లమ్మ. మల్లయ్య దేవతలు. చెంచుల మృతస్వామిక దశలో యీ మల్లమ్మవారికి ఆరాధ్యదేవత. మల్లమ్మతర్వాత మల్లయ్య. చెంచుల ఆరాధ్యదేవుడై, మల్లిఖార్టునడై ఆసియా సంస్కృతిలో జ్యోతిశ్చక్రమైనాడు. మధ్య భారతంలో యీ గిరిజన దేవునికి తూర్పునుండి ఈశాన్యం వరకు విస్తరించిన హిమవంతుని కుమార్తెను పెండ్లిచేసి భ్రమరాంబ పేరిట శ్రీశైలంలో కొలువు దీరింది. పూరీ జగన్నాథునివలె రూపురేఖలులేని మల్లన్న ఆటవికులదైవం. తిన్నడు

అపూర్వమైన భక్తి శ్రద్ధలతో మల్లన్నను ఆరాధించి, ఆతనికి మల్లన్న పెట్టిన పరీక్షలో తన రెండు కండ్లను పెరికియిచ్చిన భక్తిపరుడు, ఆయినాడు.

కేవలం శ్రీశైలం మల్లన్ననేకాదు ఆయన పరివారాన్ని మొత్తం మానకల్ప నకు అందించినవారు చెంచులే. కురవజాతి వారని తమిళనాడులో, పాంబాడివారని వడిగ, వడిగేరి అనగా వేటకుక్కలవారని తమిళ మహాకావ్యాలు ఇచ్చిన అర్థంలో ప్రాచీనకాలంలో చెంచులు, వడిగాలు, కురవలు, ఓల్చాలు అంతా ఒకే తెగకు చెంది. కాలక్రమంలో వివిధ ప్రాంతాలకు జీవనాధారం కొరకు వలసలుపోయి, స్థానికంగా స్థిరపడి, భౌగోళిక సూచికంగా భిన్నమైన పేర్లతో పిలువబడు తున్నారు. మనప్రాంతంలోని ఎరుకల భాషకు, తమిళ భాషకూ అతిసామీప్యం వుండడం గమనార్హం.

చెంచులది కుక్కవేట. తూర్పు కనుమలవలేకాక నల్ల మలలు పరుగులు తీసే జంతువులకు అనువైన ప్రదేశం. చెంచులు ఒక బంగారు కుక్కను తమ పూర్వీకునిగా చెప్పుకుంటారు. ఈకాల భైరవునితో ఆహారాన్ని సేకరించుకొనే ఆది భిక్షువు మల్లన్న, ఆయన పినాకధ్వని సారంగపాణి. అగ్నిని ఆయుధంగా, సాధనంగా చేసుకున్న ఆదిమానవుడు చెంచులు ఆదివాసులలో ప్రాచీనతెగ. ప్రాథమిక దశలో ఆదిమానవుని జీవన విధానానికి ప్రతీకగా శ్రీశైలం మల్లన్నను చెంచులు రూపొందించుకొని తమ ఆరాధ్య దైవంగా కొలిచారు.

దిగువ పాలెం (ఎర్రగొండ పామెతాలూకా) దేవాలయం కోనేరులోని నరసింహుడు చెంచులకు లంజెబయ్యన్న. అంతేకాదు. బయ్యన్న విగ్రహాలు దారబయలులో, పెద్ద చెరువులో, విలుబద్ద విల్లంబులో కనిపించాయి. బయన్న చరిత్ర అంతగా వెలికిరాలేదు. మల్లన్న, బయ్యన్నలను మార్గ సాంప్రదాయం ఎగ రేసుకపోగా భ్రమరాంబ, చెంచులక్ష్మిలను యిల్లాండ్రుగా చెంచులు కట్టబెట్టారు. మాతృ సామాజికులైన చెంచులు తమ ఆడబడుచు లిద్దరిని, యిద్దరు ప్రముఖ దైవాలకు యిల్లాండ్లను చేసి మన సాంస్కృతిక విలువలను పెంచిన ఈ చెంచు జాతి ఎంతో ధన్యమైంది. కావ్య పురాణ ప్రశస్తిగన్న తిన్నడు ఎవ్వటి బోయ వాడో, అన్నమయ్య గానంచేసిన చెంచు కాంభోజరాగమేదో యీ నాలుగు శతా బ్దాల చరిత్రకే తెలియలి.

ఆంధ్రప్రదేశ్‌లోని దేవతలందరూ గిరివాసులే. కడప శ్రేణిలోని రెండు ఎత్తైన స్థానాలు ఒకటి మల్లిఖార్జునునికి రెండవది నారసింహునికి నెలవైనాయి. శ్రీగిరి మాన్యాన్ని తమ రంగస్థలం చేసుకొన్న ఆదిదంపతులు భ్రమరాంబ, మల్లిఖార్జునులు, ఈ దేవాలయాల్లో చెంచులకున్న మర్యాదలు పురాతనమైనవి.



శ్రీకృష్ణ దేవరాయలు శ్రీశైల యాత్రనుబట్టి యిది రాజకీయ తీర్థయాత్ర అని చెప్పడానికి అవకాశాలున్నాయి. శ్రీశైల నడకదారిలో పెద్ద చెరువు తప్పించి, దారిదోపిడీలో బ్రతుకుతున్న చెంచులకు స్థిరమైన జీవనాన్ని రాయలు కల్పించి పెట్టాడు. తన పరిపాలనా నీతిని రాయలు ఈ క్రింది విధంగా ఆముక్తమాల్యదలో చెప్పుకున్నాడు.

"దేశ వైశాల్యము అర్థసిద్ధికి మూలము—
ఒకింతైన గుంట కాల్వలు రచించి,
నయము పేదకు అరిగోరనీనువాసంగి
ప్రబల చేసిన అర్థ ధర్మములు పెరుగు—"

తదనంతర కాలాల్లో చెంచుల ఆర్థిక పరిస్థితి తలక్రిందులైంది వేట ఎటూ వుండనేవుంది. అడవి చెంచులు, ఊరచెంచులు, బొంతచెంచులు, యానాది

చెంచులు, కృష్ణచెంచులు, కోయ చెంచులని పరస్పర సంబంధ బాంధవ్యాలు లేని చెంచుజాతి ఆంధ్రప్రాంతమంతా విస్తరించింది. అహోబలం చుట్టూ బొంతచెంచులు సంక్రాంతికి ఊరూరా తిరిగి బిచ్చం అడుక్కుంటారు. కృష్ణచెంచులు కృష్ణా, గుంటూరు జిల్లాలలో దాసరిచెంచులవలె ప్రతేకకమైన భాష మాట్లాడతారు. కోయ చెంచులు భద్రాదల ప్రాంతంలో నామమాత్రంగా వున్నారు. ఊరికి బయట, అడవికివెలుపల పిట్టల్ని, కట్టెలను కొట్టుకుంటూ జీవించే బోయలు ఈ కుదుటిలో వారుగా కనిపిస్తారు.

చెంచులు నివసించడానికి గుడిసెలు వేసుకుంటారు. పెండ్లి చేయడాన్ని ఇల్లుచేయడం అంటారు. పెళ్లినిశ్చయంకాగానే ఇల్లుకట్టుకొని కొత్తయింట్లో కాపురం చేయడం చెంచుల పద్ధతి. అసాధ్యమైన కొండ సరులలో తేనె పెరలను చెంచులు అవలీలగా తీయగలరు.

వరంగల్ జిల్లాలోని రామన్న చెరువుదగ్గరలోనూ, కృష్ణానది ఎడమకాలువ దగ్గర్లో వున్న అమరాబాదు అడవుల్లోనూ చాలామంది-చెంచులు నివసిస్తున్నారు. కర్నూలు, గుంటూరు జిల్లాలోనూ, నల్లమల అడవుల్లోనూ నివసించే చెంచులు యింటిపేర్లను 'పిట్ట', పులి, ఈగవంటి పక్షుల జంతువుల పేర్లను పెట్టు కుంటారు.

చెంచులు అనువంశికంగా వచ్చే ఆచారాలు, సాంప్రదాయాలను పాటిస్తారు వివాహాది విషయాల్లో పెద్దల ప్రమేయం వుంటుంది. అక్కకూతుర్ని చేసుకోవడం హక్కుగా భావిస్తారు. వీరు సామూహికంగా, ఐకమత్యంలో జీవిస్తారు. తమలో పరస్పరం సంభవించే సమస్యలు, నేరాలు, తప్పులను గ్రామపెద్ద ద్వారా పరిష్క రించుకుంటారు.

అతిప్రాచీన తెగల్లో చెంచుతెగ ఒకటి. ఆటవికుల ఆహార విహారాలు స్వేచ్ఛా జీవితానికే చెంచులు ప్రాధాన్యత నిస్తారు. ఆక్రమంలోనే చెంచులు జీవ విధానం సాగుతున్నది.

చెంచులు అనువంశికంగా వస్తున్న భిక్షాటన వృత్తిని కొనసాగిస్తార రకరకాల పక్షుల ఈకలు, నెమలి ఈకలు కిరీటం మాదిరిగా చేసుకొని తల ధరిస్తారు. చేతిలో రాగి, యిత్తడి పళ్ళెంవుండి, దానిని యిత్తడితో చేసి

## అనాదులు (ఏనాదులు)

అనాదులు (అనాది) తెగ వ్యవహారికంగా ఏనాదులు అని పిలువబడుతోంది. అనాదికాలంనాటితెగ అని వీరి ఉనికిని తెలియజేస్తోంది. వీరు తమిళనాడులోని పొన్నేరి ప్రాంతంలోనూ, ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, గుంటూరు ప్రాంతంలోనూ రాష్ట్రంలో అక్కడక్కడా, ముఖ్యంగా నదుల కాల్వగట్లవెంట గుడిసెలు వేసుకొని నివసిస్తారు. తమిళులలోని కొన్ని తెగలకు, చెంచులు, ఏనాది, ఎరుకల తెగలకు అవినాభావ సంబంధాలు, సారూప్యత నెలకొని వున్నాయి. భాషరీత్యా ఎరుకలభాషకూ, తమిళభాషకూ సన్నిహిత సంబంధాలు వున్నాయి.

అనాదులకు, చెంచులకూ మధ్య సంబంధ బాంధవ్యాలు కూడా వున్నాయి. నల్లనివర్ణం, ఉంగరాలు తిరిగిన శిరోజాలు, శరీరాకృతిలో చెంచులకు, ఏనాదులకు పోలికలున్నాయి. అనాదితెగలు ఏకాలంనాటివో స్పష్టంగా చెప్పలేం. ప్రాచీన కాలంనాటి ఆదివాసి తెగలుగా మాత్రమే వీటిని గురించి తెలుస్తోంది. చెంచు, ఎరుకల, ఏనాదితదితరతెగలు అతిప్రాచీన కాలంనాటి ఆదివాసీ తెగలు.

ఏనాదులు చేపలవేట ప్రధానవృత్తిగా గలవారు. అంతేగాక వీరు జనపదాల్లో నివసించవలసివస్తే, గ్రామాల్లో రాత్రిపూట 'వూరికావలా' దార్లుగా వుండేవారు. దొంగలభయం లేకుండా వుండడానికి గ్రామస్తులు ఏఐనాదులను ఉమ్మడిగా రాత్రిళ్ల కావలా కాసేందుకు ఏనాదుల్ని నియమించుకుంటారు. ఏనాదులు అతిజాగ్రత్తగా, నిజాయితీగా, బరిసెవంటి ఆయుధాల్ని చేతధరించి, రాత్రిళ్ళు వూరంతా తిరుగుతూ, మధ్య మధ్య హెచ్చరికలు చేస్తూ నమ్మకంగా కావలా కాస్తారు. గ్రామస్తులంతా ఉమ్మడిగా యింటింటికోయింత అని నిర్ణయించి, ఏనాదులకు జీవనభృతికి ప్రతిఫలాన్ని యిస్తారు.

ఏనాదులలో భిన్నశాఖలు వున్నాయి.

(1) **రెడ్డియానాది** ; వీరు గ్రామాల్లో రెడ్లకుటుంబాలను ఆశ్రయించుకొని, పొలం పనులు, యింటి పనులుచేసి, జీవిస్తారు.

(2) **అడవియానాది** : వీరు అడవుల్లో నివసిస్తారు.

(3) **పాకియానాదులు** ; వీరు మురికికాల్వలు బాగుచేయడం. వీధులు వూడ్చడంవంటి పనులు చేస్తారు.

(4) **చల్లయానాదులు :** వీరు ఆహారాన్ని వెదుక్కుంటూ, దొరికిన దాన్ని జీవిస్తారు. చెరువుగట్లమీద, నదులగట్లమీదా గుడిసెలు వేసుకొని వివసిస్తారు. ఆదివాసీ తెగలకు చెందిన, యానాదులు తమ అలవాట్లు, అనువంశికంగా వచ్చే సాంప్రదాయాలను పాటిస్తారు. యితర ఆటవికతెగల మాదిరికాకుండా, యానాదులు గ్రామసీమల్లో, వూరికి దూరంగా గుడిసెలు వేసుకొని, గ్రామీణుల ఆశ్రయంలో జీవనాన్ని గడుపుతారు. వీరు ఎలుకలను, పిట్టలను కూడా వేటాడి తింటారు. ముఖ్యంగా చేపలవేట ముఖ్యవృత్తి.

## ఎరుకల

ఎరుకలతెగ అనాదితెగ. ఆదిమవాసులు. వీరికీ, తమిళులకు భాషా, శరీరాకృతి: కొన్ని అలవాట్లలో సారూప్యత వుంది. దక్షిణభారతదేశం అంతా దండకారణ్యం (నేటి మధ్యప్రదేశ్‌లో దక్షిణభాగం) నుండి, రామేశ్వరం వరకు ద్రావిడతెగలు నివసించేవి. ద్రావిడ కుటుంబానికి చెందిన వాటిల్లో, తమిళ, ఏనాది, ఎరుకలు, చెంచులు, బోయలు ఒకే కుదురులోనుంచి, జీవనంకొరకు భిన్న ప్రాంతాలకు వలసలువెళ్ళి భిన్న నామాలతో పిలువబడుతూ వచ్చారు.

తమిళనాడులో ఎరుకులను 'కురవ' లని అంటారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎరుకల కొర్చాలనీ, తెలంగాణాలో 'కైకాడీలని' వీరు వ్యవహరింపబడుతున్నారు. ఎరుకలు తమను తాము 'కుర్రు' లని పిలుచుకుంటారు.

వీరు పదిశాఖలుగా విభజింపబడి వున్నారు.

(1) దబ్బఎరుకల (2) ఈతపుల్లాలఎరుకల (3) కుంచపురిఎరుకల (4) కంచివేపాకుఎరుకలు (5) ఉప్పుఎరుకల (6) నారాఎరుకల (7) కావలి ఎరుకల (8) పరికముగ్గులఎరుకల (9) వూరఎరుకల (10) పెద్దేటిగొల్లలు. క్రమేణా యీ శాఖలన్నీ అంతరించి, అందరూ ఎరుకలతెగలేనని పిలువబడుతున్నారు.

వీరుతట్టలల్లుట, బుట్టలు అల్లడం ప్రధానవృత్తి. పందుల పెంపకం కూడా వీరి ముఖ్యవృత్తులలో ఒకటి. స్త్రీలు సోదిచెప్పుతూ గ్రామాల్లో తిరుగుతూ వుంటారు. ఒకబుట్ట చేతధరించి, దానికి పసుపు కుంకుమలు బొట్లుపెట్టి సోది అనగా మనస్సులో అనుకున్నమాట, జరిగింది, జరగబోయేదీ చెప్పడం,

జ్యోతిష్యం తరహాలో ఎరుకలస్త్రీలు గ్రామాల్లో తిరుగుతూ, గ్రామీణస్త్రీలకు 'సోది' చెబుతూవుంటారు. ఎరుకచెప్పడం అనికూడా అంటారు. గ్రామాల్లో మహిళలకు ఎరుకలస్త్రీలు చెప్పే 'సోది' పట్ల నమ్మక విశ్వాసాలు వుంటాయి. తమ యింటిముందుకు రాగానే చాపవేసి కూచోపెట్టి, ప్రతిఫలంగా యివ్వదలచు కున్న కానుకలు పెట్టి ఎరుకలసానివద్ద సోదికి కూచుంటారు. ఎరుకలసాని తన దేవతలను అందర్నీ తలచుకుంటూ పేరుపేరునా దేవతల్ని ఆవాహన చేసుకుంటూ, వాచికంగా తన జ్యోతిషాన్ని పాట రూపంగా వివరించి చెబుతుంది.

వీరికి స్వంతభాష నెలకొనివుంది దీన్ని ఎరుకల భాష అని అంటారు. తమిళ భాషతో దీనికి సామీప్యం వుంది. వీరు తమిళ, కన్నడ ప్రాంతాల్లో కూడా అధిక సంఖ్యలో నివసిస్తున్నారు.

తరతరాలుగా వీరు దొంగతనాలు, దోపిడీలకు పేరుమోసి వున్నారు. గజదొంగలుగా పేరుగాంచిన వారెందరో వీరిలో వున్నారు ఇది తమ వంశ వృత్తిగా భావించి, వీరు యిటీవలదాకా యీవృత్తిని ఆశ్రయించుకొని వుండేవారు. నేటికీ పెద్దేటిగొల్లల్లో కొందరు యీవృత్తిని కొనసాగిస్తూ, యిప్పుడిప్పుడే ఎరుకల తెగలో దొంగతనాలు, దోపిడీ నేరాలకునుండి బయటపడి గౌరవమైన, సాంఘిక పరమైన వృత్తులను ఎంచుకొని జీవిస్తున్నారు.

బ్రిటీషుకాలంనాడు ఎరుకలతెగను దొంగతనాలకు, దోపిడీలు వృత్తిగల తెగగా ముద్రవేసి, వీరికి ప్రత్యేకమైన ప్రాంతాల్లో శిబిరాలను బ్రిటీషు ప్రభుత్వం ఏర్పరిచిపెట్టింది. ఆంధ్రలో 'స్టువర్టుపురం' అలాంటి శిబిరమే. విజయవాడ సమీపంలోని సీతానగరం ఎరుకలకాలనీ మరొకటి. పట్టిలో మాణిక్యాలు దాగి వున్నట్టు, ఈశిబిరాలనుండి చదువు సంధ్యలు నేర్చి, అత్యున్నతమైన ఉద్యోగా లను, పదవులను అలంకరించినవారెందరో గణనకొచ్చారు. ఎక్కడికక్కడ స్థానిక వృత్తులను, వ్యవసాయ పనులను చేసుకొంటూ సమాజంలో గౌరవ గా జీవించడానికి వీరు ప్రయత్నిస్తున్నారు ఆవిధంగా కొనసాగుతున్నారు.

వీరికి తమ అలవాట్లు, సాంప్రదాయాలను విధిగా పాటిస్తారు. అనువంశి కంగావచ్చే ఆచార వ్యవహారాలను అవలంబిస్తారు. విధవావివాహాలు వీరిలో వున్నాయి. విడాకులును కూడా వీరు సమ్మతిస్తారు. తెలంగాణా ప్రాంతంలో వీరు ఎల్లమ్మ దేవతను పూజిస్తారు. ఎల్లమ్మ వీరి ఆరాధ్యదేవత. పోచమ్మ,

బాలమ్మ, మహాలక్ష్మమ్మ యితర దేవతలు, స్త్రీదేవతలు వీరికి మూలవిరాట్టులు ఆదిమకాలంనాటి మతవిశ్వాసాలు వీరిలో ఎక్కువ.

ఎరుకల అతిప్రాచీనతెగ. ఆదిమతెగలకు నేటికీ ప్రతిబింబంగా కనిపించే యీతెగకు తమిళ భాషకు, తమిళులకువున్న సారూప్యాన్నిబట్టి దక్షిణప్రాంతం లోని ఒకనాడు ఆదిమతెగ లన్నిటిమధ్య వున్న సమ సంబంధాలను తెలియ జేస్తోంది.

వింధ్య, సాత్పురా పర్వతాల నుండి దక్షిణం హిందూమహాసముద్రం మధ్యగల దక్షిణాపథం (దక్కను) అంతా ప్రాచీనకాలంలో ఆటవికతెగల నివాస భూమిగా వుండేది. అనార్యులు, ద్రావిడుల పేరిట యీ తెగలను పిలిచేవారు. ఆస్ట్రిలాయిడ్, నీగ్రోయిడ్ తెగలతో యీ ఆటవిక తెగలకు సారూప్యం వుంది. ఆచార వ్యవహారాలు, అలవాట్లు. శరీరాకృతి, తలకట్టు, తదితర అంశాల్లో ఈ ఆటవిక తెగలన్నీ ఒకే మాతృతెగకు చెందివున్నాయని తేటతెల్లం అవుతోంది. దక్షిణభారతంలో అతిపురాతన కాలంనుంచీ నివసిస్తున్న తెగలివి.

ఎరుకల తెగకు వూహకందని ప్రాచీనత నెలకొనివుంది. వీరు సాహస వంతులు. వృత్తి వ్యవహారాలలో నేర్పరులు. స్వతంత్ర జీవనం గలవారు. స్వేచ్ఛా జీవితానికి అలవాటు పడినారు. అనుకరణ వీరికి తెలియదు. ప్రకృతి సిద్ధంగా, అనువంశికమైన జీవన విధానం. సాంఘిక జీవనం గలవారు.

ఎరుకల తెగ విలక్షణమైనది. ప్రాచీనకాలం నాటిది. వీరి జీవిత విధా నాన్ని, భాషనూ పరిశోధనాత్మకంగా పరిశీలిస్తే, ప్రాచీనకాలంనాటి దక్షిణభారత దేశపు సాంఘిక పరిస్థితులు అప్పటి తెగల వునికి, వైఖరీ వెలుగులోకి వస్తాయి.

**పరికముగ్గులతెగ**

వీరిని పలుకుముగ్గులవాళ్ళనికూడా పిలుస్తారు. పరికిముగ్గుల స్త్రీలకు పచ్చ బొట్లు నమూనాలను వీరు తమవెంట వుంచుకుంటారు. బొట్టుపొడవటానికి కావా ల్సిన సామగ్రికూడా వుంటుంది. గ్రామాల్లో తిరుగుతూ, ఎవరికి ఏరకమైన బొట్టు యిష్టమో, వారికి అదే నమూనాలో పచ్చబొట్టు పొడుస్తారు. ఆంధ్ర ప్రాంతంలో గ్రామీణస్త్రీలు చేతిమీద, బుగ్గలు, నొసలమీదా పచ్చబొట్లు వేయించుకోవడం అల

వాటుగా వుంది. సోదిచెప్పడంకూడా, పచ్చబొట్టు పొడవడంతోపాటు పరిక-ముగ్గుల స్త్రీలకు అనువంశికంగా వచ్చే విద్య అని చెప్పవచ్చును.

పచ్చబొట్టు పొడవడం ఒక కళ అని చెప్పాలి. ఆవిశఆకు, మండవసుపు నల్లటి ఒక పదార్థంలో మిశ్రమంచేసి, లేహ్యంగా తయారుచేస్తారు. ఈ లేహ్యంలో మూడుసూదులు గుచ్చి, కొంతనీరు కలిపి, సూదులతో చర్మంపై పొడుస్తారు. దేవుళ్ళ, దేవతల బొమ్మలు, రకరకాల నమూనాలతో పచ్చబొట్టు పొడుస్తారు. ఈకళ చిత్రమైంది. వీరు చిత్రకళా నిపుణులని చెప్పవచ్చును.

పరికెముగ్గులవాళ్లు ప్రాచీనతెగకు చెందినవారు. వీరికి కులపంచాయితీ వుంది. పంచాయితీ జరిపి నేరం సరిపినవారికి శిక్షలు, జరిమానాలను కులపెద్దలు విధిస్తారు. వీరిలో వివాహాలు, విడాకులు అతిసహజంగా జరుగుతాయి. కట్నం నలభై నుంచి వేయి రూపాయలదాకా వుంటుంది. కట్నం చెల్లించి విందుచేస్తారు. విందు అనంతరం, తలంబ్రాలు, తాళికట్టడం జరుగుతూవుంటుంది. వీరికి సత్పది, మన్నది, కావడి, మేంద్రకుర్తి అనేపేర్లతో గోత్రాలున్నవి.

వీరి ఆచార వ్యవహారాలు, అలవాట్లు ఎరుకలవారితో సారూప్యం చెంది వుంటాయి. ఇది సంచారతెగ. ఎరుకలతెగలో యిది ఒక ఉపతెగ అని చెప్పవచ్చును. వీరికి క్షుద్రవిద్యలు తెలుసు. గ్రామాల్లో తిరుగుతూ దీర్ఘవ్యాధులను నయంచేస్తామని చెబుతూవుంటారు. వ్యాధి నివారణకు క్షుద్రవిద్య ప్రదర్శిస్తారు. బేతాళ, నరసింహస్వామి రూపాలను నేలపై గీసి, ముగ్గువేసి రోగిని దానిపై కూచుండబెట్టి, మంత్రాలు చదువుతారు. ఇందుకు పెద్దతంతు చేస్తారు. రోగి శరీరంలోని దుష్టశక్తిని ఒక సీసాలో బంధించివేశామని చెప్పి, ఆసీసాను అర్ధరాత్రి స్మశానంలో పాతిపెడతారు మూఢవిశ్వాసాలు కలిగివున్నవారు ఈ పరికెముగ్గుల వైద్యాన్ని చేయించుకుంటారు.

ప్రాచీనతెగకు చెందిన పరికెముగ్గులవాళ్లు ఆంధ్రప్రాంతంలో అన్నిచోట్లా సంచరిస్తూనే వుంటారు. ముఖ్యంగా 'పచ్చబొట్టు' వీరికి కులవృత్తిగా వస్తున్నది. సోదిచెప్పడం, భూతవైద్యం కూడా వీరి వృత్తులలో కొన్ని. వీటికి తోడుగా భిక్షాటన చేస్తారు. సంచార జాతులకు చెందిన యీతెగ ఆదిమజాతులకు చెంది వున్నది. ఆదిమతెగల జీవన విధానంలో పరికెముగ్గులవారి జీవనసరళి విలక్షణంగా వుంటుంది. సమాజంలో తమవృత్తులను ప్రదర్శించి, వీరు జీవనం కొనసాగిస్తారు.

## పిచ్చిగుంట్లవాళ్లు

వీరి తెగ చాలా ప్రాచీనమైనది. ఆంధ్ర ప్రాంతంలో తరచుగా వీరు సంచరిస్తూ వుంటారు. భిక్షాటనతోపాటు వీరు శ్రావ్యంగాక కథలో చెప్పగల కళాకారులు కూడా, గ్రామాలలో మకాం పెట్టుకొని పగలు భిక్షాటన చేసి, రాత్రిళ్లు గ్రామం మధ్యలో జానపదగాథల్ని కథలుగా చెబుతారు. బాలనాగమ్మ, కాంభోజ రాజు ముగ్గురు మరాఠీల వాటి జానకద కథల్ని బుర్రకథల రూపంలో పద్య, గద్య సహితంగా కథలు చెబుతారు. ఒక రకమైన వాయిద్యంతో, ఆహ్లాదకరంగా, శ్రావ్యమైనగాత్రంతో కథలు చెబుతుంటారు. ఈ కథలను తెల్లవార్లు చెప్పినా జనం వింటూనే వుంటారు.

కథ చెప్పేటప్పుడు ఒకరు బూరపూదుతూ వుంటారు. ఇంకొకరు కథ చెబుతారు, గొర్రె చర్మంతో చేసిన గుమ్మడికాయ ఆకారంలో ఈ బూరవుంటుంది. బూరకుకొమ్ము వంటి పిల్లనేగ్రోవుల జంట (గొట్టములు) అమరుస్తారు. అందుండి వచ్చే ధ్వని స్వరయుక్తంగా, శ్రావ్యంగా వుంటుంది.

వీరు కథలు చెప్పడమేగాక, మూలికావైద్యం కూడా చేస్తారు. వీటివల్ల ప్రజలును మెప్పించి యాచించే వృత్తి వీరిది. ప్రజలు వీరిని ఆరాధిస్తారు. సంతోషంతో పారితోషికాలు యిస్తారు. గ్రామాలలో నివసించే కమ్మవారి, కాపుల యొక్క తదితర కులాల ఇంటిపేర్లు, గోత్ర నామములు, వంశావళి వీరికి బాగా తెలుసు, ఈ విషయంలో వీరికి మంచి పరిజ్ఞానం వున్నది. రెడ్లు, కమ్మవారి యిండ్లకు వెళ్లి, వారికుల గోత్రాల వర్ణిస్తూ, ప్రస్తుతిస్తూ పాటలు పాడతారు ఇందుకు సంతోషించి ప్రతిఫలంగా వీరికి మేకలు, వస్తువులు, దుస్తులు తదితర సామాగ్రిని బహుమతులుగా యిస్తారు.

వీరు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి తరలివెడుతుంటారు డోలు లాంటి వాయిద్యాన్ని వాయిస్తారు. ఇతిహాసక కథలు చెబుతారు. చక్కగా పాడ గలరు. బోధకునివలె వ్యవహరించి గ్రామస్తులకు అనేకమైన మంచి సంగతులను బోధిస్తారు. వీరు హిందూ దేవతలను ఆరాధిస్తారు హిందువుల పండుగలను చేసుకుంటారు. మతరీత్యా వీరు హైందవులు. ఒకయింటి పేరుగలవాళ్లు. అదే యింటిపేరు గల వారితో హిందూ సంబంధాలను పెట్టుకోరు.

వీరికి పంచాయితీ పద్ధతి వుంది. నేరస్తులకు కఠిన శిక్షలు వుంటాయి. కుల పెద్ద తగదాలను తీరుస్తాడు. వీరికి ప్రత్యేకమైన అలవాట్లు ఆచారాలు వున్నాయి. అనువంశికంగా వచ్చే సాంప్రదాయాలను పాటిస్తారు. కుల పెద్ద తగదాలను తీరుస్తాడు. వీరికి ప్రత్యేకమైన అలవాట్లు. ఆచారాలు వున్నాయి. అనువంశికంగా వచ్చే సాంప్రదాయాలను పాటిస్తారు. కులపెద్ద చెప్పినట్లు నడుచుకుంటారు.

పిచ్చిగుంట్లవారు ఆంధ్ర ప్రాంతంలో అన్నిచోట్ల తిరుగుతూనే వుంటారు. గ్రామాలలో వీరికి మంచి ఆదరణ లభిస్తుంది. వీరు మంచి కళాకారులు సంచార జాతిలో జానపద సాహిత్యాన్ని నిలబెట్టుకుంటూ, వాటి కథలు చెప్పగల నేర్పరులు సంచారజాతికి చెందిన వీరి జీవన సరళి ఒక ప్రత్యేకతో కూడుకొని వుంటుంది. గ్రామ గ్రామాలలో పిచ్చిగుంట్ల వారిని గురించి తెలియని వారులేరు. గ్రామీణులను ఆశీర్వదిస్తూ, ప్రస్తుతిస్తూ వారిని మురిపించి, మెప్పించి కానుకలను పొందగలరు.

**మొండిబండ తెగ**

సంచార జాతులలో మొండిబండ తెగ ఒకటి. ఈ జాతి తమిళనాడులో కూడా నివసిస్తోంది. అనువంశికంగా వీరికి మొండివాళ్లనే పేరు వాడుకలో వస్తున్నది. వీరిలో యాచక వృత్తి ప్రధానంగా వుండేది. దీన్ని వీరు తమ వంశ పారంపార్యంగా వచ్చే వృత్తిగా చెప్పుకుంటారు. భిక్షుక వృత్తిని వీరు అమాయిత్యమైన పనుల ద్వారా నిర్వహిస్తారు. గ్రామాలలో వీరు పెద్ద పెద్ద బండ రాళ్లను చేత ధరించి, వాటిని సాహసవంతంగా పగలగొడుతూ, భిక్ష వేయకపోతే, యిండ్లముందు వాటితో తలపై, వంటిపై బాదుకుంటూ భయాన్ని కలిగిస్తారు. కొందరు కత్తులు, చాకులవంటి ఆయుధాలను, వాటితో చేతుల మీద గాయాలు చేసుకుంటూ, చూపరులకు భయంగొలిపేట్టు ప్రవరిస్తారు. యాచకాని జన్మహక్కుగా భావించే వీరు భిక్షవేసిందాకా గృహిణులను వేధిస్తూనే వుంటారు. వీరి ఆల్లరిని భరించలేక గృహిణులు తృణమో, ఫణమో, ధాన్యమో యిచ్చి పంపుతూవుంటారు.

ఈ తెగవారు గుంపులు గుంపులుగా నివసిస్తారు. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలసలుపోతూ, యాచన చేసుకుంటూ జీవిస్తారు. యాచనకు వీరు కొన్ని ప్రాంతాలను విభజించుకొని, అనుకున్న ప్రాంతంలోనే విడివిడిగా యాచన చేసుకుంటారు

మొండిబండ తెగకు తమ ఆచారాలు, కట్టుబాట్లు, అలవాటను విధిగా పాటిస్తారు. అనువంశికంగా వచ్చే సాంప్రదాయాలపై వీటి నమ్మకం ఎక్కువ. వీరు మాంసాహారులు. వీరు జెముడు కాకులను ప్రత్యేకంగా వేటాడి తింటారు.

కొన్ని ప్రాంతాలలో స్థిరపడిన యీ తెగ వ్యవసాయ కూలీలుగా జీవిస్తారు. వీరు పశువులను పెంచుతారు. పశుపోషణ వీరి ముఖ్యవృత్తి, రైతుల వద్ద జీతగాళ్ల (పాలేర్లు)గా వుంటారు. దొంగతనం, వ్యభిచారం ఈతెగలో లేదు. ఈ నేరాలను వీరు తప్పుగ భావిస్తారు. కులకట్టుబాట్లు ఉల్లఘించిన వారిని కులంనుండి వెలివేస్తారు. వీరి కులపెద్దలు యీలాంటి నేరాలను చేసిన వారిని పంచాయితీపెట్టి, విచారించి కులతప్పు వేస్తారు. కులపెద్దలు వీరికి శిక్షలు విధిస్తారు. శిక్షలు కఠినంగా వుంటాయి.

తరతరాలుగా యీ తెగవారిచే తెలంగాణ ప్రాంతంలో వెట్టిచాకిరీ చేయించుకోవడం జరుగుతూవుంది మోతుబరి రైతులు యీ పాలేర్లకు అప్పులిచ్చి వాటిని తీర్చలేని పరిస్థితుల్ని కల్పించి, జీవితాంతము వారిచేత వెట్టిచాకిరీ చేయించుకుంటారు.

పండుగలు, జాతరుల సమయలలో మొండిబండతెగ వాయిద్యములలో, వుత్సాహంగా పాటలు పాడుతూ, నృత్యములుచేస్తూ ఆనందిస్తారు వినోద కార్యక్రమలు వీరిలో ఎక్కువ. అనువంశికంగా వచ్చే పండుగలను, ఉత్సావాలను వేడుకగా చేస్తారు.

సాంఘిక జీవన విధానంలేని మొండిబండ సంచారులుగా, భిక్షకులుగా జీవిస్తూ, దయనీయమైన జీవితాన్ని గడుపుతారు. ప్రాచీన ఆటవిక తెగలకు సంబంధించిన తెగయిది.

## బుడబుక్కలతెగ

ఆంధ్రుల సాంఘిక జీవనంతో, సాంప్రదాయాలలో ఆటవికతెగలకు ప్రత్యేక్ష ప్రమేయంవుంది పండుగలు, పబ్బాలలో అనూచానంగా నిర్వహించే అలవాట్లు కొన్ని వుంటాయి. సంక్రాంతి వచ్చిందంటే గంగిరెద్దులవావాళ్లు, బుడబుక్కలవాళ్లు, హరిదాసులు, సాతానివాళ్లు, మాలదాసులు అంటూ గ్రామాలలో భిక్షాటన చేస్తూ, వినోదక్రీడల్ని నిర్వహిస్తూ రావడం ఆనవాయితీగా వుంటుంది.

అలాగే నిర్ణీతమైన కాలాలలో ఒక్కోతెగ గ్రామాలకువచ్చి భిక్షాటన చేసు కుంటూ పోతూవుంటారు. చెంచులు. బుడబుక్కలు అలాంటివారే. బుడబుక్కల వేషధారణ విచిత్రంగా వుంటుంది. వీరు తొలికోడి కూసినప్పుడు గ్రామంలోకి ప్రవేశిస్తారు. చేతిలో ఒక లాంతరు ధరిస్తారు. మరొక చేతిలో ఢమరకంవంటి వాయిద్యాన్ని కలిగి, మునివ్రేళ్ళతో పట్టుకొని కుడి ఎడమలకు త్రిప్పుతూ, మోగిస్తూ, యింటింటా వారి గోత్రాలను చెప్పుతూ, జ్యోతిషం చెబుతూ భిక్షాటన చేస్తారు. వివిధరకములైన రంగువస్త్రములను వీరు ధరిస్తారు. తలపాగా చుట్టు కుంటారు. ముఖంనిండా తెల్లనిరంగు వేసుకొని, నామాలు ధరిస్తారు. కాళ్ళకు గజ్జెలు కట్టుకొని, పాటలు పాడుతూ వస్తారు. భిక్షాటనలో వీరు గృహముల ముందు తెల్లవారుజామున నిల్చొని, పెద్దగా అరుస్తూ, గృహస్తులను దేదీవిస్తూ, వారికి సంతోషాన్ని కలిగిస్తారు.

బుడబుక్కలవారిలో ఆరెబుడబుక్కలవారని ఒక ఉపతెగ వుంది. వీరు రాయలసీమ, తెలంగాణా ప్రాంతంలో ఎక్కువగా వున్నారు. వీరు గ్రామశివార్లు, రోడ్డుప్రక్కల, దేవాలయములందు, సత్రములందు నివసించుచూ, అక్కడ భిక్షా టన పూర్తికాగానే మరొక గ్రామానికి వలసపోతూ వుంటారు.

వీరు మాంసాహారులు. సాయంకాలం పిట్టలను, పక్షులను వేటాడ తారు. వీరికి ప్రత్యేకమైన అలవాట్లు, ఆచారాలు, కుల కట్టుబాట్లు వున్నాయి. శివుడు ధరించే ఢమరుకం వీరి భిక్షాటన సాధనంగా వుంటుంది.

ప్రాచీన ఆటవిక తెగలలో బుడబుక్కలతెగ ఒకటి. తరతరాలుగా వీరు తమ సాంప్రదాయికమైన వేషభాషలతో, గ్రామసీమలలో తిరుగుతూ సంచార జీవితాన్నే అవలంబిస్తూ వస్తున్నారు. ఆంధ్రులసంస్కృతీ, సాంప్రదాయాలలో ఒక భాగంగా వుండే బుడబుక్కలవారి రాక గ్రామసీమలలో గ్రామీణులకు ఆనందం గానే వుంటుంది వీరు ఢమరుకం మ్రోగిస్తూ, గృహస్తులను దీవిస్తూ, భిక్షాటన చేయడంవల్ల, గ్రామీణులు కూడా వీరినోట తమ పూర్వీకులను పొగిడించుకోవడం ఆనవాయితీగా భావిస్తారు.

ప్రాచీనకాలంనాటి ఆటవికతెగలలో బుడబుక్కలతెగ ఒకటి. సామాజిక పరిణామ క్రమానికి బుడబుక్కలతెగ చిహ్నంగా వుంది. వీరి వేషధారణ, అల

వాట్లు, సాంప్రదాయికమైనవి. గత చరిత్రకు సాక్షీభూతంగా బుడబుక్కలతెగ నిలిచివుంది.

## డొక్కలతెగ

బుడబుక్కలతెగ వంటిదే డొక్కలతెగ. డొక్కలతెగ కూడా ప్రాచీన విద్య నేర్చినవారే. వీరి చంకన ఎప్పుడూ తాళపత్రగ్రంధాలుంటాయి. వీటిలోని శ్లోకాలను చదువుతూ, వాటి అర్థాలను విడమర్చి చెబుతూవుంటారు. మాతంగుల (మాదిగ) వంశావళిని గురించి వీరి తాళపత్ర గ్రంధాల్లో వుంటాయి. వీరు మాతంగులకు గురువులుగా, వారి వంశాన్ని గురించి చెబుతూవుంటారు. దీనిని బట్టి వంశవృక్ష సంబంధమైన పరిజ్ఞానం వీరికి కొంతవరకు గలదని తెలియ వస్తోంది. అందుకుగాను మాతంగులు (మాదిగవారు) వీరికి ప్రతిఏటా కొంత సుంకం చెల్లించి, కానుకలు సమర్పించుకుంటారు.

వీరు క్షురకర్మ చేయించుకోరు. గడ్డం, మీసాలు పెంచుకుంటారు. అను వంశికంగా ఆచార, వ్యవహారాలను పాటిస్తారు. వీరు సంవత్సరంలో ఎక్కువ కాలం తిరుగుతూనే వుంటారు. మాతంగులకు కులగురువులుగా, నిర్ణీతకాలంలో గ్రామాల్లోకివస్తూ, అచ్చటి మాదిగవాడలకు వెళ్ళి, వారి కులగోత్రాలను వంశా వళిని గురించిచెప్పి, వారిచేత సత్కారం పొందుతూ వుంటారు. వీరి యిండ్ల వద్ద స్త్రీలు చాపలు అల్లి అమ్ముతుంటారు.

వీరి ఇండ్ల పేర్లలో బాణాల, కర్ణి, పోచేటి, జడ, గౌరవరం, డాకుర్, అల్లం మున్నగునవి వుంటాయి. శివకంచిలో వేంచేసివున్న జాంబవుని సంతతి అని వీరు చెప్పుకుంటారు. ద్రావిడ కుటుంబంలోని సంచారతెగ యిది. చెంచులు, ఎరుకల, ఏనాది, బుడబుక్కల, డొక్కలతెగలన్నీ ఒక కుదురుకు సంబంధించి వున్నాయి. వీరి మాతృతెగ ద్రావిడతెగ.

వీరికి కుల కట్టుబాట్లలో పరిపూర్ణమైన నమ్మకం వుంది. కులపెద్దలమాట జవదాటరు. వీరు ఆకులతో నిర్మించిన యిండ్లలో నివసిస్తారు. ఏకంగా ఏడెనిమిది నెలలు నిర్ణీతకాలంలో సంచారంచేసి, తిరిగి వారి స్థిరప్రాంతానికి చేరుకొంటారు. తాత్కాలికంగా కొన్నాళ్లు ఒకేచోట విశ్రాంతికొరకు నివసిస్తారు. నల్గొండ జిల్లాలోని కలవకుంట గ్రామం యిలాంటిదే.

భగవంతుని 'డొక్క' నుండి తాము జన్మించామని, అందువలన తమ తెగకు 'డొక్కల' వారని పేరు వచ్చిందని వీరు చెప్పుకుంటారు. మాతంగులు వీరిని గౌరవిస్తారు. కానీ మాలలు వీరిని దూరంగా వుంచుతారు.

ప్రాచీనకాలంనాటి మానవుని జీవన విధానానికి యీ సంచారతెగలే సాక్షి మాత్రంగా నిలిచివున్నాయి. మానవుని ఒకనాటి జీవనసరళి ఎలాంటిదో యీ తెగలవల్లనే మనకు తెలియవస్తూ వుంటుంది. కనుక డొక్కలతెగవంటి సంచార తెగలను బాగా పరిశీలించి, పరిశోధన చేస్తూ, మన ప్రాచీనకాలంనాటి స్థితిగతులు జీవన విధానం అప్పటి సామాజిక చట్రం ఎలాంటిదో అర్థం చేసుకొనడానికి అవ కాశం వుంది. యీ సంచారతెగలను గురించి పరిశోధన చేయడమంటే, మనల్ని గురించి మనం తెసుసుకోవడమే.

ప్రాచీన సంచార తెగలకు చెందిన డొక్కలతెగ నేటి సమాజంలో సంచ రిస్తూ, వినోద, విశేషాలకు ప్రతిబింబంగా కొనసాగుతున్నది.

**తోడాలు**

ప్రాచీనమైన ఆటవికతెగలైన తోడాలు, నేటికీ అనువంశికంగా వచ్చే ఆచా రాలను, అలవాట్లను అనుసరిస్తూ వుంటారు. దక్షిణభారతదేశంలో ఆదివాసుల జీవన విధానానికి తోడాలు నిదర్శనంగా కనిపిస్తారు. కాలానుగుణ్యమైన ఆధునిక మార్పులు కొంతమేరకు ఆటవిక, సంచార తెగల్లో చోటుచేసుకుంటున్న దశలో కూడా, తోడాల జీవనసరళి మాత్రం మార్పు చెందలేదు.

తమిళనాడులోని నీలగిరి కొండల్లో తోడాలు నివసిస్తున్నారు. పశుపోషణ వీరి ముఖ్యవృత్తి. గేదెలను పెంచుతూ, పాలు అమ్ముకుంటూ జీవనం చేస్తారు. కొండకోనల్లో, సానువులమీద వ్యవసాయం చేస్తారు. తోడాలు నిరాడంబరంగా జీవిస్తారు. వీరి గ్రామానికి మాండ్ అని పేరు. ఒక్కొక్క మాండులో అరడజను యిండ్లవరకు మాత్రమే వుంటాయి. వీరిలో ఇటీవల వరకు బహుభర్తృత్వం ఆచారంగా వుండేది. మాతృస్వామిక వ్యవస్థ అవశేషంగా తోడాల జీవితం కని పిస్తూ వుంటుంది.

ఆంధ్రలో నివసించే లంబాడాలకు వీరికి జీవనసరళిలో కొన్ని పోలికలు కనిపిస్తాయి. ఈరెండు తెగలూ పశుపోషకులే. సంచారజీవితాన్నుండి స్థిరజీవ

నానికి రెండుతెగలూ అలవాటు పడినవి. పశువుల పెంపకం రెండుతెగలు ఎంతో యిష్టంగా చేస్తాయి. ఎన్ని పశువులుంటే అంత సాంఘిక గౌరవం వుంటుందని వీరి అభిప్రాయం. పశువులే వీరి సంపద. పశువుల సంఖ్యనుబట్టి వీరి సంపదను అంచనా కడతారు.

తోడాలు అతిధి సత్కారాలకు ఎంతో విలువనిస్తారు. కొండ లోయల్లో, వారి సంఘాన్నే ఒక ప్రపంచంగా భావించుకొని, ఆపరిధిలోనే జీవించ డానికి అలవాటు పడ్డారు కొంతమంది తోడాలు, మద్రాసు వంటి నగరానికి వలసపోయి, జీవిస్తున్నారు నగరంలో వున్నవారి అనువంశిక జీవితసరళిని మాత్రం అడుగుదాటరు. తోడాల విశిష్టత అది.

తోడాలు ఆడా, మగా దృఢకాయులు. ఆరోగ్యంగా వుంటారు. వీరిలో దురలవాట్లు లేవు. గ్రామపెద్ద సలహాల ప్రకారం నడుచుకుంటారు. పశుపోషణ, పాడిపరిశ్రమ నిర్వహించుకుంటూ, క్రమబద్ధమైన జీవితాన్ని గడుపుతారు.

తమిళనాడు ప్రాచీన ఆటవికతెగల ఆవాసం. ఆస్ట్రిలాయిడ్స్ నీగ్రోలు చెంచులు, ఎరుకల, ఏనాది, తోడాలు, తదితర తెగలన్నీ తమిళ ప్రాంతంలోని ద్రావిడ కుటుంబానికి చెందినవే. అతిప్రాచీనమైన ద్రవిడ కుటుంబానికి చెందిన తోడాలు, నేటికీ తమ ప్రత్యేకమైన సాంప్రదాయిక జీవనాన్నే గడపడం విశేషం. ఆంధ్రప్రాంతంలోని ఎరుకలతెగ తమిళనాడులోని కురవలు ఒకేతెగకు చెందిన వారే.

తోడాలు నిజాయితీ, నిష్కల్మష జీవితానికి ప్రతిబింబం వంటివారు. కల్లా కపటం తెలియనిజాతి. ఆటవికుల స్వభావంలో నిరాడంబరత, స్వచ్ఛత నిండి వుంటుంది. తోడాలు మన ప్రాచీన సాంప్రదాయాలను, అలవాట్లకు, ప్రత్యేక జీవన ప్రధానానికి ప్రతీకలు. కురవలు, ఎరుకలు, చెంచులు, తోడాలు ద్రావిడ తెగలు.

**మాలపండరతెగ**

కేరళ రాష్ట్రంలో సంచరించు తెగయిది. వీరు పర్వత ప్రాంతాల్లో ఎక్కువగా నివసిస్తారు. ఇతర ప్రపంచంతో సంబంధాలు పెట్టుకోరు. పగలంతా చేపలు తాబేళ్ళను పట్టుకొని వేటాడుతూ కాలం గడుపుతుంటారు. అడవుల్లో లభించే

దుంపలు తింటారు. సాయంకాలం ఒకపూట పక్వాహారాన్ని తింటారు. అడవిలో దొరికే తేనెను కలిపి, దుంపలు వ్రేళ్ళు తింటారు.

కేరళ అరేబియా సముద్రతీరంలో నెలకొనివున్న కుండి. అరేబియా, ఆఫ్రికా, అండమాన్ తదితర ప్రాంతాలతో జలసంబంధం వుంది. గోండ్వానా కాలంనాటి పరిస్థితులు విశ్లేషించుకుంటూపోతే, యీ ప్రాంతాలన్నింటి మధ్య రాక పోకలు, సంబంధాలు ఉండేవని విదితమవుతోంది. ప్రాచీనకాలంనాటి ఆదిమ తెగలు ఒకప్రాంతంనుండి మరొక ప్రాంతానికి వలసలు పోతూవుండేవి. భౌగోళిక పరిస్థితి, శీతోష్ణస్థితి కారణంగా ఆయా ప్రాంతాల్లో నివసించే ఆటవికతెగల్లో భిన్నా కృతులు, వర్ణంలో తేడాలుంటాయి. కానీ అలవాట్లు, జీవన విధానం అంతా ఒకే తీరులో వుండడం గమనార్హం.

ఆటవిక తెగలన్నింటికీ సహజసిద్ధమైన అలవాట్లు ఆచారాల మాదిరిగా మాలపండరతెగ గుట్లను, చెట్లను, సెలయేర్లను పూజించే అలవాటున్నది. ప్రాచీన కాలంనాటి చెట్లఆకులను వస్త్రధారణచేసే అలవాటు ఈతెగలో యిటీవలదాకా వుంది.

అడవిలో వేటాడునప్పుడు గడ్డపార, విల్లంబును ధరించి వెడతారు. వీరి వెంట వేటకుక్కలు సహాయంగా వుంటాయి. గుహల్లోనూ, చెట్లతొర్రల్లోనూ సించిన ఆటవిక కాలంనాటి జీవన పరిస్థితులు యింకా వీరిని వదిలిపెట్టలేదు. రాత్రిళ్ల తెల్లవార్లూ నెగళ్లువేచి వుంచుతారు. చెకుముకిరాతితో నిప్పుచేసుకుంటారు.

వీరి ఆచారాలు విచిత్రంగా వున్నాయి. మేనమామ కూతుర్ని విధిగా వివాహమాడవలసిన బాధ్యత వుంది. కులపంచాయితీ ఆచారం అమల్లోవుంది. నేరంచేసినవారు సరియైన సంజాయిషీ యివ్వకపోతే కుల బహిష్కారం చేస్తారు. గతంలో బహుళ భర్తృత్వం సాంప్రదాయం వుండేది.

ఇది సంగారతెగ. ఎక్కువకాలం ఒకేచోట నివసించరు. వలస వెళ్ళ దలచుకున్న ప్రాంతాలను పంచుకుంటారు. ఒక ప్రాంతంలోకి మరొకప్రాంతం వారు వెళ్ళరు. వేట ప్రధాన వృత్తిగా వుండేది.

'ప్రపంచంలోగల ఆదిమవాసుల్లో ముఖ్యంగా సంచార జాతుల్లో అతిప్రాచీన మైన జాతులు దక్షిణభారతదేశంలో నివసిస్తున్నట్టు, ముఖ్యంగా నీలగిరి కొండల్లో

స్థమలై పర్వతల్లో వున్నట్టు ప్రఖ్యాత పరిశోధకుడు డాక్టర్ ఎల్విన్ చెప్పి యున్నాడు. తోడాలు, చెంచులు, ఎరుకల, (తమిళనాడులో కురవలు), ఏనాదులు, మాలపండరులు, ఆతాంటితెగలే. నేటికీ యీతెగలు తమ పూర్వీకులనాటి ఆచారాలు, అలవాట్లు, సాంప్రదాయాలనే పాటించడం గుర్తుపెట్టుకోవాల్సిన అంశం.

**గోడి యాలోహర్లు**

ప్రాచీనకాలంలో ఆటవికతెగలు ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి జీవనం కొరకు వలసలు పోయేవి. ఆస్ట్రిలాయిడ్స్, నీగ్రోలు దక్షిణభారతానికే గాక ఈశాన్య భారతదేశానికి కూడా వలసలు వెళ్ళాయి. బర్మా, ఇండోనేసియాలకు సైతం కొన్నితెగలు చొచ్చుకపోయాయి. అలాగే టిబెట్టు, ఆసియా మైనరు, చైనాలనుండి కొన్నితెగలు ఉత్తర భారతం, ఈశాన్యభారతానికి వలసలు వచ్చాయి.

ధరామండలంలో నివసిస్తున్న మానవతెగలన్నీ ఒకేజాతికి చెంది వుండడం, ఆదిమానవజాతి కావడం ఎవ్వరూ సందేహించవలసిన పనిలేదు. కాకపోతే భౌగోళికపరిస్థితి, శీతోష్ణస్థితి కారణంగా శరీరాకృతిలో, వర్ణంలో భేదాలేర్పడ్డాయి. ఇది ప్రకృతి సహజమేగానీ అసాధారణంకాదు. గొప్పాకాదు.

భారతఖండంలోని ఆటవికతెగలను గురించి మనం అనేక విషయాలను చదువుకుంటున్నాం ఈతెగలు మనపూర్వీకులే. యీతెగల సంతతివారమే మనం. కనుక వీరిని గురించి తెలుసుకోవడమంటే మనల్ని మనం తెలుసుకోవడమన్న మాట.

గోడియాలోహర్లు సంచారజాతికి చెందినవారు. వీరు వడ్రంగులు. లోహపు పనిముట్లు తయారుచేస్తారు. అందువలన వీరిని గోడియాలోహర్లు అంటారు. వీరు రైతులకు వ్యవసాయపు పనిముట్లు, తయారుచేసే శిల్పులు. రైతులను ఆశ్రయించుకొనివుండే జాతియిది. అయితే కొన్నాళ్ల ఒక ప్రాంతంలోవుండి, మరికొంతకాలానికి మరొకచోటికి తరలిపోవడం జరుగుతూ వుంటుంది.

రాజస్థాన్‌లో గోడియాలు ఎక్కువగా నివసిస్తారు. మొగలులకాలంలో వీరు రాజపుత్రులకు ఆయుధాలు తయారుచేసి యిచ్చేవారు. రకరకాల ఆయుధాలను తయారుచేయడంలో వీరు నిపుణులు. వీరు పెద్ద ఎద్దులబండిపై

సంచారం చేస్తారు. గ్రామాల్లో ఆగినపుడు యీ ఎద్దులబండియే వీరి నివాసం. అక్కడ గ్రామీణులకు కావలసిన పనిముట్లు తయారుచేయిస్తూ కొంతకాలం నివసిస్తారు. స్థానికంగా పనులు అయిపోగానే, మరొక గ్రామానికి తరలివెడతారు. జమ్ము, ఢిల్లి ప్రాంతాల్లో కూడా వీరు కనిపిస్తారు. ఢిల్లీలో రోడ్లప్రక్కనే విడిది చేసి కమ్మరం పనులు చేస్తారు. వీరు కష్టజీవులు. పగలంతా కష్టపడి పని చేస్తారు. వీరిలోమంచి నిపుణత్వం వుంది. వీరి పనిముట్లకు మంచిగిరాకి వుంటుంది. ఎక్కువకాలం మన్నికలో వుంటాయి. అందుచే గ్రామీణులు గోడియాలవద్దనే పనిముట్లు తయారు చేయించుకుంటారు.

వీరు ఉత్తరభారతమంతా పర్యటిస్తూనే వుంటారు. కార్ఖానాలకు, రైల్వే కాంట్రాక్టర్లకు, రైతులకు ఎవరికి కావలసిన పనిముట్లు వారికి తయారుచేసి యిస్తారు. గోడియాలు సంచారజీవులు. కమ్మరం వృత్తిమీద జీవనంచేస్తూ, ఒకప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలసలుపోతూ సంచారజీవితాన్ని గడుపుతారు. వీరికి తమస్వంత ఆచారాలు, అలవాట్లు, కట్టుబాట్లు వున్నాయి. చారిత్రక కాలాల్లో గోడియాలు రాజపుత్ర స్థానంలో ఎక్కువకాలం నివసించారు. ఉత్తర భారతం అంతటా పర్యటించే గోడియాలు స్వతంత్రజీవులు.

**కంజర్ భట్టులు**

కంజరతెగ రాజస్తాన్, పశ్చిమ హిందూస్తాన్‌లో ఎక్కువగా నివసిస్తార పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లో సంచరిస్తుంటారు. వీరు నేరస్తజాతిగా పరిగణింబడింది. సంస్కృత పదమైన గహనచర (కహనచర) నుండి గహన్‌చ కంజర్ శబ్దాలు వ్యవహారికంలో ఏర్పడినవి. ఆదిలో వీరు అడవుల్లో వుంటు తదుపరికాలాల్లో యితరప్రాంతాలకు చొచ్చుకవచ్చినట్టు తెలుస్తోంది. చారిత్ర కాలాల్లో వీరు రాజస్తాన్‌లో రాజపుత్రుల వద్దవుంటూ రాజులసంస్థానాల్లో సేవ చేస్తూ వుండేవారని తెలుస్తోంది. మొగలుల దండయాత్రల తర్వాత, రాజపుత్రు ప్రాబల్యం, అధికారం కోల్పోగా కంజరులుసైతం అనేక ప్రాంతాలకు చెల్లాచెద నట్టు చెప్పబడింది. అప్పట్లోనే జీవనభృతికొరకు చెల్లాచెదరై. స్థిరనివా జీవనం కోల్పోయి, కంజరులు దారిదోపిడీలకు, బందిపోటు దొంగతనాలకు అలవాటు పడినట్లు ఊహించబడుతోంది.

కంజర్‌భట్టులు పట్టుదల గలవారు. కఠినమైన మనస్తత్వం వీరిది. సాంఘిక జీవనం లేనివారు. వీరిలో భార్యను అమ్ముకొనే దుష్టాచారంకూడా వుంది. ఇది ప్రాచీన సాంప్రదాయం. వీరు మానగురు సాంప్రదాయాల్ని అవలంబిస్తారు. ప్రత్యేకమైన నమ్మక, విశ్వాసాలు గలవారు. మూఢవిశ్వాసాలు వీరిలో ఎక్కువ. దొంగతనానికి వెళ్ళేప్పుడుకూడా శకునాలు చూసి బయలుదేరుతారు. ఆపదలు సంభవించినప్పుడు, అనారోగ్యానికి గురిఅయినప్పుడు నాలుగుదారులు కలిసేచోట పొలిమేరలో అన్నాన్ని మద్యమాంసాన్ని పాతిపెడతారు.

వీరికి కులకట్టుబాట్లు వున్నాయి. కులపెద్దమాట శిరోధార్యంగా భావిస్తారు. నేరం ఆరోపించబడిన వ్యక్తి కాలేకాలే గడ్డపారను చేతధరించి వదిలివేయాలి. యిలాంటి కఠినమైన పరీక్షలకు నేరస్థుడు గురిచేయబడతాడు. ఈ ఆచారాలన్నీ మన ప్రాంతములోని ఎరుకల ఏనాదులలోకూడా వున్నాయి. వృత్తి విశేషాల్లోకూడా యీతెగలలో సారూప్యం కనిపిస్తోంది. వీరిలో మెళకువ, జాగ్రత్త, ఎత్తులు వేయగల సమర్థులు. వీరి స్త్రీలు ఎక్కువ నేర్పరులు. సాహసంలో పురుషుల కేమాత్రం తీసిపోరు.

కంజరుల జీవితంలో వైరుధ్యం కవిపిస్తుంది. జీవనభృతికి ఎంతటి సాహసం, అకృత్యాలు చేయడానికి వెనుదీయని జాతి అయినప్పటికీ, నిత్య జీవితంలో కళాత్మకమైన విషయాలకు కూడా ప్రాధాన్యత నిస్తారు. పండుగలు, ఉత్సవాల్లో రకరకాల అందమైన దుస్తులు ధరించి, నృత్య వినోదములలో పాల్గొంటారు. స్త్రీలు చక్కని నాట్యం చేస్తారు. శ్రావ్యంగా పాడగలరు. తెలివితేటలు గలవారు.

కంజరభట్‌లు దేశమంతా సంచారం చేస్తూవుంటారు. గ్రామం వెలుపల జీవిస్తూ, సంచారం చేస్తారు. సంస్కరించడానికి సైతం లొంగని జాతియిది. అనువంశికంగావచ్చే సాంప్రదాయాలకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తారు. దేనికీ భయపడరు. వీరిలో సాహసం ఎక్కువ. కంజర్‌భట్టుతెగ సంచారతెగల్లో విలక్షణమైనది.

**కంజారాలు**

కంజర్‌భట్టులలో యిది ఒక ఉపతెగగా పరిగణింపబడుతోంది. అంతేగాక మరి పన్నెండు ఉపజాతులు కూడా ఉన్నాయి. రాజపుత్రులకు భటులుగా పని

చేసినందున వీరుభటులుగా ప్రసిద్ధి చెందారు. రాజపుత్రులు రాజరికం కోల్పో యిన అనంతరం జీవనవృత్తి కోల్పోయి తిరుగుబోతులుగా మారడం జరిగింది. మొగల్ సామ్రాజ్యంలోని పెద్ద కుస్తీదారునిలో వీరితెగ మల్లుడు కుస్తీలో అతన్ని ఓడించినందున, కంజరుల ఖ్యాతి శౌర్యసాహసవంతులుగా ప్రసిద్ధిలోకెక్కింది. ఈమల్లుడే 'మాన'. కంజారాలు, కంజర్‌భట్టులు మానగురువు సంతతికి చెందిన వారే.

వీరిస్త్రీలు నాట్యగత్తెలు. రాజపుత్రస్థానాల నుండి వచ్చిన తదుపరి గడ సాము ప్రదర్శించే వినోద ప్రదర్శనలిస్తూ జీవనం గడపసాగారు. ఒకగడను ఆధారం చేసుకొని త్రాడుపై అతినేర్పుగా నడవగలిగిన చాకచక్యం వీరి స్త్రీలలో గలదు. అంతేగాదు- స్త్రీలు నాట్యంచేసే నర్తకీమణులు. కాశ్మీర్, పంజాబ్ ప్రాంతాల్లో పర్యటిస్తూ గుజరాత్ గ్రామాల్లో వినోద ప్రదర్శనములు, నాట్యములుచేసి, జీవిస్తూ వచ్చారు.

**కార్‌వాలులు**

వీరుకూడా భట్టులతెగకే చెందివున్నారు. రాజస్థాన్‌నుండి వెళ్ళిపోయి వివిధ ప్రాంతాల్లో నివసించునప్పుడు, వీరు అనేక పేర్లతో పిలువబడినారు. క్వార్ వాల్ అనగా వేటగాడు అని అర్థం. వేటగాండ్లకు వీరు గురువులమని చెప్పు కుంటారు. కాలక్రమేణా వీరుసంచారజీవనానికి అలవాటు పడినారు.

16వ శతాబ్దంలో 'గుబ్బి' అనే పేరుమోసిన దొంగలనాయకుడు వుండే వాడు. వీరు అతని సంతతివారమని చెప్పుకుంటారు. సుప్రసిద్ధ 'నాగ' జాతివారి రూపురేఖలు యీ తెగలో కనిపిస్తాయి. వీరు దృఢకాయులు. నలుపురంగు విశాల మైన వక్షస్థలం గలవారు. సాహసవంతులు.

కొంతకాలం ఈతెగ దారిదోపిడీలు చేస్తూ జీవించేది. వీరి స్త్రీలు కడు నేర్పరులు. దొంగతనాలు, బందిపోట్లకు ఒక్కొక్కసారి స్త్రీలే నాయకత్వం వహిస్తారని చెప్పుకుంటారు. ఈమెను 'ముఖ్య' అని పిలుస్తారు. ఇంటి పెద్దకోడలు 'ముఖ్య' గా వుంటుంది. ఈమె యిష్టప్రకారం కుటుంబం నడుచుకోవలసి వుంటుంది. ఈమె యిష్టప్రకారం కుటుంబం నడుచుకోవలసి వుంటుంది. ఈమె యిష్టప్రకారం కుటుంబం నడుచుకోవలసి వుంటుంది. బీహార్‌లో వీరు ఎక్కువ మంది నివసిస్తారు. నేరస్థ జాతిగా వీరు పరిగణింపబడినారు.

సాంఘిక జీవనంలేని జాతి, జీవనభృతికి ఏలాంటివృత్తినైనా స్వీకరించడం జరుగుతూ వుంటుంది. ముందు బ్రతకడం ముఖ్యం. గౌరవంగా జీవించడానికి తగిన అవకాశాలు లేనప్పుడు ఏజాతి అయినా అరాజక జీవనానికి అలవాటు పడడం సహజం. కంజర్‌భట్టులు, కార్‌వాలులు, కంజారాలు యీతెగలోనివారే.



సంఘజీవనంలో ప్రతివారికీ సరియైన జీవన స్థితిగతులు ఏర్పడి వుండవు

సిన అవసరాన్ని యీతెగల జీవనవిధానం వొక్కి చెబుతోంది. కొందరికి మంచి అవకాశాలువుండి, మరికొందరికి ఏమాత్రం బ్రతుకుతెరువు లేకపోవడంవల్ల సాంఘిక చట్టమే అశాంతికి గురి అవుతుంది. కనుక ప్రతివారికీ సమంజసమైన జీవనం గడపడానికి సరియైన అవకాశాలు వుండవలసిన అవసరం ఎంతైనా వుంది. యిది ప్రతిఒక్కరి బాధ్యత. ముఖ్యంగా సంచారతెగల జీవన స్థితిగతులు ప్రశాంతంగా గడపడానికి వీలు కల్పించడం అవసరం.

## అండమాన్‌దీవులు

భూమండలం నైసర్గిక స్వరూపం గురించి శాస్త్రజ్ఞులు అనేక పరిశోధనల ద్వారా భూమి, సౌరకుటుంబాన్ని గురించిన సమాచారం వెలికితీస్తున్నారు. పరిశోధించే కొలదీ, పాతవిషయాలతోపాటు, కొత్త సమాచారం తెలుస్తూనే వుంది. యింకా పరిశోధించాల్సిన అవసరం ఎంతైనావుంది.

భూమండలం, దానిమీద పుట్టిపెరుగుతున్న జీవరాశిని గురించి శాస్త్రజ్ఞుల పరిశోధనలు సాగుతూనే వున్నాయి. ఈ పరిశోధనలో ఒకభాగంగా అండమాన్ దీవుల ఉనికి నైసర్గిక స్వరూపం, అచ్చటి ఆదిమానవుల జీవన విధానం ఒక పరిశోధనా భాండాగారం అని చెప్పితే ఆశ్చర్యపడ నక్కరలేదు. మానవజాతి పరిణామక్రమంగా ఎన్నోదశలు మారుతూవచ్చాయి. ఎన్నిమార్పులు, చేర్పులు జరుగుతున్నప్పటికీ, పదివేల సంవత్సరాలనాటి పాతరాతియుగానికి చెందిన వ్యవస్థలోనే నేటికీ జీవిస్తూ వస్తున్న మానవసంతతి అండమాన్ దీవుల్లో నివసిస్తోంది.

అండమాన్‌దీవులు బర్మా, ఇండోనేషియా, దేశాలకు సమీపంలో, ఇండియాలో అంతర్భాగంగా, కేంద్రపాలితప్రాంతంగా వున్నాయి. హైందవ సమాజంలో అంతర్భాగమైన యీదీవులను ప్రాచీనకాలంలో 'హనుమాన్‌దీవుల' ని పిలిచేవారు. మలయా దేశస్థులు యీ పదాన్ని 'హండుమాన్‌దీవుల' ని వ్యవహరించారు. యీపదమే కాలక్రమంలో అండమాన్‌దీవులు పేరిట స్థిరపడింది.

పూర్వకాలంలో దీవులనిండా కోతులు అధికంగా వుండేవట. యీ దీవుల్ని 'కాలాపానీ' అని పిలిచేవారు. చుట్టూరా సముద్రం, నల్లటి నీటితో దీవుల్ని ఒరుసుకొని ప్రవహిస్తూ. నురుగులు పెడుతూ కనిపిస్తూ వుంటుంది. ప్రకృతి దృశ్యాలు నేత్రానందకరంగా వుంటాయి. దీవుల్లో నివసించే అండమానీయులు,

స్థానిక తెగల ముఖకవళికలు కోతిమూతులను పోలివుంటాయి. అందువల్ల యీ తెగలు నివసించే దీవుల్ని హనుమాన్ దీవులని పిలిచారు.

భారతదేశంలో అంతర్భాగంగా వున్న యీ అండమాన్‌దీవులు బంగాళాఖాతంలో మద్రాసుకు తూర్పుగా 750 మైళ్ళ దూరంలో విస్తరించి వున్నాయి. కలకత్తా నుండి దక్షిణ తూర్పుగా 785 మైళ్ళ దూరంలో యీ దీవులు నెలకొని వున్నాయి. అండమాన్ ద్వీపసముదాయం, ఉత్తర, దక్షిణంగా పొడవుగా 700 కిలోమీటర్ల దూరంవరకు విస్తరించాయి. యీ దీవులు 6495 చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగి వున్నాయి. చుట్టూరా రకరకాల చెట్లతో, సముద్రం ఒడ్డున విస్తరించిన తీరప్రాంతం, గవ్వలు రకరకాల సముద్ర సంపదతో కన్నుల పండుగగా వుంటుంది.

ఈ ప్రాంతంలో భయంకర తుపాన్‌ల తాకిడి ఎక్కువ. ఈ తుపాన్‌లలో చిక్కుకొని వాణిజ్యనౌకలు యీ దీవులను చేరుకోవడం, ఆనావికులకూ, యీ దీవులను చేరుకోవడం, ఆనావికులకు, యీ ద్వీపవాసులకూ ఘర్షణలు జరుగుతూ వుండేవి. యిటీవల కాలంవరకు పరిస్థితులు యిలా వుండేవి.



అండమాన్‌లో పన్నెండు ఆటవిక తెగలు నివసిస్తున్నాయి. వీటిలో ముఖ్యంగా జార్వా, ఓంగేతెగలు ముఖ్యమైనవి. అండమాన్ దీవుల్లో నలభై కిలో

మీటర్ల దూరంలో లిటిల్ అండమాన్స్‌లో ఓంగేతెగ నివసిస్తోంది. వీరు పూర్తిగా దిగంబరులు. నీగ్రోజాతికి చెందినవారు. నల్లనిచర్మం, వెడల్పయిన ముక్కు కలిగి వుంటారు. ఆఫ్రికా నీగ్రోలకన్నా, మరింత నలుపుగా వుంటారు. వీరు తిండిబోతులు. వీరు ఆహారాన్ని సేకరించుకుంటారు. ఉత్పత్తి చేసుకోవడం తెలియదు. అడవిపంది, తాబేలు, చేప వీరి ముఖ్యాహారం. ఓంగేలులు నిత్య సంచారులు. చిన్నతనంలోనే వివాహాలు జరుగుతాయి.

వీరు పెద్దలను గౌరవిస్తారు. చిరకాలానికి యిద్దరు ఓంగేలు కలుసుకున్నప్పుడు చాలాసేపు నిశ్శబ్దంగా వుంటారు. ఆతరువాత వీరిలో పిన్నవయస్కుడు స్థానిక సమాచారాన్ని తెలియపరుస్తూ ప్రసంగాన్ని ప్రారంభిస్తాడు. సన్నిహిత బంధువైతే చిన్నవయస్కుడు పెద్దవాని ఒడిలో కూర్చుంటాడు. పెద్ద అన్నింటినీ వింటూ, మధ్యమధ్య సలహాలు చెబుతూవుంటాడు. వీరిలో ఎవరైనా చనిపోతే, చుట్టూరా తెగఅంతాచేరి, తమ విచారాన్ని తెలుపుతూ వుండిపోతారు. ఓంగేలకు, పందివేట యిష్టంగా వుంటుంది. కుక్కల సహాయంతో వీరు పందులను వేటాడతారు. దొరికిన పందిమాంసం పదిమందీ పంచుకతింటారు. ఓంగే తెగలో కుక్కల పెంపకం గౌరవంగా భావిస్తారు. ఎన్ని కుక్కలుంటే అంత పెద్ద సంపన్నుడిగా చూడబడతారు. కుక్కలు లేనివాన్ని పెండ్లాడటానికి స్త్రీలు యిష్టపడరు. వీరు రెండురకాలైన గుడిసెలు నిర్మించుకుంటారు. తాత్కాలికంగా 'కొరలి' అనేదాన్ని, నాలుగు గుంజలుపాతి, మకాం పెట్టగానే హడావుడిగా వేసుకొని తలదాచుకుంటారు. సముద్రతీరాన నిర్మించుకొనే 'బేరా' అనే గుడిసె పెద్దదిగా వేసుకుంటారు. పదిమంది కలిసి అయిదారురోజులు శ్రమించి ఒకదాన్ని కట్టగలరు. ఇవి ఉమ్మడి గుడిసెలు. తండా అంతా ఉమ్మడి గుడిసెలమీద మంచెలమీద మంచెలమీద నివసిస్తారు. పిల్లలకు, వితంతువులకు విడిగా గుడిసెలు నిర్మిస్తారు. వీరు మకాం మార్చేప్పుడు, యీ గుడిసెల్ని అలాగే వదిలివెళతారు. మరోతండా యిక్కడికి వలస వచ్చినప్పుడు, ఈ గుడిసెల్లో నివసిస్తారు.

అండమాన్ దీవుల్లో ఓంగేలతోపాటు, జార్వా, డింగే, షోంపేనులు, నికోబారులు, ఓల్చాలు నివసిస్తారు. ఇక్కడి జాతులన్నీ ఆహార సేకరణ చేసుకొనే అతి ప్రాచీన దశలోనే వున్నాయి. వేటాడగా దొరికిన జంతువులు, పండ్లు ఫలాలు ఎప్పటికప్పుడు వెతుక్కొని తినడంతప్ప వేరే జీవనాధారంలేదు. ఆహారాన్ని నిలువ

వుంచుకొనే పద్ధతులు వీరికి తెలియదు. ఈకారణంగా ఆహారంకొరకు ఒకప్రాంతం నుండి, మరొక ప్రాంతాకి వలసలు పోవడం తప్పనిసరి అవుతూంది. వీరు మకాములు మారుస్తూ, పగటిపూట మాత్రమే ప్రయాణిస్తూ వుంటారు. వేలాది సంవత్సరాలుగా మకాంలు చేసేచోట్లు, రహదార్లు అలాగేవుంటూ, యీ మార్గాన్నే అనుసరిస్తూ వస్తారు. ఈ త్రోవలలోపోతూ, అదేమకాంలో వుండడం ఒక ఆచారంగా భావిస్తారు. వాటిని 'జార్వారహదార్లు' అంటారు. సముద్రం ఒడ్డునుంచి, అడవులలో తట్టుదాకా వారు సంచరిస్తూనే వుంటారు. చేపలు, ఎండ్రకాయలు, నత్తలు కకదమూలలు, పందులు వారి ముఖ్యాహారంగా వుంటాయి. వారు పక్షులను తినరు. తమ పూర్వీకులు పక్షిరూపంలో పునర్జన్మ ఎత్తుతారని వారినమ్మకం.

చేరా తెగ కొబ్బరి మట్టల వెలుతురులో ఈటెలతో పొడిచి చేపల్ని వేటాడతారు. కొబ్బరికల్లు చిన్నా, పెద్దా అందరూ సేవిస్తారు. అతిథులకు కొబ్బరికల్లు పానీయంగా యివ్వడం మర్యాదగా భావిస్తారు. ప్రతి యింటిముందు ఒక అరటి గెల వ్రేలాడుతూ వుంటుంది. దారినిపోయే వాళ్లెవరైనా దాని పండ్లుకోసుకొని తింటూ వుంటారు. చేరా తెగవారికి అరటి కొబ్బరిచెట్ల పెంపకం వుంది. వీరు పందులను కూడ పెంచుతారు.

షోంపేన్ తెగ బాణాలతో, బల్లేలతో చేపల్ని వేటాటతారు. షోంపేనులలో ఆయిదారుయిళ్లే ఒక పూరుగా వుంటుంది. వీళ్ల పూళ్లపేరు తమాషాగా వుంటాయి. దాయిహన్ అనగా చెట్ల ఆకులు, డొలకమాంగ్ అంటే కమలాఫలాలు పండేచోటు అంహిటే ఆనగా నీళ్లపారేచోటు, కుంసుక్ ఆనగా గడ్డిమొలిచేచోటు, వీరి గ్రామాలకు యీ విధమైన పేర్లు వుంటాయి మనుషుల పేర్లు కూడా విచిత్రంగా వుంటాయి. చేపకండ్లు, టెంకాయముఖం, కోడిగుడ్డు, పందిమొఖము, చిగురుటాకు, బొప్పాయి పండు, చందమామ, సూర్యుడు, యిలా అర్థంవచ్చేలా వుంటాయి.

జార్వాస్త్రీ పురుషులు పూర్తిగా దిగంబరులు. ఆడవారు మాత్రం గడ్డితో చేసిన గూడువంటిదాన్ని మొలకు కట్టుకుంటారు. దీన్ని నక్వినేగి అంటారు. కొబ్బరి ఆకులతో చేసిన టోపీలు పండుగలు, పబ్బాలలో ధరించి నాట్యం చేస్తూ వుంటారు. పందికొవ్వుతోచేసిన మట్టిబొట్లు, పచ్చబొట్లుకోవడం స్త్రీల ఆభరణాలు, శరీరాలంకరణగా వుంటుంది. వీరికి ఈటె. కత్తి, విల్లు, బాణం ఆయుధాలు.

యిక్కడికి 20 మైళ్ళలో వుండే ఔరెస్సా ద్వీపంలో ఓల్చూలు నివసిస్తారు. యిక్కడ లభించిన మట్టితో కుండల్ని తయారు చేసుకుంటారు. పదిపన్నెండు అడుగుల పొడవూ, రెండడుగులకు మించని వెడల్పుగల హోడీలు అనే ప్రత్యేక మైన పడవలపై ఓల్చూలు సముద్రంతో ఏడెనిమిది మైళ్ళు చేపల వేటకు వెళ్తూ వుంటారు ఈ హోడీలను నిర్మించే తీరు అతి నైపుణ్యంగా వుంటుంది. ధనస్సు ఆకారంలో వుండే యీ పడవ అలల తాకిడికి తల్లక్రిందులు కాకుండా రెండు బల మైన వాసపు బొంగులు అడ్డంగానూ, ఒకవాసపు బొంగులు అడ్డంగానూ, ఒక వాసపు బొంగు నిలువుగానూ పడవపైనుండి నీటిపైభాగం పైకిలాగి, నాటికి నీటిని తాకేట్లు గాలిమర ఆకారంలో వుండే రెండు చెక్కలను కడతారు. ఎలాంటి గాలివత్తిడిగానీ, అలల తాకిడికిగానీ ఈ హోడీలు నీటిలో మునగవు. తిరగబడినా మునిగిపోవు.

అడవుల్లో కొబ్బరిచెట్లు, తమలపాకు తీగెలు, రకరకాల వృక్షజాతులు కోకొల్లలుగా వుంటాయి. అడవుల్లోని సందప అంతా వీరి ఉమ్మడిసొత్తుగా భావి స్తారు. వీరిలో చనిపోయిన మృతదేహాన్ని ఒకమంచెపై పడవేస్తారు. యీ శవాల్ని ఆరుబయట పడవేయగా చనిపోయిన వారి ఆత్మలు పరిశుద్ధమవుతాయని వీరి నమ్మకం. హోడీ డింగీలపై చేపలవేట వీరి నిత్యకృత్యం. పందిమాంసం, కొబ్బరి కల్లు నిత్యాహారంగా వుంటుంది. పండుగా దినాల్లో చేపలూ, పందిమాంసం, కొబ్బరికల్లు త్రాగి రాత్రంతా పాటలూ, నృత్యాలలో ఆనందగా గడుపుతారు. వయస్సు వచ్చీరాగానే వీరిలో యువతీ, యువకులు పరస్పరం ఆకర్షించుకుంటూ, యిష్టపడగానే పెద్దలు విందు భోజనం ఏర్పాటు చేస్తారు. ఆ రోజునుంచీ యువతీ యువకుడు భార్యాభర్తలుగా పరిగణింపబడతారు. కావలసినప్పుడు విడి పోయే హక్కు స్త్రీ, పురుషుల్లోవుంది. పునర్వివాహం కూడ చేసుకోవచ్చును. జంబూకాద్వీపంలో నివసించే ఓల్చూలు అచ్చంగా బోర్లించిన కొబ్బరి చిప్పలవలె గుడిసెల్ని నిర్మించుకుంటారు. వీరు నికోబారులు యీగుడిసెల్ని పది అడుగుల ఎత్తున వుండే మంచెలపై కట్టుకుంటారు. మంచెపైకి నిచ్చెనలుంటాయి. గృహ ద్వారం గుహాద్వారంవలె వుంటుంది.

ఈ తెగకులపెద్ద సలహా ప్రకారం అందరూ నడుచుకుంటారు. ప్రతి గ్రామానికి ఒక రాజా, రాణీ పాలకులుగా వుంటారు. వీరు కొందరి పెద్దలతో

కూడిన పంచాయితీని నిర్వహిస్తారు. తగాదాలు, కోట్లాటలు అరుదు. అపరాధికి నేరాన్ని విచారించి ఒక పందిని, అయిదారు కోళ్లను జరిమానాగా విధిస్తారు. వ్యభిచారం అనే పదమే ఓల్చూ జాతిలోనే లేదు. నాగరికత, సభ్యత అని పిలుచుకొనే సమాజాలు వీరిని చూసిసిగ్గుపడాలి.

చేరా తెగవారు యీ పెరిస్సా ద్వీపవాసులైన ఓల్చూలనుండి మట్టిని తెచ్చి కుండల్ని తయారుచేసుకుంటారు. ఈ మట్టిని మరెవరూ తాకకూడదు. నికోబారులు చేరావారినుండి మట్టికుండల్ని తెచ్చుకుంటారు. ప్రతి నికోబారు కుటుంబంలో మాంసాన్ని చౌరాలనుండి తెచ్చిన కుండలోనే వండాలి. ఈ నియమాన్ని అతిక్రమించకూడదు. చౌరా తెగ చిన్నచిన్న పడవల తయారీలో నేర్పరులు. ఈ చిన్న పడవును ఒకే ఒక చెట్టు బోదెను తొలిచి తయారుచేస్తారు. ఈ పడవలో ఎనిమిదినుండి పదహారుమంది వరకు ప్రయాణం చేయవచ్చును.

అండమాన్ దీవుల్లోని తెగలకు ప్రత్యేకించి ఒక మతం అంటూలేదు. ఆటవికులందరూ అమాయకంగా ఆరాధించే అతీత శక్తిని గురించిన విశ్వాసమే వీరి మతానికి పునాది. ఈ పునాది చుట్టూ అనేక అలనాట్లు, కట్టునాట్లు అల్లుకొని పోయాయి జార్వాలు మంత్రతంత్రాలలో ఆరితేరినవారు.

ఓంగేల కుటుంబంలో కట్టెపుల్లలు తీసుకురావడమే స్త్రీలపని. ఆహార సంపాదన, వంట భర్త బాధ్యతే. భర్త చనిపోయాక స్త్రీలు ఆహారాన్ని తామే సేకరించుకోవాలి. వితంతువులకు ప్రత్యేక గుడిసెలుంటాయి. వాటిల్లోనే వారు జీవితాంతము గడపవలసి వుంటుంది. ఓంగేల్లో వితంతం వివాహాలులేవు. అలాంటి వివాహం చేసుకుంటే అసహజ మరణానికి గురి కావల్సి వుంటుందని వీరి నమ్మకం. ఆత్మలు అడవిదుంపలలోనూ, పండ్లలోనూ ప్రవేశిస్తాయని, అలాంటి వాటిని తిన్న స్త్రీలు గర్భం ధరిస్తారని వీరు విశ్వసిస్తారు. కాన్పు జరగడానికి కొద్దిరోజుల ముందు ప్రత్యేకంగా మంచెకడతారు. యీ మంచె మీదనే కాన్పు జరుగుతుంది. కాన్పు జరిగేటప్పుడు భర్త తప్పనిసరిగా ప్రక్కనే వుంటాడు. కాన్పుకాగానే మంచెతీసివేస్తారు. చాలాకాలందాక తల్లిగుడిసె నుండి బయటకురాదు. భర్తేగాక గుంపులోని వారందరూ బాలింతరాలికి తమ ఆహారంలో వాటా యిస్తారు. కనీసం నాలుగైదు సంవత్సరాలు వచ్చేంతవరకు తల్లి, పిల్లల్ని వదిలిపెట్టి వుండదు. ఒకవేళ అడవికి వెళ్ళాలంటే, ఆ వయస్సు పిల్లల్ని వెంట తీసుకవెడుతుంది.

ప్రతిమగపిల్లవానికి పదమూడు లేక పద్నాలుగు సంవత్సరాల వయస్సు వచ్చిన తరువాత 'తనగేరు' అనబడే గుంపులోకి చేర్చుకొనే తంతు నిర్వహించబడుతుంది. ఆతర్వాతనే మగపిల్లలను పెద్దయినట్టు భావిస్తారు. ఈతంతు సాధారణంగా వర్షా కాలంలో జరుగుతుంది. ఆ రోజు ఉదయాన్నే పిల్లవాని బంధుమిత్రులంతా కలిసి పందివేటకు బయలుదేరుతారు. పిల్లవాడు మాత్రం బయటకు రాకుండా తన గుడిసెలోనే వుంటాడు. వేటకు వెళ్ళినవారు ఒక్క పందినైనా వేటాడనిదే తిరిగి రారు. వేటాడిన పందిర క్తాన్ని ఒక పెద్ద ఆకులో పడతారు. కుర్రవాడు తన రెండు చేతులు పొట్టమీద పెట్టుకొని పందికడుపు మీదకూచుంటాడు. వీడి పెద్దక్క గానీ, తండ్రిగానీ ఆతన్ని తమ చేతుల్లోకి తీసుకుంటారు. తరువాత నెగడువేసి కుర్రవాడి చేతులు, శారీరాన్ని మంటకాచుకొనేట్టు చేస్తారు. తరువాత మూడు రోజులవరకు కుర్రవాడు గుడిసెవిడిచి బయటకు రాకూడదు. నాలుగోరోజు ఉదయాన పిల్లవాడు స్నానంచేసి వచ్చిన వెంటనే, పందిర క్తంత్రాగించుతారు. తరు వాత తెల్లటిబంకమన్ను, ఎర్రమన్ను కలిపిన మట్టితో ఆతని శరీరంమీద గీతలు గీస్తారు. ఈకార్యం జరగకముందు మగపిల్లలు పెండ్లి చేసుకోవడానికిగానీ, శరీరం మీద ఎలాంటి అలంకారములకుగానీ అర్హులుకారు. ఆడపిల్ల రజస్వల అయినప్పుడు కూడా కొంత తంతుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దీన్ని టిమ లెలగాబె అంటారు.

ఆదిమ వాసులందరూ దాదాపు అన్ని తెగల్లోను పుట్టుక, చావు, సమ యాల్లో మైల పాటిస్తారు. ఓంగేలలో మాత్రం యిలాంటివి కానరావు. ముఖ్యమైన శక్తి దేవతను వీరు యెంగా అంటారు. ఇది పెద్ద ఉడుము రూపంలో వుంటుందని వీరి నమ్మకం. అందువల్ల ఉడుమును వీరు చంపరు అడవిదుంపలకు ఒక్కొక్క శక్తి కాపలా వుంటుందని వీరి విశ్వాసం. వీరు దుంపల్ని సేకరించుకున్నప్పుడు యీ శక్తి కళ్ళుగప్పి తెచ్చుకున్నామని సంతోషిస్తూవుంటారు.

ఆదిమ వాసులందరూ విధిగా పాతివ్రత్యాన్ని పాటిస్తారు. వ్యభిచారాన్ని వీరు అసహ్యంచుకుంటారు. చేరా తెగ మంత్రతంత్రాలకు ప్రసిద్ధి వీరు పేరు మోసినమంత్రగాళ్ళని యితర ద్వీపవాసులు నమ్ముతూవుంటారు. వీరిలో వస్తు మార్పిడి విధానం అమల్లోవుంది. ఈదీవుల్లో అటవీసంపదకు, సుక్షేత్రమైన భూము లకు కొదువలేదు. బయట ప్రపంచం వారితో ఏమాత్రం సంబంధాలు పెట్టుకోరు. చాలా కాలంక్రిందట బయట వ్యక్తులు దారిమార్గంగా ఓడప్రయాణాల్లో వీరికంట

పడితే, బాణాలతో కొట్టి చంపివేసేవారు, వీరికి భయం సంకోచాలు ఎక్కువ, తమ ప్రపంచమే తమది. ప్రపంచంలోని ఆఫ్రికన్, ఆసియన్ జాతుల అనుబంధానికి చిహ్నంగా అండమాన్ ఆటవిక తెగలు నిలిచివున్నాయి.

## లక్షద్వీపాలు

అండమాన్ దీవులకు 200 మైళ్ళ దూరంలో కేరళ తీరానికి సమీపంలో లక్కదీవులు, మినీకాయ్, అమీన్ దీవుల సముదాయాన్ని లక్షద్వీపమని అంటారు. యీ దీవులన్నింటికీ ప్రాచీనకాలంనాటి చరిత్ర నెలకొని వుంది. మానవేతిహాసంలో ప్రశ్నార్థకంగా మిగిలివున్న ఆటవిక తెగల ఆవాస కేంద్రంగా అండమాన్ దీవులు సాక్షీభూతంగా నిలిచివున్నాయి.

ఆదిమ కాలంలో మానవ తెగలు ఒకచోటినుండి మరోప్రాంతానికి వలసలు పోతూ, ప్రకృతి శక్తులను ఆశ్రయించుకొని జీవించిన వాటి పరిస్థితులకు, యీ దీవులు అద్దంపడుతున్నాయి. నేటి ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అమెరికా, మలేషియా, ప్రాంతాలనుండి నిరంతర పరిభ్రమిస్తూ, మానవజాతి అంతా ఒకటేననీ, హెచ్చు తగ్గులులేవనీ, ఏకకుటుంబానికి చెందినవారనీ అండమాన్‌దీవుల ఆటవికులు గుర్తు చేస్తున్నారు.

సభ్యసమాజం పేరిట నేడుపిలువబడుతున్న నాగరిక సమాజంలో దుర్మార్గమైన అలవాట్లు, స్వార్థం, హింస, దౌర్జన్యాలు కోకొల్లలుగా జరుగుతూవుంటాయి. స్వలాభంకోసం, తమ సుఖంకోసం ఎదుటివాని జీవితాన్ని నలిపివేసే అమానుషమైన మనస్తత్వం నేటి సభ్యసమాజంలో పెచ్చరిల్లిన దశలో - అండమాన్ ఆటవికుల కలిసికట్టు జీవన విధానం, దొరికిన దాన్ని సమానంగా పంచుకతినే అలవాటు, పరస్పరంతోడు నీడగా జీవించడం మానవజాతి చేయవలసిన కర్తవ్యంఅంటూ తెలియజేస్తోంది.

ప్రాచీనకాలంనాటి మానవుని జీవన విధానం, నమ్మకాలు, అలవాట్లు ఉనికి అండమాన్ ఆటవిక తెగలద్వారా మనకు అర్థంఅవుతోంది, వసుధైక కుటుంబానికి ప్రతీకగా జీవితాన్ని గడిపే అండమాన్ ఆటవికులు సభ్యసమాజానికి ఆదర్శప్రాయులు.

**ధగ్గులు :**

ధగ్గులు, పిండారీలు భయంకరమైన నేరస్థ జాతికి చెందిన తెగలు యిటీవల దాకా అనేక ప్రాంతాల్లో బందిపోట్లతో ప్రజల్ని హడలెత్తించిన ధగ్గులు నేర చరిత్రలో ఒక అధ్యాయాన్నే సృష్టించారు.

మొగలుల దండయాత్రలో అటురాజస్తాన్‌లో రాజపుత్రులు, మహారాష్ట్రలో మహారాష్ట్రలు రాజ్యాన్ని కోల్పోయారు. అంతటా మొగలుల పాలన చోటు చేసుకుంది. రాజస్తాన్ రాజరిక ఆస్థానంల్లో కొలువు చేసుకుంటున్న కంజర్ భట్టులు, కార్‌వాలు, కాజారాలు జీవనం కోల్పోయి అడవులపాలై దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడినట్టే, పిష్వారాజుల క్రింద యుద్ధభటులుగా, నౌకర్లుగా జీవిస్తూ వచ్చిన ధగ్గులుకూడా దారిదోపిడీదార్లుగా మారిపోదూరు. సరియైన జీవనంలేక, అనేక అగచాట్లకు గురై, అష్టకష్టాలననుభవించిన ధగ్గుల మనస్తత్వం కఠినాతి కఠినంగా మారింది. వీరి జీవన విధానమే అరాజకం పాలైంది. సాంఘిక భద్రత ప్రతిపత్తికొరవైన వీరికి సంఘశ్రేయస్సును గురించి ఆలోచించే పరిస్థితి లేకపోవడం ఆశ్చర్యం ఏముంటుంది ? ఆవిధంగా ధగ్గులు భయంకరమైన బందిపోటు దొంగలుగా మార్పు చెందారు.

హత్యలు చేయడానికి కూడా ధగ్గులు వెనుదీయరు. అతిసాహసవంతంగా వీరు బందిపోట్లు నిర్వహిస్తారు. రాత్రిళ్ల ప్రయాణంచేస్తూ, ప్రయాణీలను దోచుకోవడం వీరికి వెన్నతోపెట్టినవిద్య.

చాలాకాలం క్రిందటి సంగతి. ఆంధ్రలో అనేక గ్రామాల్లో బందిపోట్లు జరుగుతున్నాయనే పుకార్లు వినిపించేవి. వీరు గ్రామంలోకి దండుగావచ్చి, గ్రామస్తులను ఒకచోటికి చేర్చి తమకు కావలసిన ధనాన్ని డిమాండ్ చేసి సేకరణ చేసుకొనేరువారు. వీరు తమ వెంట సలసలకారే నూనె డబ్బాలతోవచ్చి, గ్రామములు చెవుల్లో పోసేవారని చెప్పుకొనేవారు. ఈబందిపోట్లకు భయపడి గ్రామములు ముందుగానే జాగ్రత్తపడి తమవద్ద ధనాన్ని, సేకరించి బందిపోట్లకు ముట్టజెప్పేవారని కథలు కథలుగా చెప్పుకొనేవారు.

విలియంబెంటింగ్ కాలంలో సంఘ సంస్కరణల ధ్యేయంగా యిలాంటి నేరాలను అణచివేస్తూ, నేరస్థ జాతులకు ప్రత్యేక శిబిరాలను ఏర్పరచడం జరిగింది. వీటినే సెటిల్‌మెంట్‌కాలనీ అనేవారు బర్బర, జీవితాన్ని వదిలి, సాంఘిక ప్రతిపత్తితో కూడిన స్థిరజీవనాన్ని నేరస్థ జాతులకు సమకూర్చడమే దీనిలక్ష్యం. ఆంధ్రలో సీతానగరం, స్టువర్టుపురం యిలాంటి సెటిల్‌మెంటు కాలనీల్. వీటిని సాల్వేషన్ ఆర్మీవారు నిర్వహించేవారు.

చంబల్‌లో బందిపోట్లు యిప్పటికీ జరుగుతూనే వున్నాయి. సంచార తెగలలోని కొన్ని తెగలు యిటువంటి నేరస్థ పనులకు అలవాటుపడడం జరిగింది. ఆగవిక తెగల్లో నేరాలు బహుస్వల్పం. నేరాన్ని ఆటవిక తెగలు సహించవు, స్వచ్ఛమైన నిర్మల జీవితం ఆటవికులది.

అందువల్లన ధగ్గులు, కంజర్ ఐట్టులవంటి కొద్దిమంది కాలానుగుణ్యమైన పరిస్థితుల్లో నేరస్థ తెగలుగా ప్రకటింపబడినప్పటికీ యీ తెగలవృత్తి ఆటవికుల వృత్తిగా చెప్పడానికి వీలులేదు.



# 3

# ట్రైబల్ లైఫ్

పాతరాతియుగం, మానవ జీవన పరిణామక్రమములో ఒక దశ. కొత్త రాతియుగంలోనైతం వర్గాలు, వర్ణాలు లేవు. అప్పట్లో మానవులంతా ఒకేతెగ. ఒకే జీవన విధానం. నగ్నత్వం నుండి చెట్లబెరడులు, ఆకులతో శరీరాన్ని కప్పుకొని, కొండగుహల్లోనూ చెట్ల తొర్రల్లోనూ తలదాచుకొన్న కాలం వుంది. వ్యవసాయం చేయడం నేర్చుకొన్న తరువాతనే, మానవునికి స్థిరనివాసం ఏర్పడింది. పశుసంపద పెరిగింది ఆహారోత్పత్తి జరిగింది. వస్తువులు, ధాన్యం దాచుకోవడం, నిల్వచేసుకోవడం అమరింది.

ఆహారాన్వేషణలో, నివాసప్రాంతాలకొరకు, మనుగడ నిమిత్తం ప్రపంచ వ్యాప్తంగా మానవతెగలు ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి చొచ్చుకొని రావడం జరిగింది, యుద్ధాలు, ప్రాణనష్టం, ఆస్తినష్టం జరిగిపోయాయి.

కాలంతోపాటు మానవుని ఆలోచనా విధానం పెరిగింది. పెత్తనంకోసం, అధికారంకోసం పోటీలు జరిగాయి. సరిగ్గా ఆసమయంలో విజేతలు పరిపాలకులుగా, పెత్తందార్లుగా స్థిరపడగా, పరాజయంపాలైన తెగలూ, బలహీనమైన జాతులూ తలవంచాయి.

కానీ మరికొన్ని ఆదివాసతెగలు, మాతృదేశంలో అనాదిగా జీవిస్తున్న ఆదిమజాతులు, సరికొత్త పెత్తందారీ తెగలమధ్య, బానిసతనంగా తలవంచి పడి వుండడం యిష్టంలేక, కొండల్లోకి, అడవుల్లోకి వెళ్ళిపోయి తలదాచుకున్నాయి. తరాలు గడిచినా, కాలం దొర్లిపోతున్నా యీ ఆటవికతెగల జీవిన విధానంలో మార్పురాలేదు. మారడానికి యిష్టపడనూలేదు.

మైదానప్రాంతంలో సువిశాలమైన ప్రాంతాల్లో నాగరికత, సరికొత్త జీవన పరిస్థితులూ ఎంతగానో అభివృద్ధి పథంలో పురోగమిస్తున్నప్పటికీ, ఆదిమతెగలు

మాత్రం యీ నూతన వ్యవస్థలో యిమడలేకపోయాయి. మనుగడకొరకు ఒక ప్రాంతాన్నుండి, మరొక ప్రాంతానికి వలసలుపోతూ, తమ అనువంశిక ఆచార సాంప్రదాయాల్ని, అలవాట్లనే కలిగివుంటూ జీవించనారంభించాయి.

మరికొన్ని తెగలు పురాతన కాలంలోనే అనేక ప్రాంతాలకు వలసలు వెళ్ళిపోయాయి. అలాగే యిచ్చటికి వలసలు జరిగాయి. భారతదేశం నుండి యితర ప్రాంతాలకు ఏ చారిత్రక విభాతసంధ్యలమధ్య మాతృదేశాన్ని వదిలి, యితర ప్రాంతాలకు వలసలు వెళ్ళాయో యీ అధ్యాయంలో విపులీకరించబడింది. అలాగే యితరదేశాల్లోని ఆదిమతెగలను గురించికూడా తెలుపబడింది.

ప్రపంచ వ్యాప్తంగావున్న ఆదిమ సంచారతెగల జీవనసరళి, అలవాట్లు, పద్ధతులు ఆయా ప్రాంతాలనుబట్టి మారుతూవుంటాయి. ఆదిమతెగల, జీవన వైవిధ్యం తెలుసుకోదగింది. కానీ వారి మానసిక స్థితిగతులు సామాజిక జీవనం, అలవాట్లలో సారూప్యత నెలకొని వుంటుంది.

## జిప్సీలు

అతిప్రాచీనకాలంలో మానవతెగలు ఒకచోటనుండి మరొక ప్రాంతానికి వలసలు వెళ్ళడం జరిగింది. అప్పట్లో భూమండలం దట్టమైన అడవులతో నిండి వుండేది. ఆదిమానవులు వేటాడుతూ, ఆహారాన్ని సేకరించుకుంటూ వుండేవారు. కొంతకాలానికి తాము విడిది చేసివున్న ప్రాంతంలో మృగాలు, పక్షులకొరత ఏర్పడగానే మరొక ప్రాంతానికి వలసలు పోయేవారు. సుదూరప్రాంతాలకు ఈ వలసలు జరగడమేగాక, ఒక్కొక్కప్పుడు ఖండాంతరాలకు మానవతెగలు వలసలు వెళ్ళేవి.

శ్రీ చిఖుచమన్‌లాల్ జిప్సీలగురించి పెద్ద గ్రంధం రచించి, వారిపుట్టుక, పూర్వాపరాలు తెలియజేసాడు. ఆయన ప్రపంచం అంతా తిరిగి జిప్సీల గురించి సేకరించి, ప్రపంచానికి అందించారు. జిప్సీలు దాదాపు యూరపులోని అన్ని దేశాల్లోనూ వున్నారు.

జిప్సీలులు భారతదేశం నుండి యితర ఖండాలకు వలసలు వెళ్ళినట్లు మనుష శాస్త్రవేత్తలు చెబుతున్నారు. జిప్సీలు భారత ఖండాన్ని తమ మాతృస్థానంగా చెప్పుకుంటారు. పూర్వకాలంలో యితరఖండాల తెగలు భారతదేశంపై

దండెత్తినప్పుడు, మాతృదేశం నుండి జిప్సీలు ప్రాణభయంతో యితర ఖండాలకు వలసపోయి వుండవచ్చునని భావించబడుతోంది.

జిప్సీలు యూరపు ఖండంలో ఎక్కువగా కనిపిస్తున్నారు. క్రీ. పూ. మూడవ శతాబ్దంలో అలెగ్జాండరు దండయాత్ర జరిగినప్పుడు, యీ వలసలు జరిగి వుండవచ్చునని ఊహ. హంగేరీ, బల్గేరియా, బ్రిటన్‌లో, రష్యాలో జిప్సీలు నివసిస్తున్నారు.

హంగేరీలో జిప్సీలు తమ ప్రత్యేక అలవాట్లను కలిగి వున్నారు. వీరు అమెరికా, స్వీడన్, జర్మనీ, స్పెయిన్ దేశాల్లో నివసిస్తూ, ప్రత్యేక సంస్కృతిని అలవర్చుకొని వున్నారు. హంగేరీ జిప్సీల సాంఘిక పద్ధతులు, పంచాయతీలు, భాష దాదాపు భారతదేశానికి సంబంధించి వుంటాయి. వీరు పంజాబ్‌కు చెందిన వారని భావించబడుతోంది ఈ విషయాన్ని స్వయంగా జిప్సీలే చెప్పుకుంటారు. వీరిభాష సంస్కృతానికి సన్నిహితంగా వుంటుంది. అంతేగాక హిందీ, పంజాబీ, గుజరాతీ భాషల్లోని వేలాది పదాలు జిప్సీభాషతో కనిపిస్తాయి. వివాహపు పద్ధతులు, తదితర ఆచార వ్యవహారాలు కూడా హైందవ సంస్కృతితో సన్నిహిత సంబంధం కలిగివున్నాయి.

వారంలోని దినాలను లెక్కించుకునేటప్పుడు ప్రధమ దివస అని వ్యవహరిస్తారు. అన్యాయానికిగురై, స్థిరనివాస ప్రాంతంనుండి చెల్లాచెదరై. హింసకు గురైన జిప్సీలు ప్రపంచంలోనే చాలా హింసకు గురైనజాతిగా దయనీయమైన పరిస్థితులను ఎదుర్కొన్నారని చెప్పబడుతోంది. దేశదేశాల్లో కాందిశీకుల్లా చూడబడిన జిప్సీలు స్థానికులచే ఈసడించబడుతూ, ఆయాదేశాల్లోని ప్రభుత్వాల ఆదరాభిమానాలు కరువై, నిర్దాక్షిణ్యంగా హింసించబడినట్లు చరిత్రకారులు తెలియజేస్తున్నారు.

జిప్సీలు సంగీతప్రియులు. లలితకళలలో ఆరితేరినవారు. యూరపు, అమెరికా జిప్సీలు సంగీత విద్వాంసులు. ఆదేశాల్లో స్థిరపడిన జిప్సీలు సంగీత విద్వాంసులు. ఆదేశాల్లో స్థిరపడిన జిప్సీలు విద్యావంతులు. వీరిలో చాలామంది రచయితలు, కవులుగా ప్రసిద్ధులైనారు. కొందరు లాయర్లుగానూ, డాక్టర్లగానూ ఉన్నతమైన గౌరవాన్ని సంతరించుకొన్నారు.

జిప్సీలు పలురకాల వ్యాసంగాల్లో నైపుణ్యాన్ని సంపాదించుకున్నారు. వీరిలో ఎక్కువమంది వ్యాపారస్తులుగా చెలామణి అవుతున్నారు. ఒకనాడు ఇండియానుండి యితరదేశాలకు జీవనభృతికొరకు వలసవెళ్ళిన జిప్సీలు, స్థానిక సాంఘిక, రాజకీయరంగాల్లో పేరుప్రతిష్టలు పొందివున్నారు బల్గేరియాలో మునిసిపల్ కౌన్సిలర్లగా వున్నారు. పన్నెండుమంది పార్లమెంటు మెంబర్లుగా కీర్తి గడించారు.

జిప్సీలు నిజాయితీపరులు. వీరిలో ఈర్ష్యాద్వేషాలు లేవు. వీరిమధ్య హెచ్చుతగ్గులు లేవు. కానీ ఒక జిప్సీ మరొక జిప్సీని కలిసినప్పుడు ఎంతో చనువుగా, పరస్పరం చేసుకున్న ఒప్పందాన్ని అమలు పర్చడం, నిజాయితీతో సహాయసహకారాల్ని అందించుకుంటారు. పరస్పరం సహాయం చేసుకుంటారు.

తొలుత జిప్సీలు యూరపులో ఎప్పుడు ప్రవేశించారో యింకా పరిశోధించవలసివుంది. క్రీ. శ. 1322 నాటికే వీరినిగురించి చెప్పబడింది. ఆయాదేశాల చరిత్రల్ని పరిశీలించినప్పుడు, క్రీ. శ. 1340 లో కార్ఫ్యూలోనూ, క్రీ. శ. 1417లో మాల్‌దీవులు, హంగేరీ, జర్మనీ. స్విట్జర్లండులోనూ ప్రవేశించినట్లు తెలుస్తోంది. పారిస్‌లో వీరు ఎరుక (సోది) చెప్పేవారుగా తిరుగుతూ వుండేవారు. జాతకంపట్ల నమ్మకాలు అన్నిదేశాల్లోనూ అప్పటికీ, యిప్పటికీ వున్నాయిగదా! నేటికికూడా ఆటవిక తెగళ్ళలో ఎక్కువమంది జాతకం చెప్పుతూ కనిపిస్తూ వుంటారు.

క్రీ. శ. 1490లో వీరు ఇంగ్లాండులో ప్రవేశించారని తెలుస్తోంది. వలస వచ్చిన జాతిపట్ల అన్నిదేశాల్లోనూ చులకనభావం ఏర్పడుతుంది. వీరు ఇంగ్లండులో తొలుత అనేక బాధలు అనుభవించవలసి వచ్చింది. కొందరురాజులు వీరిని ఆదరించారు. మరికొందరు నిరాదరించారు. కొందరు ఉదారవాదులు వీరికి రక్షణ కల్పించారు.

మాతృస్థానం నుండి ఇతర ప్రాంతాలకు వలసపోయిన దశలో జిప్సీలు జీవన్మరణ సమస్యలను ఎదుర్కోవడం జరిగింది. కొన్ని దేశాల్లో వీరిని ప్రవేశించనీయలేదు. కనిపించిన జిప్సీలను కాల్చివేయమని ఉత్తర్వులిచ్చిన పాలకులు లేకపోలేదు. కొన్నివేలమంది జిప్సీలను బలవంతంగా ఓడలెక్కించి ఆఫ్రికాకు బాని

సలుగా పంపబడ్డ సంఘటనలు కూడా జరిగాయి. 16వ శతాబ్దంలో ఇంగ్లండులో జిప్సీలకు వ్యతిరేకంగా చట్టం చేయబడింది. కొన్నిదేశాల్లో వీరి సంతానాన్ని ఎత్తుకొనివెళ్ళి, బలవంతంగా మతం మార్పిడులు చేయించడం జరిగింది.

కొంతకాలానికి ఆయాదేశాల్లో జిప్సీలు స్థిరపడినారు. ఆవిధంగా వీరికి స్థిరనివాసం కల్పించిన దేశాల్లో హంగేరి మొదటిది. వీరు సంచారజీవితం గడప కుండా ఒకేచోట స్థిరపడుటకు హంగేరీ ప్రయత్నాలు చేసింది. సంచార జీవితం లోనే జిప్సీలకు ఆసక్తి ఎక్కువగా వుండేది. ఒకేచోట స్థిరంగా వుండడం జిప్సీ లకు నచ్చేదికాదు. వీరు స్వేచ్ఛా జీవితానికి అలవాటు పడినవారు కావడంచేత, రహస్యంగా తప్పించుకొని యితర దేశాలకు వలసలుపోవడం చేస్తూనే వుండేవారు.

హంగరీవంటి దేశాల్లో స్థిర నివాసం ఏర్పడిన తొలి దశలో కూడా వీర తమ పాత అలవాట్లను, ఆచారాలనే పాటిస్తూవచ్చారు. జీవనం కొరకు రకరకా వృత్తులను అవలంబించారు. తదుపరి బల్గేరియావంటి దేశాల్లో సంచార జీవితాన్ని వదలి, స్థిరనివాసులుగా వుండి, ఆదేశపు సాంఘిక పరిస్థితులకు అనుగుణంగా తమ జీవితాల్ని జిప్సీలు మలచుకున్నారు. చిన్న చిన్న వ్యాపారాలనుండి, పెద్ద వ్యాపారస్తులుగానూ, కొందరు పరిశ్రమల్ని నెలకొల్పుకొని వాటిని పెంపొందించు కుంటూ ఆర్థికంగాకూడా బలపడినారు.

రష్యాలో వీరు సోదరులుగా పిలువబడేవారు. రష్యనులు కొందరు జిప్సీ లను వివాహంచేసుకోవడం కూడా జరిగింది. రష్యాలో స్థిరపడిన జిప్సీలు తమ పూర్వ మత విశ్వాసాలను వదలుకోలేదు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, ఇంద్ర, వరుణ తదితర దేవతల్ని పూజిస్తూ, ఆయా పురాణ గాధల్ని చెప్పుకుంటూ వుండే వారు. రష్యన్ చరిత్రకారుడైన కాన్‌వైన్ వీరి మత విశ్వాసాలపై పరిశోధనల్ని గావించాడు. వీరికి పార్వతి ఇలవేల్పుగా, ఆదిశక్తిగా, తల్లిగా చెప్పుకొని పూజలు చేస్తూ, వుండేవారని ఆయన రచనల్లో చెప్పాడు. బ్రహ్మను బరమీఅని, ఇంద్రను ఇంద్ర అని, లక్ష్మిని లక్కీ అని ఉచ్చరించేవారట, వేదమంత్రాలను వీరు యాసగా ఉచ్చరించేవారు. ఓమ్ అనే పదాన్ని 'ఓమ్ని' అని వ్యవహరించేవారట, రష్యాలో జిప్సీల మత నమ్మకాలు హైందవ మతాన్ని చుట్టుకొనివుండేవని కాన్‌వైన్ తెలియ జేసారు.

బ్రిటన్‌లో కొన్నివేలమంది జిప్సీలు నివసిస్తున్నారు. 15 వ శతాబ్దం నాటికే వీరు బ్రిటన్ దేశానికి వచ్చారు. వర్షాకాలంలో మాత్రం ఒకేచోట స్థిరంగా వుండేవారు - ఆసమయంలో పిల్లలను స్థానిక పాఠశాలలకు పంపేవారు. వీరు యిచ్చట వడ్రగం, కమ్మరి, పనులుచేసేవారు. కుర్చీలు బల్లలు తయారుచేయడం, వాటికి రంగులు వేయడం, చిన్నచిన్న సూదులు తయారుచేసి అమ్మడం వీరి వృత్తులుగా వుండేవి. జిప్సీ స్త్రీలు క్రమబద్ధమైన, అనువంశిక ఆచారాలకు కట్టు బడి వుండేవారు. అవినీతి, అక్రమమైన పనులు చేసేవారుకారు. నిజాయితీ, క్రమశిక్షణతో మెలుగుతారు. పెద్దలు వీరిని తగు కట్టుబాట్లలో వుంచేవారు.

17, 18 శతాబ్దాలలో వీరు ఇంగ్లండునుండి అమెరికాకు వలసవెళ్ళినట్లు తెలుస్తోంది. అమెరికాలో జిప్సీలు ఆదేశపు వృత్తిపరమైన పనుల్లో శిక్షణ పొందారు. కార్లు, కార్‌వాన్‌లను నడిపే ఆధునికమైన వృత్తులను కూడా జిప్సీలు అలవర్చుకున్నారు. ఆధునిక నాగరికతకు అనుగుణంగా జిప్సీలు తమ జీవన విధానంలో అభివృద్ధి చెందారు. స్వీడన్, అమెరికాల్లోవీరు నాగరికులుగా వుండే వారు. గుర్రాలమీద స్వారీచేయడం నేర్చుకున్నారు. ఈ దేశాల్లో కూడా కొంతమంది జిప్సీలు జ్యోతిషం చెప్పి జీవించేవారు.

జిప్సీలు తమ కుల పెద్దలను రాజులని పిలిచేవారు తగాదాలు, కుటుంబ పరమైన వివాదాలు, ఆస్తి పంపకాల తగాదాలవంటి సమస్యలను పెద్దల పంచాయితీ ద్వారా పరిష్కరించుకుంటారు. 'జిప్సీట్రిబ్యునల్స్' అని యీ పంచాయితీలు పిలుబబడతాయి.

ఏనాడో తరాల క్రిందట మాతృదేశాన్నుండి వలసలు వెళ్ళి, దేశదేశాలు తిరిగి, అనేక అగచాట్లుపడి, తుదకు స్థిరపడిన దేశాల సాంఘిక పరిస్థితులను అవ లంబన చేసుకొని జిప్సీలు కాలానుగుణ్యమైన వృత్తి వ్యవహారాలను చేపట్టినప్పటికీ తమ అనువంశిక ఆచారాలను వదలిపెట్టలేదు. వీరు సంగీతప్రియులు, స్వేచ్ఛా జీవులు, స్వతంత్రమైన జీవనానికి అలవాటుపడిన వారు.

జిప్సీలు విలక్షణమైన సంచారతెగ.

హంగేరికి చెందిన జిప్సీలు ప్రధానమైన తెగకు చెందినవారు. జిప్సీలు ఇండియానుండి యితర ప్రాంతాలకూ వలసవెళ్ళినట్లు తెలుసుకున్నాం. వీరు చక్కగా పాడగలరు, నృత్యం చేయగలరు. రకరకాల పాటలకు బాణీలు

వినోదకరమైన సంగీతాన్ని సమకూర్చి పాడతారు. యూరపు అమెరికా అంతట తిరుగుతూ సంగీత ప్రదర్శనలు యిస్తారు. వీరు జరుపు ఆటపాటలు ప్రతి ఒక్కరినీ అలరిస్తాయి. వివిధ దేశాలు సంచరిస్తూ సుగంధ ద్రవ్యాలు, నికెలు, వెండి వస్తువులు అమ్ముతారు.

ఒక ప్రాంతంలో వీరికి స్థిరజీవనం కల్పించడానికి ఆయా దేశ ప్రభుత్వాలు ఎంతగానో కృషిచేసాయి. వీరు జర్మనీ, అర్జంటైనా, కెనడా, యునైటెడ్ స్టేట్స్ రష్యాలో ప్రపంచ నలుమూలలా విస్తరించి వున్నారు ఉత్తర భారతదేశంలోని గుడియాలోహర్లకు వీరికి పోలికలున్నాయి. భారతదేశంలో వీరు ఉత్తరప్రదేశ్, బొంబాయి, పంజాబు, కాశ్మీరు, రాజస్తాన్ మధ్యప్రదేశ్, ఢిల్లీప్రాంతంలో సంచారం చేస్తూ, వ్యాపారాన్ని కొనసాగిస్తూ వుంటారు. వీరు కమ్మరం, వడ్రంగం పనులు చేస్తారు.

ఢిల్లీ నగరంలో రోడ్లప్రక్క వీరు కొలిమిపెట్టి వ్యవసాయపనిముట్లు : తదితర వస్తువులను తయారుచేస్తూ వుంటారు. వీరు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లోని చిరు కోటకు సంబంధించినవారని తెలుస్తోంది, రాణాప్రతాప్ మొగలుల చేతిలో ఓడిపోయినప్పుడు. రాణాప్రతాప్ తన పరివారంతో కోటనువిడిచి, అడవులకు వెళ్ళిపోయినప్పుడు వీరు వివిధ ప్రాంతాలకు తరలివెళ్ళి, తలదాచుకున్నట్లు భావించబడుతోంది. సంచార జీవితంలో తమ పూర్వవైభవాన్ని కోల్పోయారు ఒక్కొక్క చోట పది. పదిహేను దినములుండి, స్థానికులకు కావల్సిన పనిముట్లు తయారుచేసి యివ్వడం పూర్తికాగానే, మరొక ప్రాంతానికి తరలివెళ్ళడం జరుగుతూ వుంటుంది.

ఇరానీలను జిప్సీలతో పోల్చవచ్చును. ఇరానీలు కూడా వివిధ ప్రదేశాలు సంచరిస్తూ, సుగంధ ద్రవ్యాలు వంటివస్తువులను అమ్ముకుంటూ జీవిస్తారు. వీరు ఇరానీ, హిందీ, ఉర్దూ భాషల్ని మాట్లాడగలరు.

సీ జిప్సీలు వీరిలో మరొక తెగగా భావించబడుతోంది. వీరు ఎల్లప్పుడూ నదపులమీద సంచరిస్తూ వుంటారు. సముద్ర ప్రయాణాలు వీరికి వెన్నతోపెట్టిన విద్యవంటిది. కనుక వీరిని సముద్రపు సంచార జాతులని పిలుస్తారు. దక్షిణ బర్మా కోస్తాంలో వీరు ఎక్కువగా కనిపిస్తారు. చైనాలో కాంటన్ తీర రాష్ట్రంలో వీరు జీవిస్తున్నారు.

జిప్సీలు మాతృదేశమైన భారతదేశాన్ని చారిత్రిక కాలంలో వదిలి. అనేక దేశాలకు వలసలుపోయి, స్థిరపడి క్రమంగా మెరుగైన జీవితాన్ని గడుపుతున్నారు. వీరు తెలివైనవారు. సంగీతప్రియులు. సంచారజాతులు చారిత్రికంగా, సాంఘికంగా అనేక కారణాలవల్ల ఏర్పడినట్లు చరిత్ర చెబుతోంది.

సంచారజాతుల్లో నీతి, నిజాయితీ ఎక్కువ కల్లాకపటం తెలియనివారు. కష్టపనిచేస్తారు ఆడంబరాలకు, ఆధునికతకు దూరంగా వుంటారు, జిప్సీ తెగయిలాంటిదే. ప్రపంచ వ్యాప్తంగా విస్తరించుకొన్న సంచార తెగయిదే పాత, కొత్తల మేలు కలియకకు జిప్సీ తెగ చిహ్నంగా నిలిచివుంది.

## రెడ్ ఇండియన్లు

భారతదేశపు ఆదివాసితెగల్లో రెడ్ ఇండియన్లు అత్యంత ప్రాచీనమైన తెగ, మాతృదేశమైన భారతదేశన్నుండి యూరపు, అమెరికాకు రెడ్ ఇండియన్లు వలసలు పోయినారు. బ్రిటిషువారు అమెరికాలో కాలుపెట్టేనాటికి, అక్కడ నివసిస్తున్న ఆదివాసి తెగ రెడ్ ఇండియన్లే. అమెరికా ఖండం భూమండలం మీద, మిగతా అన్ని ఖండాలకు వెనుకవైపు నెలకొని వుంటుంది. చాలాకాలందాకా మిగతా భూఖండవాసులకు అమెరికా ఖండాన్ని గురించి తెలియదు. ఏచీకటి కోణాల్లో రెడ్ ఇండియన్లు అమెరికా ఖండం చేరారో, ఏసాధనాలపై వారు అక్కడికి చేరారో తెలుసుకుంటే ఆశ్చర్యమేస్తూంది. ఆదివాసులకు ఎల్లలు తెలియవు. సంకుచిత భావం, స్వార్థం వీరిలో మచ్చుకైనా లేవు. ఈ ధరామండలంలో ఎవరు ఎప్పుడు, ఎక్కడికైనా సంచరించవచ్చుననీ, ఈ భూమి, నేల, నీరు అంతా అందరిదీ అని విశ్వసించే ఆదివాసులు వసుదైక కుటుంబీకులని చెప్పాలి

అమెరికా ఖండంలోని ప్రాచీన ఆదివాసులైన రెడ్ ఇండియన్లు చీకటి గర్భంలో దాగిన చరిత్రకు ప్రతినిధులని చెప్పవలసి వుంది. అప్పట్లో అమెరికా ఖండపు అడవుల్లో, నదీతీరాల్లో ఎచ్చలవిడిగా, స్వేచ్ఛగా సంచరిస్తూ రెడ్ ఇండియన్లు జీవిస్తూ వుండేవారు.

యూరపు ఖండంలో యితర ప్రాంతాల్లో కూడా కొంతమంది రెడ్ ఇండియన్లు నివసించుచున్నారు తొలిదశలో వీరు పశువుల కాపర్లు, అమెరికాలో గుర్రాల పెంపకం వుండేది. గుర్రాలను మచ్చికచేసుకొని, వాటితో వ్యవసాయిక

పనుల్ని నిర్వహిస్తూ వుండెవారు. పదహారవ సతాబ్దానికే గుర్రాలను వుపయోగించడంతో రెడ్ ఇండియన్లు నేర్పరులు.

పశువుల పెంపకం ప్రధానవృత్తిగా చాలాకాలంవరకు రెడ్ ఇండియన్‌లు జీవన భృతిని గడిపేవారు.

తొలికాలంలో అమెరికా ఖండంలో ఆదివాసులు రెడ్ ఇండియన్లు. దట్టమైన అరణ్యాల్లో, పచ్చని పర్వత సానువులు వీరి ఆవాసానికి అనువుగా వుండేవి. వందల, వేలసంవత్సరాలక్రితం, రెడ్ ఇండియన్లు అమెరికా ఖండానికి చేరి అచ్చట నివాసం ఏర్పరచుకోవడం చరిత్రకందని విషయమేకాదు. మానవశాస్త్రజ్ఞుల పరిశోధనలకు ప్రశ్నార్థకంగా నిలిచిచారనుటలో సందేహంలేదు. కొండగుహల్లో, అడవుల్లో, నదితీరాల్లో బయట ప్రపంచంతో ఏమాత్రం సంబంధంలేని అమెరికా ఖండంలో జీవిస్తూ వచ్చారు. అమెరికాకు తదుపరి కాలాల్లో దండెత్తివచ్చిన యూరోపియన్లు బ్రిటిషువారు స్థానికంగా జీవిస్తున్న పురాతన కాలంనాటి యీ రెడ్ ఇండియన్ తెగ ప్రజల్నిచూసి, వీరిని రెడ్ ఇండియనులు అని వ్యవహరించారు.

రెడ్ ఇండియన్లలలో అనేక ఉపతెగలు వున్నాయి. వీరిలో నవాజో అను తెగవారు అరిజోనా, న్యూమెక్సికోలో నివసించే ఆదిమ వాసులకు చెందినవారు. వీరు సంచార జీవులు, స్వేచ్ఛాజీవులు, పశువుల పెంపకం వీరివృత్తి, పశువుల మందలతో ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి సంచరిస్తూ, పశువులను మేపుకుంటూవుంటారు. వీరు కష్టజీవులు ప్రకృతి తాపానికి, ఒడిదుడుకులకు అలవాటు పడినవారు. పచ్చని గరికమైదానాలను వెతుక్కుంటూ వీరు తిరుగుతుంటారు. పశువులనగా ఉన్ని దట్టంగా పెరిగే జంతువులు. గొర్రెలు, అడవి గేదెలు వాగాబలసి వుంటాయి. వీటి శరీరంమీద మందంగా పెరిగిన రోమాలను కత్తిరించి, వాటితో కంబళ్ళునేసి అమ్ముకుంటారు. కంబళ్లనేయడంలో వీరి స్త్రీలు నేర్పరులు.

రెడ్ ఇండియనులు భారత సంతతికి చెందినవారు. కాలవైపరీత్యంవల్ల వీరు ఏనాడో యూరపు, అమెరికా ఖండాలకు వలసలు వెళ్ళినప్పటికీ, దైనందిన జీవితాన్ని తమ పూర్వీకుల నాటి ఆచార, సాంప్రదాయాలకు అనుగుణంగానే గడిపేవారు. వీరి వేషభాషలు భారతీయ సాంప్రదాయాన్ని ప్రతిబింబిస్తూ

వుంటాయి. ఉదాహరణకి వీరు కుక్కని 'సునకం' అంటారు. శునకం సంస్కృత పదం గదా వీరి భాషలో సంస్కృతపదా లెక్కువగా వుంటాయి.

తదుపరి కాలాల్లో వచ్చిన రాజకీయ పరిణామాలకు అనుగుణంగా వీరు ఆయా దేశాల పరిపాలనా వ్యవహారాల్లో యిమిడిపోయారు. వీరు ధైర్యవంతులు, పరాక్రమవంతులు. వీరిలో కొందరు యుద్ధవీరులుగా ప్రసిద్ధి చెందారు - సైనికులుగా వీరు అసమాన ధైర్య సాహసాలను ప్రదర్శించేవారు.

రెడ్ ఇండియన్ల పేరులోనే వీరు ఇండియా దేశస్తులని చెప్పకయే చెబుతున్నది. వేల సంవత్సరాల క్రితమే వీరు అమెరికా ఖండం చేరడమే ఆశ్చర్యం గొలిపే సంఘటన.

కొందరు భూగోళశాస్త్రవేత్తల అంచన ప్రకారం అప్పట్లో భూఖండాలన్నీ కలిసే వున్నాయనీ. అట్లాంటిస్ అనే భూభాగం ఆసియా అమెరికా ఖండాలనుకలిపి వుంచేదని, ఆకాలంలో ఆదిమతెగలు ఒకచోటినుండి మరొక ప్రాంతానికి యీ భూభాగం ద్వారానే వలసలు వెళ్ళినట్లు చెబుతున్నారు. తదుపరి అట్లాంటిస్ భూఖండం భూకంపాలద్వారా ధ్వంసమై, భూఖండాల మధ్య సముద్రాలు ఏర్పడినట్టు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భౌగోళికపరమైన ఘటనల పర్యవసానం జాతుల మధ్య, తెగలమధ్య దూరాన్ని పెంచాయి. శతాబ్దాలకాలం ఆయా ప్రాంతాల్లో వుండిపోయిన తెగల జీవన పరిస్థితుల్ని, పూర్వచరిత్రలన్నీ తాయమారు చేసింది.

ఏమైనప్పటికీ రెడ్ ఇండియన్ తెగలద్వారా ఇండియా, అమెరికాల మధ్య శతాబ్దాల, సహస్రాబ్దాల అనుబంధాన్ని దానితీరు తెన్నులూ తెలియవస్తున్నాయి. రాజకీయపరమైన వ్యత్యాసాలు, ఆర్థికపరమైన తారతమ్యాలు దేశాలమధ్య అంతరాల్ని పెంచి, సన్నిహిత బంధాన్ని త్రెంచివేసినప్పటికీ, ఒకనాటి చారిత్రికానుబంధం మాత్రం నిలిచే వుంటుంది.

ఆదివాసుల జీవిత చరిత్రలు, దేశదేశాల చరిత్రలకు మూలకందాలవుతాయి. ఆదివాసీతెగల ఉనికి, జీవనం విధానం మన పూర్వీకుల అలవాట్లను, ఆచారాల్ని తెలియజేస్తాయి. సంకర భూయిష్టమైన ఆధునికుల నాగరికత ఆదివాసుల స్వచ్ఛమైన, నిర్మలమైన జీవన సరళిముందు సిగ్గుతో తలవంచుకోవల్సిందే.

## ఎస్కిమోలు

ధరామండలం అంతా మానవుని ఆవాసయోగ్యమే. కొండలు, అడవులు, మైదానాలు, సముద్ర తీరప్రాంతాలు, ఉత్తరధృవ ప్రాంతాలు, ఎడారులు సైతం మానవునికి సాక్షీభూతాలుగాని నిలిచివున్నాయి.

ఆదివాస తెగల్లో ఎస్కిమోలు అత్యంత సాహసికులు, నిర్భయులని చెప్పాలి. వీరు నియోలితిక్ కాలానికి చెందినవారు. అతి ప్రాచీనతెగ, భూమండంలో ఎక్కడా చోటులేనట్లు, ఎస్కిమోలు ఉత్తర ధృవప్రాంతానికి వలసవచ్చి, అచ్చటనే స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు. మానవునికి అసాధ్యమైనదేదీలేదని ఎస్కిమోల జీవన విధానమే నిదర్శనం. ఉత్తర ధృవప్రాంతం విపరీతమైన మంచుతో నిండివుంటుంది. శరీరం గడ్డకట్టే చలి ప్రదేశం అది ఈ స్థలంలో నివసించడానికి, తెగింపు ధైర్యం అవసరం అని వేరే చెప్పనవసంలేదు. చుట్టూ తెల్లని మంచు, ఎల్లెడలా ఒకే వాతావరణం. రక్తం గడ్డకట్టే చలి ఎక్కడా చెట్లు, చేమలు, భూసారం, అంటూ వుండని ఉత్తర ధృవప్రాంతం, ఎస్కిమోలు అసాధారణమైన వాతావరణంలో నివసిస్తారు.

వీరు మంచుదిబ్బలపై ప్రయాణిస్తూ, ఆహార సేకరణ చేసుకుంటారు. వీటిని 'స్లెడ్జి' బండ్లు అంటారు వేట ప్రధానవృత్తిగా వుంటుంది. సూర్యరశ్మి నెలల తరబడి కనిపించని, ఉత్తరధృవప్రాంత లో నివసించే ఎస్కిమోలు సంచార తెగల్లో అతి సాహసవంతమైనది. ఈప్రదేశంలో నివసించడానికి తగిన దుస్తులు, పరికరాల్ని ఎస్కిమోలు తయారుచేసుకుంటారు. మృగాల చర్మంతో గుడారాలు నిర్మించుకుంటారు. మృగాలచర్మంతో గుడారాలు నిర్మించుకుంటారు. మృగల చర్మంతో గుడారాలు నిర్మించుకుంటారు. మృగచర్మంతోనే స్త్రీలు దుస్తులు తయారుచేస్తారు మగవారికి చలికితట్టుకోగలిగిన విధంగా 'సూట్' తయారు చేస్తారు దళసరి మృగచర్మంతో తయారుచేసిన దుస్తులు ధరించి, అచ్చటి శీతల వాతావరణాన్ని తట్టుకొని జీవిస్తారు.

వీరు మంచుగడ్డలతోనే యిండ్లు నిర్మించుకుంటారు. సూర్యరశ్మి, వేడిమి అక్కడ మచ్చుకైనా లేనందున, మంచుగడ్డలు కరగవు సోప్‌రాతితో లాంతర్లులా తయారుచేసుకొని, దీపపుబుడ్లుగా వాడుకుంటారు చెకుముకివంటి రాతితో నిప్పు చేసుకుంటారు. బ్లబ్బర్ కట్టెలను వంట చెరుకుగా వుపయోగించు

కుంటారు. కొన్ని కుటుంబాలు కలిసి ఒకే యింటిలో నివసిస్తారు. వీరిది సమిష్టి జీవనము మానవ సమాజానికి అతిదూరంగా ఒంటరి ప్రదేశంలో తమ జాతి తప్ప మరెవ్వరూ కనిపించనిచోట, సమిష్టి కుటుంబాలు పరస్పర ఆశ్రయంగా, ఆత్మీయతతో కలిసిమెలసి జీవిస్తారు. సమిష్టి కుటుంబాల్లో మోసం, కపటత్వం, అత్యాచారాలు మచ్చుకైనా వీరిలో కనిపించవు. ఒకరికి మరొకరు తోడునీడగా, ఐక్యతతో కలిసివుంటారు. జీవన పరిస్థితులు, వీరిని ఒకే బంధంతో కట్టిపడవేసాయి. వీరు ధైర్యవంతులు–సాహసికమైన తెగ. బ్రతకాలి, బ్రతకనివ్వాలి అనే మానవ ధర్మం వీరిలో ప్రతిబింబిస్తూ వుంటుంది.

'ఒకే జంతు తెగ ఏవిధమైన సంఘీభావంతో మెలగగలదో, ఎస్కిమోలు కూడా అలాంటి సమిష్టి జీవన విధానంలో అనివార్యమైన పరిస్థితుల్లో బ్రతుకులు వెళ్ళదీస్తున్నారు. ప్రపంచంలో వీరి జనాభా అతిస్వల్పం, వందల, వేలసంఖ్యలో వుంటారు. స్లెడ్జి బండ్లు మంచుగడ్డలపై జారుకుంటూ అతివేగంగా ప్రయాణిస్తాయి. వందలమైళ్ళు తక్కువకాలంలో ప్రయాణించవచ్చును.

చేపలవేట ప్రధానవృత్తి పెద్దపెద్ద చేపల్ని వేటాడి తింటారు. ఉత్తర ధృవప్రాంత వాతావరణానికి తగినట్లు పుట్టిపెరిగే జంతుజాలాన్ని సైతం వీరు వేటాడతారు. వేటాడిన చేపల్ని, జంతుల్ని వీరు సమానంగా పంచుకొని తింటారు. దాచుకోవడానికి స్వంత ఆస్తి అంటూ ఏమీ వుండదు. కనుక వీరిలో స్వార్థం, అహంకారం, దుర్బుద్ధి, స్వలాభాపేక్ష, దొంగతనం ఏవీ మచ్చుకైనా కనిపించవు. బ్రతకడానికి ఆహారంకావాలి దాన్ని ప్రతిరోజు సంపాయించుకుంటారు. ఏరోజు ఆహారం ఆరోజుకే ఖర్చుచేసుకుంటారు. మరుసటిరోజు తిండి, మరునాడే సేకరించుకుంటారు.

ఎస్కిమోల జీవన విధానం విచిత్రమైనది. ఆశ్చర్యకరమైనది. వీరిలో సంఘీభావం ఎక్కువ, స్వల్పసంఖ్యలో వున్న ఎస్కిమోలలో తమ జాతిపట్ల ఆదరణ, అభిమానం ఎక్కువ, అట్లాంటిక్ సముద్ర ప్రాంతాన్ని ఒకనాడు యితర భూఖండలతో కలిపే అట్లాంటిన్ భూఖండం కాలగర్భంలో కలిసి పట్టూరా సముద్రాలు మధ్యలో చిన్నా, పెద్ద భూఖండాలు అవతరించాయి. మానవుని వృత్తి, నైసర్గిక పరిస్థితులపైన ఆధారపడి వుంటుంది.

ఎస్కిమోల జీవన విధానమే కష్టభూయిష్టమైనది. అతిశీతల ప్రాంతమైన ఉత్తర ధృవప్రాంతంలో ఎస్కిమోలు వేలాది సంవత్సరాలుగా జీవితాల్ని గడుపుతున్నారు. దంపతి పెళ్ళి వీరిలో ఉంది. వీరిలో వృద్ధులు యిండ్లవద్దనే వుండిపోతారు. వేట సమయంలో ఎడపిల్లలు సైతం వేటలో పాల్గొంటారు. వీరి పెద్దలు చిన్న పిల్లలకు సైతం వేటాడవలసిన పద్ధతుల్ని చిన్ననాటినుంచే నేర్పడం జరుగుతుంది. తరతరాలుగా ఒకే జీవన విధానాన్ని అవలంబిస్తూ జీవిస్తున్న ఎస్కిమోల ప్రవర్తన, అలవాట్లు సమంజసమైన రీతిలో సాగుతూవుంటాయని వేరే చెప్పనవసరంలేదు యీధరామండలంలో ఎన్నో తెగలు, జాతులు నివసిస్తున్నాయి. నిరాడంబరులైన ఎస్కిమోల ఆటవిక, సంచారతెగల జీవన వైవిధ్యాన్ని మనకు తెలియజేస్తున్నాయి. ఎస్కిమో తెగను మానవతెగల్లో ప్రత్యేకమైన దాన్నిగా భావించవలసివున్నది.

## ఆదిమ తెగల ఆవాస కేంద్రం - ఆఫ్రికా

"వర్ణం" భాగోళికపరమైన శీతోష్ణస్థితి, అచ్చటి పరిసర వాతావరణంవల్ల ఏర్పడుతుంది. ఒక ప్రాంతంలో వుండే శీతోష్ణస్థితి, నేల, నీరు, గాలి భిన్నంగా వుంటాయి. ఒక్కో పరిసరాల్లో తెలుపు, మరొక శీతోష్ణస్థితిగతులున్నచోట ఎరుపు, యింకొక భౌగోళిక పరిసరాల్లో నలుపు వర్ణాలు ఆయాచోట్ల పుట్టిన జీవజాలానికి మనుష్యసంతతికి సంక్రమిస్తాయి.

వర్ణంవల్ల గొప్పకానీ, తక్కువగానీ ఏమి ఏర్పడదు, అది ప్రకృతి సిద్ధం, కాకపోతే నలుపు ఒకవర్ణంకాగా, తెలుపు మరొక వర్ణం, ఎరుపు మరొకటి మానవ సంతతికి ప్రకృతిపరంగా సంక్రమించిన యీ 'వర్ణం' వల్ల ప్రత్యేకత అంటూ ఏమీ వుండదు. చూసే దృష్టిలానేయీ తేడా వుంటుంది.

కానీ మానవుల్లోని యీ 'వర్ణభేదం' సమాజంలో అనేకమైన అనర్థాలకు తావిచ్చింది. నలుపు వర్ణాన్ని కించ భావంతోనూ, తెలుపు, ఎరుపురంగుల్ని అతి శ్రేయ భావంతోనూచూడ్డం అలవాటైంది.

ఆఫ్రికాలోని నీగ్రోలు, టింబువంటి అనేక తెగలు స్థానిక శీతోష్ణస్థితి. పరిసరాల ప్రకృతిసిద్ధమైన వాతావరణంతో ఏర్పడిన శరీరాకృతి మొగకట్టు. శిరోజాలు. రంగు ఒక ప్రత్యేకతగా ఏర్పడి వున్నాయి. వీరు నలుపు వర్ణం కలిగి వుంటారు. వేలాది సంవత్సరాల చారిత్రిక, భౌతిక పరిణామ క్రమంలో

ప్రపంచ వ్యాప్తంగా మానవ తెగలు ఒకచోటినుండి, మరొక ప్రాంతానికి మనుగడ కొరకు వలసలు పోవడం జరిగింది. నీగ్రోలుసైతం దట్టమైన ఆఫ్రికా కీకారణ్యాల్లో, మనుగడ సాధ్యంకాని వాతావరణ ప్రతాపాలనుండి బయటపడి అండమాన్ దీవులుకు ఒక తెగ వలస వచ్చింది.

ఇటీవలకాలందాకా ఆఫ్రికాఖండాన్ని గురించి మిగతా ప్రపంచానికి తెలియదు. దీనిని చీకటిఖండం అని పిలిచారు మానవ శాస్త్రజ్ఞులకు ఆఫ్రికా పరిశోధనా కేంద్రంగా నిలిచివుంది. ఆదిమానవుని పుట్టుపూర్వోత్తరాలు ఆఫ్రికాలో వెల్లడికాగలవని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు.

ఆఫ్రికాలోని జంతుజాలం ప్రాచీనకాలంనాటిదని పరిశోధనలో తేలింది. జంతువులమధ్య జంతువులానే ఆఫ్రికన్ ఆటవికతెగలు జీవించేవి. ఆకలివేసినప్పుడు వేటాడి వచ్చిమాంసం తింటూ బ్రతికేవారు. కొన్ని కొన్ని సందర్భాల్లో మృగాలు విజృంభించి, మీదపడి గుంపులోని ఒకర్నో, యిద్దర్నో చంపివేసేవి. జీవనమే ఒక పోరాటంగా, ఆఫ్రికాలో ఆదిమతెగలు, మిగతా ప్రపంచం అంతా అభివృద్ధి దశలోవున్న ఆధునిక కాలందాకా, చీకట్లోనే తచ్చాడుతూ జీవించసాగాయి.

ఆఫ్రికాలో టింబు గిరిజనతెగ, తతిమ్మాతెగలకంటే ముందంజలో వుండేది. ఆఫ్రికానుండి నీగ్రోలు విశాల ప్రపంచంలోకి అనేక ప్రాంతాలకు వలసలు వెళ్ళాయి. మనదేశంలోని అండమాన్ దీవుల్లో ఈతెగ స్థిరనివాసం ఏర్పరచుకున్నది. నీగ్రోయిడ్స్ అండమాన్ దీవుల్లో, తమిళనాడులోని నీలగిరికొండల్లో నివాసం వుంటున్నవి. కాలంతో వచ్చిన మార్పుల్నిబట్టి, స్థానిక వాతావరణంలో, పరిసరప్రాంతాలతో సర్దుబాటుఅయి, మార్పులకు లోనయ్యాయి.

నీగ్రోలు సాహసవంతులు. ఆత్మాభిమానం గలవారు. తమ సాంప్రదాయాల్ని, అలవాట్లనీ వదులుకోకుండా, తపుదైన జీవనసరళిలోవుంటూ వస్తున్నారు. పండుగలు ఉత్సవాల్లో ఆనందంతో కేరింతలు కొడుతూ నృత్యములతో, పాటలతో వినోదిస్తారు.

ఆఫ్రికాను శ్వేతజాతీయులు ఆక్రమించుకొని, పరిపాలన నెరపుతూ అధిక సంఖ్యాకులైన నీగ్రోలమీద ఆధికారం చెలాయిస్తూ వుండేవారు. తమ మాతృ

భూమిలోనే నీగ్రోలు బానిసలుగా జీవించవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈస్థితితో బంటు గిరిజనతెగ సంఘటితమైంది. ఆఫ్రికాలోని నీగ్రోలందరూ ఏకమైనారు. ప్రపంచంలోని సమస్త మానవులూ అనుభవిస్తున్న మానవహక్కులు, స్వేచ్ఛా జీవితం తమకుకూడా కావాలని ఎలుగెత్తి చాటారు. శతాబ్దాలతరబడి సాగిన వీరి ఉద్యమం నెల్సన్ మండేలా నాయకత్వంలో సాగింది. చివరకు ఇటీవల కాలంలో ఆఫ్రికాలో శ్వేతజాతి ప్రభుత్వం అంతరించి, నీగ్రోజాతి పాలన ప్రారంభమైంది. నీగ్రోల ధైర్యసాహసాలు, ఐక్యతను ప్రపంచం అంతా ప్రశంసించింది.

నీగ్రోలు తెలివైనవారు. సాహసికులు. దూరతీరాలకుసైతం నిర్భీతితో ప్రయాణించగల ధైర్యవంతులు. దట్టమైన అడవుల్లో, కొండల్లో, కోనల్లో, నదీ తీరాల్లో భయంకర క్రూరమృగాలతో సహజీవనచేసిన జాతియిది. ప్రపంచంలోనే నీగ్రోజాతి ప్రత్యేకమైనది. మానవతెగల్లో ప్రాధాన్యతను సంతరించుకొని, తమ వునికిని కాపాడుకొన్న నీగ్రోజాతి ప్రశంసదగ్గది.

మానవజాతులు అనాదినుంచీ మనుగడకొరకు, పోరాటాలు జరుపుతూనే వస్తున్నాయి. కొన్నితెగలు చారిత్రక పరిణామక్రమంలో సాహసవంతమైన పాత్ర నిర్వహించగా, మరికొన్ని దుర్బలమై కాలగర్భంలో అంతరించిపోయాయి. మరి కొన్నితెగలు అనామకంగా పడివున్నాయి. నీగ్రోతెగ కాలంతెచ్చిపెట్టిన ఆటు పోట్లకు గురైకూడా, తిరిగి తలెత్తుకొని నిలబడడం నీగ్రోతెగకు చరిత్ర గొడుగు పట్టింది. చారిత్రక విఘాతసంధ్యల మానవకధ వికాసమెట్టిద ? అని ప్రశ్నించిన మహాకవికి నీగ్రోజాతి సమాధానంగా నిలిచింది.

ఆఫ్రికన్ గిరిజనతెగల జీవితవిధానం ప్రత్యేకమైనది. సాంప్రదాయికమైన ఆచారాలు, అలవాట్లు కలిగి, నీగ్రోలు అనువంశికమైన జీవనసరళిని అనుసరిస్తారు.

### ఆఫ్రికా సలుమూలలా విస్తరించిన ఆదిమతెగలు

ఆఫ్రికాఖండం ఆదిమతెగల నివాసకేంద్రంగా వుండడమేగాకుండా, ప్రాచీన మానవుని వునికి, జీవన పరిస్థితులను తెలియపర్చే పరిశోధనాకేంద్రంగా వుంది. ఆఫ్రికాలో అనేక ప్రాంతాల్లో భిన్న ఆచారాలుగల అటవికతెగలు నెల కొని వున్నాయి. నేటికాలంలో 'దక్షిణాఫ్రికా' ఒకదేశంకాగా, ఉత్తర, మధ్య,

దక్షిణ, తూర్పు ప్రాంతాల్లో మరెన్నో దేశాలు అవతరించి స్వతంత్ర్య రాజ్యాలుగా అవతరించి స్వతంత్ర్య రాజ్యాలుగా కొనసాగుతున్నాయి.

వీటిల్లో రువాండా, బురుండీ దేశాలు స్వతంత్ర్యరాజ్యాలు అయితే వీటి మధ్య తెగలపోరాటాలు జరుగుతూ మధ్య మధ్య రక్తపాతం జరుగుతూ వస్తున్నది. రువాండాలో హుటుతెగ ప్రధానమైంది. బహుటు, బహువాయితతెగలు. గుయానా బిసావులో ఆటవికతెగలు నివసిస్తున్నాయి. రువాండా మధ్య, తూర్పుఆఫ్రికాలో నెలకొనివుంది. రువాండాను ఆనుకొనివున్న మరొక చిన్నరాజ్యం బురుండీ.

సెనగల్ ట్రైబల్‌దేశం పశ్చిమ ఆఫ్రికాలో వున్నది. జాంబెసీనదీ పరివాహకప్రాంతం జాంబియా. ఉగాండా తూర్పుఆఫ్రికాలోవున్న దేశం. పశ్చిమ ఆఫ్రికాలోవున్న వరొక దేశం సియెర్రా లియోన్. ఇక్కడ ఆటవికతెగలు నివసిస్తున్నాయి. గినియా, లైబీరియాల సరసన ఇది నెలకొనివుంది. దక్షిణ, మధ్య ఆఫ్రికాలోవున్న జింబాంబ్వే ఆటవిక తెగలకేంద్రం. కాంగోలో ఆదివాసతెగలు నివసిస్తున్నాయి.

ఆఫ్రికా అంతటా ఆటవికతెగలు విస్తరించుకొని వున్నాయి. దక్షిణాఫ్రికాలో బంగారుగనులు నెలకొనివున్నాయి. నేటాల్, ట్రాన్స్‌వాల్‌లు యితరప్రాంతాలు. దక్షిణాఫ్రికాలో బంటు, టింబుతెగలు ముఖ్యమైనవి. దక్షిణాఫ్రికా దక్షిణపుచివరి కొన గుడ్‌హోప్ అగ్రంగా పిలువబడుతోంది ఇండియా చేరుకోవాలని సముద్ర ప్రయాణం చేసిన కొందరు ప్రసిద్ధ నావికులు గుడ్‌హోప్ అగ్రం చేరుకోవడం కద్దు. ప్రపంచానికి ముఖకేంద్రంగా, నావికాప్రయాణానికి దిక్సూచిగా గుడ్‌హోప్ అగ్రం నెలకొనివుంది.

ఆఫ్రికాఖండం నేటి ఆధునికకాలంలో కాలానుగుణమైన రాజకీయ పరిణామాల ఫలితంగా ఎన్నో దేశాలుగా చీలిపోయినప్పటికి, ఒకప్పుడు అవిభాజ్యంగా వున్న ఆఫ్రికాలోని ఆటవికతెగలు వాటి జీవనవిధానాన్ని, అలవాట్లును, ఆచార సాంప్రదాయాల్ని కొనసాగిస్తూనే వున్నాయి.

ఆఫ్రికా నీగ్రోలు ధైర్యవంతులు. సాహసికులు. వీరు నాగరికులకేమాత్రం తీసిపోనట్లు, సాంఘిక, రాజకీయరంగాల్లో ముందంజలో వున్నారు. దక్షిణాఫ్రికాలో శ్వేతజాతి పాలనపై దీర్ఘకాలిక పోరాటాన్ని జరిపి, టింబు తెగనాయకుడైన నెల్సన్‌మండేలా ఆధ్వర్యంలో నీగ్రోలు స్వయంపాలనను సాధించారు,

## పిగ్మీలు

మలేసియా తీరప్రాంతంలోనూ, ఆస్ట్రేలియాలోనూ నివసించే పిగ్మీలు ప్రత్యేకమైనతెగకు చెందినవారు. వీరికి ప్రత్యేకమైన సాంప్రదాయాలు, మతపరమైన నమ్మక విశ్వాసాలు వున్నాయి. పిగ్మీల జీవనసరళి విచిత్రమైనది. చారిత్రక పరిశోధకులు పిగ్మీతెగపై అనేక పరిశోధనలు చేసారు. పిగ్మీలు ఏకపత్నీ వ్రతులు. వీరి కుటుంబ జీవనం నిర్దుష్టంగా వుంటుంది. అయితే వీరిలో విడాకుల పద్ధతికూడా ఆచరణలో వుంది వీరికిపుట్టిన సంతానం తల్లీ, దండ్రీ యిద్దరూ పంచుకుంటారు.

అండమాన్ దీవుల్లోనూ, మలేసియాలోనూ నివసించేపిగ్మీలు అడవులను ఆశ్రయించుకొని జీవిస్తారు. వీరికి చెట్లపై సర్వాధికారం వుంటుంది. ఎవరికి ఎన్నిచెట్లు వున్నాయనే అంశంమీద వీరు గొప్పగా భావించబడతారు. చెట్లు వీరి ఆస్తిగా చెలామణీ అవుతాయి. రకరకాల పూలు, ఔషధమూలికలు, కలప తదితర అటవీఆస్తి వీరిసొత్తు.

ఆస్ట్రేలియా సంచారజాతుల్లో మరొక ప్రత్యేకమైన పద్ధతి అమల్లో వుంది. వీరికి కులపెద్ద సర్వాధికారిగా వుంటాడు. తెగలోనివారంతా కులపెద్ద చెప్పినట్లు నడుచుకుంటారు. తెగలో ఎవరైన నేరంచేస్తే బహిరంగ ప్రదేశంలో పంచాయతీ పద్ధతిలో నేరాన్ని కులపెద్దలు విచారిస్తారు. నేరస్తున్ని బహిరంగ ప్రదేశంలో నిలబెట్టి, దూరాన్నుండి కులపెద్ద తనవద్దవున్న ఆయుధాన్ని నేరస్తునిపైకి విసురుతాడు. అవిధంగా నేరవిచారణ ప్రారంభమవుతుంది. విసిరిన ఆయుధంబారి నుండి నేరస్తుడు తప్పించుకోవాలి. అప్పుడు అతను నిర్దోషిగా ప్రకటింపబడతాడు. ఆయుధం ఆతనికి తగిలి దెబ్బతగిలితే, దాన్నే శిక్షగా భావించి, హెచ్చరించి వదిలివేస్తారు. అతను చేసిన తప్పుకు శిక్ష విధించబడిందని తలుస్తారు.

పిగ్మీలు వారి సమాజాన్ని గౌరవిస్తారు. ప్రేమిస్తారు. ఆస్ట్రేలియా వాసుల్ని ఆస్ట్రిలాయిడ్స్ అంటారు. ఆఫ్రికానీగ్రోల మాదిరిగానే, ఆస్ట్రిలాయిడ్స్ కూడా మనదేశంలోనూ ప్రవేశించారు. బెంగాల్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్‌లో కొంతభాగం ఆస్ట్రిలాయిడ్ తెగలు విస్తరించాయి.

ఆస్ట్రిలాయిడ్స్ ప్రాచీనమైనతెగ. నీగ్రోలతోపాటు ఆస్ట్రిలాయిడ్స్ ప్రాచీన కాలంలోనే యితర ప్రాంతాలకు వలసలు వచ్చారు. ప్రపంచంలోని అనేక ప్రాంతా

లకు నీరు తరలివెళ్లారు. ప్రత్యేకమైన ఆచారవ్యవహారాలు, అలవాట్లుగల తెగ యిది. భూమండలంమీద నెలకొనివున్న భూఖండాలకు దిగువన, చుట్టూరా సముద్రం ఆవరించుకొనివున్న ఖండం యిది. దట్టమైన అరణ్యాలు, కొండలు యిచ్చట నెలకొని వున్నందున ఆటవికతెగలకు ఆస్ట్రేలియా ఆవాసయోగ్యంగా వుంది. ఆస్ట్రేలాయిడ్స్ నేర్పరులు. చురుకైనతెగ. సంచారతెగల్లో వీరిది విలక్షణమైనతెగ

## ఆరంట్ తెగ

ఆస్ట్రేలియాఖండం ఆదివాసులకు ప్రధాన కేంద్రంగా వుంది. దాని భౌగోళిక స్వరూపం, శీతోష్ణస్థితి, దట్టమైన అడవులు నెలకొని వుండడానికి అనువైనది. అంతేగాక భూఖండాలకు దూరంగా, వంటరిగా చుట్టూరా సముద్రం ఆవరించుకొని ఆస్ట్రేలియా నెలకొనివుంది. అందువలన స్థానిక ఆటవికతెగలు విచ్చలవిడిగా సంచరిస్తూ వుండేవారు. ఇక్కడ నుండి యితర భూఖండాలకు ఆస్ట్రేలాయిడ్ తెగలు వలసలు పోయాయి. ప్రపంచంలోని అనేకప్రాంతాల్లో ఆస్ట్రేలాయిడ్స్ జీవనం ఏర్పరచుకున్నాయి.

మధ్య ఆస్ట్రేలియాలో నివసించే ఆమంటన్ తెగ సంచారజీవనాన్ని గడుపుతూ వుండేది. నిరంతర సంచార జీవితానికి వీరు అలవాటుపడ్డారు. వీరికి సరైన వస్త్రధారణ వుండదు. ఏది లభ్యమైతే అదే ఆహారంగా స్వీకరిస్తారు. చేపలు, వన్యమృగాలు, ఆకులు, దుంపలు వీరి ఆహారంగా వుంటుంది. దొరికిన దానితో తృప్తి పడతారు.

అరుంటన్ తెగ కళాత్మకమైన ప్రదర్శనలు యిచ్చి, జీవనం గడపడం అలవాటు చేసుకున్నారు. వినోద ప్రదర్శనలుచేసి, ప్రదర్శకులను మెప్పించి, వారిచ్చేదానితో జీవనం గడుపుతారు.

ఆస్ట్రేలియాలో ఎన్నో ఆటవికతెగలు నివసిస్తున్నాయి. ఏతెగకు ఆతెగ ప్రత్యేక లక్షణాలను కలిగి వుంటుంది. వీరికి తమ పూర్వీకులనుండి సంక్రమించిన అనువంశిక ఆచారాలు, సాంప్రదాయాలువున్నాయి పండ్లు, దుంపలు ఎక్కువగా లభించేకాలంలో అధికంగా సేకరించుకొని, నిల్వచేసుకుంటారు. వేటాడిన మృగమాంసం సమంగా పంచుకుంటారు,

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ప్రధాన మానవతెగలలో ఆస్ట్రిలాయిడ్స్ ఒక ప్రధానమైన తెగగా మానవ పరిశోధనా శాస్త్రజ్ఞులచే గుర్తించబడింది. అస్ట్రిలాయిడ్స్, నీగ్రోయిడ్స్, మాంగోలాయిడ్స్ భారతదేశంలో స్థిరపడిన అటవికతెగలకు మూలంగా వున్నాయి. ఆస్ట్రేలియా ఒక పరిశోధనాఖండం.

పిగ్మీలు మలేసియాకు వలసపోవడం జరిగింది. కోల్ అను సుప్రసిద్ధ పరిశోధకుడు పిగ్మీలపై, వారి జీవనవిధానంపై విస్త్రితమైన పరిశోధనలు జరిపాడు. 'ది పీపుల్స్ ఆఫ్ మలేసియా' అను గ్రంథంలో ఈయన పిగ్మీల జీవనసరళిపై అనేక గ్రంథాలు రచించాడు.

ఆరుంటన్‌లు, పిగ్మీలు దక్షిణభారతంలో ప్రవేశించిన ఆదివాసితెగలు ఒకే ఖండంనుండి యితర ప్రాంతాలకు వలసలుపోయి, స్తానిక పరిసర వాతావరణంతో సర్దుబాటు జరిగి' మనుగడ సాగించడానికి అలవాటు పడినారు.

ప్రాచీనకాలంలో యిలాంటి వలసలు అనివార్యంగా జరిగాయి. ఆదివాస తెగల జీవనసరళి మన ప్రాచీనతను తెలియపరుస్తోంది. అంతేకాదు. ఆటవిక తెగల అలవాట్లు, జీవనవిధానం, మానవుని ప్రాథమిక దశను తెలియజేస్తుంది. ఆస్ట్రేలియాఖండం మానవతెగల ప్రథమదశనీ, వారి అలవాట్లనీ మనకు గుర్తు చేస్తూ వుంటుంది.

ఆస్ట్రిలాయిడ్స్ ఒకనాడు ఆస్ట్రేలియా నుండి వచ్చినట్లు చెప్పబడుతున్నప్పటికీ, ఆదునికకాలంలో గుర్తుపట్టలేనంతగా వీరి జీవన విధానంలో మార్పులు సంభవించాయి. చారిత్రక పరిణామక్రమంలో యిలాంటి మార్పులు, చేర్పులు మానవుని జీవనప్రవంతిలో వచ్చి చేరినప్పటికీ, మానవులంతా వసుదైక కుటుంబానికి చెందినవారేనని ఆదివాసతెగల చరిత్ర రుజువు చేస్తున్నది.

**వెద్దాలు**

శ్రీలంక సుందరమైన ప్రాంతం. ఒకప్పుడు భారతదేశంలో అంతర్భాగంగా దక్షిణాన ధనుస్కోడి భూభాగానికి అతుక్కొని వుండేది. లక్షలాది సంవత్సరాల కాలక్రమంలో, భూకంపాలు. వరదలు సంభవించి, ధనుష్కోటినుండి నేటి శ్రీలంక భూఖండం విడివడి, అప్పటికి 20 మైళ్ళలో హిందూమహాసముద్రంలో నిలిచిపోయింది. గోండ్వానా కాలంనాటికి యీ పరిణామం జరిగి వుంటుం

దని శాస్త్రజ్ఞులు వూహిస్తున్నారు. చుట్టూ సముద్రం ఆవరించుకొని, మధ్యలో వున్న భూఖండాల్ని 'లంకలు' అని పిలుస్తారు. ప్రపంచ వ్యాప్తంగా యిలాంటి లంకలు ఎన్నో నెలకొని వున్నాయి.

కానీ శ్రీలంక నైసర్గిక స్వరూపమే వేరు. చుట్టూరా సముద్రం మధ్యలో లంక. రామాయణ కాలంనాడు దీనిని 'లంకా ద్వీపం' అని వ్యవహరించేవారు. రామాయణకాలంనాడు దీనిని 'లంకాద్వీపం' అని వ్యవహరించేవారు అసురులు అప్పట్లో ఈ ద్వీపాన్ని పరిపాలించేవారు. రావణాసురుడు లంకను పరిపాలించే రోజుల్లో అయోధ్య రాజకుమారుడైన శ్రీరామచంద్రునితో, తనచెల్లెలు శూర్పణఖ ద్వారావైరం ఏర్పడడం, శ్రీరామచంద్రుని సతీమణి సీతను రావణాసురుడు అపహరించి, లంకలో అశోకవనంలో దాచిపెట్టడం, కిష్కంధవాసులైన వానరుల సహాయంతో శ్రీరామలక్ష్మణులు, లంకపై దాడిచేసి సీతను విడిపించుకొని పోవడం రామాయణ కావ్యం ద్వారా అందరికి తెలిసిందే.

తదువరి కాలాలలో శ్రీలంక అని లంకాద్వీపం వ్యవహరింపబడుతున్నది. చారిత్రక కాలాలలో ఈద్వీపంలో 'వెద్దాలు' అని పిలువబడే ఆటవికజాతి యిచ్చట నివసిస్తూవుండేది. వెద్దాలు ఆదివాసులు. లంకా నలువైపులా దట్టమైన అడవులు విస్తరించుకొని వుండేవి. మహావలిగనది పరీవాహకప్రాంతం అంతటా చెట్లు, చేమలతో నిండివుండేది. గాలేతీరం, జాఫ్నా, కన్ కేశన్ తురాయి, కాండిపర్వత లోయలు ఆటవిక తెగలతో నిండివుండేది.

తలైమన్నారు ప్రాంతం అంతటా గుండ్రని ఆకారంలో సముద్రతీరం నెలకొనివుంది. వెద్దాలు చేపలవేట వృత్తిగా డింగీలు కట్టుకొని, సముద్రంమీద వేటాడుతూ జీవించేవారు. దట్టమైన అడవులతో కూడిన మిశ్రక పర్వతప్రాంతంలో వన్యమృగాలను వేటాడి, జంతుమాంసం తినేవారు. ఆదివాసులైన వెద్దాతెగలతో లంకాద్వీపం నిండివుండేది.

క్రీ. పూ. అయిదవ శతాబ్దంలో బెంగాల్ నుండి శ్రీవిజయ లంకపైదండెత్తి, లంకను ఆక్రమించుకొని పరిపాలన చేయడం జరిగింది. ఈదశలో భారతసంతతి లంకలో పెద్దఎత్తున ప్రవేశించి, స్థిరపడిపోయింది. ఈసంతతే తదువరి సింహళీయులుగా పిలువబడినారు. ఈ సందర్భంలో వెద్దాలు కొండలలోకి, అడవులలోకి పరిమితమై జీవించసాగారు.

లంక అంతటా స్థానిక ఆదివాసుల పెత్తనం, శ్రీవిజయ దండయాత్రలతో అంతరించింది. వెడ్డాలు విల్లు, అంబు ధరించేవారు. అడవులలో మృగాలను వేటాడడం, సముద్రతీర ప్రాంతాలలో చేపలవేట, వీరికి జీవనాధారంగా వుండేది. ఇతర ప్రాంతాలనుండి దండయాత్రల వలన, ప్రతిదేశంలోనూ స్థానికంగా నివసించే ఆటవికుల జీవనవిదానం అలజడికి గురిఅవుతూ వస్తున్నది. తదుపరి తమిళ ప్రాంతాలనుండి ఎలారన్ లంకపై దండెత్తడంతో తమిళులు లంకలో ప్రవేశించారు. దీనితో స్థానికులైన వెడ్డాలు అనామకమైన జీవితాన్ని గడపవలసి వచ్చింది.

వెడ్డాలు అతిప్రాచీనకాలానికి చెందినవారు.

## చక్మా గిరిజనులు

త్రిపురలో నివసించే గిరిజన తెగలలో చక్మాతెగ ఒకటి. దక్షిణ త్రిపురలో చక్మాలు అధికంగా నివసించేవారు. వీరు సౌమ్యులు. త్రిపుర-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో నివసిస్తూ, చేపలువేట, అటవీసంపదపై ఆధారపడతారు. వున్న దానితో తృప్తిపడే జాతి.

ఆధునిక కాలంలో వచ్చిన సాంఘిక, రాజకీయ పరిస్థితులు చక్మా గిరిజనుల జీవన విధానాన్ని, ఉనికిని తారుమారు చేసాయి. భరత దేశస్వాతంత్ర్యం లభించే తరుణంలో, చక్మాలు నివసిస్తున్న ప్రాంతం అప్పటి తూర్పు పాకిస్తాన్‌లోకి చేరింది. నేటి బంగ్లాదేశ్‌లో నివసించవలసిన పరిస్థితి ఏర్పడింది. అవిభక్త భారతదేశంలో త్రిపురలో సాటిగిరిజనుల సహచర్యముతో కలిసిమెలసి నివసిస్తున్న చక్మాతెగ, దేశవిభజనలో పరాయిదేశవాసులుగా మారిపోవలసిన దుస్థితిని చక్మాలు వ్యతిరేకించారు. భారతదేశంలోనే వుండిపోతామని ఆందోళన చేసినప్పటికీ, వీరు నివసిస్తున్న ప్రాంతాం బంగ్లాదేశ్‌లో కలిపివేయబడింది.

చక్మాలు బౌద్ధులు, ప్రశాంత జీవనానికి అలవాటుపడినవారు. బౌద్ధ సాంప్రదాయికులు కనుక, హింస దౌర్జన్యాలు తెలియనివారు. కానీ హఠాత్తుగా తాము ముస్లిం దేశంలోకి చేర్చబడినందున, వారి జీవన విధానం, మతపరమైన విశ్వాసాలు స్వేచ్ఛగా అనుభవించడానికి అవరోధం ఏర్పడింది. కానీ తప్పని పరిస్థితుల్లో జీవనం చేయవలసి వచ్చింది.

ఇస్లాం దేశమైన అప్పటి తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వంలోనూ, నేటి బంగ్లాదేశ్ పరిపాలనలోనూ చక్మాలకు న్యాయం జరగలేదు. పైగా మతరీత్యా

బౌద్ధులైన చక్మాలను చులకనగా చూడడం, ఈ తెగపై దౌర్జన్యాలు అరాజక కృత్యాలు పెచ్చరిల్లాయి. ఎంతో ఓర్పుతో, సహనంతో చక్మాగిరిజనులు స్థానికులతో సహజీవనానికి ప్రయత్నించినప్పటికీ చక్మాగిరిజనులపై అత్యాచారాలు వేధింపులు, దౌర్జన్యకాండ మితిమీరగా, చక్మాలు సరిహద్దులుదాటి, త్రిపురరాష్ట్రంలోకి వలసవచ్చారు. చక్మా కాందిశీకుల్ని భారతప్రభుత్వం, ఆదుకొని తాత్కాలికంగా వారికోసం శిబిరాలను ఏర్పాటు చేసింది, కానీ తిరిగి బంగ్లాదేశ్‌కు తరలి వెళ్ళమని చక్మాలనుకోరింది. అంతేగాక భారతప్రభుత్వం, బంగ్లాదేశ్ ప్రభుత్వంతో చర్చలు జరిపి చక్మా గిరిజనులను వెనక్కిపిలిపించుకొని, వారి నివాస స్థానానికి తరలించమనికోరింది.

కానీ చక్మాగిరిజనులను తరలించుకొని నారి నివాస ప్రాంతాల్లో వారికి రక్షణ కల్పించడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదు. ఎట్టకేలకు భారతప్రభుత్వం కోరికపై, బంగ్లాదేశ్ ప్రభుత్వం చక్మా గిరిజనులను స్వదేశం రప్పించడానికి అంగీకరించినప్పటికీ తరలింపు ఒక సమస్యగా మారింది. చక్మాగిరిజనుల భారతదేశంలోనే వుండిపోతామని, గట్టిగా చెబుతున్నారు. చక్మాలకు భారతీయ పౌరసత్వం మంజూరు చేయాల్సిన అవసరం ఏంతైనావుంది.

## యూదులు

యూదులు ఆదిమ తెగకు చెందినవారు.

యూదుతెగ అనుభవించినన్ని కష్టాలు ప్రపంచంలో ఏజాతీ అనుభవించలేదంటే అతిశయోక్తికాదు. వేలాది సంవత్సరాలుగా యూదుతెగ ఉనికికొరకు పడరాని యిక్కట్లుపడింది. జర్మనీ, రష్యా, యూరపులో యూదులు బానిసలుగా చూడపడుతూ, ఒకదేశాన్నుండి మరొకదేశానికి వలసలుపోతూ, పశువులకు మల్లె అమ్మకం చేయబడుతూ చెల్లచెదరై పోయారు.

క్రీస్తుకుపూర్వం రెండువేల సంవత్సరాల నాటికే యూదులు అరబ్బుదేశాల్లో బానిసలుగా బ్రతుకుతున్నారు. అదొక పీడకల దుర్దశ స్థిరనివాసంలేదు. స్వేచ్ఛలేదు, తల్లికి బిడ్డకూదూరం, భార్యకూ భర్తకూ ఎడబాటు, పశువులు, వస్తువులూ విక్రయించే మార్కెట్టుతో యూదులు ఒక పశువుకంటే తక్కువధరకు కొనుగోలు చేయబడుతూ వుండేవారు. ఈజిప్టులో యూదులు ఎక్కువగా నివసిస్తూ వుండేవారు. మెసపొటేమియా, బాబిలోనియాల్లో యూదులు స్థానికులకు

సేవలు చేస్తూవుండేవారు. యూఫ్రటిస్, టైగ్రిస్ నదుల పరీవాహక ప్రాంతం అంతా యూదుల వెట్టిచాకిరీతో నిండిపోయింది.

సరిగ్గా యీసమయంలో—

క్రీ పూ. 1500 ప్రాంతాన ఒక అనామకమైన యూదు స్త్రీకి మోజెస్ జన్మించాడు. పుట్టినతోడనే ఒకనదిలో మోజెస్‌ను కన్నతల్లి పారవేసింది. మహాభారతంలోని కర్ణుని ఉదంతానికి, మోజెస్ పుట్టుకకి పోలికలు కనిపిస్తాయి. అదృష్టవశాత్తూ మోజెస్ ఒకతొట్టిలో వుంచి, విసరివేయబడిన సందర్భంలో, ఆ సమయానికి నదిఒడ్డుకు వచ్చిన ఈజిప్టు రాణికంటబడ్డాడు. ఈజిప్టురాణి నదిలో కొట్టుకొనివస్తున్న మోజెస్‌వున్న పెట్టెను ఒడ్డుకు చేర్పించి, ఆపసిబిడ్డను అంతఃపురానికి తీసుకొనివెళ్ళి పెంచసాగింది.

ఇదే కాలంలో ఈజిప్టు అంతటా యూదులు బానిసలుగా బ్రతుకీడుస్తున్నారు. మోజెస్ పెరిగి పెద్దవాడైనారు. శరీరాకృతి, రంగు, పోలికల్లో మోజెస్‌కు, ఈజిప్టు రాజపరివారానికి ఎంతో తేడావున్నట్లు మోజెస్ గ్రహిస్తూ వుండేవాడు దాస, దాసీ జనం అనునునే మాటలనుబట్టి, తాము ఈజిప్టురాణికి పెంపుడు బిడ్డనేకానీ, కన్న కాదనీకూడా గుర్తించాడు. తాను యూదు తెగకు చెందిన వాడని కూడా తెలుసుకోగలిగాడు. రాజరిక వ్యవస్థలో ఈజిప్టురాణి అనుగ్రహానికి పాత్రుడై, వారి కుటుంబంలో ఒకడుగా, ఆదరణ, ఆప్యాయతలతో పెరుగుతున్నప్పటికీ, మోజెస్‌లో తాను వీరికి పరాయి వాడిననే భావమే గుర్తుకువస్తూ వుండేది.

యుక్తవయస్సు వచ్చేటప్పటికి మోజెస్‌లో ఆలోచనలు ప్రారంభమైనాయి. తన జాతికిచెందిన యూదుల దయనీయమైన పరిస్థితులపట్ల చింతాక్రాంతుడైనాడు. యూదుల విముక్తికి మార్గాన్వేషణ చేయసాగాడు. రాజభవనంనుండి బయటి ప్రపంచంలో అప్పుడప్పుడూ నడయాడుతూ, యూదు బానిసలను కలుసుకుంటూ, వారిస్థితి గతులను తెలుసుకుంటూ వుండేవాడు.

మోజెస్ యూదు జాతీయుడని తెలిసినప్పటికీ, అతన్ని పెంచిపెద్దజేసిన ఈజిప్టురాణి తన ప్రేమాభిమానాల్ని ఎప్పుడూ వదలుకోలేదు. మోజెస్‌లోని మౌనం, ఎప్పుడూ ఆలోచనల్లో నిమగ్నుడుకావడం, రాజరిక వ్యవహారాలపట్ల విముఖత పెంపుడు తల్లి గమనిస్తూనే వుండేది.

యుక్తవయస్సువచ్చి, స్వతంత్రమైన ఆలోచనలను చేయగలిగిన మోజెస్, అనేక ప్రాంతాల్లో చెల్లాచెదరుగావున్న తన జాతి యూదులందర్నీ ఒకచోటికి సమీకరించి, నిర్ణీతమైన ప్రాంతంలో, స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించడానికి ఒక నెలవును ఏర్పరచాలని సంకల్పించాడు అయితే యిందుకు ముందుగా తను రాజరిక కుటుంబంనుంచి తెగత్రెంపులు చేసుకొని, బయటపడాలని తలంచి, తన కోర్కెను పెంపుడుతల్లికి తెలియపర్చాడు. ఆమె తొలుత మోజెస్ కోర్కెను నిరాకరించింది. నీవు యిక్కడే మాబిడ్డగానే వుండడం తనకిష్టం అని తెలియజేసింది. ఈవిషయాన్ని రాజుగారికికూడా తెలియపర్చింది. ఆయనకూడా యిందుకు అంగీకరించలేదు. మోజెస్ పరిపరివిధాలా ఆలోచించ సాగాడు.

సరిగ్గా యీ సందర్భంలో ఈజిప్టు అంతటా కరువుకాటకాలు సంభవించాయి. విపరీతమైన వర్షాలు అకాలంలో కురిసి, వరదలొచ్చి ఎంతో జననష్టం కలిగింది. యీ పరిస్థితులన్నిటికీ దేవుడే కారకుడనీ, తనజాతి ఏకంకావడానికి, బానిసత్వం నుంచి విముక్తి పొందడానికి ఈజిప్టురాజు అంగీకరించనందునే యీ విపత్కర పరిస్థితులు ఈజిప్టుకు కలుగుతున్నాయనీ మోజెస్ ప్రచారం చేయసాగాడు. అంతేగాక రాజుతో కలిసి, యూదుల బానిసత్వాన్ని తొలగించినట్లు ఫర్మానా జారీచేయాలనీ, అప్పుడు ప్రకృతి విపత్తులనుండి ఈజిప్టు రక్షించబడుతుందనీ, తాను తన తెగనంతటినీతోడ్కొని వెళ్ళిపోగలననీ కనుక ఈజిప్టు ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, తను కోర్కెలను ఆమోదించవలసిందిగా నచ్చచెప్పాడు. ఎట్టకేలకు రాజు సమ్మతించాడు. యూదుల బానిసత్వం తొలగించి మోజెస్ సంతోషించి, తన జాతి ఉద్ధరణకు నడుంకట్టుకొని ఈజిప్టు, మెసపొటేమియా, మిగతా ప్రాంతాలలోని యూదులనందరినీ సమీకరించి, మనకోసం దేవుడు నిర్ణయించిన ప్రాంతానికి ప్రయాణం కావాలని పిలుపునిచ్చాడు.

యూదులంతా మోజెస్ నిర్ణయాన్ని శిరసావహించి, ఎక్కడెక్కడో బానిసలుగా పడివున్నా వారంతా బయలుదేరి, మోజెస్ ఆధ్వర్యంలో మహాప్రస్థానంలోకి వచ్చి చేరారు. యూదు కుటుంబాలు పిల్లలు పెద్దలు, తమకున్న సరంజామాను తీసుకొని, మోజెస్‌వెంట నడిచారు. యూదులకొరకు అనువైన ప్రదేశాన్ని చేరుకొనేందుకు చాలాకాల పడుతుందని మోజెస్‌కు తెలుసు. అయినా అంతకంటే గత్యంతరంలేదు. అదే సరియైన మార్గం ఇంతకాలానికి యూదులకు

స్వేచ్ఛ లభించింది. యిక మిగిలింది, స్వంతదేశం స్వతంత్రమైన జీవనం, కనుక మోజెస్ అకుంఠితమైన దీక్షతో మహాప్రస్థానాన్ని కొనసాగించాడు.

కొంతకాలానికి యూదులలో ఎడతెగని యీ పయనం అసంతృప్తిని, నిరాశను కలిగించింది. యీ మహాప్రస్థానంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొవలసి వచ్చింది. యీ ప్రస్థానం ఎంతకాలం పడుతుందో అర్థంకాక యూదులు మొండికేసి యిక ఎంతమాత్రం తాముముందుకు రాలేమని భీష్మించుకున్నారు. కొందరు ముందుకే ప్రయాణం సాగించాలని కోరారు.

మోజెస్ ఒక వుపాయాన్ని ఆలోచించి, అక్కడకు సమీపంలోని సినాయ్ పర్వతం మీదికి తానువెళ్ళి ధ్యానం ద్వారా దేవుని ప్రసన్నం చేసుకొని, మన యీ దీర్ఘకాల ప్రయాణానికి అంతమెప్పుడో తెలుసుకొని వస్తాను అన్నాడు యూదులంతా సరే, అన్నారు.

సినాయ్ పర్వతం....

మోజెస్ ఆపర్వతం మీద మూడురోజులు ధ్యానంలో గడిపాడు తదనంతరం క్రిందికి దిగివచ్చి. దేవుడు మనకు పది ఆదేశాలనునిచ్చాడనీ, మొదటిదిమంతా ఏమాత్రం నిరుత్సాహ పడకుండా ముందుకుసాగి, తమకోసం నిర్దేశించిన ప్రాంతానికి చేరుకోవాలని, అక్కడ స్థిర నివాసం ఏర్పరుచుకోవాలనీ, అదే యూదులదేశం అని నచ్చచెప్పాడు.

యూదు తెగ యినుమడించిన ఉత్సాహంతో ముందుకు పయనం సాగించి, అష్టకష్టాల ననుభవించి, నేడు ఇజ్రాయేలు అని పిలువబడే ప్రాంతానికి చాలా కాలానికి చేరుకున్నారు. యూదుల ఆనందానికి అవధులు లేవు. దైవం మనకోసం యీ ప్రాంతాన్ని నిర్దేశించి పెట్టాడని తలంచారు. అక్కడ స్థిరనివాసం ఏర్పరుచుకున్నారు. ఆదిమ తెగ అయిన యూదుతెగ గత నరిత్ర యిలా సాగింది. ప్రపంచచరిత్రలోనే అజరామరంగా ఎంచబడిన యీ ఘట్టం బైబిలు పాత నిబంధనలో అద్భుతంగా వర్ణించబడింది. ఇందులోని అతిశయోక్తులు అద్భుతాలను ఆవలపెట్టి, పరిశీలిస్తే, మనుగడకొరకు అత్యంత సాహసంతో యూదులు సాగించిన మహాప్రస్థానం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందనుటలో సందేహంలేదు.

ఆదిమకాలంలో అనగా నేటికి మూడువేల అయిదువందల సంవత్సరాలకు

పూర్వమే మానవ జీవనక్రమంలో గడిచిపోయిన అనేకానేక ఘట్టాల్లో యూదుతెగ సాగించిన జీవన పోరాటం గుర్తుపెట్టుకోవాల్సివుంది. ప్రపంచవ్యాప్తంగా ఆనాడు మానవ తెగలు మనుగడకోసం, జరిపిన సాహసగాధలు చరిత్రలో కోకొల్లలుగా వున్నాయి. స్పార్టకస్ ఉదంతం కూడా యిలాంటిదే.

చరిత్రలో హెట్టాంటాటులు, మంగోలుల దండయాత్రలు ప్రపంచానే గడగడలాడించాయి. మనుగడకోసం ఆదిమజాతులు క్రూరాతిక్రూరంగా ప్రవర్తించిన సంఘటనలు లేకపోలేదు.

యూదుతెగ ఆదిమతెగ. ఆటవికులు కాకపోవచ్చును. సంచార జీవితం గడిపిన తెగ. దేశదేశల్లో బానిసలుగా విక్రయించబడిన తెగ. మానవచరిత్రలోనే దయనీయమైన జీవనాన్ని గడిపి, మోజెస్ తీసుకున్న సాహసమైన నిర్ణయం, పట్టుదల దీక్ష కారణంగా తమదంటూ ఒకరాజ్యాన్ని ఏర్పరుచుకోవడం జరిగింది. ఆదిమతెగల జీవన సరళిని, వేలాది సంవత్సరాల క్రిందట వారి జీవన చిత్రాన్ని మనకు యూదుతెగద్వారా తేటతెల్లం అవుతుంది.

ఆదిమ తెగల పూర్వ చరిత్రలు నేటి తరానికి కొన్ని విషయాలలో మార్గదర్శకంగా నిలుస్తాయి. మరికొన్ని అంశాలలో నైతిక జీవనాన్ని దాని స్వరూప స్వభావాల్ని తెలియజేస్తాయి. మనపూర్వుల చరిత్రలు మన ఆలోచనలకు పదును పెడతాయి. మనకు ఆదర్శంగా నిలిచి మన వర్తమాన జీవితాన్ని ప్రభావితం చేస్తాయి.

యూదుతెగ గతచరిత్ర అద్భుతమైనది. అత్యంత సాహసంతో కూడుకొని వుంది. ప్రపంచ చరిత్రలో అదొక మరపురాని ఘట్టం.

## చరిత్రలో ఆటవిక తెగల ప్రాభవ – పతన దశలు

క్రీ.పూ. పదివేలసంవత్సరాల నాటిమాట.

అప్పటికి భరతఖండం దట్టమైన కారడవులలోని నిండివుండేది. రాజస్థాన్ జైసల్మీరు, నేపాల్ టెరాయి అడవులు. చివరకు ఈశాన్యప్రాంతంతోని అడవులు, ఖాండవనం, కామ్యక, మృగదావనం, జీవనం, మధ్యప్రదేశ్ అడవులు, దండకారణ్యం, నైమిశారణ్యం అంటూ కీకారణ్యాలు నెలకొని వుండేవి. అడవులతోపాటు కొండలు, పర్వతాలు వుండేవి.

అప్పట్లో ఆటవిక తెగలు కారడవుల్లో, కొండ గుహలలో, పర్వత సాను వులలో నివసిస్తూ వుండేవి. భయంకరమైన క్రూరమృగాలు, పశు, పక్షి సంతతి అంతటా నిండివుండేవి. ఈ దశలో మానవతెగలు ఆటవిక జీవితాన్ని గడుపుతూ, మృగాలలో ఒక మృగంగా జీవిస్తూ వుండేవారు గుంపులు గుంపులుగా మానవ తెగలు సంచరిస్తూ వుండేవి.

రెండవ దశలో వ్యవసాయం చేయడల, ఆహారోత్పత్తి జరగడం, స్థిర జీవనం చేయసాగారు. ఈ పరిస్థితులలో అడవులు కాల్చి, నివాసిత స్థలాల్ని ఏరరచుకోవడం జరిగింది, మహాభారత కాలంనాటి ఖాండవదహనం యీ దశకు ప్రతిబింబంవంటిదని చెప్పవచ్చును.

భారతఖండం అంతటా ఆదిమకాలంలోకి రాతులు, అసురులు, దస్యులు, ఫణులు, నాగులు, భిల్లాకులు, నిషాద తెగలు నివసించేవి. వీరే భరతఖండంలో ఆదినుంచీ నివసిస్తున్న తెగలు. అప్పట్లో ప్రపంచ వ్యాప్తంగా ఒకప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలసలు జరుగుతూ వుండేవి. ఈదశలో మధ్యాసియా నుండి కొన్ని ఆర్యతెగలు భారతఖండంలో ప్రవేశించాయి. అమాటకువస్తే నీగ్రోయాడ్స్, ఆస్ట్రిలాయడ్స్, మంగోలాయిడ్స్ తొలిదశలో భరతఖండంలోకి ప్రవేశించాయి.

ఆర్యుల ప్రవేశంతో, భరతఖండంలో సరికొత్త మార్పులు చోటుచేసు కున్నాయి. ఆర్యులకూ అనార్యులకు మధ్య మనుగడకొరకు ఘోర యుద్ధాలు జరిగాయి. సింధులోయలో, తొలుత ఆర్య; అనార్య తెగలు తలపడ్డాయి. దివో దాసు శంబరయుద్ధం, దాశరాజ యుద్ధాలు, రామ, రావణయుద్ధాలు, భరతఖండం చరిత్రగతినే మార్చివేసాయి.

ఆర్యజాతి బలమైనది. స్థానిక తెగలు స్థిరనివాసం ఏర్పరచుకొని వుండేవి. హఠాత్తుగా ఆర్యగణాలు అనార్యుల జనావాసాంపై పడి యుద్ధం ప్రక టించేవి. ఆర్య, అనార్యయుద్ధాల్లో ఆర్యులు విజేతలుగా, అనార్య ఆటవిక తెగలు పరాజయం పాలయ్యాయి. ఈదశలో కొన్ని ఆటవిక తెగలు, భరత ఖండంలో ఆదినుంచి నివసిస్తున్న తెగలు ఆర్యులధాటికి తట్టుకోలేక కొండలలోకి, అడవులలోకి పారిపోయి తలదాచుకున్నాయి.

మూడవదశలో ఆర్యులలో కొన్ని ద్రవిడ తెగలు రాజీపడి, ఆర్యుల పెత్తనాన్ని అంగీకరించడం జరిగింది. ఆర్యులుకూడా స్థానిక తెగల సహకారం అని గుర్తించి అనార్యతెగలతో వివాహసంబంధాలను ఏర్పరచుకోవడం జరిగింది. ఫలతంగా సాంఘికంగా ఆర్య. అనార్య తెగల మిశ్రమ వ్యవస్థ చోటుచేసుకున్నది. ఈదశలో వర్ణవ్యవస్థ ఏర్పడింది. ఒక నూతన సంఘ వ్యవస్థ ఆర్యుల పెత్తనం క్రింద నిర్మితమైంది. ఈదశ భరతఖండ చరిత్రలో కీలకమైన దశ అని చెప్పవలసివుంది.

కారణమేమంటే అంతకుముందు భరతఖండంలో అనేక తెగలు స్వతంత్రమైన వ్యక్తిత్వంతో, స్వేచ్ఛతో జీవిస్తూ వుండేవి. ఆర్యుల, పౌరోహితవర్గం పెత్తనం క్రింద నిర్మితమైన వర్ణవ్యవస్థ, భరతఖండంలోని భిన్నతెగల వ్యక్తిత్వాన్ని దెబ్బతీసింది.

ఆర్యుల దండయాత్రతో చెల్లాచెదరై, అడవులలో, కొండలలోకి వెళ్ళిపోయి తమ జీవన సరళిని వదలుకొని, ఆచార, సాంప్రదాయాలను కాదని, వర్ణవ్యవస్థ ఏర్పరిచిన నియమ నిబంధనల్ని శిరసావహించి, నిచ్చెనమెట్లవంటి సామాజిక చట్రంలో తమకు కేటాయించిన అధమస్థానంలో యిమిడి జీవించటానికి ఆదిమ తెగలు అంగీకరించలేదు.

వర్ణవ్యవస్థ ప్రకారం బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర తరగతులుగా సమాజాన్ని విభజించడం జరిగింది. నాలుగోస్థానంలోకి నెట్టివేయబడిన శూద్రవర్ణంలోకి, ఆర్యులదండయాత్రలలో ఓడిపోయిన కొన్ని ఆదిమతెగలు అనగా ద్రవిడ, నాగ యక్ష, యక్ష, కిన్నెర, కింపురుష తెగలు చేర్చబడినవి. అందుకు యీ అనార్య తెగలు అంగీకరించి, సహజీవనం చేయ నారంభించాయి.

భరతఖండం యావత్తు నాలుగు వర్ణాలుగా విభజింపబడి ప్రజలంతా యీ నాలుగు వర్ణాలలో యిమిడిపోగా, ఆటవిక తెగలు యీ వర్ణ వ్యవస్థలోకి వచ్చి చేరడానికి అంగీకరించక దూరంగానే జీవించసాగాయి. ఇదొక వినూత్న పరిణామం.

చారిత్రిక పరిణామ క్రమంలో ఒక భాగంగా ఆదిమతెగలు కొంతకాలానికి వర్ణవ్యవస్థ దరిదాపులలోకి వచ్చి నేరాయి. కానీ వర్ణ వ్యవస్థ యీ తెగను

దూరంగా నిలబెట్టింది. యీ చారిత్రిక విభజనరేఖకు అవలనిలలోబడిపోయిన తెగలే యీనాడు ఆదిమ, ఆటవిక తెగలుగా పిలువబడుతున్నాయి నిషాద, కిరాత, ఎరుకల, గోండు, సవర, తెగలు యీవిధంగా వర్ణవ్యవస్థకు దూరంగా మిగిలిపోయాయి.

వర్ణవ్యవస్థలో పంచమవర్గంగా చాలాకాలానికి చేర్చబడిన మాతంగ, మహర్ తెగలు కాలక్రమంలో వర్గవ్యవస్థకు అనుబంధంగా, దానికి దూరంగా వుంటూ వృత్తి వ్యవహారాలలో తమకు కేటాయించబడిన వృత్తులను నిర్వహిస్తూ జీవించ సాగాయి. కానీ యీ ఆటవిక, సంచారతెగలు మాత్రం వర్ణవ్యవస్థకు పూర్తిగా దూరంగా వుండిపోయాయి. భరతఖండంలో ఏర్పడిన యీ సాంఘిక దశ చరిత్రలో ఒక అధ్యాయానికి సరిహద్దు గీతగా మిగిలిపోయింది.

**అటవికుల ప్రాచీన వైభవాలు :**

ఆర్యుల దండయాత్రలు విశృంఖలంగా జరుగుతున్న రోజులలో ఆటవిక తెగలు ఎక్కువ భాగం హిమాలయాలలో స్థావరాన్ని ఏర్పరచుకొన్నాయి. నేటి హిమాచల ప్రదేశ్ రాష్ట్రంలోని కాంగ్డాకులు, మనాలి లోయలలో కిన్నెరులు అసురులు నివసించేవారు. శంబరుడు, హిడింబాసురుడు బాణాసురుడు తదితర ఆటవిక రాజులు బలమైన రాజ్యాలను ఏర్పరచుకొని స్థానిక తెగ నాయకులుగా వుండేవారు. బీహార్ ఈశాన్య ప్రాంతంలో ఆటవిక తెగల నాయకులదే పెత్తలం నేపాల్‌తోయ అంతాకిరాత రాజులు పరిపాలిస్తూ వుండేవారు. నేటి అస్సాం (అప్పటి ప్రాగ్జ్యోతిషపురం) ప్రాంతాలో నరకాసురుడు రాజగిరి ప్రాంతాన్ని జరాసంధుడు తదితర అనార్య తెగలు బలోపేతమైన రాజ్యాలను నెలకొల్పుకొని పరిపాలించడం జరిగింది. నేటి మధ్యప్రదేశ్‌లో గోండులరాజ్యం నెలకొల్పుకొని పరిపాలించడం జరిగింది. నేటి మధ్యప్రదేశ్‌లో గోండులరాజ్యం నెలకొని వుండేది. గంగానది ఒడ్డున చిత్రకూట పర్వత ప్రాంతంలో బోయరాజ్యం విస్తరించి వుండేది. దండ కారణ్యం లంకాపురిప్రాంతాన్ని అసురతెగ పరిపాలిస్తూ వుండేది.

మహాభారతకాలం వరకు కూడా ఆర్యతెగలలో సముఉజ్జీగా వుంటూ రాజ్యాధికారాన్ని కలిగివుండేవారు. కానీ మహాభారత యుద్ధం జరిగిన నాటికి భారతదేశం అంతా ఏకచత్రాధిపత్యం క్రిందికివచ్చింది. వర్ణవ్యవస్థ బిగిసింది.


ఏక్‌రాట్‌లు, సామ్రాట్‌లు దేశాన్నంతటినీ తమ ఏలుబడిలో తెచ్చుకోవడం జరిగింది.

సామాజిక వ్యవస్థ పటుతరమైంది. వర్ణ వ్యవస్థతోపాటు వృత్తి విభజన జరిగింది. వృత్తుల ప్రాతిపదికగా కులవ్యవస్థ ఏర్పడింది. వర్ణ వ్యవస్థలో యిమిడిన తెగలన్నీ ఏదో ఒక వృత్తిపరంగా పిలువబడుతూ, సామాజిక చట్రంలో భాగస్వామ్యమయ్యాయి.

అడవులలో, కొండలలో నివసిస్తూ, వర్ణ వ్యవస్థ, కుల విభజనకు దూర మైన ఆదిమ, ఆటవిక తెగలు సంచార జీవితాన్ని గడుపుతూ, స్వేచ్ఛా జీవికను గడపసాగాయి. చారిత్రిక కాలాల్లో సైతం ఆటవిక తెగలు తమ స్వంత జీవన విధానాన్ని కలిగివుంటూ, తాము సంచరిస్తున్న ప్రాంతాల్లో ఆధిపత్యాన్ని కలిగి వుంటూ జీవనం గడపసాగారు.

కాలక్రమేణా ఆటవిక, సంచార తెగలు బలహీనపడసాగాయి. భూమి పనిముట్లు, సంపద సామాజికపరంగా కొన్ని కులాలు, వర్గాల చేతుల్లోకి చేరి పోయాయి. కాకతీయులకుకాలంనాటా బోయవంటి తెగలు స్వతంత్ర రాజ్యాన్ని కలిగివున్నప్పటికీ, బలమైన రాజుల చేతుల్లో ఆటవిక తెగల రాజ్యాలుకూడా హరించుకపోయాయి.

ఇందుకు బలమైన కారణం— ఆటవిక తెగల మధ్య ఐకమత్యంలేదు. ఏతెగకు ఆతెగ జీవిస్తూ, మనుగడ సాగిస్తుందేతప్ప ఒకతెగకు మరొకతెగకు మధ్య పరస్పర సంబంధ బాంధవ్యాలు లేకపోయాయి. ముఖ్యంగా భాషరీత్యా యీ తెగలు విడిపోయి వుండేవి. ప్రతి తెగకూ తమదైనా భాష కలిగి వుండడమూ, ఒక తెగభాష, మరొక తెగకు అర్థంకాకపోవడమూ కారణంగా యీ తెగలన్నింటి మధ్యా సమన్వయం ఏర్పడలేదు. ఆటవిక తెగలమధ్య సంబంధ బాంధవ్యాలకు యిదొక పెద్దప్రతిబంధకం అయింది. అంతేకాదు ఏతెగకు ఆతెగ ప్రత్యేకమైన ఆచార సాంప్రదాయాలు నమ్మక విశ్వాసాలు. తెగ పంచాయితీ పద్ధతి ఆచరణలో వున్నందున సాటితెగతో ఏమాత్రం సంబంధాలకు యిష్టపడడంగానీ, ఆటవిక, సంచార తెగలకు లేకపోయింది వందల, వేల సంఖ్యలో మాత్రమే జనాభాగల తెగకూడా, మరొకసాటి పెద్దతెగతో సంబంధాలు పెట్టుకునేదికాదు. ఏతెగకు ఆతెగదే ఒక ప్రపంచం. ఆ తెగమధ్యనే వివాహసంబంధాలు, అనుబంధాలు



కలిగివుండడం జరిగేది. విశాలమైన భరతఖండం నలుమూలలా, అక్కడక్కడా విసిరేసినట్లు జీవిస్తున్న ఆటవిక, సంచార తెగలకు గుర్తింపుగానీ, సాంఘిక ప్రతిపత్తిగానీ లేకపోయింది. బలోపేతమైన జనపదాలు పట్టణ వాసాలకు దూరంగా

మనుగడ సాగిస్తున్న ఆటవిక తెగల ప్రాధాన్యత బలహీనం కాజొచ్చింది. జన సంఖ్యలో, సామాజిక పరంగా తక్కువ స్థాయిగల ఆటవికతెగలు చరిత్ర అందకుండా అనామకంగా జీవనం గడపవలసివచ్చింది.

## పూర్వవైభవాన్ని పొందుతున్న గిరిజన తెగలు

దక్షిణాఫ్రికాకుటుంబు గిరిజన తెగకు చెందిన నెల్సన్ మండేలా యిటీవలనే దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా ఎన్నికైనాడు దక్షిణాఫ్రికా ఆదిమ తెగల ఆవాస కేంద్రం. పాశ్చాత్య దేశాలనుండి యిక్కడికి వలసవచ్చి, రాజకీయాంగా బలపడి, మైనారిటీలు అయిన శ్వేత జాతీయులు దక్షిణాఫ్రికాపై పెత్తనం సాగించారు. ఎన్నో సంవత్సరాలుగా తెల్లవారి పరిపాలన క్రింద క్రుగ్గుతున్న నల్లజాతీయులలో తిరుగుబాటు చెలరేగింది. నల్లజాతి గిరిజన తెగకు చెందిన నెల్సన్ మండేలా శ్వేతజాతీయుల పాలన అంతమై. స్థానిక నల్లజాతీయుల స్వయంపాలన కొరకు దీర్ఘకాలం జైలు జీవితం అనుభవించాడు. తెల్లవాళ్ళ పరిపాలనలో నల్లజాతీయులు అనేక అవమానలకు గురి అయ్యారు. అష్టకష్టాలు అనుభవించారు. ఎక్కడి నుంచోవచ్చి, తమ మాతృ భూమిపై పెత్తనం సాగించే శ్వేతజాతీయులకు వ్యతిరేకంగా నెల్సన్ మండేలా ఆధ్వర్యంలో తిరుగుబాటు జరిగి, శ్వేతజాతీయులను వణికించింది. తుదకు ఎన్నికలను జరిపించడానికి దక్షిణాఫ్రికా శ్వేతజాతి ప్రభుత్వం అంగీకరించి, ఎన్నికలను జరిపించింది. నెల్సన్ మండేలా విడుదల చేయబడ్డాడు. నీగ్రోజాతీయులందర్నీ సమీకరించారు. ఎన్నికలలో అఖండ విజయం సాధించి, దక్షిణాఫ్రికా నూతన అధ్యక్షుడిగా విజయం సాధించాడు. శతాబ్దాలుగా చరిత్ర చీకటి కోణాలలో అనామకంగా పడివున్న గిరిజన, ఆదిమ తెగలకు యిది అఖండ విజయం.

దక్షిణాఫ్రికాకు తూర్పున, మధ్య ఆఫ్రికాలో సైతం అనేక ప్రాంతాలు స్వతంత్ర రాజ్యాలుగా నెలకొన్నాయి. ఈ నూతన దేశాలలో సైతం గిరిజన తెగలు అధికారంలోకి వచ్చాయి. బురుండీ, లాగ్వారా, తదితర దేశలలో ఆదిమ తెగలు అధికారంలోకి వచ్చాయి. జింబాబ్వే నికరాగ్వా తదితర దేశాలలో సైతం ఆదిమ తెగలు విజృంభించాయి.

భారతదేశంలో అస్సాందాని అనుబంధ రాష్ట్రాలలో సైతం ఆదిమ గిరిజన తెగలు ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చాయి. స్వతంత్ర ప్రాంతాలకొరకు

బోడోవంటి తెగలు పోరాడుతున్నాయి. బీహార్‌లోని చోటా నాగపూర్ ప్రాంతంలో జార్ఖండ్ ఉద్యమంటే గిరిజన రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సంతాల్ గిరిజన తెగలు మేల్కొని స్వతంత్ర ప్రతిపత్తికొరకు పోరాటాల్ని, ఉద్యమాల్ని జరుపుతున్నాయి. ఆదిమ, గిరిజన తెగలలో అభ్యుదయకరంగా సాగుతున్న దశ యిది.

## స్వతంత వృత్తుల ఏర్పాటు

వర్ణ వ్యవస్థకు దూరమైన కారణంగా ఆటవిక, సంచార తెగలకు సామాజిక పరమైన వృత్తులు కేటాయించబడలేదు. అందువలన ఆటవిక, సంచార తెగలు జీవిక కొరకు తాము స్వంత వృత్తులను ఏర్పరచుకున్నాయి. ఒకనాటి భౌగోళిక పరిస్థితి స్థితిగతులు భారత దేశంలో అంతరించి, సరికొత్త మార్పులు కాలక్రమేణా చోటుచేసుకున్నందున, ఆటవీసంపద, వన్యమృగాల వేటకు అవకాశాలు అంతరించినందువల్ల కొత్తవృత్తి విధానాన్ని ఆటవిక తెగలు వెతుక్కోవడం అనివార్యం అయింది.

ఆటవిక తెగలు ఎక్కువభాగం యాచక వృత్తి ప్రధానవృత్తిగా వుండేది. ఈ "యాచన"కు అవలంబించిన విధానాలు పలువృత్తులుగా రూపుదిద్దుకున్నాయి. కొందరు పాములను ఆడిస్తూ, వినోదం కలిగించి జీవనం సాగించేవారు. వీరు పాముల వాండ్రుగా పిలువబడినారు. మరొక తెగ 'ఢమరుకం' మ్రోగిస్తూ, జాతకాలు చెబుతూ యాచక చేయడం సాగించారు. వీరు బుడబుక్కల వారని పిలువబడినారు. ఒక తెగ గడసాముచేస్తూ, గారడీ విద్యలు ప్రదర్శిస్తూ జీవనం చేయసాగారు. వీరు 'దొమ్మరులు' అంటారు. యిదే విధంగా కాటిపాపలు, పిచ్చిగుంట్లవాళ్ళు, చెంచులు యీ రకమైన యాచక. జనపదాలలో తిరుగుతూ జీవనం చేయసాగారు.

బోయ, కోయ, గోండు తెగలు, వారు నివసించే కొండలు మీదనే పోడు వ్యవసాయం సాగుచేసుకుంటూ, స్థానికంగా వుండే అటవీ సంపదపై ఆధారపడి జీవనం చేయసాగారు.

బోయ, కోయ, గోండు తెగలు వారు నివసించే కొండలు మీదనే పోడు వ్యవసాయం సాగుచేసుకుంటూ, స్థానికంగా వుండే అటవీ సంపదపై ఆధారపడి జీవించసాగారు.

హిమాలయ పర్వత సానువులలో నివసించే ఆటవిక తెగలు స్థానికంగా పోడువ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్నాయి. ఆదినుంచి స్వతంత్ర జీవనానికి అలవాటుపడిన కారణంగా ఆదిమ, సంచారతెగలు జీవనభృతికి జనపదాలు పట్టణ వాసాలతో పరిమితమైన సంబంధాలు కలిగివున్నప్పటికీ, యాచన మేరకే పరిమితమై, వుండడం జరుగుతూవుంటుంది.

ప్రాచీన కాలంలో తిరుగుబాటు ధోరణులలో ఆర్యతెగలతో ఘర్షణలు పడడం జరిగింది. తదుపరి కాలాలలో తమదైద జీవన పరిధిలో, వర్ణవ్యవస్థ దూరంగా వెళ్ళిపోవడం అపైన ఎక్కడికక్కడా తమ పరిధిలో జీవనం గడవడం ఆటవిక తెగలు జరుపుతూ వచ్చాయి.

వర్ణ వ్యవస్థతో కూడిన సామాజిక ప్రపంచంలో యిమడలేని కారణంగా, అనేక తెగలుగా వున్న సంచార తెగల మధ్య ఐక్యత, భావసారూప్యత, భాషా సాహిత్యం లేని కారణంగా, విసిరేసినట్లు యీ తెగలు జీవిస్తూ వచ్చాయి. ఏ తెగకు ఆ తెగ తమ పరిధిలో తాము నివసించడం జరుగుతున్నందున, సంచార తెగల మధ్య ఏక్యత ఏర్పడలేదు. వీటి మధ్య వర్గ సామరస్యం కూడా లేకపోయింది. ఇతరులతో పొత్తుపెట్టుకోకపోవడం సామాజిక చట్రంలో యిమడలేక పోవడంవల్ల సంచార తెగలకు సాంఘిక ప్రతిపత్తికూడా ఏర్పడకపోవడం జరిగింది.

ఈ కారణాలవల్ల ఆదిమ సంచార తెగల అభివృద్ధి దిశగా సాగలేదు. పైగా బలహీనంకాజొచ్చాయి. బ్రిటిషుకాలం కూడా అంతరించి భారత స్వాతంత్ర్యసిద్ధి వరకు కూడా ఆటవిక, సంచార తెగల జీవన విధానం యీ విధంగానే సాగుతూ వచ్చింది. ఒకప్పుడు ప్రాచీన వైభవాలతో తులతూగిన ఆటవిక తెగలు, అనేక చారిత్రిక కారణాలవల్ల ఆనాటి వైభవం అంతరించి, చరిత్ర చీకటి కోణంలో మరుగునపడవలసిన దుస్థితి ఏర్పడింది. ప్రపంచంలో ఎన్నో జాతుల చరిత్ర గమనమే, మన ఆటవిక, సంచార తెగల చరిత్రలోకూడా పునరావృతమైంది. కాలానికి పక్షపాతం లేదుకదా ?

# 4

# ట్రైబల్ లైఫ్

ఆదిమ, సంచార జాతులవారితో నిరాడంబరత్వం, అతిధి సత్కారం, నిష్కాపట్యం, నిజాయితీ, స్నేహశీలత్వం, ప్రకృతిని ప్రేమించుట, సంతృప్తి అను లక్షణాలు నెలకొని వుంటాయి. ఆదిమతెగలు, సంచార జాతులను గురించి సమగ్రంగా పరిశీలించి, పరిశోధించిన డాక్టర్ ఎల్విన్ మహాశయుడు ఈతెగలను గురించి ఎన్నో గ్రంథాలను రచించి, లోకానికి అనేక విషయాల్ని బయట పెట్టాడు.

మానుష శాస్త్రవేత్తల అభిప్రాయాల్నిబట్టి ఆదిమవాసుల్ని ఆటవికజాతులు సంచారజాతులని వర్గీకరణ చేయవచ్చును. ఆటవికజాతులు అడవుల్ని, కొండల్ని ఆశ్రయించుకొని, అటవీ సంపదపైన, పోడువ్యవసాయంపైన ఆధారపడిజీవిస్తారు. వీరు స్థిరనివాసులు. యిక సంచారజాతులకు స్థిరనివాసం అంటూ వుండదు. నిరంతరం సంచరిస్తూ జీవన సాగిస్తారు.

సంచారజాతుల ముఖ్యలక్షణాలను గురించి మానుషశాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు జరిపి, చాలావిషయాలు వెల్లడించారు.

1) వీరికి 'ఆశ' అనునది చాలా తక్కువ. దాచిపెట్టుకోవడం తెలీదు. 2) దేశద్రిమ్మరితనం వీరిజాతి లక్షణం. ఇది ఈజాతుల్లో సామూహిక లక్షణంగా ఏర్పడి వున్నది. 3) వీరు యితరులతో సంబంధాలు పెట్టుకోరు. తమ తెగ పరిధిలోనే జీవిస్తారు. ఇతరులపట్ల భయ, సందేహాలు కూడా వీరిలో వుంటాయి. తెంపరితనం వీరిలోలేదు. పరిమితమైన జీవనానికి అలవాటు పడిన వారు. 5) వీరిలో సామాజిక చైతన్యం లేదు. 6) కష్టసుఖాలు వీరికి సమానంగా వుంటాయి. ఎండకు, వానకు, చలికి అలవాటుపడినవారు. 7) వీరిలో కృత్రిమత్వం అంటూ కనిపించదు. సహజసిద్ధంగా వుంటారు. 8) ఏపూట ఆహారాన్ని ఆపూటకే సేకరించుకుంటారు. 9) ప్రకృతి శక్తులు, అడవి, కొండ దేవతలపట్ల భక్తి విశ్వాసాలు గలవారు. మూఢవిశ్వాసాలు ఎక్కువ. 10) కులపెద్ద, పంచాయతీ ప్రకారం వీరిలోవున్న తగవులు పరిష్కరించుకుంటారు.

ఆహార సంపాదన వీరు వేట, యాచనద్వారా సేకరించుకుంటారు. వీరికి వేట ప్రధానవృత్తిగా వుంటుంది. సంచార జాతుల్లో కొన్నితెగలు పశుపోషణ వృత్తిగా కలిగి వుంటారు. కొన్ని తెగలు నేరస్థజీవితానికి అలవాటు పడ్డాయి. వీరు తాత్కాలికంగా మకాం వేసుకొన్నప్పుడు, గుడిసెలు వేసుకొని నివసిస్తారు. మకాం మార్చగానే తీసుకున్న గుడిసెల్ని అలాగే వదిలి వెళతారు. కొత్తమకాంలో కొత్తగుడిసెలు, ఎప్పటికప్పుడు ఆహారసేకరణ, కొద్దికాలానికే నెలవులు మార్చుకోవడం, నిరంతర సంచారజీవనం అలవాటుగా కొన్ని సంచారజాతులు జీవిస్తూ వుంటాయి. కొన్ని సంచారతెగలు పశుపోషణ ఆధారంగా జీవిస్తాయి. ఆటవిక తెగలకూ, సంచార జాతులకీవృత్తి విధానంలో మార్పులు పున్నప్పటికీ, అలవాట్లు, జీవనసరళి, మనస్తత్వంలో సారూప్యత నెలకొని వుంటుంది.

ఫాదర్ ఎల్విన్ మహాశయుడు డాక్టరేట్ చదివి, డాక్టరువృత్తిని వదిలిపెట్టి, ఇండియావచ్చి, యిక్కడి ఆదిమ, సంచారజాతుల జీవనవిధానంపై విశేషమైన పరిశోధనలు జరిపి, అమూల్యమైన సమాచారాన్ని అందించారు.

డాక్టర్ ఎల్విన్ అభిప్రాయాల్ని యిక్కడ ఉదహరించడం సందర్భోచితమే, గాక వాస్తవాన్ని ఆయన ద్వారా మనం పూర్తిగా గ్రహించినట్లు కాగలదు. "సంచార జాతుల జీవిత విధానమువలన నేటి సభ్యతా ప్రపంచము నేర్చుకోవలసిన విషయాలెన్నో వున్నాయి" అని డాక్టర్ ఎల్విన్ అన్నారు.

కొన్నివందల సంవత్సరాలుగా ఈజాతులవారు పరాయివారిని దగ్గరకు రానిచ్చేవారుకాదు. అనుమానం వల్లకాని, భయంవల్లగాని వీరు యితరులతో సంబంధాలు పెట్టుకోరు" అని ఎల్విన్ మహాశయుడు చెబుతున్నారు.

భాష విషయంలో సంచార జాతులలోని ప్రతితెగకు ప్రత్యేకమైన భాష వున్నది. ముఖ్యంగా కొందరు ద్రావిడ భాషకు చెందివుండగా, కొన్నితెగలు మంగోలియన్ భాషకు చెందివున్నారు. వీరు పరిసరప్రాంతాల్లోని వాడుక భాషను సైతం తమ భాషతో మిశ్రమం చేసుకుంటారు. ఆంధ్రప్రదేశ్‌లో నివసించు ఎరుకలతెగ మాట్లాడే భాష తమిళభాషకు సన్నిహితంగా వుంటుంది. దీనినిబట్టి దక్షిణభారతదేశంలో నివసించు తెగలన్నీకూడా ద్రావిడ కుటుంబానికి చెందేవుంటాయని అర్థమవుతోంది.

లంబాడా భాషకు రాజస్తానీకి తగిన సామ్యం వుంది. ఈశాన్యభారతంలో నివసించే జాతులకు మంగోలియన్ భాషలతో సాన్నిహిత్యం వుంది. ఏమైనప్పటికీ ఆదిమతెగల, సంచార జాతుల భాషా, జీవనసరళిలో సారూప్యత, సాన్నిహిత్యం నెలకొని వుంటుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని చెంచులు, ఎరుకల, యానాదుల (అనాదులు) తెగలకూ ద్రావిడ కుటుంబంతో అత్యంత సన్నిహిత సంబంధాలు వున్నాయనే అంశం నిర్వివాదం.

సంచారతెగల జీవనసరళినిబట్టి, ఆదిమానవుని జీవనవిధానం, ప్రాచీన కాలంనాటి మానవతెగల అలవాట్లు, సాంప్రదాయికమైనవారి అలవాట్లు, మానసిక స్థితిగతులు మనకు అర్థమవుతాయి. సంచారజాతులు, ఆదిమ తెగలను గురించి తెలుసుకోవడం అంటే, మన పూర్వీకులను గురించి, మనల్ని గురించి మనం తెలుసుకోవడమే.

**ఆదిమతెగల సంస్కృతి—సంప్రదాయాలు**

పుట్టిన ప్రతిప్రాణికీ, ఒక జీవనక్రమాన్ని ప్రకృతి ఏర్పరచేవుంది. మానవుని జీవికకూడా ప్రకృతిని ఆశ్రయించుకొనే వుంటుంది. జీవన విధానంతో పాటు, బుద్ధివికాసం కొన్ని నమ్మకాలు, అలవాట్లు ప్రకృతిపట్ల అవగాహన జంతుజాలంకంటే, మానవ సంతతిలో అభివృద్ధి చెందాయి. జంతువులకంటే, మనిషి మేధస్సు ఉన్నతమైంది కావడమే యిందుకు కారణం. అయితే ఆదిమకాలం నుంచీ, ఆధునికకాలం వరకూ చారిత్రక పరిణామక్రమంలో బుద్ధికుశలత అభివృద్ధి చెందుతూ, వివిధ దశల్ని అధిగమిస్తూ వస్తున్నది. అయినప్పటికీ ఆదిమతెగల నమ్మక, విశ్వాసాలే, సరికొత్త రూపంలో నేటికి ఆధునిక కాలంలో ఆచరించబడుతున్నాయి.

కొండల్లో, కోనల్లో, అడవుల్లో సంచరిస్తూ మనుగడ సాగిస్తున్న ఆదిమ తెగలు, కాలం గడిచేకొద్దీ ప్రకృతిపట్ల కొంత అవగాహన ఏర్పరచుకుంటూ వచ్చింది. ప్రతి తెగకూ కొన్ని అలవాట్లు, నమ్మకాలు, ఏర్పడినవి. 'తెగ' మనుగడకొరకు కొన్ని పద్ధతులు, సాంప్రదాయాలు కూడా అలవడినవి.

ముఖ్యంగా తెగలలోని వారిమధ్య పరస్పరం ఏర్పడే సమస్యలు, మానవ

బలహీనతలకు సంబంధించిన నేరాలు. పొరపొట్లు సరిదిద్దుకునేందుకు ఆదిమ తెగలు పంచాయితీ పద్ధతిని ఆచరిస్తూ వుండేవి. ఇందుకు 'తెగ పెద్ద' నాయకుడిగా వుండేవాడు సంచారజాతుల్లో ఎస్కిమోలు మొదలుకొన్ని ఎరుకలవారి వరకు యీ పంచాయితి పద్ధతి అమల్లో వుంది.

ఒకవ్యక్తిపైన నేరం ఆరోపించుబడినప్పుడు పెద్దల అధీనంలో జరిగే పంచాయితీలో ప్రయాణం చేయడంద్వారా తన నిర్దోషిత్వాన్ని రుజువుచేసుకోవడం ఒక విధానంగా వుండేది. 'దేవత' మీద ప్రమాణం, 'తల్లి సాక్షి'గా అంటూ కొన్ని ప్రమాణాలు ప్రాతిపదికగా వుండేవి.

ఆదిమకాలంలో 'హిబ్రూ' న్యాయశాసనం పేరెన్నికగన్నది. ఈజిప్టులో ఫారో' చక్రవర్తులు 'న్యాయశాస్త్రం' నిర్మాణానికికొన్ని పద్ధతులు అవలంబించారు. ఇవి ప్రాచీనకాలం నాటివి. సుమేరియన్లు. బాబిలోనియన్లు, హిట్టైయిటులు, న్యాయ విధానాన్ని రూపొందించారు. వీటన్నింటిలో హమురాబి ధర్మశాసనం ఉత్తమమైనది. భారతదేశంలో మనుస్మృతి, గర్గ, యాజ్ఞ్యవల్క్యస్మృతులు, కౌటిల్యుని నీతిశాస్త్రం, రాజశాస్త్రం సమాజాన్ని నిర్దేశిస్తూ వుండేవి.

ఆదిమ తెగల జీవన విధానానికి అవలంబించిన పద్ధతులు, పైవిధానం, సమకాల న్యాయశాస్త్రాలకు చాలావరకు ప్రాతిపదికలుగా వున్నాయని చెప్పవచ్చు.

మానవేతిహాసంలో యూదుల మహాప్రస్థానం అద్భుతమైన సంఘటనగా చరిత్రకారులు వర్ణిస్తారు. మోజెస్ ఆధ్వర్యంలో సాగిన యీ మహాప్రస్థానంలో ఒక దశలో యూదులను ముందుకు నడిపించేందుకు మొసాయిక్ శాసనాన్ని మోజెస్ అమలు పరిచాడు.

ఒకప్పుడు ప్రాచీనకాలంలో "కంటికికన్ను, పంటికిపన్ను" అనే సూత్రం అమల్లో వుండేది. రెడ్ ఇండియన్లు పంచాయితీ పద్ధతిని అనుసరించేవారు. నుమామియేట్ "ఎస్కిమోతెగ" గ్రామపెద్ద తీర్పుకు కట్టుబడి వుండేవారు. ఈ గ్రామపెద్దను ఉమేలిక్ అని పిలుస్తారు. ఈయన తెగలోని పరస్పరం ఏర్పడిన సమస్యలను, నేరాలను విచారించి, శాంతిభద్రతలను కాపాడుతూ వుండేవాడు.

అతిప్రాచీనమైన యీ న్యాయసూత్రాలు, పద్ధతులు ఆధునిక న్యాయశాస్త్ర నిర్మాణానికి ఎంతగానో ఉపకరించాయి. నేటి కాలంలో వివిధ దేశాల్లో ప్రచా

నులు, మంత్రులు, సైనికులు, పోలీసులు, రాజులు, రాజరిక వ్యవస్థ అనేదిలేకుండా ఆదిమకాలంలో ఆటవిక, సంచార తెగలు ఎంతో సంఘీభావంతో, ఐక్యతతో, పరస్పర సహాయసహకారాలతో జీవించాయి. ఆధునిక కాలంతో పోల్చుకుంటే, నేరాలు, అత్యాచారాలు, హింస. ఆదిమకాలంలో శతాంశం కూడా లేదంటే అతిశయోక్తిలేదు.

ఆఫ్రికాలోని 'అంబా' తెగ తమలోని సమస్యల్ని 'గ్రామ పెద్ద' తీర్పులతో పరిష్కరించుకొనేది. ఉగాండా, కాంగో, లాగ్వారా తెగలు పంచాయితీ పద్ధతిని అనుసరించేవి. బ్రెజిల్‌లోని తుపి నాంబాతెగ, ఫిలిప్పీన్స్ బొగ్గొబో, తెగ, దోర్నియో, సుమిత్రా దీవుల్లోని ఆటవిక తెగలు పంచాయితీ, కులపెద్ద తీర్పులను శిరసావహించేది. నైజీరియా, ఇతియోపియా తెగలు పంచాయితీని అనుసరించేవి. ప్రపంచ వ్యాప్తంగా ఆదిమతెగలు ఒకే జీవన విధానాన్ని కొంచెం యించుమించు ఒకే పద్ధతిలో అనుసరించేవని తెలుస్తోంది.

మనదేశంలోని గిరిజన సంచార తెగల జీవన విధానంలో వైవిధ్యం వున్నది. అయినప్పటికీ సాంప్రదాయాలు, అలవాట్లు, నమ్మకాలు దాదాపు ఒకే విధంగా వుంటాయి. పంచాయితీ పద్ధతి, తెగపెద్దల తీర్పు మన ఆటవిక తెగలకు శిరోధార్యంగా వుంటాయి. పంచాయితీ తీర్పును వ్యతిరేకించడానికి వీలులేదు. ప్రతి ఒక్కరూ యీ తీర్పును పాటించవలసిందే. లేకపోతే కుల బహిష్కారం జరుగుతుందీ. ఈపంచాయితీ విధానం తదుపరి కాలాల్లో 'గ్రామపంచాయితీ'గా అవతరించిందని చెప్పవచ్చును. ఈశాన్య భారతంలోని శాక్యులు, కోలీలు, లిచ్ఛవీలు, ముండాలు, గ్రామపంచాయతీ పద్ధతిని అనుసరించేవారు. అటు పిమ్మట మౌర్యుల కాలంలో గ్రామపంచాయతి అత్యున్నతంగా తీర్చిదిద్ధబడింది. ప్రపంచంలో అతిప్రాచీన కాలంనుంచీ పంచాయితీ పద్ధతిని ఆటవిక, ఆదిమతెగలు అమలు చేసుకుంటూనే వున్నాయి.

ఆటవికుల పంచాయితీ విధానం కేవలం తగదాలు, నేరాలు విచారించడానికి మాత్రమేకాదు. తెగలోని బలహీనులకు, నిస్సహాయులకు తగు విధంగా తోడ్పడం కూడా జరుగుతుంది. తీవ్రంగా వ్యాధిగ్రస్తులైనవారికి, అనాధలకు పంచాయితీ వుపయోగపడుతుంది.

బంజారాల్లో పంచాయితీ విధానం కట్టుదిట్టంగా అమలుపరచబడుతుంది.

ప్రతి తండాకు ఒక నాయకుడు వుంటాడు. ఇతనిని నాయక్ అంటారు. తండాలో జరిగే అన్ని విషయాలలో ఈయన తీర్పు, సలహా శిరోధార్యంగా వుంటుంది.

ఎరుకల తెగలో పంచాయితీ తీర్పులు న్యాయబద్ధంగా వుంటాయి. ఎవరైననూ యీ తీర్పును అంగీకరించి, శిరశావహిస్తారు. పంచాయితీని ఒక దైవంగా భావించి, దానిముందు నిజం ఒప్పుకుంటారు. చెంచులలో కులపెద్ద సలహాలతో వ్యవహారాలు నడుస్తాయి. ఈయన తెగకు పెద్ద, బుద్ధికుశలత, సమర్థతగలవారినే పెద్దగా ఎన్నుకుంటారు.

సంచార జాతుల్లో నీతి నిజాయితీలు ఎక్కువ, ఒకరిదగ్గర అప్పుతీసుకుంటే, తరతరాలకుకూడా అప్పుతీర్చే బాధ్యత వుంటుంది. నిజాయితీగా అప్పుతీరుస్తారు. తప్పుచేయడం జరిగితే తప్పుచేసినట్లు అంగీకరిస్తారు. నైతిక ప్రవర్తనకు గిరిజనలు పెట్టింది పేరు, ఎట్టి పరిస్థితుల్లోనూ అబద్ధమాడరు. నైతిక సూత్రాలను విధిగా పాటిస్తారు.

ఆదిమ, గిరిజనుల్లో స్త్రీకి విశిష్ట స్థానం కలదు. స్త్రీలు-కూడా పురుషులతోపాటు కష్టపడిచేస్తారు. తెగలో స్త్రీకి సముచిత స్థానం వుంటుంది. భార్యాభర్తలు అనురాగంతో కలిసిమెలిసి జీవిస్తారు. దాంపత్యం కుదరదని భావించితే, అరమరికలులేకుండా విడిపోతారు. స్త్రీకి రెండవ వివాహంచేసుకొనే స్వేచ్ఛ వుంది. స్త్రీలు నైతిక ప్రవర్తనను అనుసరిస్తారు.

అతిధులను గిరిజనులు ఆదరంతో చూస్తారు. అతిథిపట్ల గౌరవం, మర్యాద పాటిస్తారు. పశుసంపద కలిగిన గిరిజనులు యింటికిరావడంతోనే అతిధికి పాలుగానీ, మజ్జిగగానీ యిస్తారు.

మతపరంగా గిరిజనులకు నమ్మక, విశ్వాసాలు ఎక్కువ, కొండదేవతల్ని, అడవి దేవతల్ని పూజిస్తారు. తమ జీవనం సుఖశాంతులతో గడవడానికి దేవతలు తోడ్పడతారని నమ్ముతారు. జాతర్లుచేసి, ఉత్సవాలు చేస్తారు.

గిరిజనులకు వైద్యపరిజ్ఞానం ఎక్కువ, వీరు సంచరించే అడవులలోని వనమూలికల్ని సేకరించి, వాటిద్వారా వైద్యంచేస్తారు. అడవుల్లోని వనమూలికల్ని సేకరించి, వాటి ద్వారా వైద్యం చేస్తారు. అడవులలోని ప్రతిచెట్టూ, మొక్కా,

ఆకు విలువవారికి తెలుసు, ఎంతటి వ్యాధినైనా వీరు వనమూలికాలతో నయం చేసుకుంటారు.

గిరిజనులు సంగీత ప్రియులు, సాంస్కృతిక కార్యక్రమాలన్నీ వీరు బహు ఉత్సాహంతో జరుపుకుంటారు. పండుగలు, ఉత్సవాలు, వివాహాల సమయంలో గిరిజనులు సాంప్రదాయకమైన నృత్యాలతో, ఆటపాటలతో ఆనందంగా కాలం గడుపుతారు. 'దింశా' నృత్యం ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. స్త్రీలు, పురుషులు కలిసిమెలిసి నృత్య, వినోదాల్లో పాల్గొంటారు. వీరు స్వేచ్ఛాప్రియులు, స్వచ్ఛమైన జీవనం వీరిది. గిరిజన, సంచార తెగల్లో కృత్రిమత్వం మచ్చుకైనా కనిపించదు. వీరికి ఆడంబరాలు గిట్టవు. పటాటోపాలు వీరు పాటించరు. కుట్రలు, కుతంత్రాలు వీరికి తెలియవు. గిరిజనులు నీతి, నిజాయితీకి, స్వచ్ఛమైన జీవనానికి, నైతిక ప్రవర్తనకు ప్రతిబింబంవంటివారు. నిర్మలమైన, నిష్కలషమైన గిరిజనుల జీవనవిధానం మెచ్చతగింది. వీరి జీవన విధానంనుంచి ఆధునిక నాగరికులనుకునేవారు నేర్చుకోవలసింది ఎంతైనా వుంది.

## ఆంధ్రప్రదేశ్‌లో ఆదిమ, సంచారతెగలు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం గుర్తించిన ఆదిమ తెగలు 33 వరకు వున్నాయి. యీ తెగలకు తిరిగి ఉపతెగలు కూడా నెలకొని వున్నాయి.

**ప్రధానమైనతెగలు :** 1) అంధ్ 2) బగత 3) బిల్లులు 4) చెంచులు 5) గదబ 6) గోండు [నాయక్‌పోడు మరియు రాజ్ గోండులు] 7) గౌడు (ఏజన్సీ ప్రాంతాలు) 8) కొండరెడ్లు 9) జాతాపులు 10) కమ్మర 11) కట్టునాయక 12) కోలం (మన్నెరవారు) 13) కొండదొరలు 14) కొండకాపులు 15) కొండరెడ్డి 16) కోందులు 18) కోయ 19) కులియా 21) మాలియా 22) మన్నెదొరలు 23) నాయక్ 24) ప్రధాన్ 25) పోర్జాలు 26) రెడ్డిదొరలు 27) రోనా 28) సవరులు 29) సుగాలి (లంబాడాలు) 30) తోటి 31) వాల్మీకులు 32) యానాదులు 33) ఎరుకల.

1) వీరిలో అంధ్‌ల తెగభాష మరాఠీ, ఈతెగలో మరెన్నో ఉపతెగలు చీలివున్నాయి. వీరి సాంఘికాచారాలు కట్టుదిట్టంగా వుంటాయి. వితంతు వివాహాలు వీరిలో వున్నాయి. వీరు వ్యవసాయదారులు కొందరు వ్యవసాయ

కూలీలుగా జీవనం గడుపుతున్నారు. వేట ఉపవృత్తి చేపల వేట ముఖ్యమైనది. అటవీ సంపదపైకూడా ఆధారపడతారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలచే వీరు 1976 ఆక్టుద్వారా షెడ్యూల్డ్ ట్రైబ్‌గా గుర్తించబడినారు. ఆదిలాబాద్ జిల్లాలో వీరు ఎక్కువగా నివసిస్తున్నారు. రాయలసీమ నాలుగుజిల్లాలో వీరు ఎక్కువగా నివసిస్తున్నారు. రాయలసీమ నాలుగు జిల్లాలు, మరియు నల్గొండ మినహా మిగతా ఆంధ్రప్రదేశ్ అంతటా వీరు కనిపిస్తారు.

**2) బగతలు :**

ఆదిమ తెగలలో బగతలు సాంప్రదాయికమైన ఆచార, సాంప్రదాయాలు కలిగిన జాతి, వీరు ఎక్కువగా విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో నివసిస్తు న్నారు. చేపలు ప్రదానవృత్తిగా గలవారు. వీరి వంశావళి కిల్లో, కొర్రా, ఒంటేలు, పాంగి అనే పేర్లతో పిలువబడతారు. వీరిలో వివాహాలు యువతీ యువకుల పరస్పర అవగాహన, యిష్టంపై జరుగుతాయి. నిడాకులు, వితంతు వివాహాలు కూడా వీరిలో వున్నాయి. వీరు జరుపుకొనే పండుగలు ప్రత్యేకంగా వుంటాయి. చైత్రప్రభ, ఎటలాపండగ, మామిడి కొత్త, కొర్ర కొత్త అని పేర్లతొ వీరి పండుగలు తెలువబడతాయి. వీరు 'బారోబాయి' పేరుతో పంచా పంచాయితీ పద్దతిలో పరస్పరం ఏర్పడే నేరాలు, సమస్యల్ని వివాదాల్ని నిర్వ ర్తించుకుంటారు. గ్రామపెద్దల ఆధ్వర్యంలో వీరి పంచాయితీ నిర్వహింప బడుతుంది. వీరు వ్యవసాయదారులు, పోడు వ్యవసాయం కూడా వీరిలో వుంది. తెగ పెద్ద తండాకు నాయకత్వం వహిస్తాడు. సాంఘిక వ్యవహారాలలో ఇతని మాట ప్రతి ఒక్కరూ శిరోధార్యంగా భావిస్తారు.

**3) భిల్లులు :**

వీరు ముఖ్యంగా మధ్య, ఉత్తరభారతదేశంలో అధికంగా నివసిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా భిల్లులు చెప్పుకోదగినంతగా కనిపిస్తారు. గోండులకు వీరికి పోలికలు వున్నాయి. గోండుల జీవన సరళి వీరిలో కనిపిస్తుంది. కొన్ని చోట్ల వీరిని భిల్లు గోండులని కూడా వ్యవహరిస్తారు.

**4) చెంచులు, చెంచువార్లు :** వీరు నల్లమల పర్వతారణ్యాల్లో అధి కంగా నివసిస్తారు. తెలుగుభాషను చక్కగా మాట్లాడతారు. కృష్ణానదీతీర ప్రాంతా లలో, గుంటూరు. రంగారెడ్డి జిల్లాలలో కూడా చెంచులు నివసిస్తున్నారు. వీరు

ఆహారాన్ని సేకరించుకుంటారు. వేట వీరి ప్రధాన మైనవృత్తి, మైదాన ప్రాంతాలలో నివసించే చెంచులు కొందరు వ్యవసాయంపై కూడా ఆధారపడి జీవిస్తున్నారు. చెంచులు అతిప్రాచీనమైన ఆదిమ తెగలకు సంబంధించినవారు.

**5) గదబ :** వీరు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలోని, నివసిస్తున్నారు ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, జిల్లాలో వీరు అధిక సంఖ్యలో వున్నారు. వీరిలో బోడే (పెద్ద), లేక గుటుబి, ఒల్లారు, లేక ఖటారి, మరియు పరెంగి అనే ఉపతెగలువున్నాయి. వీరిలో విడాకులు వితంతు వివాహాలు కూడా అనుమతించబడతాయి. వీరు అయిదుగురు పెద్దలతోకూడిన పంచాయితీ కలిగివుంటారు. ఈపంచాయితీ పద్ధతిలో తగవులు పరిష్కరించుకుంటారు. పంచాయితీ పెద్దల తీర్పును శిరోధార్యంగా భావిస్తారు. వీరు పెద్దను 'ముడియా' అని పిలుస్తారు, పండుగలు, ఉత్సవాలు జరుపుకునే సమయంలో వ్యక్తిగత, సాంఘిక సమస్యలను పరిష్కరించుకుంటారు. వీరు వ్యవసాయదారులు వ్యవసాయం వీరి ముఖ్యవృత్తి, పోడు వ్యవసాయం చేసుకుంటారు. వీరి స్త్రీలు నేతవృత్తిలో నేర్పరులు. అటవీ సంపదనుకూడా వీరు సేకరిస్తారు. ఆదిమతెగలకు చెందిన గదబలు సాంప్రదాయికమైన ఆచారాలు, అలవాట్లు కలిగివున్నారు.

**6. గోండులు :** ఆదిమ తెగలలో గోండు తెగ పెద్దది. వీరు ఆంధ్రప్రదేశ్ లానేగాక, దేశవ్యాప్తంగా నివసిస్తున్నారు. వీరు తమను 'కొల్తూరు' అనే సాంప్రదాయకమైన పేరుతో వ్యవహరించుకుంటారు. ముఖ్యంగా ఆదిలాబాద్ అడవులలో గోండులు అధిక సంఖ్యలో నివసిస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో కూడా కొద్ది సంఖ్యలోవున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో నివసిస్తున్న గోండుల్ని రాజగోండులు అని పిలువబడతారు. ఏజన్సీ ప్రాంతాలలో.

వీరు ముఖ్యంగా నాలుగు ఉపతెగలుగా వున్నారు. 1) ఎరవాన్ సాగా 2) సర్వాన్ సాగా 3) సీవెన్ సాగా 4) నల్వెన్ సాగా, గోండులు విలక్షణమైన ఆదిమ జాతులకు చెందినవారు. ఉపతెగలు ప్రత్యేకమైన పద్ధతుల్ని, ఆచారాల్ని కలిగివున్నారు, ప్రధానమైనశాఖ మాడవి, మిశ్రామ్, ఆత్రామ్, గెడమ్, కోట్నాక్, సిడం, ఆరాకా, షెడమాకి, తేకమి పేర్లతో పిలువబడుతుంది. తెగ ముఖ్య దేవతను పూజించి, కొలుస్తారు. పెర్సాపెన్ పేరు కలిగిన తెగదేవత వీరు భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. వీరు పూజారిని 'కటోడ' అని నిర్వహిరిస్తారు. పెర్సాపెన్ కులదేవతతోపాటు గోండులు ఆకిపెన్, అన్వియల్ జుంగుబాయి అనే

ఉపదేవతల్ని కూడా పూజిస్తారు వీరు దీపావళి మరియు పోలా పండుగల్ని బాగా చేసుకుంటారు. వీరు ప్రధానంగా వ్యవసాయదార్లు అడవులలో దొరికే వస్తువులు, మూలికలు, తేనే సేకరించి అమ్ముకుంటారు. గోండులు ప్రాచీన తెగకు చెందినవారు.

**7.** గౌడు ఏజన్సీ తెగ : ఆంధ్రప్రదేశ్‌లోని ఏజన్సీ ప్రాంతాలలో నివసించే తెగ అరకులోయ, పాడేరు; విశాఖజిల్లాలో నివసిస్తోంది. ఈ తెగలో 12 ఉపతెగలున్నాయి. ముఖ్యంగా కొర్రా, పాంగీ, కిల్లో, వంతల తదితరశాఖలు వీరిలో వున్నాయి. అరకులోయలో కొండ ఏటవాలు ప్రదేశాలలో వీరు నివసిస్తారు. వీరు నిర్మించుకొనే గ్రామాలను ఆడారి అంటారు దూడ్‌కోయి గౌడులు పశుపాలకులు వీరు పరిసరగ్రామాల ప్రజలకు పాలు. పెరుగు విక్రయిస్తారు. వీరు తెలుగు, ఒరియా భాషల్ని మాట్లాడతారు. అరకు లోయలో నివసించు యీ తెగ కొండగౌడులని పిలువబడతారు. వీరు పోడు వ్యవసాయం చేస్తారు. వీరికి తమదైన జీవనసరళి, ఆచార, సాంప్రదాయాలు వున్నాయి.

**8)** హిల్ రెడ్డి (కొండరెడ్లు) : ఖమ్మం జిల్లా గోదావరినదీ పరీవాహక ప్రాంతంలో వీరునివసిస్తున్నారు. వీరు పోడు వ్యవసాయం చేస్తారు. కొండరెడ్లు కొందరు తెలంగాణా ప్రాంతంలోకూడా నెలకొని వున్నారు. హిల్ రెడ్లు తెగ ప్రత్యేకమైనది. వీరు అధిక సంఖ్యలో ఖమ్మం జిల్లాలో నివసిస్తున్నారు.

**9)** **జాతాపుపూలు** ; వీరు కోందుతెగకు అనుబంధమైన తెగగా చెప్పవచ్చును. వీరు ఎక్కువగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో నివసిస్తున్నారు. అయితే యీ తెగ కోందు తెగకంటే అభివృద్ధికరమైన తెగ, కోందులు, జాతాపులు ఒకే తెగలోని రెండుశాఖలని చెప్పాలి. వీరికి ప్రత్యేకమైనతెగ, ఆచారాలు, నమ్మకాలు వున్నాయి. ఆటవిక తెగలలో వీరిది విలక్షణమైన తెగ.

**10.** కమ్మర : ఆదిమ జాతులకు చెందినది. వీరు ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలో నివసిస్తారు. వీరిలో కొండకమ్మర, కోయకమ్మర, ఓజాడు అనే ఉప తెగలున్నారు అనేక ఉప తెగలు, వ్యవసాయ పనిముట్లు తయారుచేసి, వ్యవసాయదారులకు అందజేస్తారు.

**11) కట్టునాయకన్** : వీరు తమిళనాడునుండి వలసవచ్చారు. వీరు ఎక్కువగా ఉద్యోగస్తులుగా వున్నారు. తమిళనాడు ప్రాంతంలో ఆదిమతెగగా గుర్తించబడి వున్నారు.

**12) కోలమ్, మన్నెవార్లు** : కోలంతెగ ప్రాచీనమైనది. వీరు ఎక్కువగా ఆదిలాబాద్ జిల్లాలో నివసిస్తున్నారు. వీరు కోలావార్‌గా కూడా ప్రసిద్ధులు, వీరి జనాభా అతి స్వల్పంగా వుంది. వీరికి గోండు, ప్రధాన్, తోటీ తెగలతో శామీప్యం వుంది. వీరు నాలుగు ఉపతెగలుగా వున్నారు. 1) ఏడు దయాల్ ఖేర్ అరుధయాల్ ఖేర్ 3) ఐదుదయల్ ఖేర్ 4) నాలిదయాల్ ఖేర్ వారికి ప్రత్యేకమైన భాషకలదు. వీరి భాషను "కొలామి" అని పిలుస్తారు. వారి కుల దేవతను 'భీమ' అని అంటారు. దేవరను భీమయ్యాక్ అని పిలుస్తారు. వారు గోండి, తెలుగు, మరాఠీభాషల్నికూడా మాట్లాడతారు. భీమదేవ్‌తోపాటు, సీతా దేవి, లక్ష్మి, ఇడుమలదేవి దేవతలను కూడా పూజిస్తారు. వీరు వ్యవసాయదారులు, కొండలమీద ఏటవాలు ప్రదేశంలో వ్యవసాయం చేస్తారు. వారు కుటీర పరిశ్రమలను కూడా నిర్వహిస్తారు. బుట్టలు అల్లి అమ్మకం చేస్తారు. కోలంతెగ ఆదిమ తెగకు చెందిన దాన్నిగా ప్రభుత్వం గుర్తించింది.

**13) కొండదొర** : వీరు కొండకాపులు అని కూడా వ్యవహరించబడుతున్నారు. కుదీలు, కొండకాపులు, కొండపోర్జాలుగా వ్యవహరింపబడుతున్న కొండదొరలు ఎక్కువగా శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో నివసిస్తున్నారు. వీరిలో అనేక ఉపతెగలున్నాయి. ముఖ్యంగా కొర్ర, కీల్లో (టైగర్), స్వాబి, ఒంతలు, కిముడు, పాంగి, మండలేక్, బిడకోర్, సుమే లుంగర్, సుర్రెక్, గూలూరి గూనె, వయిజుకుల తెగలు ప్రసిద్ధి చెందివున్నాయి.

వీరిలో బలవంతంగా వధువును ఎత్తుకొనిపోయి గాంధర్వ వివాహం చేసుకొనే ఆచారంవుంది. వీరికి స్వంత భాషకలదు. దీనిని 'కుబి' అని అంటారు. తెలుగుభాషకూడా మాట్లాడతారు ఒరిస్సా సరిహద్దుల్లో నివసించేవారు ఒరియా కూడా మాట్లాడతారు. వీరు ప్రధానంగా వ్యవసాయదార్లు, పోడు వ్యవసాయం చేస్తారు. అటవీ సంపదపై కూడా ఆధారపడతారు. వీరు బోడోదేవతను కొలుస్తారు. మరియు సంకుదేవత, నిసాని దేవత, జకర దేవతను కూడా పూజిస్తారు. చైత్రపండుగ, బల్లిపండుగ, కొర్ర మరియు సామకొత్త, చిక్కుడు కొత్త, గంగదేవుడు పండుగలను ఎంతో వైభవంగా జరుపుకుంటారు.

**15) కొండరెడ్డి :** వీరు పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాలలో గోదావరి పరీవాహక ప్రాంతంలోనూ, ఖమ్మంజిల్లాలోనూ నివసిస్తున్నారు. వీరు ఆదిమ తెగకు చెందినవారు. వీరికి తమ ప్రాచీన కాలంనాటి ఆచారాలు కట్టుబాట్లు వున్నాయి. విడాకులు, వితంతు వివాహాలు వీరిలో వున్నాయి. వీరిమాతృ భాష తెలుగు. వారు పందిమాంసం తింటారు. కానీ గొడ్డుమాంసం తినరు.

వీరు ముత్యాలమ్మ గ్రామ, దేవతను పూజిస్తారు. భూదేవతను కొలుస్తారు. గంగానమ్మదేవి, పాండవులు, గుంటమ్మ, సారలమ్మ, దేవతలను పూజిస్తారు. వీరు మామిడి, కొత్త, భూదేవి పండుగ, గంపమ్మ దేవిపండుగ వానదేవుడు జాతర, తదితర పండుగలను, ఉత్సావాలను ఉత్సాహంతో జరుపుకుంటారు.

వీరిలో పంచాయితీ పద్ధతి అమల్లో వుంది. గ్రామంలోని వృద్ధులను పంచాయితీ పెద్దలుగా ఎన్నుకుంటారు. గ్రామపెద్దను 'పెద్దకాపు' అంటారు. ఈ పెద్దరికం అనువంశికంగా వుంటుంది. గ్రామపెద్ద జాతర్లు, పండుగ సమయాల్లో ఉత్సవాలను నిర్వహించే పూజారిగా కూడా వ్యవహరిస్తారు.

వారు ప్రధానంగా వ్యవసాయదార్లు, కొందరు వ్యవసాయ కూలీలుగా జీవనం చేస్తున్నారు. పోడువ్యవసాయం చేస్తారు.

**16) కోందులు :** వీరు ముఖ్యంగా పర్వత ఏటవాలు ప్రదేశాలలో నివసిస్తారు. ముఖ్యంగా శ్రీకాకుళం. విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో నెలకొని వున్నారు. వారు సామంతులు, కొందకోడు, జాతపు, జాతపుదొర, కోడి, కోందు, కుంగ అనే పేర్లతో కూడా వ్యవహరింపబడుతున్నారు. వీరు తమ సాంప్రదాయకమైన కుయింగలేక కొయిదొర అనే పేరుతో తమను పరిచయం చేసుకుంటారు.

విశాఖపట్నం జిల్లాలోని పర్వత సానువుల మీద నివసించే కోందులను సామంతులని పిలుస్తారు. వారు బాగా వెనుకబడిన తెగకు చెందినవారు. వారికి తెలివి తేటలు మృగ్యం.

కోందులలో ఉపతెగలెన్నో వున్నాయి. ముఖ్యంగా 1) పెంగుమా ఖోంద 2) దేశఖోందు 3) దేశిఖోందు 3) కుటియాఖోందు 4) సికియా ఖోందు 5) మేనేటి ఖోందులనే ఉపతెగలు చెప్పుకోదగినవి. ప్రతి ఉపతెగకు ప్రత్యేకమైన వంశావళి ఏర్పడి వున్నది. ఇంటిపేర్లు కూడా వీరికి వున్నాయి.

వీరి యింటి పేర్లలో కొన్ని యీ విధంగా వున్నాయి. 1) మెల్లెక (గంగయింటిపేరు) 2) మండింగ (సన్నులు) 3) సిరాక (గంగ) 4) హుయిక (దొంగ) 5) వింగోడా (గంగ) 6) హరేకా (గ గ) 7) ప్రహ్కా ! గంగ 8) కిల్లెక-దోడి 9) హోయికే-సీత 10) ముటుక (సీత) 11) బుయికింగ-హోల్లు 12) కుమిక-సీత 13) లిమ్మక-సీత 14) మటియక-దొంగ 15) నిస్కా-సీత.

వారు ఒకే యింటిపేర్లుగల వారితో వివాహ సంబంధాలను పెట్టుకోరు. ఒకే యింటి పేరు గలవారంతా ఒక కుదురులో వున్నట్టు భావిస్తారు దంపతిపెళ్ళి ఆచారం వీరిలో వుంది. వివాహాలు సర్వసాధారణంగా పెద్దల సంప్రదింపులతో జరుగుతాయి.

అయిదుగురు పెద్దలతో కూడిన పంచాయితీ పద్ధతిని వీరు అనుసరిస్తారు. గ్రామపెద్దను (పంచాయితీ) వీరు 'హావంత' అని వ్యవహరిస్తారు. సభ్యుల మద్దతుతో కులపెద్ద ఎన్నుకోబడతాడు. ఇతను తెగలోని సమస్యలను, తగాదాలను పరిష్కరిస్తాడు.

కోందులు ప్రధానంగా వ్యవసాయదార్లు, వీరు పోడువ్యవసాయం చేస్తారు. పిల్లెట్లు, రాగి, జొన్నలు, కొర్రలు పండిస్తారు. వ్యవసాయంతోపాటు వేట, చేపలుపట్టడం కూడా ఉపవృత్తులుగా వీరు నేర్పరులు.

**17) కోటియాలు :** వీరు ప్రధానంగా అడవుల్లోనూ, కొండల ఏటవాలు ప్రదేశాల్లోనూ నివసిస్తారు. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో వీరు ఎక్కువగా నివసిస్తున్నారు. వీరిలో రెండు ఉపతెగలు వున్నాయి. బోడో కోటియాలు 2) షోనోకోటియాలు.

వీరు సాంప్రదాయకమైన అలవాట్లు కలవారు. పరస్పర యిష్ట పూర్వకంగా, పెద్దలు నిర్ణయించిన ప్రకారం వివాహాలు జరుగుతాయి, వీరు నంది దేవుడు బోడోదేవత, జాకరీదేవత, నిషానిదేవతలను పూజిస్తారు. పండుగలు, ఉత్సవాల సమయాలలో ఆడా, మగా అందరూ కలిసి "దింసా" నృత్యం చేస్తూ ఆనందిస్తారు. ఇటికలపండుగనాడు సాటి గిరిజన తెగలతో కలిసి, సంయుక్తంగా పెద్దఎత్తున ఉత్సవం నిర్వహిస్తారు.

వీరు ఒరియాను, తెనుగుభాషను కూడా మాట్లాడతారు. వీరు ప్రధానంగా వ్యవసాయదార్లు, అడవులలో చింతపండు, అడ్డాకులు, వెదురు కర్రలు సేకరించి సంతలలో విక్రయిస్తారు.

**18) కోయ :** ఆంధ్రప్రదేశ్‌లో కోయ తెగ ప్రత్యేకమైనది. వీరు గోదావరి పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా పనిచేస్తారు. వీరు 'దొరలసత్తం' వంశానికి చెందినవారమని గొప్పగా చెప్పుకుంటారు. అందుకే వారిని 'కోయ దొర'లు అని పిలుస్తారు. శరీరా!
రాలలోనూ వీరు గోండుల్ని పోలివుంటాయి. ఎం ..
వుంటుంది. గోండులకు ప్రత్యామ్నాయంగా పిలువబడుతున్న గౌడులతో వీరికి సన్నిహిత సంబంధాలు వున్నాయి. కోయలు తమ భాషలో తమను 'కొల్లాడు' తెగ అని సంబోధించుకుంటారు.

ప్రాంతీయత, వృత్తి వైవిధ్యాలనుబట్టి కోయల్లో అనేక ఉపతెగలు ఏర్పడి వున్నాయి. గుత్తకోయలు లేక రాచకోయ 2) గొమ్ముకోయ 3) కమ్మరకోయ 4) ముసరకోయ 5) గంపకోయ 6) ఒడ్డెకోయ 7) పట్టిడికోయ 8) ?ోలి కోయ 9) కాకాకోయ యీ పన్నెండు ఉపతెగలు కోయ తెగలో వున్నాయి. ఈ ఉపతెగలు తిరిగి శాఖలుగా చీలివున్నాయి

1) మూడోగట్ట 2) నలుపోగట్టమై అయిదోగట్ట 3) ఆరోగట్ట 4) ఈడో గట్ట. ఈవిధమైన గట్టల్లో తిరిగి అనేక శాఖలు తిరిగి చీలివున్నాయి.

1) ముడోగట్టలో వున్న శాఖలు 1) కోర్స జర్సమ్ మడకం, తెల్లం, పూనెం వంశాలు.

2) నలుగోవంశావళి : పరశిక, పాయమ్, కుర్జ

3) అయిదోగట్ట :

4) ఆరోగట్ట : 1) సోడియం
5) కీసం.

5) ఈడోగట్ట : పెద్దం, కోరం, మొహిన్, మొచికం, కోసం.

కోయలు తమ వంశం పేరును తమ పేరుతోపాటు అ..బందంగా చే కుంటారు ..లో అవపిల్లల్ని ఎత్తుకపోయి గాంధర్వ వివాహం చేసుకొనే

పాయితీ వుంది. విడాకులు, వితంతు వివాహాలు వీరిలో వున్నాయి. కోయలకు తమదంటూ ప్రత్యేకమైన భాష నెలకొనివుంది. దీనిని "కోయి" భాష అంటారు. వారు తెలుగు భాషనుకూడా మాట్లాడతారు. వారు పంది, గొడ్డుమాంసముకూడా తింటారు.

వారు, మామిలే, కొమ్మలమ్మ, కతురుడు, క్రొరరాజు, ముత్యాలమ్మ నమ్మక్క, సారలమ్మ దేవతలను పూజిస్తారు. సారలమ్మ జాతరను మహావైభవంగా చేసుకుంటారు.

**19) కులియా తెగ :** విశాఖపట్నం జిల్లాలో నివసించే కులియా తెగ బహు స్వల్పమైనది. వీరు కలప విస్తారంగా లభించే అరకులోయలో నివసిస్తారు. పాడేరు, పెదబయలు, ముంచింగు పుటమండలం అంతటా నెలకొని వున్నారు.

కులియాలు అనేక ఉపతెగలుగా చీలి వున్నారు. వీటిలో పెద్ద ఉప తెగలు 1) నాగా 2) సురో 3) మత్స్య, 4) కిల్లో 5) హనుమాన్ లేక గొల్లేరి 6) పాంగి.

ప్రత్యేకమైన కట్టుబాట్లు, పద్ధతులు వీరిలో వున్నాయి. వివాహ వ్యవస్థకు వారు ఎక్కువ విలువ యిస్తారు. వీరు కుటుంబంలో ఒరియా భాష మాట్లాడుకుంటారు. తెలుగు కూడా వారు మాట్లాడతారు. విశాఖపట్నం సమీపంలోని సింహచల క్షేత్రం మూల విరాట్టు అయిన సింహాచలం అప్పల నరసింహస్వామిని భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. పూరిలోని జగన్నాధస్వామి వారికి ఇలవేల్పు. వారు క్రొర సానుకొత్త, మెట్ట, చాంగియామ్‌కొత్త, చిక్కుడు కొత్త పండుగలను వేడుకగా జరుపుకుంటారు.

**20) మాలితెగ** మాలి తెగ విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో నివసిస్తున్నారు. వారు మహల్ తెగ అనీ, మాలి తెగ అనీ వ్యవహరింపబడతారు. వారు ఏడు ఉపతెగలుగా విభజింపబడి వున్నారు.

1) బోడో మాలీలు ఉపతెగలు 1) ఖండ్యమాలి 2) పొంద్రమాల 3) కోసల్యమాలి 4) తగ్గూరుమాలి రెండోపెద్ద ఉపతెగ సారోమావీలు వారిలో ఉపతెగలు 1) పన్నలిమాలి 2) సొంసుఫమాలి 3) దొంగురాద్యమాలి.

బోడోమాలీలు మిగతా ఉపతెగలందరికంటే శ్రేష్ఠులని ప్రతీతి. వారు స్త్రీ పురుషులు కూడా పవిత్రమైనదిగా భావించిన నూలు వస్త్రాలను ధరిస్తారు. ఈ తెగలో కుప్పలాలు సాంప్రదాయకమైన ఆచారాలను పాటించడంలో పేరెన్నిక గన్నవారు. మాలీలు కట్టుబాట్లు; పద్ధతులు అనువంశికంగావచ్చే ఆచారాలను పాటిస్తారు, పరస్పరం ప్రేమించుకోవడంద్వారా పెద్దల అభీష్టంద్వారా వారిలో వివాహాలు జరుగుతాయి అపభ్రంశముతో కూడిన ఒరియాభాషను వీరు మాట్లాడతారు. వారు పూలచెట్లను, తోటలను పెంచుతారు. ఇది వీరికి అనువంశికంగా వచ్చే వృత్తి. కానీ ప్రస్తుతం కొందరు వ్యవసాయం వృత్తిగా అవలంబిస్తున్నారు. వారు కూరగాయలను పెంచుతారు. పూలమాలలు కట్టడంలో వారు నేర్పరులు పూలు, పండ్లు, కూరగాయలను వారు సంతలలో విక్రయిస్తారు.

**21) మన్నె దొర** : మన్నెదొరలు విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలో నివసిస్తున్నారు. వారు తమను "మన్నెరాజులు" అని సంబోధించుకుంటారు. పాడేరు ప్రాంతంలోనూ, అరకు, కిల్లోగడ ప్రాంతంలో "కులం" ప్రాతిపదికగా, యితర ప్రాంతాలలో "గోత్రం" ప్రాతిపదికగా సాంఘిక వ్యవహారాలు నిర్వహించుకుంటారు. కులప్రాతిపదికగా వున్న ముఖ్యమైన శాఖలు 1) కిల్లో 2) మత్య 3) గల్లారి లేక హనుమాన్ 4) రాంపి 5) పాంగి 6) క్రాక 7) నాగా

వారిలో వివాహాలు సాంప్రదాయికంగా జరుగుతాయి. ఎత్తుకుపోయి గాంధర్వ వివాహం చేసుకోవడం కూడా ఆనవాయితీగా వుంది. కొందరు పిల్ల తల్లిదండ్రుల ఇంట చాకిరీచేస్తూ వారిని మెప్పించి పెళ్ళిచేసుకోవడం కూడా వుంది. వారిలో ఎక్కువమంది తెలుగుభాషా మాట్లాడతారు. ఒరిస్సా సరిహద్దులలో నివసించేవారు ఒరియాను కూడా మాట్లాడతారు

వారు జాంకిరి దేవత, గంగాదేవుడు, సంకుదేవతలను పూజిస్తారు. వారు ప్రధానమైన నిషాన్, పండుగను, జంకిరి పండుగను, నంది వుత్సవాన్ని బోడో దేవత వుత్సవాన్ని, సంకు దేవత; గంగాదేవుడు జాతర్లను వుత్సాహంగా జరుపుకుంటారు. వాటికితోడు అన్ని రకాల గిరిజనుల సాంప్రదాయకమైన ఉత్సవాల్ని పండుగలను కూడా జరుపుకుంటారు.

మన్నెదొరలకు కుల పంచాయతి పద్ధతి అమల్లోవుంది యీ పంచాయితీకి కులపెద్ద, మరి నలుగురు సభ్యులు కలిగి వుంటారు. ఈ పంచాయితీ తెగలోని నేరాలు, సమస్యలు, తగాదాలను పరిష్కరిస్తుంది. వివాహాలు సాంప్రదాయ రీతిలో నిర్వహిస్తుంది. పండుగలు, ఉత్సవాలు, జాతర్లకు జరుపుతుంది.

**22)** ముఖదొర : వారు విశాఖపట్నం, శ్రీకాకుళం, గోదావరి జిల్లాలో నివసిస్తున్నారు. వారు "నూకదొరలు" అని కూడా వ్యవహరించబడతారు. అంతే కాదా, రెడ్డిదొరలు, రాచరెడ్డి, ముఖరాజ, సోబర్తు అని కూడా పిలువబడుతున్నారు. ముఖ దొరతెగలో, అనేక ఉపతెగలు నెలకొని వున్నాయి. క్రొర, కాకర, సుగ్గా, కింబోయి, యామనివారు, చిక్కుడు, మామిడి తదితర తెగలు ఏర్పడి వున్నాయి. ముఖదొర నామముతోనే అనేక శాఖలు పిలువబడతాయి. వారిలో పెద్దదైన ముఖ దొరలు పవిత్రమైన నూలువస్త్ర ధారణ, తులసీ మాలలు ధరిస్తారు.

పిల్లను ఎత్తుకుపోయి గాంధర్వ రీతిలో వివాహంచేసుకోవడం కూడా వారిలో ఆనవాయితీగా వుంది. చాకిరీచేసి మెప్పించి భార్యను పొందడం కూడా వారిలో వుంది. దంపతి పెళ్ళి ముఖ్యమైనది.

వారి మాతృభాష తెలుగు దీనితోపాటు ఆదివాసి ఒరియాను కూడా మాట్లాడతారు. వారు పశుమాంసం, పందిమాంసాన్ని కూడా భుజిస్తారు. మత రీత్యా వారు ప్రాచీన విశ్వాసాలకు కట్టుబడి వుంటారు జాకరదేవత, సంకుదేవత, నిషాన్‌దేవత, గంగదేవతల్ని పూజిస్తారు. ఆదిమ తెగల ఆరాధ దేవతల్ని ముఖ దొరలు కొలుస్తారు. వారికి చైత్ర పండుగ చాలా ముఖ్యమైనది వారు ఆరాధించే దేవతలకు జాతర్లను జరుపుతారు.

వారు ముఖ్యంగా వ్యవసాయదార్లు, దీనితోపాటు అడవి ప్రాంతాల్లో అటవీ సంపద పై కూడా ఆధారపడతారు. సాంఘిక ప్రతిపత్తిలో వారు బగతలకంటే కొద్దిగా క్రింది స్థాయిలో వుంటారు.

వారు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, ఉభయగోదావరి జిల్లాలు, ఖమ్మం జిల్లాలోనూ నివసిస్తున్నారు. తమ పూర్వులు విజయనగరం సంస్థానంలో సైనికులుగా, సైన్యాన్ని నడిపే నాయకులుగా పనిచేసారని, అందువల్ల తాము

"నాయక్"లుగా పిలువబడుతున్నామని చెప్పుకుంటారు. వారు ప్రత్యేకమైన ఆచారాలు, వ్యవహారాలు గలవారు వారు పోడువ్యవసాయం నిర్వహిస్తారు. ఎక్కువ మంది వ్యవసాయ కూలీలుగా జీవిస్తున్నారు. అటవి ప్రాంతంలో నివసించే నాయక్‌లు అటవి సంపదపై కూడా ఆధారపడతారు.

**24) ప్రధానులు :** వారికి ప్రధానులని పేరు రావడం సంస్థానాల ద్వారా సంక్రమించింది. రాజాస్థానంలో వారు కొలువుకు కుదిరి, గౌరవనీయమైన పదవులను వారు పూర్వీకులు పొందినట్లు చెబుతారు. రాజపుత్రులు పరిపాలించే రోజుల్లో వారు చిన్నచిన్న సంస్థానాలలో కార్యనిర్వాహకులుగా, దివానులుగా, కొన్ని దేవాలయాధికార్లుగా వుద్యోగాలు నిర్వహించేవారు. గోండు సంస్థానాల్లోనూ గోండు రాజ్యాల్లోను ఆవిధంగా వారి పూర్వీకులు కొలువులో వుండేవారు. రాజరిక, సంస్థానాల నిర్వహణలో ప్రధానమైనపాత్ర నిర్వహించినందున, వారు ప్రధానులుగా పిలువబడుతున్నట్టు చెబుతారు. గోండిభాషలో పటాడి ఆనగా గాయకుడని అర్థం.

వారిని గోండులు 'గాయకులని' వ్యవహారజ్ఞానం గలవారని పిలుస్తారు. ప్రధానులు ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రంలో నివసిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వారు ఆదిలాబాదు హైదరాబాదు, జిల్లాల్లో వున్నారు. ప్రధానులు అనువంశికంగా రాజగోండులకు పూర్వీకులు ! వారికి అను సంధాన కర్తలు అనువంశికంగా వుండే అనుబంధం వారిది. జానపదగేయాలు పురాణ గానములు, యితిహాస కథతో వారి సంబంధాలు దృఢపడివున్నాయి. గోండుల నిత్యజీవన స్రవంతిలో ఒక భాగంగా పండుగలు, ఉత్సవాలు, జాతర్లలో గోండులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమలన్నింటికి "ప్రధానులు" గాయకులుగా కార్యక్రమ నిర్వాహకులుగా వుంటారు. ప్రధానులకు చెందిన ఒక కుటుంబం తప్పనిసరిగా గోండు గ్రామంలో నివసిస్తూ వుంటుంది. తరతరలుగా యీ సాంప్రదాయం వస్తూనే వుంది.

ప్రధానతెగ ముఖ్యమైన నాలుగు ఉపతెగలుగా వుంది. 1) నల్కదేవ్ 2) సహదేవ్ 3) పాచదేవ్ 4) గోహాదేవ్. వారు తమ పేరు చివర "దేవ" శబ్దాన్ని కలిగివుంటారు. పూజా కార్యక్రమాల్ని నిర్వహించే పూజారులుగా, ఇతిహాసగాథలు పాడే గాయకులుగా ప్రధానులు వృత్తిరీత్యా ప్రసిద్ధి చెందారు.

గోండులు వారిని "దేవ్"గా గౌరవిస్తారు. అనగా దేవతల గాధలు కీర్తించే గౌరవ ప్రతినిధిగా చూస్తారు.

వీరు వివాహాన్ని పవిత్రమైన కార్యంగా భావిస్తారు గాంధర్వ వివాహ పద్ధతిని వీరు "భాజాభోప్రా" అని పిలుస్తారు. సేవచేసి భార్యను పొందే పద్ధతిని "ఘర్జావాలాగన్" అంటారు వితంతు వివాహాన్ని "పాట్" అని అంటారు. విడాకుల్ని కూడా ప్రధానులు అంగీకరిస్తారు.

గోండులకు, ప్రధానులు మతపరమైన పోరోహితులవంటి వారు. ఆధునిక ప్రధానులు వ్యవసాయాన్ని ప్రధానవృత్తిగా చేపట్టారు. నీటి పారుదల సౌకర్యం కల్పించుకొని, బావులు, చెరువుల క్రింద వ్యవసాయాన్ని బాగా అభివృద్ధిపరచుకున్నారు. ప్రత్తి, మల్బరీ కోటలను పెంచుతారు. ఆదిమ తెగల్లో ప్రధానులు విశిష్టమైన తెగకు చెందివున్నారు. మైదాన ప్రాంతంలో 'జంగాలు'తో వరిని పోల్చవచ్చు.

## 25) పోర్జా, పారంగి పెర్జాతెగ :

ఈతెగ ప్రజలు విశాఖపట్నం, జిల్లాలోనూ, శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలలో స్థిరపడినవారు. అంతేగాక ఒరిస్సా మహారాష్ట్ర మధ్యప్రదేశ్‌లో కూడా యీ తెగ గుర్తింపులోవుంది సంస్కృత పదమైన 'ప్రజ', ఆదిమ తెగల ఉచ్చరణలో పోర్జాగా వ్యవహరింపబడింది. కొండప్రజ" కాలక్రమంలో పాంగర్జా, పారంగి పెర్జాగా పిలువబడింది.

విశాఖపట్నం జిల్లాలో నివసించే పొర్జా తెగ పధానంగా 1) పరాగి పోర్జా 2) జోడియా పోర్జా 4) బెనాంగ్ పోర్జా 5) పెంగుపోర్లా, 6) కొల్జాలు పోర్జా 7) దిడోయిపోర్జా అనే ఉపతెగలుగా ఏర్పడి వున్నాయి. అంతేగాక యీ ఉపతెగలకు తిరిగి వంశావళి ఏర్పడి వున్నది. 1) కిల్లో (టైగర్) 2) కిముడు ఎలుగుబంటి) 3) కొర్ర (ధాన్యం) 4) రాంబి (పక్షి) 5) పాంగి (గాలపటం) 6) ఒరినిలు (సర్పం) 7) గోల్లోరి (కోతి). సాంకేతికపరమైన వంశావళి పక్షి, పశు, ప్రకృతి పేర్లతో పిలువబడుతోంది. ప్రతి ఉపతెగ ప్రతేకమైన గోత్రాన్ని కలిగివుంది.

పోర్జాలకు ప్రత్యేకమైన భాష వున్నది. వీరి భాష ద్రావిడ కుటుంబానికి చెందింది. వీరు తెలుగు, ఆదివాసి ఒరియా భాషల్ని కూడా ధారళంగా మాట్లాడతారు.

పోర్జాలు బోడ్ దేవత, సంకుదేవత, లేక నిషానిదేవత, జాకరదేవత, నంది దేవతల్ని పూజిస్తారు. అంతేగాక వీరి అనువంశికంగా వచ్చే కులదేవతల్ని కూడా కొలుస్తారు. జోడాపోర్జాలు పూర్వకాలంలో పాముల్ని, కోతుల్ని కూడా తినేవారు.

పోర్జాలు వ్యవసాయదార్లు వీరు పోడువ్యవసాయం చేస్తారు. కొండల ఏటవాలు ప్రదేశాల్లో వారు వ్యవసాయాన్ని అంచెలంచెలుగా, చేస్తూ, ధాన్యం, కూరగాయలు పండిస్తారు. వారు బుట్టలు అల్లుతారు. దీన్ని వీరి కులవృత్తిగా భావిస్తారు. వీటిని వీరు సంతలలో విక్రయిస్తారు. ఆదివాసి తెగల జీవన సరళి దాతుపు ఒకేవిధంగా వుంటుంది. ఆచారాలు కట్టుబాట్లు, మతవిశ్వాసాలు, నమ్మకాలు ఒకతెగనుండి మరొక తెగకు సంక్రమించి, తెగలన్నింటి మధ్య సారూప్యత నెలకొనివుంది.

## రెడ్డిదొర

ముఖదొరలు విశాఖపట్నం జిల్లాలో రెడ్డిదొరలుగా పిలువబడుతున్నారు. ముఖదొరలు మరొక పేరుతో నూకదొరలనికూడా వ్యవహరించబడుతున్నారు. నూకదొరలు విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలో నెలకొనివున్నారు. వీరు తెలుగు భాషను మాట్లాడతారు.

వీరు ప్రధానంగా వ్యావసాయదార్లుగా వున్నారు. పోడువ్యవసాయాన్ని చేస్తారు. అటవీ ప్రాంతంలో నివసించే దొరలు ఇప్పపువ్వు, తేనె కలప సేకరించి స్థానిక సంతల్లో విక్రయిస్తారు. వీరు సాంఘిక ప్రతిపత్తిలో బగతలకు సమానంగా గుర్తించబడతారు.

## సవర, కాపుసవర, మాలియసవర, కుట్టోసవర తెగలు

వీరు ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగర జిల్లాలలో నెలకొని వున్నారు. షెడ్యూల్డ్ జాతులుగా వీరికి గుర్తింపు వుంది. సవరలు రెండు పెద్ద ఉపతెగలుగా వున్నారు. కొండ సవరలు, మైదానప్రాంతంలో నివసించు సవరులుగా వీరిని పేర్కొనవచ్చును. సవరలు ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువగా కనిపిస్తారు.

వీరి వివాహపద్ధతులు విలక్షణంగా ఉంటాయి, 1) పెంకుల్ ,- పరస్పరం యిష్టప్రకారం వివాహం జరిగే పద్ధతి 2) దిముడుడంగబోలు మరియు దండపబోయి : పెద్దల యిష్టప్రకారం, 3) కినార్‌సంగ్ యిల్లరికం : అత్తమామల యింటికివెళ్ళి యిల్లరికం వుండడం 4) ఉలాయిబోయి :- మార్పిడి పద్ధతి; విడాకులు తీసుకున్న వ్యక్తితో వివాహం.

సవరులు ప్రధానంగా వ్యవసాయదార్లు. వీరు పోడువ్యసాయం చేస్తారు. కొండల ఏటవాలు ప్రదేశాలను చదునుచేసి వ్యవసాయం చేస్తారు. అడవుల్లో దొరికే వనమూలికలు, తేనె, వెదురు సేకరించి సంతల్లో అమ్ముకుంటారు చేపలుపట్టడం. మృగాలను వేటాడడం వీరి ఉపవృత్తులుగా వున్నాయి.

సవరలకు ప్రత్యేకమైన భాష వుంది. ఇది కోలు. ముండాతెగకు సంబంధించిన భాష, ఆస్ట్రో, ఆష్ట్రియాస్టిక్ కుటుంబానికి చెందిన అతిప్రాచీనమైన భాష. సవరులు తెలుగు పదంకాగా, వీరు సంస్కృతవర శబరులు. సవరలలో నేరాలు బహుస్వల్పం. నేరం చేయడం గొప్ప తప్పిదంగా భావిస్తారు. గ్రామపెద్ద సలహాల ప్రకారం నడచుకుంటారు. గమంద్, బుయ్యా, దేశాయి కుడన్, కుడన్‌బాయి అను పేర్లతో ఏకవ్యక్తి ప్రాబల్యం గల పంచాయతీ పద్ధతి వారిలో ఏర్పడివుంది. గ్రామపెద్ద మతపరంగానూ, సాంఘికంగానూ తెగకు సంబంధించిన సర్వ కార్యక్రమాలు, వ్యవహారములు నిర్వహించడం జరుగుతుంది.

సవరలు శ్రీకాకుళం, విజయనగరం, జిల్లాల్లో అధికంగా నివసిస్తున్నారు. అతిప్రాచీనతెగకు చెందిన సవరతెగ, ప్రత్యేక ఆచార, సాంప్రదాయాలను, కట్టుబాట్లను కలిగివున్నారు.

## సుగాలి లేక లంబాడితెగ

ఆంధ్రప్రదేశ్‌లో తీరప్రాంతాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉభయగోదావరి జిల్లాలు మినహాయించి, మిగిలిన ప్రాంతాల్లో సుగాలీలు నివసిస్తున్నారు. వారు లంబాడీ, బంజారో, లంబాడా అను పేర్లతోకూడా వ్యవహరింపబడుతున్నారు. వారు ఒరిస్సా, బీహార్, గిరిజనజాతులుగా, (షెడ్యూల్డ్ జాతులు) పరిగణింపబడుతున్నారు. కర్ణాటక, హిమాచలప్రదేశ్, హర్యానా. ఢిల్లీ రాష్ట్రాల్లో బంజారాలు షెడ్యూల్డ్ తరగతులుగా గుర్తించబడినారు.

వారు ఇండో, ఆర్యన్ కుటుంబానికిచెందిన ప్రత్యేకమైన భాషను లంబాడీలు మాట్లాడితారు. వారు అయిదు ప్రధానతెగలుగా ఏర్పడివున్నారు. 1) రాథోడ్ 2) జాదవ్, 3) చవాన్ 4) పమర్ 5) ఆదియా అయిదు ప్రత్యేకమైన ఉపతెగలు (వంశం) గా వున్నాయి. అనగా శాఖలు వారు శాఖను పాడా, మరియు జాట్ అని పిలుస్తారు. శాఖ వ్యక్తిత్వాన్ని ప్రత్యేకతను సూచిస్తుంది.

వారిలో వివాహపద్ధతులు విలక్షణమైనవి. యిల్లరికంకూడా అమల్లోవుంది. ప్రతితండాకు అనువంశికంగావచ్చే పంచాయతీ పద్ధతి అమల్లో వుంది. ఈ పంచాయతీ తండాలోని నేరాలు. ఆస్తి తగాదాలు, సమస్యల్ని పరిష్కరిస్తుంది. సాంఘికమైన, మతపరమైన కార్యకలాపాలను కూడా నిర్వహిస్తుంది. ప్రతి పంచాయతీకి నాయకుడు వుంటాడు. ఈతనిని "నాయక్" అని పిలుస్తారు తండా పెద్దకు ఒక సలహాదారుడు (కరచారి) సహాయకుడిగా, ఒకవార్తాసారుడు (దావన్) వుంటారు.

ఇతరతెగలనుండి కూడా లంబాడీతెగలో చేరవచ్చును. ఆవిధంగావచ్చి చేరినవారిని జంగడ్ అని అంటారు. లంబాడాలు కష్టజీవులు. సంగీతప్రియులు. స్వేచ్ఛాజీవులు. వారికి ప్రత్యేకమైన ఆచారాలు, కట్టుబాట్లు, నమ్మక, విశ్వాసాలు నెలకొనివున్నాయి. లంబాడాతెగ విలక్షణమైనది. రాజస్తాన్ ప్రాంతం వారి పూర్వీకుల నివాసప్రాంతంగా చెబుతారు. సుగాలీతెగ విలక్షణమైనది.

### తోటి

తోటితెగ ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్ నగర్, మెదక్, నల్గొండ, నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో నివసిస్తున్నారు, తోటితెగ, ప్రధాన్ తెగలో ఉపతెగ అని తెలుస్తున్నది. కానీ తోటీలు ప్రత్యేక అలవాట్లు, కట్టుబాట్లు కలిగివున్నారు. తోటీలు గోండులకు ఉపతెగ అనే భావంకూడా లేకపోలేదు. కానీ తోటీలను గురించి పరిశీలించినప్పుడు, వారు ప్రత్యేకతెగగా వున్నారని అనిపిస్తుంది. వారు ఆదిలాబాద్ జిల్లాలోకూడా అక్కడక్కడా కనిపిస్తారు. ముఖ్యంగా వారు టోషమ్, వాగపూర్, ఇచ్చోడ, మడేపూర్, గురుజ్, బెల్లాల్; లింగపూర్, లక్సెట్టిపేట ప్రాంతాల్లో వున్నారు. రాయలసీమ ప్రాంతాల్లో వారు స్కాంజర్సుగా (పాకీపని) కనిపిస్తారు. కొన్నిగ్రామాల్లో నౌకర్లుగా వున్నారు.

తోటీలు నాలుగు ఉపతెగలుగా వున్నారు. వారు గోండిభాషను మాట్లాడతారు. వివాహాలు అనువంశికంగా వచ్చేపద్ధతి, సాంప్రదాయాలతో జరుగుతాయి. తోటీలు చాలాకాలంక్రితం గోండులకు గాయకులుగా వుండేవారు. ఆధునిక కాలంలో వారు వ్యవసాయదార్లుగా రూపొందారు.

**వాల్మీకి**

ఆంధ్రప్రదేశ్‌లో ఏజెన్సీప్రాంతాల్లో వాల్మీకులు నివసిస్తున్నారు. ముఖ్యంగా విశాఖపట్నం, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, జిల్లాల్లో జీవిస్తున్నారు. రామాయణ కావ్యకర్త వాల్మీకి ఋషిసంతతివారమని వాల్మీకులు చెప్పుకుంటారు.

వాల్మీకుల్లో ఎనిమిది గోత్రనామములశాఖలు కలవు. 1) నాగబౌసు (పాము) 2) మత్స్యబౌసు (చేప) 3) పాంగిబౌసు (గాలిపటం) 4) జిల్‌బౌసు (పెద్దపులి) వెంటలబౌసు (కోతి), 5) కొర్రబౌసు (సూర్యుడు) 6) భల్లుబౌసు (ఎలుగుబంటి) 7) పూల్‌బౌసు (పుష్పం) 8) చిల్లిబౌసు (మేక).

వారిలో వివాహపద్ధతులు అనువంశికంగా వుండేవిధంగా జరుగుతాయి, వితంతువివాహాలు అంగీకరించబడతాయి. వాల్మీకులు వ్యవసాయదార్లుగానూ, కొందరు అటవికూలీలుగానూ జీవనం గడుపుతున్నారు. కుటీరపరిశ్రమలో కూడా వారు నిర్వహిస్తారు.

**యానాది**

సంస్కృతపదమైన 'అనాది,' ఉచ్చారణక్రమంలో యానాదిగా రూపాంతరం చెందింది. యానాదితెగ అతిప్రాచీనమైనది. చెంచులతో వారికి పోలిక కలదు. చెంచులు, ఏనాదులు ఒకేతెగకు చెందినవారు. ఈరెండు తెగలు కూడా చెంచులక్ష్మిని తమ కులదేవతగా భావిస్తాయి.

వారిమాతృస్థానం తమిళనాడులోని 'పొన్నేరి'. ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి నదీతీరాన నివసిస్తున్నారు. మరియు ఇక్కడనుండి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు విస్తరించారు. రాయలసీమలో చిత్తూరు, కడప జిల్లాల్లో కూడా నెలకొని వున్నారు.

వారు 1) రెడ్డియానాది 2) అడవియానాది 3) పాకియానాది 4)

చల్లయానాది అని నాలుగు శాఖలుగా వున్నారు. ప్రతిశాఖలో తిరిగి ఉపశాఖలు కూడా ఏర్పడివున్నాయి. వీరు గ్రామసీమల్లో పొలములవద్ద, గ్రామాల్లోనూ కావలాదార్లుగా కూడా జీవనం సాగిస్తున్నారు.

**ఎరుకలతెగ**

ఎరుకలతెగ ప్రాచీనమైంది. వీరు నివసించే ప్రాంతాన్నిబట్టి, భిన్నమైన పేర్లు వీరికి సంతరించాయి. తెలుగులో ఎరుకల అనీ, మరాఠీలో కైకాడి అనీ, కన్నడంలో కుర్వీలుగానూ, పిలువబడుతున్నారు. ఎరుక, అనగా 'తెలివి', జ్ఞాని అనే అర్థంలో తెలియజెప్పువారు అనే భావంలో వీరికి యీ పేరు సార్థకమైంది. 'సోది' చెప్పతూ ఎరుకల స్త్రీలు, పురుషలు తిరుగుతూవుంటారు ఎరుకలసాని అని గ్రామీణ ప్రాంతాల్లో పిలువబడతారు.

వీరికి ప్రత్యేకమైన భాష వున్నది. దీనిని 'ఎరుకలభాష' అని పిలుస్తారు. ఎరుకలభాష ద్రావిడ కుటుంబానికి చెందినది. ఈ భాష తెలుగు, తమిళం, కన్నడం కలగలిసి వుంటుంది. వారు అనువంశికంగా వచ్చే పద్ధతిలో వివాహాలు చేసుకుంటారు. వితంతు వివాహాలు కూడా వారిలో వున్నాయి. విడాకులపద్ధతి అమల్లో వుంది.

వీరికి కులపంచాయతీ వుంది. పంచాయతీ పెద్దల తీర్పును వీరు శిరోధార్యంగా భావిస్తారు. ఎల్లమ్మ దేవతను పూజిస్తారు. ఇతర గ్రామదేవతలను కూడా కొలుస్తారు. పోచమ్మదేవత మశూచికం పారద్రోలుతుందని విశ్వసిస్తారు. బాలమ్మ, మహాలక్ష్మి దేవతలను కొలుస్తారు. ఏనాదితెగ ఆదిమతెగల్లో ప్రాచీనమైన తెగ అని చెప్పవలసివుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని 33 తెగలు వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నాయి. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోనూ, కొండలు, అటవీప్రాంతాల్లోనూ గిరిజన తెగలు ఆవాసం ఏర్పాటు చేసుకొని వుంటున్నాయి. జనవాసాలకు దూరంగా వుంటూనే, జనపదాలతో కలిసి జీవించడం రానురాను గిరిజనులకు తప్పనిసరిగా తోచింది. ప్రాచీన చారిత్రక కాలాలకంటే, ఆధునిక కాలంలో, ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన దగ్గరనుంచీ, గిరిజనతెగల జీవన విధానంలో మార్పులు రాసాగాయి. యిది హర్షించదగిన పరిణామం,

1981 లెక్కల జనాభాను అనుసరించి ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన తెగలు జనాభా ఆంధ్రప్రదేశ్‌లోని 23 జిల్లాలలో జిల్లాలవారీగా యీ క్రింది విధంగా నెల కొని వున్నాయి.

| | జిల్లా | గిరిజనులసంఖ్య |
|---|---|---|
| (1) | శ్రీకాకుళం జిల్లా | 1,05,142 |
| (2) | విజయనగరం | 1.53,344 |
| (3) | విశాఖపట్నం | 3,54,127 |
| (4) | తూర్పుగోదావరి | 1,43,422 |
| (5) | పశ్చిమగోదావరి | 66,586 |
| (6) | క్రిష్ణా | 66,927 |
| (7) | గుంటూరు | 1,39,749 |
| (8) | ప్రకాశం | 77,847 |
| (9) | నెల్లూరు | 1,77,497 |
| (10) | చిత్తూరు | 78,834 |
| (11) | కడప | 37,580 |
| (12) | అనంతపురం | 82,026 |
| (13) | కర్నూలు | 39,914 |
| (14) | మహబూబ్‌నగర్ | 1,55,240 |
| (15) | రంగారెడ్డి | 72,656 |
| (16) | హైద్రాబాద్ | 14,488 |
| (17) | మెదక్ | 68,516 |
| (18) | నిజామాబాద్ | 90,232 |
| (19) | ఆదిలాబాద్ | 2,72,886 |
| (20) | కరీంనగర్ | 60,567 |
| (21) | వరంగల్ | 2,92,772 |
| (22) | ఖమ్మం | 4,29,959 |
| (23) | నల్గొండ | 1,95,660 |

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం గిరిజన, ఆదిమ తెగల జనాభా 31,76,001. ఇది 1981 జనాభా ఈ జనాభా ప్రాతిపదికగా ఖమ్మం జిల్లాలో అత్యధిక గిరిజన ప్రజలు నివసిస్తున్నారు. తదుపరి వరుసగా విశాఖపట్నం. వరంగల్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాలో గిరిజన తెగలు అధికంగా నివసిస్తున్నాయి.

తెగలవారీగా ఆంధ్రప్రదేశ్‌లో యీ క్రింది విధంగా నెలకొని వున్నాయి. వీటి వివరములు యీ క్రింది విధంగా వున్నాయి.

(1) అంధ్‌లు 5994 మంది (2) బగతలు : 87,994 (3) బిల్లులు 260 (4) చెంచులు చెంచువార్‌లు 28,434 (5) గదబలు 27,732 (6) గోండులు 1,69,477 (7) గౌడు ఏజెన్సీ 8971 (8) హిల్‌రెడ్డి 398 (9) జాతాపులు : 86,503 (10) కమ్మర 36548 (11) కట్టునాయకన్ 399 (12) కోలం 21,842 (13) కొండదొర 1,33,238 (14) కొండ కాపులు 28033 (15) కొండరెడ్డి 54,685 (16) కోందు 39408 (17) కోటియా 31466 (18) కోయ 3,59,799 (19) కులియా 413 (20) మాలి 2467 (21) మన్నెదొర 18964 (22) ముఖదొర 17456 (23) నాయక్ 6532 (24) ప్రధాన్ 16,023 (25) పోర్జా 16479 (26) రెడ్డిదొర 5286 (27) రోనా 233 (28) సవర 82101 (29) సుగాలి 11,58,342 (30) తోటి 1416 (31) వాల్మీకి 42944 (32) యానాది 3,20,444 (33) ఎరుకల 59160.

ఆంధ్రప్రదేశ్‌లోని 33 తెగల గిరిజన ఆదిమ తెగల చిత్రం యీ విధంగా వుంది. గిరిజనులు నేడు సాంఘికంగా అభ్యుదయ కరమైన రీతిలో ముందంజలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. కాలానుగుణమైన మార్పులు ప్రతితరంలోనూ, జాతిలోనూ పరిణామమం చెందడం సహజమేగదా.

ఆదిమ తెగల ఆచారాలు, కట్టుబాట్లు, జీవనవిధానం దాదాపు ఆంధ్ర ప్రదేశ్‌లో నెలకొనివున్న 33 గిరిజన తెగల్లో సామ్యతతో వున్నట్టు తెలుస్తోంది. గిరిజనుల్లో సహజంగా కనిపించేనీతి, నిజాయితీ, అనువంశికంగా వచ్చే ఆచార వ్యవహారాలకు కట్టుబడి వుండడం కనిపిస్తోంది.

ద్రావిడ తెగలైన ఎరుకల, యానాది, చెంచులు, తదితర ఆదిమ తెగల్లో

యించుమించు ఒకేరకమైన జీవనశైలి, శరీరాకృతి అలవాట్లు, కలిగివుంటు న్నాయి. గోండుతెగకు అనేక తెగలు అనుబంధంగా వున్నట్టు అర్థమవుతోంది, వీరిలో బిల్లులు ప్రత్యేకత కలిగివున్నారు, రాజగోండులు, ప్రధాన్ తెగ వారి జీవనశైలి, ఆచార్య వ్యవహారాలనుబట్టి, వారి పూర్వచరిత్రల విశిష్టత మనకు తెలియవస్తోంది.

ఆదిమ, గిరిజన తెగల వ్యక్తిత్వాల, జీవనవిధానం, మెచ్చదగింది. కానీ ఆధునిక కాలంలో సంతరించుకొనివున్న నాగరిక జీవనం యిప్పుడిప్పుడే చోటు చేసు కోవడం జరుగుతోంది. సాంఘికంగా, రాజకీయంగా గిరిజనులు ముందుకు వస్తున్నారు చారిత్రక పరిణామ క్రమంలో భాగాంగా యీ పరిణామం సహజమే.

విద్యారంగంలో కూడా గిరిజనతెగలు ఆసక్తిని కనపరచడమేగాక, దేశ స్వాతంత్ర్యం అనంతరం అనేకమంది గిరిజనులు ఉన్నత విద్యావంతులుగా తయారయ్యారని చెప్పవలసివుంది.

దేశ స్వాతంత్ర్య పోరాటంలో సైతం గిరిజనులు, ఆదిమజాతులు సాహసో పేతంగా ఉద్యమంలో పాల్గొని అనేక త్యాగాలు చేయడం జరిగింది. బీహారులో బిర్సా ముండా అంకురితత్యాగానికి చిహ్నంగా చరిత్రలో నిలిచాడు. అలాడే మన్యం తిరుగుబాటులో కోయదొరలు ముందుండి ఉద్యమంలో భాగస్వామ్యం వహించారు.

ఆధునిక భారతదేశంలో గిరిజనులు, ఆదివాసీలు చెప్పుకోదగిన విధంగా అన్నిరంగాల్లో గణనీయమైన పాత్రను నిర్వహిస్తున్నారు. ప్రాచీన చారిత్రక కాలంనాటి అవశేషాలు ప్రతితరంలోనూ మిగిలివుంటాయి. అలాగే నేటికీ ఆదిమ గిరిజన తెగల్లో అనువంశికంగా వుండే ఆచారపద్ధతులు, కట్టుబాట్లు; జీవనశైలితో అంటిపెట్టుకొని వస్తున్నప్పటికీ, ఆధునికమైన మార్పులు కూడా వాటిల్లో చోటు చేసుకుంటూ, పాత కొత్తల మేలకలియక ఆవిర్భవిస్తున్నది.

ఈ పరిణామం జరగవలసిందే. మనం ఆశించడమేకాదు. ఇది అనివార్యం కూడా. చారిత్రక గతిని అనుభవించడమే తప్ప, అనుసరించడమేగానీ, దాన్ని నిరోధించడం సాధ్యంకాదు. మంచి పరిణామం అవసరమే. దాన్ని ఆహ్వానించ వలసిందే, ఆధునిక కాలంలో కాలానుగుణ్యంగా ఆదిమ, గిరిజన తెగల జీవన విధానం మార్పు చెందడం అభిలషణీయం ఆదిశగా తెగల జీవనంతో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. యింకా వేగంగా మార్పు రావలసివుంది.

# 5

# ట్రైబల్ లైఫ్

ఆదిమతెగలు, పూర్వాపరాలు, ఆదిమతెగల జీవనశైలి, ఆచారాలు, కట్టుబాట్లు, తెగల్లోని వైవిధ్యం యిప్పటిదాకా చర్చించి, విపులీకరించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో విస్తరించి, నెలకొనివున్న 33 తెగల వివరములు, వాటి వునికి, విశేషాలు కుతెలియజేయబడినవి. ఆదివాసీల గిరిజనతెగల కులకట్టుబాట్లు, పంచాయతీ విధానం, వారిమనః ప్రవృత్తులు, పరిమితంగానైనా విపులీకరించడం జరిగింది.

"ట్రైబల్ లైఫ్" రేఖామాత్రంగా, స్థాలీపులాక న్యాయంగా వివరించబడింది. యింకా తెలుసుకోవలసింది ఎంతైనావుంది.



ఈభూమి మాది, ఈఅడవి మాది, ఈకొండలు, సెలయేళ్లు, నదీనదాలు.

యివన్నీ మావేనని ఆదిమతెగలు నమ్ముతారు. భూమికి ఎల్లలు వుంటాయనీ, మానవుని పుట్టుక దగ్గరినుంచీ జరిగిన చారిత్రక పరిణామక్రమం అనేక దశల్ని యీ భూమండలంమీద ప్రవేశపెట్టిన విషయం ఆటవిక తెగలకు తెలియదు. దేశాలు, రాజ్యాలు, భిన్నసమాజాలు, విభిన్న న్యాయవ్యవస్థలు యీ ధరామండలంలో ఏర్పడతాయనికూడా యీతెగలు విశ్వసించవు. పైగా దేశాల మధ్య సరిహద్దుల్ని, రాజ్యాలమధ్య కంచెల్ని, పొలాలగట్లనీ, యీ పురాతన తెగలకి ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి.

మానవులంతా ఒకటేననీ, మనిషి మనిషికీమధ్య హెచ్చుతగ్గులు వుండ రాదనీ, భేదభావం రాకూడదనీ, ఆంక్షలు పనికిరావనీ ఆదిమతెగలు కోరుకుంటాయి. ప్రకృతి ఒడిలో, అడవితల్లి సందిట, స్వచ్ఛమైన, స్వేచ్ఛాయుతమైన జీవనానికి అలవాటుపడిన ఆదిమతెగల జీవనశైలి, ఆతెగల ఆలోచనలు ఆర్య అనార్య తెగలమధ్య జరిగిన యుద్ధాలవల్ల పటాపంచలైనది. ఆదిమతెగలు చెల్లా చెదరయ్యాయి.

ప్రకృతి శాపమో లేక ధర్మమో అన్నట్టు పుట్టిన ప్రతిప్రాణికి ఆహారం అవసరమైవున్నది. ఇది ప్రాథమిక అవసరం. మనుగడ తప్పనిసరి. పుట్టిన దగ్గరనుంచి గిట్టేంతవరకూ, ప్రకృతి ధర్మాలైన ఆహార, నిద్రా, మైథునాలు ప్రతి ప్రాణికి అవసరమే. అందుతో ఒక భాగంగా మానవునికీ కావల్సిందే.

ఈ కారణంగా ఆదిమతెగలు ప్రాచీనకాలంలో నిష్కాపట్యంగా, ప్రకృతి ఒడిలో అరమరికలు లేకుండా జీవిస్తూ వచ్చాయి. ఎగ్జిస్టెన్షియాలిజం (జీవన పోరాటం) ప్రకృతిధర్మం కావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఒకప్రాణిని బలి తీసుకోవడం జరుగుతూవస్తుంది పెద్దచేప చిన్నచేపను తింటుంది. బల్లి పురుగుల్ని తింటుంది. పులి, సింహం వంటి బలమైన జంతువులు, బలహీనమైన జంతువుల్ని వేటాడి భక్షిస్తాయి. బలమైన, దృఢమైన వృక్షాలు వేళ్లు దన్నుకొని విశాల ప్రాంగణాన్ని ఏర్పరచుకొని, బలిసి, పెరిగి, వాటినీడన, పరిసరప్రాంతాలలో మరొక చిన్న వృక్షాన్ని మరొక చిన్నివృక్షాన్ని పుట్టిపెరగడానికి అంగీకరించవు. ఆకలివేస్తే పాము తన కడుపున పుట్టిన గుడ్లను తానే భక్షిస్తుంది.

ఈ జీవనపోరాటం మానవునికి తప్పనిసరే అయింది. ఆదిలో మానవ తెగలు స్వల్పంగావుండే కారణాన కలిసికట్టుగావుంటూ ఆహార సేకరణకు గుంపు

ుగా, మందలుగావుంటూ, ఒకేసారి గుంపంతా అడవిలోని జంతువులపైబడి, ాటిని చంపి, వాటి మాంసాన్ని గుంపంతా పంచుకొని తిని జీవించేది.

కొంతకాలానికి ఆప్రాంతంలోని మృగసంతతి అంతా నశించిపోయేది. ుడవిలోని పండ్లు, కాయలు, దుంపలు, ఆకులలములు సైతం ఆదిమతెగల ఆహా ంగా వుంటూ, మరి కొంతకాలానికి ఆప్రాంతంలో మృగాలు, వృక్షసంపద ారించుకుపోయేది.

ఆదశలో వలసలు తప్పనిసరి అయ్యేది. ఆహార సేకరణకు మనుగడకు మరోక ప్రాంతానికి వలసలు వెళ్ళవలసి వచ్చేది. ఈవలసలు అనివార్యం కూడా.

## తెగలమధ్య పోరాటం

సరిగ్గా యీ సమయంలో తెగలమధ్య పోరాటం అనివార్యమయ్యేది. తాము నివసిస్తున్న ప్రాంతంలోకి మరొకతెగ లేదా గుంపువచ్చి చేరితే, తమకు కావాల్సిన వన్యమృగాలు, ఆటవీసంపద తగ్గిపోతుందనీ, తమ మనుగడకు ముప్పు జరుగు తుందనీ స్తానికతెగ భావిస్తుంది. అది నిజమేగదా. అయితే వలస వచ్చిన తెగకు కూడా మనుగడ అవసరమే. యిక్కడ జీవనపోరాటం ప్రారంభమవు తోంది. స్తానికంగా వున్నతెగ, ఎక్కడినుండో వలసవచ్చిన తెగకు మధ్య ఘర్షణ జరుగుతుంది. ఈ ఘర్షణలో బలహీనమైనతెగ ఓడిపోయి, పారిపోవడమో, లేదా రెండో తెగతో రాజీపడి సహజీవనం చేయడం తప్పనిసరి అవుతుంది. యిలా జరుగుతాయి తెగల వలసలు, పోరాటాలు.

## ఆర్య-అనార్య తెగల ఘర్షణలు

భారతఖండంలో అతిప్రాచీనకాలంలో ఆర్య, అనార్య తెగలమధ్య ఘర్షణ లకు మూలకారణం జీవనపోరాటమే. మనుగడకు సాగించిన యుద్ధాలే. అందు వల్ల యిక్కడ ఆర్యతెగలు బలమైనతెగలు గనుక, అనార్యతెగలు ఓటమి పాలయ్యారు మరొక ప్రాంతానికి పారిపోయి తలదాచుకున్నాయి. వెళ్ళినచోట కుదురుబాటు, వెసులుబాటు చూసుకొని స్తానిక ప్రాంతాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేవి. అక్కడ చిన్నచిన్న రాజ్యాల్ని స్థాపించుకొని, తమతెగ ప్రజల్ని రక్షించుకునేవి.

ఈ పరిస్థితులలో తెగలమధ్య స్పర్థలు, కక్షలూ, కార్పణ్యాలు ఏర్పడేవి. అదను చూచుకొని ఒకదానిపై మరొకటి విరుచుకపడి యుద్ధాలు చేసుకునేవి. గెలుపు, ఓటమిలు మామూలే. ఈవిధమైన ఘర్షణలు జరుగుతూనే వుండేవి. దశరాజ యుద్ధాలు, దివోదాసు శంబర యుద్ధాలు, అసురతెగలతో ఆర్యగణాల ఘర్షణలు యిలా జరిగినవే.

## సహజీవనం తప్పనిసరి

ఈ పరిస్థితులలో సహజీవనం ఉభయ తెగలమధ్య అనివార్యమయ్యేది. గెలిచిన తెగకు ఓడినతెగ అణిగిమణిగి వుండేది. గెలిచినతెగ కూడా శాంతించి, ఓడినతెగకు తమ వ్యవస్థతో చోటు కల్పించేది. వర్ణవ్యవస్థ యిలా ఏర్పడింది. ఆర్యగణాలు ఓడిపోయిన ద్రావిడ, అనార్య తెగలకు తమ వ్యవస్థలో తృతీయ, చతుర్థ, పంచమ స్థానాలను కల్పించి పెట్టింది. ఏదో ఒకరకమైన మనుగడ



తప్పనిసరి గనుక, ద్రావిడ తెగలు, కొన్ని అనార్యతెగలు తమకు కేటాయించిన వర్ణవ్యవస్థలోని స్థానాలలోకి సర్దుకొని, యిమిడి పోయాయి. హరప్పా, మొహంజదారో యుద్ధాలు, పతనమూ యిలా జరిగిందే.

## ఆటవికతెగల వ్యతిరేకత

ఈ పరిస్థితులలో ఆటవిక, ఆదిమతెగలైన నిషాధ, బోయ, శబర, పులింద, చెంచు, మూతిబ, కిరాత, తెగలు ఆర్యగణాలతో జరిగిన యుద్ధాలలో ఓడిపోయి, వర్ణవ్యవస్థను అంగీకరించక, వారి స్వేచ్ఛా ప్రియత్వాన్ని వదులుకోలేక, అడవులలో కొండలలోకి పారిపోయి తలదాచుకోవడం జరిగింది. అందువలన ఈతెగలకు

వర్ణవ్యవస్థలో స్థానములేదు. వీరుకావాలని కోరుకోనూలేదు. యీతెగలు చారిత్రక పరిణామక్రమంలో నేటి ఆదివాసి, గిరిజనతెగలుగా పిలువబడుతున్నాయి.

తరతరాలుగా యీఆదిమ, గిరిజనతెగలు స్వేచ్ఛను, తమదైన జీవన విధానాన్ని కొనసాగిస్తూ వస్తున్నాయి. వర్ణవ్యవస్థాక్రమానికి దూరంగా, జనపదాలకు ఆవల నివసిస్తున్న ఆదిమతెగలు కాలం తెచ్చిపెట్టిన అనేకమార్పుల్ని తట్టుకొని, ప్రపంచ భౌగోళికమైన, చారిత్రకపరమైన పరిణామాల్ని అవగాహన చేసుకుంటూనే, తమప్రాంతాలలో, తాము నివసించేచోట జీవనశైలిని సరిచేసుకుంటూ వస్తున్నాయి.

**భిన్నవృత్తులు - తమ జీవనశైలి :**

వర్ణవ్యవస్థ బిగిసి, దేశవ్యాప్తంగా ఒక సాంఘిక క్రమం ఏర్పడిన తదుపరి, చారిత్రక యుగంలో, ఆదిమ గిరిజన తెగలు తమ పూర్వజీవనశైలిలో మార్పుల్ని ప్రవేశపెట్టుకుంటూ, వచ్చాయి, ఈ దశలో భిన్నప్రాంతాల్లో భిన్నరీతుల్లో సాగింది.



ఆదిమ, గిరిజన తెగల్లో చారిత్రక పరిణామ క్రమంలో ఒక భాగంగా స్థిర జీవనం సంచారజీవితం గడిపే తెగలుగా మార్పుచెందాయి. హిమాలయా పర్వతశ్రేణుల్లోని ఆదిమ, గిరిజన తెగల్లోని గద్దీలు, గుజార్‌లు, లడకీలు అస్సాం కొండల్లోని బోడోలు, గారోతెగ, కుకీ, తెగా తదితర తెగలు, సంతాలులు, గోండులు, భిల్లులు ఎక్కడికక్కడ స్థిరపడి, అటవీ సంపద సేకరణకు అనువుగా,

కొండప్రదేశాలను విడిచిపెట్టకుండా జుమ్మ, పోడు వ్యవసాయం చేసుకుంటూ, పశువుల పెంపకం, పాడిగేదెలు, ఆవులతో, పాలు, పెరుగు విక్రయించుకుంటూ స్థిర జీవనం చేయడం ప్రారంభించాయి. హిమాలయ పర్వత శ్రేణులంతటా ఆదిమ, గిరిజనులే అధిక జనసంఖ్య కావడంవల్ల, గిరిజన తెగల ఆవాసకేంద్రాలుగానే ఈ ప్రాంతం నిండిపోయింది. అలాగే బీహార్‌లోని చోటానాగపూర్, మధ్యప్రదేశ్‌లోని బస్తరు, రాజస్తాన్‌లోని జైసల్మీరు, మహారాష్ట్ర, గుజరాత్‌లోని కొన్నిప్రాంతాలు కేవలం గిరిజనుల నివాసిత ప్రాంతాలుగానే వుండిపోయాయి. ఈ ప్రాంతంలలో గిరిజనుల అనువంశికంగా వచ్చే తమ పూర్వీకుల అలవాట్లు, కట్టుబాట్లు, ఆచారాలు, సాంప్రదాయాలను కోల్పోకుండా, కాలం తెచ్చిపెట్టిన చారిత్రక పరమైన మార్పులకు అనుగుణంగా తమ జీవనశైలిని మార్చుకుంటూ, జీవనం గడపసాగాయి. యింతజరిగినప్పటికీ గిరిజన తెగలలో స్వచ్ఛమైన, నిర్మలమైన జీవనశైలిని కోల్పోలేదు. స్వేచ్ఛను వదులుకోలేదు. తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటూ, ఆధునికంగా వచ్చే పటాటోపాలు, ఆడంబరాలు, మిశ్రమమైన జీవనానికి అలవాటు పడనూలేదు. ఇది గిరిజన తెగల ప్రత్యేకత.

ఆదిమ, గిరిజన తెగల స్థిర జీవనం ఈ విధంగా వుంది.



ఒకప్పుడు వైభవోపేతమైన రాజరిక వ్యవస్థను హిమాలయా శ్రేణుల్లో కులు, కాంగ్రా, లడక్, చంపా, సిక్కిం, భూటాన్, నేపాల్, అస్సాం లోయలంతటా ఆదిమ, గిరిజన తెగలు అనుభవించేవి. చారిత్రక, ఆధునిక, కాలాలకు అనువుగా

తీరని తమ జీవన స్రవంతి నిలబెట్టుకున్నాయి. అయినప్పటికీ తమదైన జీవనశైలిని, మనస్తత్వాన్ని, కట్టుబాట్లను కోల్పోలేదు.

వర్ణవ్యవస్థకు దూరంగా, వర్ణవ్యవస్థ విధానం పూర్వతెగలను తనలో కలుపుకొనికూడా, కొన్నితెగలకు, ప్రజలకు అధమస్థానాన్ని కేటాయించిన



సందర్భంలో, ఆదిమ, గిరిజన తెగలు ఈ అధమ స్థానాలను స్వీకరించడానికానీ, వర్ణవ్యవస్థలో వుండడానిగానీ, అంగీకరించలేదు. రాజగోండులు, ప్రధానులు, సంతాలులు, భిల్లులు, సవర, కోయలు, తమ ప్రాంతాలలో తామేసర్వాధికారులుగా, ఎవరిపెత్తనాన్ని, అధిక్యతను అంగీకరించకుండా, స్వతంత్రమైన జీవనాన్ని గడుపుతూ వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, తమిళనాడు తదితరదక్కను ప్రాంతంలోని చెంచులు, యానాదులు, ఎరుకలతెగ, కుమ్మర, తోడాలు, మొదలైన నీగ్రోయిడ్స్, ఆస్ట్రిలాయిడ్స్ తెగలు ఎక్కువ భాగం సంచారజీవనానికి అలవాటు పడ్డాయి. ఉత్తర భారతంలోని ఆదిమ గిరిజన తెగలు స్థిర జీవనానికి అలవాటు పడగా, మధ్య, దక్షిణ భారతంలోని గిరిజన తెగలు సంచారజీవనాన్ని వదులుకోలేక, స్థిరజీవనానికి తగిన ఆస్కారం లభించక సంచార తెగలుగానే యిటీవల కాలందాకా వుండిపోయాయి.



ఆదునిక కాలం ప్రారంభదశ దాకా సంచార తెగల జీవనం కష్టభూయిష్టంగానూ, జీవనవిధానంలో ఒడిదుడుకులు, యిబ్బందులు, ఎదరవుతూనే, సంచారతెగలు జీవనపోరాటాన్నే జరుపుతూ వచ్చాయి. రానురాను క్రమంగా సంచారతెగలు తమకు అనువైన వృత్తుల్ని, అనువంశికమైన పద్ధతిలో ఎంచుకొని జీవించనారంభించాయి. బుడబుక్కల, పాములవాండ్రు, దాసరి, కాటికాపరులు, బ్రొమ్మరులు, చెంచులు, యిలాంటి యాచక వృత్తులపై ఆధారపడి జీవించనారంభించాయి.

చెంచులు, యానాదులు, ఎరుకలు, తోడాలు, ఒకవైపు సంచార జీవితాన్ని, మరికొంతకాలం స్థిరజీవనాన్ని అలవాటుపడుతూ రానురాను కాలానుగుణ్యమైన పరిస్థితులను తమలో యిముడ్చుకుంటూ, జీవనశైలిని మార్పుచేసుకున్నారు.

సంచారతెగల జీవనశైలిలో వచ్చినమార్పుల్ని స్వీకరిస్తూనే, జనపదాలకు చేరువలో, తమ జీవనాన్ని మలచుకుంటూ సంచార తెగలు మార్పుల్ని పొందాయి.

కాలం విచిత్రమైనది. ఎవరూ దాని గమనాన్ని, నిరోధించలేరు. కాలానికి అనువుగానే ప్రాణులు జీవనశైలిని మార్పుచేసుకోవడం అనివార్య మవుతుంది. ఇదికూడా ప్రకృతి పరిణామం, చారిత్రక పరిణామ క్రమంలో ఒక భాగాలే, సంచారతెగలుకూడా ఈ మార్పుల్ని స్వీకరించకతప్పలేదు.

## ఆధునికకాలంలో ఆదిమతెగలు

భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన తదువరి భారతరాజ్యాంగంలో ఆదివాసి, గిరిజనతెగలకు ప్రత్యేకప్రతిపత్తి, అదనపు సౌకర్యాలు, వనరులు, కల్పించబడినవి.

భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఎక్కడెక్కడ, ఏమేరకు జనాభా కలిగివున్నారో, ఆదిమతెగలు ఎక్కడ ఎక్కువగా కేంద్రీకరించుకొని వున్నాయో, లెక్కలు తేల్చి, వారిజనాభా ప్రాతిపదికగా రిజర్వేషన్లు, యితర సౌకర్యములు ఏర్పరచబడినవి.

ఆంధ్రప్రదేశ్‌లోని 33 తెగల గిరిజనుల వివరములు జిల్లాలవారీగా, జనాభా తోసహా తెలుపబడినవి.

ఆదిమ, గిరిజనతెగలు వివిధ రాష్ట్రాలలో ఈక్రిందివిధంగా నెలకొని వున్నాయి.

అస్సాం

1) చక్మా
2) దిమాసా, కచారి
3) గారో
4) హజోంగ్
5) సామర్
6) ఖాశి, లింగానగమ్

కుకి తెగలలో అనేక ఉపతెగలు నెలకొని వున్నయి.

1) బైటే
2) చాంగ్సన్
3) చాంగ్లోయి
4) డోంగ్లే
5) గమాల్‌కో
6) గాంగ్లే
7) గుయిటే
8) హన్నెంగ్
9) హహోకిప్
10) హడోయి
11) హెంగ్నా
12) మింగ్‌మంగ్
13) హంగ్‌కోవల్, రాంగ్‌కోల్
14) జోంగ్‌బే

| | |
|---|---|
| 15) ఖవాంగ్ | 16) ఖ్లేల్మా |
| 17) క్రోల్‌హు | 18) కిప్‌గెన్ |
| 19) కుకి | 20) లెంగ్‌తాగ్ |
| 21) లాంగుమ్ | 22) లోజెయ్ |
| 23) లోవెన్ | 24) లూపెంగ్ |
| 25) మంగియాల్ | 26) మిసాయో |
| 27) రియాంగ్ | 28) సిర్‌హెమ్ |
| 29) సెల్‌నామ్ | 30) సింగ్‌సాన్ |
| 31) సిత్లోయి | 32) సుక్‌టే |
| 33) తాడో | 34) తాంగ్‌గుయి |
| 35) ఉబియి | 36) లైయెపి |

8) లాఖేర్ 9) మాన్ (తాయ్‌భాష మాట్లాడతారు) మిజోలు ఒకతెగ లుషాయ్ 11) మికిన్ 12) నాగతెగ 13) పావి 14) సింతెంగ్

అస్సాంలోని వివిధ ప్రాంతాలలో ఆదిమతెగలు

1) కచార్ 2) బోరో, బోరో కేచారి 3) దియోరి 4) హోజాయ్ 5) కచావి, సోన్‌వాల్ 6) లాలుంగ్ 7) మెక్ 8) మిరి 9) రాభా

**మేఘాలయ**

1) చక్మా 2) దిమాసా, కచాతి 3) గారో హాజోంగ్ 5) హుమర్ 6) ఖాశి జంతియా, సింటెంగ్, నార్‌వార్ భోయి, లింగనగామ్ 7) కుకీతెగల లోని ఉపతెగలు.

ఉపతెగలు

| | |
|---|---|
| 1) బైటె | 2) చాంగ్‌సెనమ్ |
| 3) చాంగ్‌లోయి | 4) దోంగ్‌లి |
| 5) గమాలో | 6) జింష్టే |

7) గుయిటే
8) హన్నెంగ్
9) హవోకిప్
10) హలోయి
11) హెంగ్నా
12) హాంగ్సుంగ్
13) రాంగ్వాల్, రాంగ్కోల్
14) జోంగ్జి
15) ఖవేహుంగ్
16) కవాత్లుంగ్
17) ఖేల్మా
18) కోలుహు
19) కిప్గెన్
20) కుకి
21) లెంగ్థాంగ్
22) లాంగుమ్
23) లోజెయ్
24) లోవెన్
25) లూపెంగ్
26) మంగిజెల్
27) మిసాయో
28) రియాంగ్
29) సిర్హెమ్
30) సెల్నామ్
31) సింగ్సాన్
32) సైతో
33) సుకిని
34) తాదో
35) తాంగన్గెట్
36) ఉబ్యుత్
37) లై పేయి
38) ఆఫేక్
39) మాన్
40) మిజోలుషాయి
41) మికిర్
42) పావి
43) సింటెంగ్
44) బోరో కాచారి
45) కోక్
46) రాబా, రావా

త్రిపుర

1. బిల్లు
2. భూటియా
3. చైమాల్
4. చక్మా
5. గారో
6. హలామ
7. జతియాద్రి
8. ఖాసియా
9. కుకి

ఉపతెగలు

1. బాల్టే 2. ఖాలాతుట్ 3. చాల్యా 4. ఫన్ 5. హజాంగో 6. జెంటయ్ 7. ఖరంగ్ 8. ఖేపాంగ్ 9. కుంబే 10. త్రైఫాంగ్ 11. లెంటిర్ 12. మైజెల్ 13. నామ్తే 14. పైటు 15. రాంగ్‌చాన్ 16. రాంఖేలే 15. తాంగ్‌లుయా

10. లెప్చా 11. లుషాయ్ 12. మాగ్ 13. ముండా 14. నోటియా 15. ఓరాంగ్ 16. రైంగ్ 17. సంతాల్ 18. త్రిపురి 19. లుచాయ్

## అరుణాచలప్రదేశ్

1. అబోర్ 2. అకా 3. ఆపతాని 4. డఫ్లా 5. గాలోంగ్ 6. కంటపి 7. కోవా 8. మిషాని 8. మవుర్బా 10. నాగా 11. షెండుకెన్ 12. సింగ్‌పో

## మిజోరమా

1. చక్మా 2. దిమాసా 3. గారే 4. హజోంగ్ 5. హానోర్ 6. ఖాశి 7. కుకి ఉపతెగలు

## నాగాలాండ్

1. గారో 2. కచారి 3. కుకి 4. మికిర్ 5. నాగార్

## సిక్కిం

1. భూడియాలు : వీరితోపాటు చుంచిపా, దోప్ తాపా, డుక్పా, కగబెలి షేర్పా, టిబెటన్, తేమాపా, యోలామో, 2. లెప్చాలు

## దాద్రా-నగర్‌హవేలి

1. ధోడియా 2. డుబ్లా (హైపతి) 3. కతోడి 4. కోక్నా 5. 5. కోలిధార్ 6. నాయ్కడా 7. వర్లి

## డామన్-దయ్యు

1. ధోడియా 2 డుబ్లా 3. నైకడా-నాయక 4. సిద్ది 5. వర్లి

## లక్షద్వీప్

ఈదీవులు లక్షద్వీప్, లక్కాదీవులు, మినికాయ్, అమిన్‌దీవులు అన్నీ అనుబంధమైన దీవులు, గనుక యిక్కడి స్థానిక తెగలన్నీ ఒకే కుటుంబానికి చెంది వున్నాయి.

## జమ్ము-కాశ్మీరు

1. బాల్టి 2. బాడా 3. బోట్ 4. బ్రోక్పా 5 చాంప్పా 6. గార్రా 7. మిసాయో 8. పెంగ్పా 9. గుజార్ 10 బకతా 11. గద్దీలు 12. సిప్పి.

## పశ్చిమ బెంగాల్

1. అసుర్ 2. బైగా 3, బేడియా 4. భూమిజ్ 5. భూటియాలు వీరిలో షేర్పా, టోటో, డుక్పా, కగటాయ్, టిబెటన్, మోల్మా కావినివున్నాయి. 6. బిర్‌హోర్‌లు 7. బివిజి 8. చక్మా 9. చేరో 10. చిక్ 11. గారో 12. గోండు 13. గోరోయిట్ 14. హాజాంగ్ 15. హో 16. కర్మాలి 17. కర్వార్ 18. కోందు 19 కిసాన్ 20. కోరా 21. కోర్వా 22. లెప్చా 23. లోతా 24. లోరా 25. మాగ్ 26) మహలి 27) మహలి 28. మాల్ 29. మెక్ 30. మార్ 31 ముండా 32. నగేసియా 33) ఓరువాన్ 34. పారారియా 35. రభా 36. సంతాల్ 37. సౌరియా 38. సవర.

## రాజస్థాన్

1) భిల్లు, భిల్, గారాసియా, ఢోలిభిల్లు, డుంగ్రి, భిల్; డుంగ్రి గారాసియా, మేవాసిభిల్లు, కవాలిభిల్లు, తడ్వాభిల్లు, భగాలియా, భిలాల్, పావర, వాసవ, వసవే.

2) భిల్లుమైనా 3) దామారియా 4) ధంకా తాడ్వి టెటారియా వాల్వి 5) గారాసియా రాజ్‌పూర్ గారాసియా 6) ఖలోడి కట్‌కారి ఢోర్ కతోడి ఢోర్ సోన్‌కతోడి సోన్‌కట్‌కారి 7 ) కోక్నా కోక్ని కుక్నా 8) కోలిఢోర్ టోక్రికోలి కోల్చా కోల్గా 9) మైనా 10) నయ్‌కడా నాయక చోలీవాలానాయక్ కపాడియా నాయక్ మోటానాయక్ నానానాయక్ 11) పటేలియా 12) సెహరియా

## ఒరిస్సా

1) బగత 2) బైగా 3) బంజారా బంజారి 4) బతూడి 5) బటోడా దోటాడా 6) భువియా భూయార్ 7) భూమియా 8) భూమీజ్ భూమి[జజ్ 10) బింజపాల్ 11) బింజాముయి 12) బిర్‌హోర్ 13) బోండోపోర్జా 14) చెంచు 15) దాల్ 16) దెసువాభూమిజ్ 17) దేసువా 18) డాల్ 19) దారువా 20) విదాయి 21) గడబ 22) గండియా 23) ఘ[రా 24) హో 25) హోల్వా 26) కాతాపు జువాంగ్ గోండ్

27) కందగౌడ 28) కవార్
29) ఖరాయి 30) ఖర్వార్
31) కోందు, కోండ్, కండా, నగూలి, కందా, సీతాకందా
32) కిసాన్ 33) కోల్
34) కోలాలోహరాన్, కోల్ లోహరాన్ 35) కోలిదశ
36) కోలి, మల్హార్ 37) కొండదొర
38) కోరా 39) కొరువా
40) కోటియా 41) కోయ
42) కులి 43) లోధా
44) మాడియా 45) మహలి
46) మంకిడి 47) వంకిడియా
48) మత్య 49) మిర్దాలు
50) ముండా, ముండమలోరా, ముండా మహలియా 51) ముండారి
52) ఓమవాత్య
53) ఒరువాన్ 54) పరేంగా
55) సవోంగా 56) పెంటియా
57) రాజోర్ 58) సంతాల్
59) సవర 60) షబర్
61) సౌంటి 62) తరువా,

**మధ్యప్రదేశ్ :**

1. అగారియా 2. అంధ్ 3. బైగా 4. భరియా భూమిర్, భూమిహార్, భూమియా, భరియా, పాలిదశ, పాండో 5. భట్టర 6. బైనా 7. భిల్లు, భిల్లాల బరేలా, పటేలియా 8) భిల్లుమైనా 9 భుజియా 10. బియర్ 11. భంభివార్ 12. బిర్‌హుల్, బిర్‌హోర్ 13. దామోర్ దామోరియా 14. ధన్‌వార్ 15. గదబ 16. గోండు 17. అరావన్ 18. అరాల్ 19. అగారియ 20. అసుర్ 21 బాడి 21. మరియా 22. భుర 23. కోలియాభుట్ట భర్ 24. బిసోన్ హోర 25, మరియా 26. చోటా మరియా 27. దీండామ మారియా 28. ధుధుర్వా 29. జోబా 30. దూలియా 31. డోర్లా 32. గైకి 33. గొట్టి, 34 గైటా 35. గోండ్ గౌరి 33. హిల్ మరియా 37. కంద్రా 38. కలాగకు చమారియా 39. కుచ మరియా 40. కుచకిమరియా 41. మడియా 42. మారియా 43. యానా 44. మన్నేవార్ 45. మోగాయా 46. మోంగ్యా 47. ముడియా. 48. మురియా 49. నగరాచి నాగ్‌వంశి 50. ఓజా 51. రాజ్ 52. సోంజ్‌నారి 53. జరేకా 54. తాటియా 55 తోట్యావాడే మరియా దరోయి.

17. హల్బా 18. హార్బి 19. కిర్కు 20. కీవార్ 21 కీర్ 22. ఖైర్‌వార్ కొండార్ 23. ఖరియా 24. కోల్ 25. కోలమ్ 26. కోంధు కొండ్, కంద్ 27) కొర్కు, బోపచి మౌసాయి, నిహాల్, నాహుల్, బోంధ, బోండేయా 28. కొవ్వా, కొడకు 29. మఝిహా 30. మఝహార్ 31. మవాసి 32. మైనా 33. ముండా 34. నగేసియా 35. ఒరవాన్, ధంకా, దన్‌గాడ్ 36. పణికా (చిత్రకూరు ప్రాంతం: దాహియా, పన్నా, రేవా, సత్నా, సహుడోల్, సిధి 37. పావో 38. ప్రధాన్ పఠారి, సంపటి 39. పార్ధి 40. పార్ధి, బహెలి, బహెలియా చిటాపార్ధి, లంగోలీ పార్ధి, పాన్‌పార్ధి, సికారి, టాకంకార్, టకిల్ 41. జాట్టా 42. సహారియా, సహారి సెహారి, సోసియా, సోర్ 43. సావోంతా, సౌంటా 44. సౌర్ 45. సవార్ 46. సోనర్ 46. మహారాష్ట్ర,

**మహారాష్ట్ర :**

అంధ్ బైగా బర్దా బవాబా బామేచా భైమా బహానా భూమియా.

పాండో భట్టర బిల్లు గర్యాలా ధోలి బిల్లు భగాలియా బిల్లాల పావరా వాసక వాసవి.

భూమిజ భింజివార్ బిర్‌హుర్ చోదార్ ధంకా ధన్‌వార్ తాడవి టెటారియా వాల్వి ధన్‌వార్ ధోడియా దుబ్లాతలావియా హల్పాటి గోమిట్ గమటా గవిట్ మావచి పాడ్వి గోండు అరక్ అరక్కు అగారియా ఆసూర్ బాడి మారియా చోటా మారియా ధరు భటోలా భిమ్మా భూటా బిసన్ హోరా భాటోలో దుర్వా ధోబా ధూలియా దోర్లా గైకి గట్టు గట్టి గైటా గోండు గోవరి హిల్ మారియా కంద్రా కలాంగ ఖటోలో కోటియార్ కోయ కోర్‌హిర్ కైర్‌వారా కుచమారియా మానా మన్నెవార్ మోగా మోగియా నగరాచి ఓజా రాజ్ సోనౌజరి జారికా టాకా తోటి వాడే మారియా

హల్బా హల్బి కమర్ కతోడి కటకాలి దోర్ కటోడి ధోర్ కత కారి సోన్‌కతోడి సోన్‌కతారి కవార్ భయనార్ ఖరియా కోక్నా కోల్ కోలమ్ కోలమ్ మన్నెవార్లు కోలి ధోల్ జోక్రి కోర్చా డోల్గా కోలి మహదేవ్ దోంగ్రా కోలి కోలి మలహోర్ కోందు కోండ్ ఖంద్ కొర్కు బోల్పి మాసి నిహర్ నహుల్ దోంధి దోండేయా కోయో బైనికోయ రాజ్ కోయ సగేసియా నైడా నాయకా చోలీవాలా నాయక కపాడియా నాయక యోటానాయక నానానాయక ఓరువాన్ ధన్‌గాడ్ ప్రధాన్ పటారి సరోటి పార్ధి షికారి టకంకార్ టాకియా పార్జా పటేలియా పోమ్లా రాతవా సావర్ నవర టాకూర్ కొటాకూర్ మాటాకూర్ మాధకర్ తోటి వర్లి వటోలియా కోటావాలియా ఐరోడి.

**మణిపూర్ :**

ఏకూల్ అనాల్ అంగామి చిరు చోటే గంగ్టే హదుర్ కాబూరి కచానాగా కోయిరా కోయరింగ్ కోమ్ లాంగాంగ్ మావో మారింగ్ యజోతెగ మోన్‌సాంగ్ మోయోన్ పాయిక్ పురమ్ రాల్టే సేమా సిమ్టే సుహుటి టంగ్‌కూల్ తాడో వైపూయి జోయి.

**తమిళనాడు :**

అడియాన్ 2) అరండన్ 3) ఎరవాలిన్ తర్లులార్ కదర్ కమ్మర

కనికరన్ కనియాన్, కన్యన్ కట్టునాయకన్ కొచు, వేలన్ కొండకాపు కొండరెడ్డి కొరగ కోటా పుడియా, మేలాకుడి కురిచేన్ కురుమాన్ మహా మలసార్ కురుంబ మలై అరయాన్ మలై పంట్రం మలై లేండన్ మలక్కురున్ మలక్కురున్ మలాసార్ మలమాశి మలయకండి మన్నన్ ముడుగర్ ముత్తువన్ పల్లెయాన్ పనియాన్ షడగ తోడా యుల్లి.

**కర్ణాటక :**

అడీయన్ బరద బవాచ బాంబా బిల్ గరాసియా ధోరి భిల్లు బిల్ గరాసియా ధోరి భిల్లు ధుంగ్రిభిల్లు ధుంగ్రి గరాసియా తాడవిభిల్లు భవులియా పావరా వాసవ వాసవి చెంచు, చెంచువా చోదరా దుబ్లా తాలివల్లియా గవిట్, మావచి, పాదవి, వర్లి కోండు, నాయక్‌పోడు రాయ గోండు, గౌడలు హక్కిపిక్కి హసలారు దిరులారు ఇరులింగ జెనుకురబ కాడుకురబ కమ్మట కనియాన్ కన్యన్ కోతోడి కేటకారి దోర్‌కతోడి దోర్‌కటకారి సోన్‌కతోడి సౌన్‌కటకారి కట్టునాయకన్ కోకన, కోకిని కుకా కోవిధార్, టోక్రి కోలి, కోల్చా కోల్గా కొండకాపు కొరగ కోటా కోయ భైనికోయ్, రాజ్‌కోయ కుడియా, మేలాకుడి కురుబ, కురుమాన్ మహా మలాసార్, మలైకుడి మలయేకండి మరేదు మరాటా మరాటి మేదా నాయకద నాయక్ చోలివాలా నాయక కపాడియా నాయక మోటానాయక నానానాయక పల్లియాన్ పార్ధి అదిచెంచార్ ఫాన్సి పరేదియా రాథ్వాకోలగ సోలిగారు.

**కేరళ :**

అడియన్ ఆరందని ఎరవాలన్ హిల్‌పులయా ఇరులార్ కదార్ కమ్మర కనికర్ణ కనికార కట్టునాయకన్ కొండారెడ్డి కొండకాపు కొరగ కోట కుడియా మేలకుడి కురిచీన్ కురుమాన్ కురుంబ మహామల్సార్ మలై అరయాన్ మలై పండరమ్ మలై వేదమ్ మలక్కురవమ్ మలాసార్ మల యాన్ మలయారన్ మన్నన్ మరాటి ముత్తువన్ మాడుగర్ ముదువాన్ పల్లెమాన్ పన్నియాన్ యుల్లదాన్ ఉల్లి.

భారతదేశంలో ఏడుకోట్లమంది ఆదిమతెగలు, గిరిజనులు నివసిస్తున్నట్లు,

1991 జనాభా లెక్కల ఆధారంగా తెలుస్తోంది. దాదాపు అన్ని రాష్ట్రాల్లో గిరిజనులు కొద్దో, గొప్పో నెలకొని వున్నారు. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్, అస్సాం, సిక్కిం, బీహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కర్ణాటక, తమిళనాడు, అండమాన్ నికోబార్‌దీవుల్లో గిరిజన తెగలు అధిక సంఖ్యలో విస్తరించి వున్నాయి.

భారతదేశమంతటా నెలకొనివున్న గిరిజన, సంచారతెగలలో మరెన్నో ఉపతెగలు ఏర్పడి వున్నాయి. ప్రతెతెగకూ తమదైనభాష వున్నప్పటికీ, వాటికి లిపిలేదు. చాలా తెగ గిరిజనులు తాము నివసిస్తున్న ప్రాంతంలోని ప్రాంతీయ భాషను మాట్లాడతారు, ఆధునిక భారతదేశంలో విద్యారంగంలో సైతం గిరిజనుల్లో యిప్పుడిప్పుడే అభివృద్ధిదశలో వున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మంలో గిరిజన జనాభా తక్కువ, దాదాపు అయిదు లక్షల జనాభా యీ జిల్లాలో నివసిస్తోంది. తర్వాత విశాఖపట్నం, వరంగల్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాలలో అధికం.

గిరిజనులలో సుగాలీ, లేక లంబాడీ తెగ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ సంఖ్యలో దాదాపు పన్నెండులక్షల మంది నివసిస్తున్నారు. తదుపరి వరుసగా కోయ, యానాది, ఎరుకల, గోండు తెగలు ఆధిక్యతగా వున్నారు.

నేటికి ప్రాచీనమైన అలవాట్లు, జీవన విధానంలో ఎలాంటి చెప్పకోదగిన మార్పులేని ఆదిమతెగగా నీగ్రోజాతికి చెందిన ఓల్చా ఫోంపేన్ తెగలు అండమాన్, నికోబార్ దీవుల్లో నివసిస్తున్నాయి. కాలంతోపాటు, ఆధునిక భారతదేశంలో నివసిస్తున్న ఆదిమ తెగలు గిరిజన, సంచార జాతుల జీవన విధానంలో, సరికొత్త మార్పులు చోటు చేసుకున్నాయి. మిగతా ప్రజల జీవన విధానానికి సరిపోల్చదగిన రీతిలో ఆదిమ, గిరిజన తెగల్లోకూడా మార్పుచోటు చేసుకుంటోంది.

## మిగిలున్న ఆదిమ, గిరిజనతెగలు

ప్రపంచవ్యాప్తంగా శతాబ్దాల తరబడి పాత చట్రంలో వుంటూ, ఏ మాత్రం మార్పును పొందలేక, అవకాశంలేక ఆదిమ, గిరిజన తెగలు అట్టడుగున, అణగారిన జాతులుగా యిటీవలదాకా పడివున్నారు. కానీ ఆధునిక ప్రపంచంలో కాలానుగుణ్యమైన మార్పుల్ని గిరిజన తెగలు ఆకళింపు చేసుకున్నాయి. దక్షిణా

ఫ్రికా, ఉత్తర, మధ్య, తూర్పు ఆఫ్రికాదేశాలు, యితర దేశాల్లోని గిరిజన తెగలు, వళ్ళు విరుచుకొని, పెనునిద్దురనుండి మేల్కొని, జాగృతం అయ్యాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో దక్షిణాఫ్రికాలో నెల్సన్‌మండేలా నల్లజాతి, నీగ్రో గిరిజన నాయకుని ఆధ్వర్యంలో అత్యధికమైన ఓట్లు సంపాందించుకోవడం, మండేలా దక్షిణాఫ్రికా అధ్యక్షునిగా ఎన్నికకావడమూ జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా నెల్సన్ మండేలా జయం ఆదిమ, గిరిజన తెగలకు గొప్ప స్ఫూర్తినిచ్చాయి.

రువాండా. బురుండి, ఉగాండా, లాగ్వారా, జాంబియా, తదితర దేశాలలో గిరిజన తెగనాయకులే దేశాధిపతులుగా, రాజ్యాధిపతులుగా, అధ్యక్షులుగా, ప్రధాన మంత్రులుగా ఎన్నుకోబడి ఏనాడో కోల్పోయిన రాజ్యాధికారాన్ని [illegible] గలిగారు.

భారతదేశంలో సైతం అస్సాం, దాని ఏడుగురు చెల్లెళ్ళు [అస్సాం, మేఘాలయ, త్రిపుర, అరుణాచలప్రదేశ్, నాగలాండ్, మణిపూర్, మిజోరాంలలో ముఖ్యమంత్రులుగా గిరిజన తెగలను చెందినవారే ఎంపిక అవుతూ వస్తున్నారు. మహారాష్ట్రలో సైతం గిరిజనుల నాయకుడు ముఖ్యమంత్రిగా [illegible] నిర్వహించాడు. విద్యా ఉద్యోగరంగాల్లో సైతం ఉన్నతోద్యోగాలు. [illegible] తెగలకు చెందినవారెందరో ఉన్నత స్థానంలో వున్నారు. ఇదంతా ఆధునిక కాలానికి చెందిన నాగరికత అభివృద్ధి గిరిజన తెగలలో సైతం [illegible] యని అర్థం అవుతోంది.

భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అట్టడుగు వర్గాల నాయకుడు దీనజనబంధు, మానవతావాది గనుక ఆయన [illegible], బడుగువర్గాల, గిరిజన తెగల సంక్షేమాన్ని కాంక్షించి, వారి కొరకు [illegible] రాజ్యాంగలో పొందుపర్చాడు. 1950 జనవరి 26 నుండి అమల్లోకి [illegible] భారతరాజ్యాంగం ప్రకారం ఆధునిక భారతదేశంలో ఆదిమ. గిరిజనులకు [illegible] ప్రాతినిధ్యం చోటుచేసుకున్నది. ఈకారణంగా గిరిజన తెగలు [illegible] క్రియ రంగాలలో పురోగమించి, అభ్యుదయకరంగా ముందుకొచ్చారు. [illegible] శుభపరిణామం.

రాజ్యాంగరీత్యా అసెంబ్లీలలో రాష్ట్రాలవారీగా రిజర్వు [illegible] భవల సీట్లు గిరిజనులకు కేటాయించబడినవి.

అరుణాచలప్రదేశ్ 15. అరుణాచలప్రదేశ్ గిరిజన రాష్ట్రం, అస్సాం 16. బీహార్ 28. గోవా, గుజరాత్ 26. హర్యానా, హిమాచలప్రదేశ్ 3. జమ్ము కాశ్మీరు, కర్ణాటక 2. కేరళ, 1. మధ్యప్రదేశ్ 75. మహారాష్ట్ర 22. మణిపూర్ 19. మేఘాలయ, మిజోరమూ నాగాలాండ్, ఒరిస్సా 34. పంజాబ్, రాజస్థాన్ 24. సిక్కిం 12. తమిళనాడు 3. త్రిపుర 17. ఉత్తరప్రదేశ్ పశ్చిమ బెంగాల్ 17.

ఆధునిక భారతదేశ పునర్నిర్మాణ కృషిలో గిరిజన తెగలు భాగస్వామ్యం చెందాయి. వేలాది సంవత్సరాలుగా కొనసాగివస్తున్న వర్ణవ్యవస్థతో ఏర్పరిచి పెట్టిన దుష్ఫలితాన్నుండి, గిరిజన జాతులు 1950 జనవరి 26 నుండి విముక్తి పొందాయి. డాక్టర్ అంబేద్కరు రచించిన భారత నూతన రాజ్యాంగంలో కుల, మత, వర్ణ, వివక్షతలు రూపుమాపి, భారతీయులంతా సమానమేనన్న సూత్రం అమల్లోకి వచ్చినందున ఆదిమ, గిరిజన తెగలు శ్రేయోరాజ్యంలో సర్వస్వతంత్రతను పొందాయి. లోక్‌సభలో సైతం గిరిజన తెగలకు 40 సీట్లు రిజర్వు చేయడం జరిగింది.

భారత నూతన రాజ్యాంగ వ్యవస్థలో గిరిజన తెగలకు సముచితస్థానం లభించింది. గిరిజన తెగల జీవనవిధానంలో నూతనశకం చోటుచేసుకున్నది. రాజ్యాంగరీత్యా కల్పించబడిన రక్షణలు, సూత్రాలు అమలుకావడంలోనూ, గిరిజన తెగలు తమకోసం యీ విధమైన రక్షణ, అభివృద్ధి పథకాలు ఏర్పడివున్నాయనీ పూర్తిగా తెలియనందున, జరగవలసినంత వేగంగా గిరిజన పురోభివృద్ధి జరగడంలేదు.

ఏమైనప్పటికీ 1950 జనవరి 26 నుండి దేశంలో అమల్లోకివచ్చిన నూతన భారత రాజ్యాంగం గిరిజనుల ఒంటరి జీవనానికీ, వారి వెనుకబాటు తనానికి భరతవాక్యం పలికించనుటలో సందేహంలేదు.

ప్రాచీన భారతదేశంలో; దేశం నలుమూలలా ఒకేతెగగా, ఒకే ప్రజగా కొనసాగుతూ, వర్ణవ్యవస్థ కాలానికి పూర్తిగా సమాజంచేత నిర్లక్ష్యంచేయబడిన ఆదిమ, గిరిజనతెగలు చారిత్రికకాలాలలో సైతం అనామకంగా వుండిపోయాయి. రాజ్యాలుపోయాయి, అధికారం కోల్పోవడం జరిగింది. చెట్టుకొకరు, పుట్ట

కొకరు చెల్లాచెదరవడం జరిగింది. చెంచులు, ఎరుకల, యానాదులు, పెద్దింటి గొలలు తదితర జాతులు మనుగడకొరకు రకరకాల వృత్తులను నిర్వహించుతూ, నేరస్థజాతులుగా ప్రభుత్వంచేత నిర్ధారింపబడిన శిబిరములను ఏర్పరచి, వీరంద రికి జీవనోపాధి కల్పిస్తూ, ప్రభుత్వం తగు ఏర్పాట్లు చేసింది. బ్రిటిషుకాలం నుండి యీ విధమైన ఏర్పాట్లు గిరిజన తెగలలోని కొన్ని ఏవిధంగాకూడా జీవనో పాధిలేని జాతుల కొరకు తగు ఏర్పాట్లు చేయబడినవి. ఆ తర్వాత యీ జాతులు విద్యా ఉపాధిరంగాలలో ముందంజవేసి, యీనాడు సమాజంలోని సాటి పౌరు లతోపాటు అన్ని విధములుగా గౌరవభాజనాల్ని పొందుతూ, ఉన్నతమైన సాంఘిక ప్రతిపత్తిని సంతరించుకున్నారు.

భారతదేశం ఆదినుంచి భిన్న జాతులకు, భిన్న ఆచార వ్యవహారాలకు, వృత్తులకు, మతాలకూ, కేంద్రంగా వుంటూ వచ్చింది. ఆదిమకాలంనుంచి, నేటి వరకు భిన్న సంస్కృతులు యిచ్చటి పుట్టి పెరిగాయి. ఆధునిక భారతదేశం పౌరులందరికి సమాన ప్రతిపత్తిని రాజ్యాంగంలో పొందుపర్చింది. కుల, మత, వర్ణ, లింగ వివక్షతలులేకుండా ప్రజలందరికి సమానమైన హక్కుల్ని ఏర్పాటు చేసి, చట్ట బద్ధం చేసింది

తరతరాలుగా వెనుకబడివున్న ఆదిమ, గిరిజన తెగలు నేటి ఆధునిక భారతంలో, తమ పూర్వ వైభవాన్ని పొందుటకు అవకాశాలు ఏర్పడి వున్నాయి. ఆదిశగా గిరిజన జాతులు పురోగమిస్తున్నాయి ఇది ఆనందించదగ్గ విషయం.

పదివేల సంవత్సరాల మానవ జీవన విధానంలో యీ భూమండలంపైన సాంఘికంగా, రాజకీయంగా ఎన్నోమార్పులు, చేర్పులు చోటుచేసుకున్నాయి. ఆదిమానవుని దగ్గరనుంచీ, ఆధునిక మానవునివరకూ యీ పరిణామం అభివృద్ధి దిశగా సాగుతూవచ్చింది. విజ్ఞానరంగం పురోగమించింది. చారిత్రిక కాలాలలో అంధయుగం గడిచిపోయింది. మధ్యయుగాల చీకటికోణాలు చెదిరిపోయాయి. బలవంతమైన రాజ్యాలు బడుగుదేశాన్ని కబళించిన ఘట్టాలు సమసిపోయాయి. ఈనాడు ప్రపంచంఅంతా వసుధైక కుటుంబంగా వరిఢవిల్లాలని, మానవులందరి మధ్య హెచ్చు తగ్గులులేని సమసమాజం ఏర్పాడాలని, వర్థమాన, బడుగువర్గాల. అణగారిని ప్రజానీకమంతా చైతన్యవంతమై. సభ్యసమాజంతోసాటిగా వర్ధిల్లాలని ఆకాంక్షింపబడుతోంది.

ఇందులో ఒక భాగంగా ప్రపంచవ్యాప్తంగా దేశాదేశాల గిరిజనతెగలు అధిక సంఖ్యలోనూ, పూర్తిగానూగల గిరిజనతెగలు, ఆయాగిరిజన నేతల ఆధ్వర్యంలో సర్వతోముఖంగా వికసించగలవని ఆశించవచ్చును. ఆవిధంగా కృషి జరుగుతుంది. గిరిజన తెగలు అక్కడక్కడా తెగలపోరాటాలు జరుగుతూ వ్యాప్తంగా గిరిజన తెగలమధ్య ఐక్యత నెలకొనడానికి అవరోధం ఏర్పడుతూ వుంది. ఆవిధంగా పరస్పర పోరాటాలు జరగకుండా, వాటి మధ్య అపోహలు అంతరించి, గిరిజనులందరూ ఒకటే అనే విశాలభావంచోటు చేసుకుంటుందని ఆశిద్దాం !

## ఆదిమ, గిరిజన తెగలు :

నేటి ఆధునిక భారతదేశంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో నెలకొని వున్న ఆదిమ, గిరిజన తెగలు ఆయారాష్ట్రాలలో అధిక సంఖ్యలో వున్నచోట సాంఘిక, రాజకీయంగా ఆధిపత్యాన్ని కలిగి వుంటున్నాయి. ఇందులో సందేహం లేదు. కాని మిగతా రాష్ట్రాల్లో స్వల్ప జనాభాగల ప్రాంతాల్లో ఆదిమ గిరిజన తెగల ఆర్థిక, సాంఘిక పరిస్థితుల్లో యింకావేగంగా మార్పులు జరగవలసివుంది.

మరికొన్ని గిరిజన తెగల పరిస్థితి దయనీయంగా వుంది. ఒరిస్సాలోని కోరాపుట్, ఢెంకనాల్ జిల్లాలలో గిరిజనులు ఆకలిచావులకు గురి అవుతున్నారని తరచుగా వార్తలో వినవస్తూ వుంటాయి. అటవీ, కొండ ప్రదేశాలలో ఒరిస్సాలోని నివసిస్తున్న గిరిజనులు పేదరికంతో నిత్యజీవన సమస్యలతో పలు బాధలకు గురి అవుతున్నారు.

మరొక ఉదాహరణ. దక్షిణ త్రిపురాలో ఒకప్పుడు నివసించి, నేడు బంగ్లాదేశ్‌కు దేశ విభజన సందర్భంలో (అప్పటి పాకిస్తాన్) తరలించబడిన చక్మాగిరిజనుల పరిస్థితి ముందుచూస్తే గొయ్యి, వెనుకచూస్తే నుయ్యిలా తయారైంది. చక్మాగిరిజనులు బౌద్ధులు, వీరిని ముస్లిం దేశమైన బంగ్లాదేశానికి బదిలీ చేయడమే పెద్దపొరపాటు అక్కడ పలుయిక్కట్లకు గురై యిటీవల భారతదేశంలోని పశ్చిమబెంగాల్, త్రిపురరాష్ట్రాలకు కాందిశీకులుగా వలసవచ్చారు వీరిని తిరిగి బంగ్లాదేశ్‌కు పంపడానికి ఆదేశ ప్రభుత్వంతో భారత ప్రభుత్వం సంప్ర

తింపులు జరిపింది యింకా చక్మా గిరిజనులు కాందిశీకుల శిబిరాలలోనే తలదాచు కుంటూవుండి పోవడం జరిగింది.

అలాగేలడకీ బౌద్ధులు కూడా జమ్ము, కాశ్మీరు రాష్ట్రంలో వున్నారు వీరు జమ్ము, కాశ్మీరు రాష్ట్రంలో యిమడలేక, లడక్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయమని కోరుతున్నారు. ఆచార, సాంప్రదాయాలతో మతవిశ్వాసాలు ప్రత్యేకంగా కలిగివున్న లడకి బౌద్ధుల కోర్కె న్యాయ సమ్మతమైంది.

ఇప్పటికీ అండమాన్ నికోబార్ దీవులలో నగ్నంగా, అర్ధనగ్నంగానే జీవనం గడుపుతున్న ఆటవిక తెగలు అలాగే చీకటి కోణాలలో పడివున్నాయి. అక్కడకు కొత్తగా ప్రవేశించి నివాసం వుంటున్నది ఆటవికులు కాని. గిరిజనే తరులు దీవులలో సాంఘిక, రాజకీయ, ఆర్ధిక, వ్యాపార రంగాలలో ఆధిక్యత కలిగివున్నారు. వీరు స్థానిక ఆటవిక తెగలపై పెత్తనం చెలాయిస్తున్నారు. అలా కాకుండా వేలాది సంవత్సరాలుగా, మాతృభూమి అయిన అండమాన్, నికోబార్ తెగలకు వాస్తవానికి ఆదీవులపై ఆధిక్యతచెంది, వారి జీవన పరిస్థితి అభివృద్ధి దిశలో సాగాలి

హిమాచల్ ప్రదేశ్, అస్సాం ప్రాంతంలోనూ, మరికొద్దిపాటి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రవంటి రాష్ట్రాలలో ఆదివాసి, గిరిజన తెగలు ఆధునిక జీవన స్రవంతిలో కలిసిపోతూ, అన్నిరంగాలలో అభివృద్ధిదిశలో వున్నమాట వాస్తవమే కాని, ఒరిస్సా, అండమాన్, నికోబార్, మధ్యప్రదేశ్‌వంటి మరికొన్ని రాష్ట్రాలలో వీరి పరిస్థితి యింకా బాగుపడవలసివుంది.

బీహార్‌లోని ఛోటా నాగపూర్ ప్రాంతంలోని సంతాలులు, లడకీ బౌద్ధులు, చక్మాలు, కోరుతున్న న్యాయమైన వారి కోర్కెలను పరిశీలించి, వారికి న్యాయం కలిగించవలసిన అవసరం వుంది.

ఏమైనప్పటికీ దేశవ్యాప్తంగా నెలకొనివున్న గిరిజన, ఆదివాసీ తెగల జీవన పరిస్థితులను అభివృద్ధికావడానికి యింకా కృషిసాగవలసి వుంది. యీ తెగల జీవన స్థితిగతులు మెరుగుపడి, దేశంలో అట్టడుగు, బలహీనవర్గాల జీవన పరి

స్థితులలో మంచి మార్పులు చోటుచేసుకున్నప్పుడే, భారతదేశం ఆధునిక భారతంగా, సమతారాజ్యంగా వున్నట్టుకాగలదు. సమత అన్నిచోట్ల నెలకొనాలి. భారతదేశం ఆధునిక శ్రేయోరాజ్యంగా పరిఢవిల్లాలి. తరతరాలుగా వెనుకబడిన ఆదివాసి. గిరిజన తెగలు సాంఘిక, రాజకీయరంగాలలో తమ ప్రతిపత్తి పొందాలి. అప్పుడే దేశం పురోగమించినట్లు కాగలదు.

**సర్వేజనా సుఖినోభవంతు అనే నానుడి నిజంకావాలి.**



అనుబంధం :-

# ట్రైబల్ లైఫ్

నేటికి పదివేల సంవత్సరాలనుండి మానవ పరిణామ క్రమానికి చెందిన చారిత్రక ఘటనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అంతకుముందు చరిత్ర అంతా వూహాలు, పరిశోధనలపై ఆధారపడి యింకా అన్వేషణలోనే సాగుతున్నది.

ఆదిమ తెగలు ప్రపంచవ్యాప్తంగా ఒకచోటునుండి మరోక ప్రాంతానికి మను గడ కొరకు వలసలువెళ్లాయి. అప్పట్లో యీధరామండలంలో ఆంక్షలులేవు. సరి హద్దులూలేవు. ఈ విశాల ప్రపంచంలో ఎవరు ఎక్కడకు వెళ్లాలన్నా మానవ పశుపక్ష సంతతి యదేచ్ఛగా తిరగడానికి వీలుండేది నియమాలులేవు, నిబంధ నలూలేవు. ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి మధ్య ఎల్లలూలేవు. అభ్యంత రమూలేదు.

ఇట్టిపరిస్థితులలో తెగలు విచ్చలవిడిగా సంచరిస్తూ వుండేవి. దట్టమైన కీకారణ్యాలు, కొండలు, సెలయేళ్లు, విశాలమైన మైదానాలు యీదీ ప్రపంచం మానవతెగలు గుంపులు, గుంపులుగా సంచరిస్తూ, వన్యమృగాలను వేటాడి, చంపి వాటి మాంసం తిని జీవించేది. చెట్ల ఫలాలు దుంపలు తినేవారు. కొండగుహ ల్లోనూ, చెట్ల తొర్రలలోనూ తల దాచుకొనేవారు. ఇదీ అప్పటి మానవతెగల జీవన క్రమం.

అక్కడినుండి మానవకథ ప్రారంభమవుతుంది. ఆదిమ కాలంనుండి నేటి దాకా ప్రపంచ చరిత్రలో ఎన్నోఘటనలు జరిగాయి. చారిత్రక పరిణామ క్రమంలో ఎన్నో దశలు దాటివచ్చాయి. చిత్రాతి చిత్రమైన ప్రకృతి పరిణామం వెనుక ఎన్నిరహస్యాలు, అద్భుతాలు దాగివున్నాయో, వాటి స్వరూప స్వభావాలు నేటి మానవుని పరిశోధనా వేదికమీద స్పష్టాస్పష్టంగా ఆవిష్కృత మవుతున్నాయి. ప్రకృతిమాత ఒడిలో చరిత్ర పుట్టి పెరుగుతూ వస్తున్నది. దాని క్రమమే నేటి ఆధునిక ప్రపంచం.

మనిషికి వర్తమాన చరిత్రతో పాటు గతంకూడా తెలియాలి. ఎందుకంటే గతంలోంచే వర్తమాన పుడుతుంది. భవిష్యత్తు రూపురేఖలుకూడా వర్తమానంలోనే

ఎదుగుతుంటాయి. ఇది ప్రకృతి పరిణామం. అందువల్ల మనిషి భవిష్యత్తును దర్శించడానికి, తన జీవన విధానం, మనుగడ నిర్ణయించుకోవడానికి గత, వర్తమాన చరిత్రలు ప్రతిఒక్కరూ తెలుసుకోవల్సివుంది. అప్పుడే ప్రకృతిపట్ల, సమాజంపట్ల, జీవితంపట్ల సరియైన అవగాహన ఏర్పడుతుంది. అవగాహన వున్నప్పుడే వ్యక్తిగానీ, జాతిగానీ జీవితం పట్ల సరియైన దృక్పథాన్ని ఏర్పరచకోవడానికి అవకాశం వుంటుంది. అందుకు యీ గ్రంధం కొంతమేరకైనా వుపయుక్తంకా గలదని నమ్మకం.

ఆదిమ కాలంనుంచీ, ఆధునిక కాలంవరకూ మానవ తెగల జీవన పరిణామ క్రమంవల్ల గత, వర్తమాన చరిత్రలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రాచీనకాలం నుండీ, నేటి వరకు "ట్రైబల్ లైఫ్" గ్రంధంలో వివిధ ఘటనల్ని సమీక్ష చేయడం జరిగింది.

మనిషి జీవన క్రమానికి, గత, వర్తమాన పరిస్థితులకుగానీ కేవలం ఆదిమ, గిరిజన తెగలు మాత్రమే ప్రాతినిధ్యం వహించగలవా ? ఆదిమ కాలంనుండీ, ఆధునిక కాలం వరకు మానవేతిహాసం అంతా ఆదివాసి, గిరిజనతెగలతో మాత్రమే నిండివున్నదా ఇదే సమగ్ర అవవాహనకు సరిపోతుందా, అంటే ఒక విధంగా ఆదిమ, గిరిజన తెగల జీవనవైవిద్యం గత వర్తమాన చరిత్రల పట్ల అవగాహన ఏర్పడడానికి 'సూత్రం'లా వుండగలదని చెప్పవచ్చును. అందుకే ఈ ప్రయత్నం. ఈ గ్రంధ రచనకూడా.

అయితే 'ట్రైబల్ లైఫ్' గ్రంధంలో ఆదిమ, గిరిజన తెగల సమగ్రసమాచారాన్ని తెలియజెప్పడానికి జరిగిన ప్రయత్నమే, కానీ మానవచరిత్రనంతా విశ్లేషణ చేయడానికికాదని పాఠకులు గ్రహించాలి. ఈ గ్రంధంలో ఆదిమ, గిరిజన తెగల జీవన విధానం చర్చించడం జరిగింది. దీనివల్ల మానవుని సమగ్రతను తెలుసుకోవడానికి ఒక ప్రాతి పదిక ఈ గ్రంధం ద్వారా ఏర్పడుతుందని మాత్రమే చెబుతున్నాం.

ఆదిమ, గిరిజన తెగల చరిత్రను గురించి ఈ గ్రంధంలో ఏ మేరకు చర్చించగలిగామో పాఠకులే నిర్ణయించాలి. యిది సర్వసమగ్ర చరిత్ర అని చెప్పడంలేదు. చాలావరకు ఆదిమ తెగలను గురించి ఒక అవగాహనకు రావడానికి ఈ గ్రంధం తోడ్పడితే సంతోషమే.

ఆదిమ, గిరిజన తెగల చరిత్రను ఆదికాలం నుంచీ నేటివరకూ కాలవారీగా సంక్షిప్తంగా తెలుసుకోవడానికి ఒక పట్టిక వుపయోగకరంగా వుంటుందనే అభిప్రాయంతో, అనుబంధంలో యీ పట్టికను చేర్చడం జరిగింది.

**కాలం :-**

**క్రీ.పూ :- 10,000 :** ఆటవిక తెగలు. నగ్నం, వేట ప్రధాన వృత్తి ఆహార సేకరణ గుంపులు, గుంపులుగా తిరుగుతూ సంచార జీవితం— కాయలు, దుంపలు, పచ్చి మాంసం, ఆహారం, వావివరుసలు లేవు. ఆహార, నిద్రా, మైథునాలు జంతువుల మాదిరిగా ఆటవిక తెగల్లోనూ జరిగిపోతూవుండేవి.

మాతృస్వామిక వ్యవస్థ. కొండగుహలు నివాసం.

**క్రీ. పూ. 8,000 :** ఆటవిక తెగలు మాంసాన్ని కాల్చుకొని తినడం నేర్చుకున్నారు. మిగతా లక్షణాల్లో మార్పురాలేదు. ప్రపంచంలోని మానవులందరు ఆటవికులు తెగలుగానే జీవించడం జరుగుతూ వుండేది. వర్ణాలు, వర్గాలు, కులాలు, మతాలు అంటూలేవు. జంతువులు, గుంపులుగా మందలుగా తిరుగుతునట్లే, మానవులు కూడా గుంపులుగా తిరుగుతూ, అడవుల్లో సంచరిస్తూ వుండేవారు. మాతృస్వామిక వ్యవస్థ.

**క్రీ.పూ. 6000 :** వ్యవసాయం చేయడం, నేర్చుకున్నారు. ప్రాథమిక [illegible], నిప్పు చేయడం తెలుసు. స్థిర జీవనానికి అలవాటు పడ్డారు. పితృ స్వామిక వ్యవస్థ చోటుచేసుకుంటున్న దశ. పశువుల పెంపకం, విల్లు, అంబు అయుధాలు, రాతి గొడ్డలి.

**క్రీ పూ. 5000 :** మానవుల్లో తెగలు స్థిరపడ్డాయి. ద్రావిడతెగలు, [illegible], కిరాతులు, భల్లాకులు, నాగులు, అసురులు ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం అవగాహనలోకి వచ్చింది. ఒక ప్రాంతం ఒక తెగ ఆదీనంలో వుంటే, మరొక ప్రాంతం మరొక తెగ ఆధీనంలో వుండేది, విల్లు, అంబు,

**క్రీ పూ. 4000** : స్థిర జీవనంతోపాటు నాగరికత చోటు చేసుకున్నది. తెగలు, గణాలు, ఒక్కొ ప్రాంతంలో అధికారాన్ని చెలాయిస్తూ వుండేది. ఏ గణానికి ఆగణం ఏ తెగకు ఆ తెగ స్థిరపడింది.

**క్రీ పూ. 3000** : గణాలమధ్య, తెగలమధ్య అంతర్యుద్ధాలు ఆర్యులు, యితర ద్రావిడ తెగలతో పోరాటాలు, ఆర్యతెగల ప్రాబల్యం, వ్యవస్థీకృతం.

**రామాయణ కాలం** : ఉత్తర భారతదేశంలో ఆర్యతెగలు స్థిరపడి రాజ్యాన్ని స్థాపించాయి. దక్షిణ పథంతో ద్రావిడ తెగలు, అసురులు వుండే వారు. బలమైన రాజ్యాలు ఏర్పాటు వర్ణవ్యవస్థ స్థిరపడింది. ఆర్య, ద్రావిడ తెగలమధ్య సమన్వయం జరిగింది.

ఈ దశలో కొన్ని ఆదిమ తెగలు కొండల్లోకి, అడవుల్లోకి పారి పోయి, ఆర్యులతో రాజీపడకుండా, వర్ణవ్యవస్థలో భాగంగా వుండేందుకు తిరస్కరించి, స్వతంత్రంగా, స్వేచ్ఛగా జీవించడం నారంభించాయి. కిరాతులు నిషాదులు, బోయలు, యిలాంటితెగలే. అటవీ ప్రదేశాల్లోనూ, కొండప్రాంతాల్లోనూ స్వతంత్ర రాజ్యాలను స్థాపించుకొని, స్థానికంగా పెత్తనం వహిస్తూ స్వతంత్రంగా జీవించ నారంభించారు. వీరు తమ అనువంశికమైన ఆచారాలు. నమ్మకాలు అలవాట్లనే కలిగివుండేవారు.

**వర్ణవ్యవస్థ** : వర్ణవ్యవస్థలో ఆటవిక, ఆదిమ తెగలు భాగస్వామ్యంకాలేదు. దీనికి ఈ తెగలు దూరంగా వున్నాయి. తమదైన ఆచారాలు, కట్టుబాట్లు, నమ్మక, విశ్వాసాలతోనే ఈ తెగలు జీవించనారంభించాయి. వర్ణ వ్యవస్థలో భాగంగాలేని ఈ తెగల్ని వర్ణవ్యవస్థను నిర్వహించే బ్రాహ్మణ, క్షత్రియ వర్గాలు ఈ తెగలను గుర్తించలేదు. ఆదిమ, ఆటవిక తెగలుకూడా వర్ణవ్యవస్థకు దూరంగా వుంటూవుండేవి. ఇది భారతదేశంలో సంభవించిన చారిత్రక పరిణామం. ఇదొక ముఖ్యమైన దశ. ఇదొక ప్రక్క జరుగుతూనే దివోదాసు, శంబర యుద్ధాలు జరిగి, ఆర్యతెగలతో అనార్య తెగలు ఘోర యుద్ధాలు జరిగి, తిరిగి కొంతకాలానికి రాజీపడి, ఆర్య, అనార్య తెగలమధ్య సమన్వయం జరుగుతూవున్న దశ.

**వర్ణవ్యవస్థ ఏర్పడిన దశ** :- ఈదశలో వర్ణవ్యవస్థలో ఆటవిక తెగలు భాగం కాకుండా, దూరంగా తమదైన జీవనశైలి, అనువంశికంగా వుండే ఆచారాలు, కట్టుబాట్లు, నమ్మకాలు, నమ్మక, విశ్వాసాలతో వుంటూ స్వతంత్రంగా, స్వేచ్ఛగా వుంటూ వచ్చాయి. అడవుల్లో, కొండ ప్రాంతలలో ఆటవిక తెగలు స్వతంత్రంగా, ఆటవిక రాజ్యాలను ఏర్పరచుకొని, తెగలను పాలిస్తూ వుండేవి.

అతిప్రాచీనమైన దశావతారాలు జరిగాయని చెప్పబడుతున్న కాలం లోనే. ఆటవిక తెగలు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో జీవిస్తూ వుండేవి.

నరసింహావతారం జరిగినట్టు చెప్పబడుతున్న కాలంతో చెంచులక్ష్మి, నరసింహస్వామితో చెలిమికట్టి ఆటపాటలతో కాలం గడుపు కుంటూ నరసింహస్వామి దేవేరిగా వున్నట్టు పురాణ కధనం. ఈ కధనుబట్టి మనకు చెంచుతెగ ప్రాచీనత తెలియవస్తున్నది.

**2) తిన్నడు** : ఎరుకల జాతికి చెందిన తిన్నడు శ్రీశైలక్షేత్ర ప్రాంత అరణ్యాల్లో తెగ నాయకుడు. ప్రతిరోజు శ్రీశైలక్షేత్రంలో శివుని దర్శించి పూజచేయడం ఆనవాయితీగా జరుగుతూ వుండేది. ఒక సారి శివుని కంటినుండి రక్తం స్రవించడం చూసి, తిన్నడు తన బాణంలో తన కన్ను పెరికి, శివుని కంటికి అర్పించినట్టు మనకు శ్రీశైలక్షేత్ర పురాణంవల్ల తెలుస్తోంది. ఎరుకలతెగ ప్రాచీనత మనకు యీ కధనం ద్వారా తెలుస్తుంది. అప్పట్లో ఆటవిక తెగలు బలమైన తెగలుగా అటవీప్రాంతాల్లో వారికి ఎదురులేకుండా వుండే వని అర్థం అవుతుంది. శ్రీశైలక్షేత్రం ఆదిలో ఆటవికుల దేవాలయం అని తెలుస్తుంది.

**రామాయణ కాలంలో ఆటవిక తెగలు** : 1) నిషాదుడు రామాయణ కావ్య రచయిత వాల్మీకి ఉత్తర రామాయణమంతా వాల్మీకి ఆశ్రమంలోనే గడిచింది. సీత గర్భిణీగా వున్నప్పుడు రాముడు పరిత్యజించడం. వాల్మీకి ఆశ్రమంలో సీత ప్రసవించి, కుశలవు అను కనడం జరిగింది. కుశలవులు వాల్మీకి వద్దనే పెరిగి పెద్దవాళ్ళయ్యారు. వారి

బాల్యం ఆటవికుల మధ్యనే గడిచింది. నేటికీ కొన్ని ఆటవిక తెగలు తాము కుశలవుల వారసులమని చెప్పుకోవడం జరుగుతూ వుంది.

2) గ్రుహుడు బోయరాజు. శ్రీరామలక్ష్మణుల సీతను వనవాసం సందర్భంలో గంగానదిని దాటించాడు. ఆటవికరాజు

3) శబరి : సవరజాతికి చెందినది. వనవాసకాలంలో శ్రీరామ-లక్ష్మణసీతలకు అతిధ్యం యిచ్చినది. రుచిగా వున్నాయో లేదో తెలుసుకొనేందుకు, ముందుగా-కొరికి చూసి, రుచిగల పళ్లను తినిపించి-ఆతిధ్యంయిచ్చి కీర్తి గడిచింది.

ఎ) వానరులు : వానరులు ఆటవికులు లంకాధిపతి రావణాసురుడు సీతను ఎత్తుకొనిపోయినప్పుడు, వానరులు శ్రీరామ, లక్ష్మణులకు సహాయపడి, రావణుని జయించి సీతను శ్రీరాముడు తిరిగి పొంద డానికి కారకులైన సాహసవంతమైన ఆటవిక జాతి.

**మహాభారత యుద్ధం జరిగిన కాలం :** 1) ఏకలవ్యుడు, ద్రోణుని బొమ్మను చేసుకొని స్వయంగా విలువిద్య నేర్చుకున్న ఆటవిక యువకుడు గురుదక్షిణగా తన బొటనవ్రేలు కోసియిచ్చిన త్యాగధనుడు

2) హిడింబ : భీమునిచే హిమాలయ పర్వత ప్రాంతాలో హిడింబాసురుడు చంపబడతాడు. హిడింబ, ఆహిడింబాసురుని చెల్లెలు అసురతెగకు చెందినది. హిడింబ భీమునికి పుట్టిన కుమారుడే ఘటోత్కచుడు.

3) నరకాసురుడు : అసురరాజు. నేటి అస్సాం (అప్పటి ప్రాగ్జ్యోతిషపురం)నకు రాజు. శ్రీకృష్ణునిచే చంపబడతాడు.

4) జరాసంధుడు : అసురరాజు శ్రీకృష్ణుని ప్రేరణవల్ల భీమునిచే చంపబడతాడు, నేటి బీహార్‌లోని రాజగృహం యితని రాజధాని

5) జర : బోయ నాయకుడు, దారుకావనంలో విడిదిచేసిన యాదవులు ఉత్సవంచేసుకున్నప్పుడు, పొరపాటున తన బాణంతో శ్రీకృష్ణుని కాలివ్రేలికి బాణాన్ని వేసి, శ్రీకృష్ణుడు నిర్యాణం చెంద డానికి కారకుడైనవాడు. ఆటవిక తెగలు, పర్వత అడవీ

క్రీ:పూ.1000 : ప్రాంతాల్లో వుండేవి. స్థానికంగా చిన్నచిన్న రాజ్యాలను స్థాపించు కొని, తెగలుగా నివసించేవి,

క్రీ.పూ. 600-100 : 1) బుద్ధునికాలంలో అంగుళమాలుడనే ఆటవిక దోపిడీ దొంగ బుద్ధుని ప్రేరణతో శాంతి మార్గంలో ప్రవేశించి బుద్ధుని శిష్యుడైనాడు.

2) అశోకుని కాలంలో ఒరిస్సా (అప్పటి కళింగం) దారుణయుద్ధానికి వేదికఅయింది. కళింగులు ఆటవికులు తదుపరి కాలంలో ఖారవేలుడు విజృంభించి ఉత్తరాభారతన్ని, మగధను కూడా జయించి, గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించిన సాహసవంతుడు.

**చారిత్రిక కాలం :** 1) చారిత్రిక కాలంలోనూ చెంచుబోయ, కిరాత, నిషాధ తెగలు బలంగా వుండేవి.

**క్రీ.పూ. 1వ శతాబ్దంనుండి 15వ శతాబ్దంవరకు :** 2) బోయరాజ్యాలను బోయ కొట్టములని వ్యవహరించేవారు క్రీ పూ. 1060 సం॥ల ప్రాంతాల తూర్పు చాళుక్యల కాలంలో నెల్లూరు వద్దనున్న కవిగిరి బోయ రాజ్యంగా వుండేది. ఈ రాజ్యాన్ని తూర్పు చాళుక్య సేనాని 'పండరంగడు' జయించి దాని చాళుక్యల పాలనతో కలిపివేసాడు. 3) కాకతీయులు తొలుత ఆటవికులనే భావాన్ని కొందరు చారిత్రిక పరిశోధకులు వెలిబుచ్చారు. గుండయ్య ప్రోలయ పేర్లు ఆటవిక తెగలకు మాత్రమే వుండేవి కాకతి కూడా గ్రామ దేవత ప్రాచీనకాలంనుండి, ఆధునిక కాలంవరకు—అనగా స్వాతంత్రం రాక పూర్వం వరకు కూడా ఆటవిక తెగలు భారత చరిత్రలో తమ వునికిని, ప్రాధాన్యతను తెలియజెప్పుకుంటునే వస్తున్నాయి.

జాతీయోద్యమంలో సైతం ఆటవికులు చురుకుగా పాల్గొని తమ దేశభక్తిని చాటుకున్నారు మన్యం అడవుల్లో అల్లూరిసీతారామరాజుకు తోడ్పడిన కోయదొరలు, తుదిశ్వాసదాకా స్వేచ్ఛా, స్వాతంత్రాల కొరకు, మాతృదేశ దాస్య విముక్తికి పోరాడి అసువులర్పించారు. బీహార్‌లోని సంతాల్ ప్రాంతంలో బిర్సాముండా గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రకెక్కాడు. ఆదిమ గిరిజను తెగలకు భారతచరిత్రలో సుస్థిరస్థానం నెలకొనివుంది.

## సమాప్తం